మానుషం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
27-12-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 327, పేజీలు : 16 వెల : 6.50

బిసి కులాలకు ప్రభుత్వం పెద్దపీట: మంత్రి పెద్ది రెడ్డి 3లో
'అయోధ్య' వేడుకలకు వామపక్షాలు దూరం 5లో

# ఆటలతోనే అందరికి ఆరోగ్యం

### అందుకే క్రీడలు, వ్యాయామాన్ని ప్రోత్సహిస్తున్నాం
### 'ఆడుదాం ఆంధ్ర' మెగా ఈవెంట్‌ను ప్రారంభించిన సిఎం జగన్
### గుంటూరు జిల్లా నల్లపాడులో ఉత్సాహభరితంగా సాగిన క్రీడలు
### దశలవారీగా అన్ని ప్రాంతాలలో ఈ కార్యక్రమం: సిఎం





మంగళవారం క్రీడాజ్యోతిని ప్రదర్శిస్తున్న సిఎం జగన్, మంత్రి రోజ

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం క్రీడలు, వ్యాయమాన్ని ప్రోత్సహిస్తుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. 'ఆడుదాం ఆంధ్రా' పేరిట దేశంలో అతి పెద్ద ఆటలు,క్రీడల పోటీ( మెగా టోర్నమెంట్)నిర్వహిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమం ద్వారా రెండు ప్రధాన ఉద్దేశాలను అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ప్రతి ఊర్లోను వ్యాయమం, క్రీడలు ప్రతి మనిషి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు.ఆరోగ్యం సరిగ్గా ఉండాలంటే మన జీవితాల్లో క్రీడల అవసరం ఎంతో ఉందన్నారు.క్రమం తప్పకుండా వ్యాయమం చేస్తే రక్తపోటు, మధుమేహం నియంత్రణలో ఉంటాయన్నారు.మన రాష్ట్రంలోనే అతిపెద్ద రాష్ట్ర వ్యాప్త క్రీడా టోర్నమెంట్‌గా ఇది నిలుస్తోందన్నారు. క్షేత్ర స్థాయి నుంచి యువతలో నిభిడికృతమైన క్రీడాప్రతిభను వెలికి తీసేందుకు 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని ఏర్పాటు ≫2



విజయవాడలో మంగళవారం ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

## ప్రభుత్వంతో అంగన్‌వాడీల చర్చలు విఫలం 2లో

### ఆందోళన కొనసాగించాలని నిర్ణయం, సంక్రాంతి తరువాత మళ్లీ చర్చలు!, నేడు ఎమ్మెల్యే ఇళ్లు ముట్టడి



## పిసిసి చీఫ్‌గా షర్మిల?

### జనవరి 1న ప్రకటించే అవకాశం
### వైఎస్సార్‌టిపి విలీనంపై కూడా అదే రోజు ప్రకటన
### నేడు సోనియా, రాహుల్, ఖర్గేతో రాష్ట్ర కాంగ్రెస్ నేతల భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిలను నియమించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. దీనికి సంబంధించి కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. ఇప్పటికే తెలంగాణలో పాగావేసిన కాంగ్రెస్, ఇప్పుడు ఏపిపై దృష్టిసారించింది. అందులో భాగంగానే ఏపిలో పరిస్థితులపై దృష్టిసారించింది. తన ఉనికిని కాపాడుకోవడంతో పాటు సత్తాచాటాలని ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అంతేకాకుండా వచ్చే లోకసభ ఎన్నికల్లో సత్తాచాటడమే లక్ష్యంగా వ్యూహరచన చేస్తుంది. దక్షిణ భారతదేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ మినహాయించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానే కాంగ్రెస్‌కు మద్దతు ఉంది. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి. కేరళ, తమిళనాడులో ఇండియా కూటమికి సంబంధించి పార్టీలు ఉన్నాయి. ఏపిలోనే పరిస్థితి కొంత భిన్నంగా ఉంది. రాష్ట్ర విభజన ముందు హస్తం హవా కొనసాగగ, ప్రస్తుతం దారుణంగా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో కొంత మేరకు మార్పు తీసుకుని వచ్చేందుకు, వైఎస్ వారసురాలిగా షర్మిలకు అప్పగించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇప్పటికే జాతీయ స్థాయిలో పలు సంస్థాగతంగా మార్పు తీసుకుని రాగా, ఇటీవల ఇంచార్జలను మార్చారు. అందులో భాగంగానే కాంగ్రెస్ ఇంచార్జ్‌గా మణికంఠాకూర్‌ను నియమించారు. తాజాగా షర్మిలను ఏపి అధ్యక్షురాలుగా నియమించి ఏపిలో అధికారం హస్తగతం చేసుకోవాలని చూస్తుంది. కాగా బుధవారం ఏపి కాంగ్రెస్ నేతలతో ఏఐసిసి సమావేశం నిర్వహించనుంది. సోనియాగాంధీ, ఏఐసిసి చీఫ్ మల్లిఖార్జున ఖర్గేతో పాటు రాహుల్‌గాంధీ, కెసి వేణుగోపాల్, ఏపికి సంబంధించి పిసిసి చీఫ్ రుద్రరాజు, కొత్త ఇంచార్జ్ మణికం ఠాకూర్‌తో పాటు పలువురు నేతలో సమావేశం కానున్నారు. వచ్చే ఎన్నికలపై చర్చించనున్నారు. అయితే ఏపిలో నేతలతో చర్చించి, ఆ తరువాత షర్మిల విషయాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. వైఎస్ వారసురాలిగా షర్మిలను వాడుకోవాలని కాంగ్రెస్ భావిస్తుంది. అయితే షర్మిల మాత్రమే తెలంగాణవైపు మొగ్గ చూపుతుంది. అంతేకాకుండా వైఎస్సార్ తెలంగాణ పార్టీ విలీన ప్రకటన వెలువడనుంది. కొత్త సంవత్సరం రోజునే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ విషయంపై ఇప్పటికే షర్మిలతో చర్చించినట్లు తెలిసింది. విలీన, అధికారికంగా ప్రకటనలు వెలువడటమే మిగిలి ఉంది.

#### షర్మిల ఏపి కాంగ్రెస్‌లోకి వస్తే స్వాగతిస్తాం: అధ్యక్షులు రుద్రరాజు

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమించబోతున్నారన్న వార్త ఏపిలో హల్‌చల్ సృష్టిస్తుంది. ఈ నేపథ్యంలో ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు స్పందించారు. షర్మిల ఏపి కాంగ్రెస్‌లోకి వస్తే ఆహ్వానిస్తామన్నారు. పార్టీ హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తాము శిరసావహిస్తామన్నారు.

## టిటిడి ఉద్యోగులకు రేపు ఇళ్ల స్థలాలు

### జార్ఖండ్ దేవఘర్‌లో వెంకన్న ఆలయం
### ఫిబ్రవరిలో మఠాధిపతులు, పీఠాధిపతులతో సదస్సు
### జీయంగార్ల మఠాలకు ఆర్థిక సహకారం పెంపుదల
### కల్యాణకట్టలో పీస్‌రేట్ క్షురకులకు రూ.20వేలు వేతనం



మంగళవారం అన్నమయ్య భవన్‌లో టిటిడి బోర్డు సభ్యుల సమావేశ దృశ్యం

**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సేవలను, దర్శనభాగ్యాన్ని జార్ఖండ్ రాష్ట్ర ప్రజలకు చేరువచేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకోసం ఆధ్యాత్మిక క్షేత్రం జార్ఖండ్‌రాష్ట్ర ప్రభుత్వం దేశఘర్‌లో ఆ ప్రభుత్వం కేటాయించిన వంద ఎకరాల స్థలంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించేందుకు టిటిడి ఆమోదించింది. మొదటిదఫాగా తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న 3,518మంది ఉద్యోగులకు ఇళ్ళస్థలాలు 28వతేదీ గురువారం పంపిణీ చేయడానికి పాలకమండలి నిర్ణయించింది. శ్రీవారి దర్శనం కోసం సుదూరప్రాంతాలనుండి తిరుపతికి చేరుకునే యాత్రికులు బస్సులు, తమ వాహనాలను అలిపిరిలో పార్కుచేసి తిరుమలకు రావడానికి వీలుగా 7.31కోట్ల రూపాయలతో వంటషెడ్లు, మరుగుదొడ్ల బ్లాక్‌లు, ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, శాశ్వత క్యూలైన్ల ఏర్పాటుకు టెండర్లు ఖరారుచేయడానికి ఆమోదించారు. మంగళవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన ధర్మకర్తలమండలి సమావేశం జరిగింది. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, శిద్దా వీరవెంకటసుదీర్‌కుమార్, వై.సీతారామిరెడ్డి, బాలసుబ్రమణియన్ పళనిస్వామి, సిద్దవటం యానాదయ్య, ఆర్,వెంకటసుబ్బారెడ్డి,జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మంలు పలు అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ఆమోదించారు. ఈ నిర్ణయాలను ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి మధ్యాహ్నం మీడియాప్రతినిధులకు వివరించారు. టిటిడిలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారన్నారు. మొదటిదఫాగా 28వతేదీ 3,518మందికి పంపిణీ చేస్తున్నామన్నారు. రెండవదఫాగా 2024 జనవరి మొదటివారంలో 1,500మందికి ఇళ్ళస్థలాలు పంపిణీ చేయనున్నామన్నారు. మూడవదఫాలో తిరుపతి జిల్లా ఏర్పేడు పాగాలి వద్ద 350 ఎకరాల భూమికోసం కలెక్టర్‌ను కోరామన్నారు. సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా రానున్న ఫిబ్రవరిలో దివ్యక్షేత్రం తిరుమలలో దేశంలోని ప్రముఖ పీఠాధిపతులు, మఠాధిపతుల సదస్సు నిర్వహించనున్నామన్నారు. వందల సంవత్సరాలుగా తిరుమలేశుని ఆలయంలో స్వామివారి అర్చక కైంకర్యాలను పర్యవేక్షిస్తున్న పెద్ద జీయర్‌మఠంకు 60లక్షలు రూపాయలు, చిన్నజీయర్ మఠంకు 40లక్షల రూపాయలు ఆర్థిక సహకారం పెంచడానికి నిర్ణయం తీసుకున్నారు. పోటు కార్మికుల కష్టాన్ని గుర్తించిన ధర్మకర్తల మండలి 10వేల రూపాయలు వేతనం పెంచాలని స్వామివారి వాహనాలను భుజాలపై మోస్తున్న వాహనమోతదారులు, ఉగ్రాణం కార్మికులను స్కిల్డ్‌కేటగిరిగా గుర్తించి తగిన వేతనం పెంచడానికి తీర్మానించారు. కల్యాణకట్టలో పనిచేస్తున్న పీస్‌రేట్‌క్షురకులకు 2023 మార్చి 13వతేదీ జిఓ 110 మేరకు నెలకు 20వేల రూపాయలు కనీస వేతనంగా చెల్లించేందుకు ఆమోదం తెలిపారు.

#### పలు అభివృద్ధి పనులకు బోర్డు ఆమోదం

తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఔటర్‌రింగురోడ్డులో గోగర్భ మ్డ్యామ్ కూడలివరకు శాశ్వతంగా క్యూలైన్లు నిర్మాణానికి 14.47కోట్లరూపాయలతో టెండరు ఖరారుకు టిటిడి బోర్డు ఆమోదించింది.తిరుపతిలో గోవిందరాజస్వామి రెండవ సత్రం స్థానంలో జిఎస్‌టిగాకుండా 209.65కోట్లతో అచ్యుతం వసతి సముదాయం, కోదండరామస్వామిసత్రం మూడవసత్రం స్థానంలోశ్రీపథం 209.65కోట్ల రూపాయలుతో వసతిసముదాయాల నిర్మాణానికి టెండర్లు ఆమోదించారు.

## ఎన్నికల బదలీలపై ఇసి ఆదేశం

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల బదిలీలపై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు ఇచ్చింది.ఏపీతో పాటు 2024లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిస్సా రాష్ట్రాలకు ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది.ఇటీవల కేంద్ర ఎన్నికల కమీషన్ రాష్ట్రంలో పర్యటించి, స్దానిక అంశాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారులతో,జిల్లా కలెక్టర్లు,ఇతర సంబంధిత ఉన్నతాధికారులతో కీలక చర్చలు జరిపింది. ఎన్నికల నిర్వహణ సన్నద్దం కావాలని సూచించింది.ఇదే క్రమంలో అధికారుల బదిలీలకు సంబంధించి కీలకాదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగానే మూడేళ్లకు పైగా ఒకే చోట పనిచేసిన అధికారులను వెంటనే బదిలీచేయాలని ఈసీ పేర్కొంది. సొంతజిల్లాల అధికారులను కూడా వేరే జిల్లాలకు బదిలీ చేయాలని స్పష్టం చేసింది. పోలీసు అధికారులతో సహా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులందరికీ ఈ నిబంధన వర్తిస్తుందిన సీఈసీ పేర్కొంది. ఏపీ అసెంబ్లీ గడువు జూన్ 16తో ముగుస్తుందని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో ఆ దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

ఎన్నారై యశస్వి పాస్‌పోర్టును విడుదల చేయండి 2లో



మంగళవారం సమస్యల పరిష్కారం కోసం విధులు బహిష్కరించి ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

## పారిశుధ్య కార్మికుల నిరవధిక సమ్మె

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్య కార్మికులు,ఇంజినీరింగ్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సిబ్బంది మంగళవారం నిరవధిక సమ్మెను ప్రారంభించారు.వారు విధులను బహిష్కరించి ఆయా పుర,నగరపాలక సంస్థల పరిధిలో జాతీయరహదారులపై బైఠాయింపులు, కార్యాలయాల ఎదుట ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్ అమలు చేయాలంటూ మంగళవారం నుంచి సమ్మెకు పిలుపును ఇచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా 50వేలమంది సిబ్బంది రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల రోడ్లెక్కారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జీతం రూ.26వేలకు పెంచాలని డిమాండ్ చేసారు.మంగళగిరిలో బలవంతంగా చెత్తను తరలించేందుకు అధికారులు ప్రయత్నిస్తుండగా కార్మికులు అడుకున్నారు.ట్రాక్టర్‌లోని చెత్తనురోడ్డుపై పడేసి నిరసన తెలిపారు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు జగన్ తమకు ఉద్యోగ భద్రత, పనికి తగిన వేతనం ఇస్తామని ఆయనకు ఓట్లు వేసి గెలిపించినట్లు పారిశుధ్య కార్మికసంఘం(సిఐటియు) నేతలు వ్యాఖ్యానించారు. సీఎం జగన్ తమకిచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోవాలని వారు వ్యాఖ్యానించారు.పురపాలక,నగరపాలక సంస్థల్లో సమీప గ్రామాలను విలీనం చేసారు.అయితే అందుకు తగినట్లు కార్మికుల సంఖ్యను పెంచాలన్న తమ డిమాండ్‌ను ప్రభుత్వం ≫2

## అగ్రస్థాయిలో విశాఖ డెయిరీ

### కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాలా ప్రశంస
### ఆడారి తులసిరావుకు పద్మశ్రీ ఇవ్వాలని కేంద్ర మంత్రికి సూచించిన డిప్యూటీ సిఎం




**విశాఖసిటీ డిసెంబర్ 26, ప్రభాతవార్త:** డైరీరంగంలో విశాఖ డైరీకి మించిందిలేదని కేంద్ర సంవర్ధక పాడీ పరిశ్రమల , మత్స్య శాఖ కేంద్ర సహాయ మంత్రి పర్షోత్తమ్ రూపాల అభిప్రాయపడ్డారు. మంగళవారం విశాఖడైరీ కిమ్స్ హాస్పిటల్ నందు క్యాన్సర్ విభాగానికి ముఖ్యఅతిధిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్‌లో డైరీ రంగం అభివృద్ధి చెందనప్పటికీ విశాఖ డైరీ మాత్రం రైతుల అభ్యున్నత కోసం వారి పిల్లల విద్యకోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని కొనియాడారు. డైరీ రంగాన్ని ఆడారి తులసిరావు ఎంతో ఉన్నత స్థానానికి తీసుకువెళ్ళారని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ మనుషులకే కాకుండా పశువులకు కూడా మొబైల్ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అందులో భాగంగా 350 అంబులెన్స్‌లను ఆంధ్రప్రదేశ్ కు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల రైతుల ఆరాధ్య దైవం ఆడారి తులసిరావు ని కొనియాడారు. ఆడారి తులసి రావు పద్మశ్రీ ఇవ్వాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి కోరారు. తండ్రి బాటలోనే ఆడారి ఆనంద్‌కుమార్ కూడా ప్రయాణం సాగిస్తున్నారన్నారు. వైఎస్‌ఆర్‌సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రైతుల అభ్యున్నత కోసం విశాఖ డైరీ ఎప్పుడు కట్టుబడి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభత్వసలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి, ఎంపీ సత్యవతి, ఎలమంచిలి మున్సిపల్ ఛైర్మన్ పిల్లరమాకుమారి, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, విశాఖ డైరీ ఎండీ ఎస్.వి.రమణ, కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్చార్జిలు, డైరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఒడిశాలో మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం 2లో

## విశాఖలో తొలి కొవిడ్ మరణం

### మాస్కులు విధిగా వాడాలంటున్న వైద్యశాఖ

**జ్ఞానాపురం , డిసెంబరు 26, ప్రభాతవార్త:** విశాఖలో తొలి కరోనా మరణం నమోదైంది. కెజిహెచ్ ఆసుపత్రిలో కోవిడ్‌కు చికిత్స తీసుకుంటూ మరణించిన సమాచారం నగరమంతా పాకడంతో భయందోళనలు ఏర్పడుతున్నాయి. రెండు రోజుల క్రితం కరోనా పాజిటివ్‌తో కెజిహెచ్ ఆసుపత్రిలో చేరిన మహిళా రోగి మృత్యువాత పడినట్టు వైద్యవర్గాలు వెల్లడించాయి. కోవిడ్ పాజిటివ్‌తో ఈ నెల 24వ తేదీన ఆసుపత్రిలో చేరినట్టు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. అయితే ఈ రోగికి అత్యుత్తమ చికిత్స అందించినప్పటికీ ఆశించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. మంగళవారం తెల్లవారు జామున 3.09 గంటలకు రోగి ఆరోగ్యం క్షీణించడంతో రోగి మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. కెజిహెచ్‌లో మరో రెండు కేసులు చికిత్స తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వ ఊపిరితిత్తుల ఆసుపత్రిలో మరో రోగి కోవిడ్‌తో చికిత్స తీసుకుంటున్నట్టు వైద్యులు పేర్కొన్నారు.కెజిహెచ్ ఆసుపత్రిలో నిత్యం అనేక మంది జ్వరాలు, గొంతు నొప్పి, జలుబు వ్యాధులతో వస్తున్నారని, అనుమానితులకు కోవిడ్-19 ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఆర్‌ఎంఓ డాక్టర్ అరుణ తెలిపారు. రోగులు, వారి బందువులు కూడా ఆసుపత్రిలో మాస్కులు ధరించి ఉండటం శ్రేయస్కరం అని డాక్టర్ అరుణ తెలిపారు. కోవిడ్ లక్షణాలతో భాదపడుతున్న వారుబయట మందులు వాడి రోగం ముదరకుండా వైద్యులను సంప్రదించాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు తెలిపారు.

27-12Pg2exHMNWJQE:Layout 1 1/1/02 7:48 AM Page 1





క్రీడాకారిణిలతో ముచ్చటిస్తున్న సిఎం జగన్

# ఆటలతోనే అందరికి ఆరోగ్యం

≫ చేసామని మన యువతకు అత్యుత్తమ అవకాశంగా ఈ కార్యక్రమం ఉం టుంది.ఖ్‌ ఆడుదాం ఆంధ్రా ” పేరిట ప్రభుత్వం ఒక మెగా స్పోర్ట్స్, గేమ్స్ ప్రోగామ్‌ను గ్రామ సచివాలయ స్ధాయి నుంచి నగర ప్రాంతాల వరకు దశలవారిగా తొలిసారిగా నిర్వహిస్తుంది.క్రికెట్,వాలీబాల్,కబడీ ్డ,ఖోఖో, బాడ్మిం టన్ సింగిల్స్,డబుల్స్‌లను నిర్వహిస్తుంది.రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయాల స్ధాయిలో జరుగుతున్న ఈ క్రీడా సంబరాలు ీ ం ఆడుదాం,ఆంధ్రా-2023” గుంటూరు జిల్లా నల్లపాడు లయోలా పబ్లిక్ స్కూల్‌లో సీఎం జగన్ లాంఛనంగా కంప్యూటర్ మీట నొక్కి ప్రారంభించారు.పోటీల ప్రారంభసూచనగా ఆయన గాలిలోకి బెలూన్లు ఎగరవేసారు.క్రీడాకారులతో ప్రమాణం చేయించారు.క్రీడా జ్యోతిని వెలి గించారు.క్రీడాకారులకు ఆయన క్రికెట్,బ్యాడ్మింటిన్, వాలీబాల్ బెసిక్ కిట్లు ను అందించారు.ఆయన క్రీడా సాంస్కృతిక శాఖా మంత్రి కలిసి, బాడ్మింటన్,క్రికెట్ ఆటలను ఆడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపేం దుకు ప్రతి క్రీడాకారుడికి స్పోర్ట్స్‌మెన్ స్పిరిట్ ప్రధానమైందన్నారు. ఇది ఎంతో అత్యంత అవసరమన్నారు.ఆ దిశలో క్రీడాకారులు చేసిన ప్రమాణానికి కట్టుబడి ఉండాలన్నారు.రాష్ట్రంలోని ప్రతి సచివాలయం పరిధిలో ఆటలు నిర్వహించబడుతున్నాయన్నారు. మన యువత జాతీయ,అంతర్జాతీయ రంగాల్లో అత్యుత్తమ క్రీడాకారులుగా మారాలన్నారు.మన దేశపు తదుపరి క్రీడా చాంఫియన్‌లుగా మన యువత మారాలన్నారు.ఇందుకు ఆడుదాం,ఆంధ్రా కార్యక్రమాన్ని వేదికగా చేసుకోవాలన్నారు. 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం క్రికెట్,వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ,ఖో-ఖో అనే అయిదు క్రీడాంశాలకు ప్రాధాన్యతను ఇస్తూ పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.గ్రామ,మండల, నియోజకవర్గం. జిల్లా, రాష్ట్రస్ధాయిల్లో ఇవి ఉంటాయి,యోగా, టెన్ని కాయిట్,మారథాన్ వంటి వాటిని కుడా స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తుంది. 51రోజులపాటు 15,004 గ్రామ సచివాలయాల్లో 1,5లక్షల మ్యాచ్‌లు,680 మండలాల్లో 1,42 లక్షల మా ్యచ్‌లు,175 నియోజకవర్గాల్లో 5,250, జిల్లా స్ధాయిలో 26 చోట్ల 312,చివరిగా రాష్ట్ర స్ధాయిలో 250,మొత్తంగా అన్ని స్ధాయిల్లో 2.99లక్షల మా ్యచ్‌లు నిర్వహిం చనుంది.ఈ పోటీల ముగింపు విశాఖ పట్టణంలో జరుగుతుంది.మనం రాష్ట్రంలో ఆరోగ ్యసురక్ష, ఆరోగ్యశ్రీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలుగా మనం వీటిని చేస్తున్నామన్నారు.మంచి ఆరోగ్యం ఉండాలంటే వా ్యయమం అవసరమన్నారు.ఇది పిల్లలనుంచి పెద్దలకు ఉండాలన్నారు.అందుకు ఆటలు సహకరిస్తా యన్నారు. మనం ఈ కార్యక్రమ ద్వారా గ్రామ స్ధాయిలో వ్యాయమం,క్రీడలను ప్రమోట్ చేయగల మన్నారు,కీడలు మనిషికి మధ్య మానవీయ సంబం ధాలను వృద్ది చేయడంతో పాటు,మనం రాష్ట్రానికి చేయాల్సి న బాధ్యతను గుర్తు చేస్తాయ న్నారు.మన క్రీడాకారులు బాడ్మింటిన్,హాకీ, అర్చరీ,క్రికెట్,కబడ్డీ.చెస్‌లతో సహ అనేక క్రీడాంశాల్లో జాతీయ,అంతరా ్జతీయ స్ధాయిలో గుర్తింపును పొందారన్నారు.వాళ్ళు ఆయా దేశాల్లో పోటీల్లో పాల్గొని పథకాలు సాధిస్తుంటే ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు.రాష్ట్రం నుంచి మరింత మంది క్రీడాకారులు తయారు కావాలని,దేశంలోనే మన రాష్ట్రానికి మంచి గుర్తింపు రావాలన్నది తన తలంపు అన్నారు.ఈ క్రీడలకు సంబంధించి స్ఫూర్తిదా యకమైన మస్కట్‌ను మన శాప్ రూపొందించిందనా న్నరు.ఎంపిక చేసిన క్రీడలే కాకుండా ఇతర ఆటల్లో ప్రతిభావంతులను ప్రోత్స హిస్తామన్నారు.ఈ మెగా టోర ్నమెంటులో ప్రఖ్యాత క్రీడా సంస్ధలను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు.క్రికెట్‌కు సంబంధించి చెన్నయి సూపర్ కింగ్స్ ముందుకొచ్చింది.ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ పూర్ణ సహకారం అందిస్తోందన్నారు.నియోజకవర్గ స్ధాయి నుంచి మనం ఆడే ఆటను చూసేందుకు వీళ్ళంతా ప్రొపెషనల లెవల్‌లో పాల్గొంటున్నారన్నారు. అంతర్జా తీయ స్ధాయిలో తీసుకుని పోయేందుకు తోడుగా ఉంటూ అడుగులు వేయిస్తారన్నారు. బ్యాడ్మింటన్‌కు సంబంధించి తనతో పాటు కిడంబి శ్రీకాంత్ ఉన్నాడన్నారు.పీవీ సింధుకుడా అందులో భాగం కావడానికి ముందుకు వచ్చిందన్నారు.వీళ్ళకు మన రాష్ట్రంలో ఒకరికి విశాఖలో ల్యాండ్,ఇంకొకరి తిరుపతిలో ఇచ్చామన్నారు.బ్యాడ్మింటన్ అకాడమీస్ కుడా అక్కడ వీళ్ళు స్ధాపించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోం దన్నారు. ఇదే రీతిలో అన్ని ఆటలకు భాగస్వాములు ముందుకు వచ్చారన్నారు.ఈ మెగా ఈవెంట్‌కు 34.19 లక్షల మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు.అదే విధంగా 88.66లక్షల మంది ఈ పిల్లలకు తోడుగా నిలబడేందుకు,ప్రేక్షకులుగా ఎంకరేజ్ చేసేందుకు ముందుకొచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.మొత్తంగా 1.22 కోట్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆడుదాం,ఆంధ్రా కార్యక్రమంలో సీఎం జగన్ చాలా హుషారుగా పాల్గొన్నారు.ఆయన క్రికెట్ బ్యాటింగ్ చేసారు.క్రీడా శాఖా మంత్రి ఆర్కే రోజాకు ఆయన క్రికెట్ బ్యాటింగ్ విధానం చూపించారు.సీఎం జగన్ బాడ్మింటిన్, వాలీబాల్ ఆటలను లాంఛనంగా ఆడిపిల్లలను ఉత్తేజ పరిచారు.

# ప్రభుత్వంతో అంగన్‌వాడీల చర్చలు విఫలం

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** వేతనాలు పెంచాలని డిమాండ్ చేసు ్తన్న అం గన్‌వాడి సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వం మం గళవారం సాయంత్రం సచివాలయంలోని రెండో బ్లాక్‌లో సీఐటీయూ.ఐఎఫ్‌టీయూ అంగన్‌వాడీ సంఘాల ప్రతినిధులతో మంత్రులు బొత్స సత్యనారాయణ, సీఎస్ జవహార్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామ కృష్ణారెడ్డి తదితరులు ఈ చర్చలో పాల్గొన్నా రు.గ్రాట్యూటీ అమలు చేయాలని,వేతనాలు పెంచాలని అం గన్‌వాడీ సంఘాలు డిమాండ్ చేసాయి.ప్రస్తుతం వేతనాలు పెంచే పరిస్ధితి లేదని రాష్ట్ర ప్రభుత్వం తేల్చిచెప్పింది.1.64లక్షల మందికి వేతనాలు పెంచేందుకు ప్రభుత్వ వద్ద నిధులు లేవని, సార్వత్రిక ఎన్నికల తరువాత ఆలోచిద్దామని మంత్రులు కమిటీ తెలిపింది. గ్రాట్యూటీ అమలు కోసం హైకోర్టు ఉత్తర్వులు తెచ్చుకోవాలని మం త్రుల కమిటీ సూచించింది. సంక్రాంతి పండుగ తరువాత ఈ అంశంపై మరో సారి చర్చిద్దామని, అప్పటి వరకు సమ్మె విరమించాలని కోరారు. వేతనాలు పెంచడంతో పాటు గ్రాట్యుటీ అమలు చేసే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని అం గన్‌వాడీ సంఘాలు తేల్చి చెప్పాయి.సమావేశం ముగిసిన తరువాత మంత్ర బొత్స సత్యనా రాయణ మీడియాతో మాట్లాడారు.మాది మహిళా పక్షపాత ప్రభుత్వ వేతనాల పెంపునకు కొంత సమయం కావాలని చెప్పాం,పండుగ తరువాత మరోసారి చర్చిద్దామని సూచించామనా న్నరు. మా విజ్ఞప్తుల పట్ల అంగన్వాడీలు సానుకూల రీతిలో ఉన్నారు.ఆర్దిక పరిస్ధితుల వల్ల సమయం కోరతున్నామన్నది సరికాదన్నారు.ప్రభుత్వంతో చర్చలు విఫలమవడంతో తమ ఆందోళనలు కొన సాగించాలనినిర్ణయించినట్లు సమావేశం ముగిసిన తరువాత అంగన్‌వాడీ సంఘాలు తెలిపాయి.15 రోజులుగా సమ్మె కొనసాగుతుందన్నారు. ఇప్పటికే నాలుగుసార్లు ప్రభుత్వంతో చర్చలు జరిపాం, ఫలితంలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుంచి ఎమ్మెల్యేలు నివాసాలను ముట్టడిస్తామన్నారు. సీఎం చొరవ తీసుకుని మా డిమాండ్లు నెరవేర్చాలన్నారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు మా ఆందోళన ఉధృతం



పోలీసులు వెలికి తీసిన డంప్‌లోని మందుపాతర్లు

# ఒడిశాలో మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం

## 17 మందుపాతరలు వెలికితీసిన పోలీసులు

**చింతూరు డిశంబర్ 26 ప్రభాతవార్త:** ఒరిస్సాలోని మల్కనగిరి జిల్లా కలిమేలా పోలీసు స్టేషన్ పరిధిలోని కూర్మానూరు అటివి ప్రాంతంలో మావోయిస్టులకు చెందిన భారీ డంప్‌ను సోమవారం పోలీసులు వెలికితీశారు.దాదాపు 17 మందుపాతర్లను డంప్‌లో భద్రపర్చిన మావోయిస్టులు దాదాపు 10సం॥లక్రితం ఈ డంప్‌ను పాతిపెట్టి ఉంచి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ డంప్‌లో మొత్తం 15కేజిల బరువున్న మందుపాతర 1,3 కేలోల బరువున్న టిఫిన్ బాంబులు 5,8కేజిల బరువున్న ఐఇడి 1,6కిలోల ఐఇడి1,జిలెటిన్ స్టిక్స్ కట్టలు,డిటోనేటర్లు,ఒక గ్యాస్ సిలెండర్,40 మీటర్ల వైరు,నాటు తుపాకి,తుపాకి తూటాలు,గ్రేనేడ్లు5,ఇతర సామాగ్రి మొత్తం భారీ ఎత్తున స్వాధినం చేసుకున్నారు.దాంతో జిల్లా యస్.పి.కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి డంప్ నుంచి వెలికితీసిన మందుపాతరలు,పేలుడు సామాగ్రిని ప్రదర్శించారు.

# ఎన్నారై యశస్వి పాస్‌పోర్టును విడుదల చేయండి సిఐడికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నారై యశస్వి పాస్‌పోర్టును విడుదల చేయాలని సీఐడీని ఆంధ్రప్రదేశ్ ఏపీ హైకోర్టు ఆదేశించింది.సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టారని యశస్విపై సీఐడీ కేసు నమోదు చేసారు.ఇటీవల హైదారాబాద్‌లో ఆయనను అరెస్ట్ చేసి 41ఎ నోటీసులు ఇచ్చింది.ఈ క్రమంలో యశస్వి పాస్‌పోర్టు ను సీఐడీ స్వాధీనం చేసుకుంది.దీంతో తన పాస్‌పోర్టును ఇప్పించాలని కోరుతూ రాష్ట ్ర హైకోర్టు యశస్వి పిటిషన్ దాఖలు చేసారు.తాజాగా దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్ధానం యశస్వి పాస్‌పోర్టు ఇవ్వాలని సీఐడీని ఆదేశించింది.పాస్ట్ పోర్టును స్వాధీనం చేసుకునే పరిధిలోను,నిందితుని వృత్తి కార్యకలపాలను అడ్డగించే రీతిలో ఆయనపై కేసులు లేనందున ఆయనకు విదేశీ ప్రయాణాల విషయంలో స్వేచ్ఛను ఇవ్వాలని యశస్వి తరపు న్యాయవాదులు హైకోర్టులో వాదించారు.యశస్వి సామాజికంశాల్లో సున్నిత పరిస్దితులు కల్పించే దిశలో వ్యవహరిస్తున్నారని ప్రభుత్వం తరపు న్యాయవాదులు హైకోర్టులో వాదించారు.ఇరు పక్షాల వాదనల విన్న తరువాత కోర్టు యశస్వికి పాస్‌పోర్టును తిరిగి ఇచ్చేయాలని ఆదేశించింది.విదేశాల్లో ఉంటున్న యశస్వి ఇటీవల తన అనారోగ్యం దృష్ట్యా ఇండియా వచ్చారు.ఆయనను సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టారనే అభియోగంపై సిఐడి పోలీసు వర్గాలు అదుపులోకి తీసుకున్నాయి.బెయిల్‌పై విడుదలైన తరువాత ఆయన పాస్ట్‌పోర్టును రిలీజ్‌చేయకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు.

# పారిశుద్ధ్య కార్మికుల నిరవధిక సమ్మె

≫ పట్టించుకోవడం లేదన్నారు.పెరిగిన పని ఒత్తిడి మేరకు వేతనమైనా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేసారు.ఆరోగ్యభత్యం పునరుద్దరిం చాలవారు కోరుతున్నారు.కార్మికుని కనీస వేతనం ఇవ్వాలన్నారు.విజయవాడలో పారిశుద్ధ్యకార్మి కులు ధర్నా చౌక్‌లో వద్ద ఆందోళన చేసారు. నగరంలో భారీ ర్యాలీని వారు నిర్వహించారు. సమస్యలను పరిష్కరించేంత వరకు పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కొనసాగుతుందని సీఐటీయు నాయకులు వెల్లడించారు. గుంటూరు, ఏలూరు. కాకినాడ, రాజమండ్రి, విశాఖ,కాకినాడల్లో పారి శుద్ధ్యకార్మికులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:26/12/23

DAY - SINGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 221400
2nd Prize Rs.7000/- 68034
3rd Prize Rs.3500/-
00998 10099 14413 16785 19581
24431 24522 29458 61960 93129
4th Prize Rs.200/-
0346 0565 0937 1949 2364 2758 2820
3853 6264 6883
5th Prize Rs.100/-
0021 3351 4015 4293 4299 5185 7572
8316 9517 9618
6th Prize Rs.50/-
0052 2079 3232 4891 6331 7731 9023
0156 2192 3237 4899 6596 7766 9075
0215 2211 3286 5043 6622 7826 9119
0391 2270 3322 5060 6664 7956 9156
0395 2282 3472 5151 6859 7996 9234
0442 2626 3492 5177 7032 8147 9369
0485 2670 3544 5199 7058 8386 9408
0632 2712 3795 5541 7077 8469 9686
0890 2724 3868 5797 7146 8478 9734
0898 2928 3995 5809 7224 8588 9815
0916 2990 4099 5946 7323 8630
1582 3002 4330 5949 7493 8828
1596 3040 4469 6015 7497 8900
1801 3145 4762 6056 7525 8909
1812 3161 4841 6203 7529 8928

DAY - KUIL SERIES Dr No:219
1st Prize Rs.100000/- 165316
2nd Prize Rs.7000/- 24828
3rd Prize Rs.3500/-
01136 25106 40678 52049 53333
59786 81266 84673 91206 96239
4th Prize Rs.200/-
0011 1650 3851 3900 4967 5178 5461
5598 7163 7876
5th Prize Rs.100/-
1359 3747 5960 6000 6886 6910 6994
8595 9159 9578
6th Prize Rs.50/-
0007 1502 2999 4331 6207 7582 8590
0129 1595 3035 4388 6222 7633 8804
0153 1637 3061 4417 6435 7682 8903
0235 1714 3094 4482 6496 7708 8979
0320 1943 3154 4512 6501 7879 9342
0383 2038 3256 4554 6533 7974 9504
0434 2110 3293 4586 6573 8106 9641
0684 2128 3308 4774 6694 8165 9742
0698 2205 3656 4874 6748 8280 9771
0750 2222 3816 5158 6811 8301 9787
0827 2400 3829 5197 6918 8352
0926 2463 3925 5247 6957 8418
0987 2670 4013 5584 7078 8487
1275 2703 4166 5875 7360 8536
1489 2854 4185 6130 7430 8545

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:26/12/23

DAY - ROSA SERIES Dr No:219
1st Prize Rs.100000/- 877238
2nd Prize Rs.7000/- 32475
3rd Prize Rs.3500/-
01697 15091 29173 36742 37334
46390 56731 60919 91803 98528
4th Prize Rs.200/-
0570 0976 2884 3454 4058 4136 7538
9395 9522 9991
5th Prize Rs.100/-
0982 1594 2363 3912 4586 4632 4836
6633 6641 7649
6th Prize Rs.50/-
0027 1729 3101 4915 6773 8417 9396
0149 1775 3167 5023 7161 8497 9399
0260 1838 3521 5147 7262 8502 9437
0359 2246 3600 5288 7391 8578 9487
0564 2282 3679 5302 7539 8586 9529
0616 2305 3719 5308 7560 8607 9531
0736 2479 3919 5579 7572 8665 9575
0782 2608 4052 5624 7720 8753 9700
0860 2639 4150 5847 7729 8978 9835
0974 2658 4241 5881 7849 9012 9887
1382 2719 4461 5909 8165 9021
1416 2915 4615 6033 8242 9036
1454 2931 4662 6192 8260 9060
1505 3022 4783 6239 8295 9207
1620 3080 4787 6417 8326 9352

DAY - DEAR SERIES Dr No:219
1st Prize Rs.100000/- 775260
2nd Prize Rs.7000/- 12057
3rd Prize Rs.3500/-
23108 35573 45526 58026 62114
74849 78645 90447 91793 98993
4th Prize Rs.200/-
0479 1703 2508 3165 3306 4222 4323
5363 5732 7636
5th Prize Rs.100/-
0009 0165 0953 1032 3274 3413 5810
6414 7524 8810
6th Prize Rs.50/-
0027 1815 2854 4343 6112 7472 8948
0112 1869 2912 4404 6141 7552 8972
0390 1919 3143 4650 6146 7596 9017
0432 2047 3216 4662 6311 7619 9044
0491 2075 3264 4663 6326 7630 9201
0773 2092 3402 4731 6366 7742 9223
1020 2147 3441 4841 6557 7799 9243
1065 2205 3495 5023 6563 7910 9318
1210 2523 3673 5420 6680 7912 9693
1285 2570 3799 5502 6739 7963 9943
1357 2587 3837 5582 6750 8182
1382 2595 3852 5633 6757 8480
1581 2644 3938 5692 6880 8491
1719 2673 4059 5812 7225 8664
1772 2697 4266 5821 7385 8869

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:26/12/23

DAY - THANGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 417450
2nd Prize Rs.7000/- 52761
3rd Prize Rs.3500/-
08881 26592 26645 31201 40282
66660 66762 89671 93016 93110
4th Prize Rs.200/-
0757 1904 2825 3326 4099 4758 5434
6788 6893 7827
5th Prize Rs.100/-
1465 3637 4121 4218 5411 5584 5779
7924 8113 9967
6th Prize Rs.50/-
0217 0985 2665 4055 6659 7921 9000
0320 1036 2814 4144 6709 7980 9161
0397 1190 2903 4516 6814 8125 9273
0440 1283 3007 4570 6832 8144 9353
0498 1292 3031 4576 6891 8197 9510
0569 1328 3046 5016 6895 8306 9623
0576 1737 3150 5075 6972 8354 9626
0588 1834 3181 5468 7026 8668 9632
0590 1887 3210 5677 7100 8779 9744
0628 1902 3218 5829 7241 8811 9986
0698 1943 3372 5857 7458 8858
0730 2106 3511 6057 7623 8901
0959 2327 3725 6142 7691 8902
0960 2332 3799 6233 7776 8914
0965 2509 3940 6409 7881 8971

DAY - VAIRAM SERIES Dr No:78
1st Prize Rs.50000/- 681196
2nd Prize Rs.7000/- 91318
3rd Prize Rs.3500/-
03585 14073 19292 25944 32932
37461 38999 44493 46925 79971
4th Prize Rs.200/-
0544 2519 3317 3572 3782 4457 5756
6584 7761 7869
5th Prize Rs.100/-
2545 2731 4111 4661 5195 5306 5364
9429 9658 9939
6th Prize Rs.50/-
0041 1985 3292 4551 5890 7702 9203
0076 2163 3305 4584 5923 7864 9247
0083 2190 3444 4647 5983 7962 9469
0162 2198 3471 4675 6138 7972 9501
0188 2210 3623 4869 6424 8077 9652
0202 2229 3696 4939 6446 8239 9737
0521 2231 3720 5041 6457 8301 9790
0555 2308 3823 5166 6558 8308 9829
0704 2535 3831 5189 6839 8475 9878
0866 2630 4006 5420 6927 8476 9930
1093 2634 4197 5425 6976 8603
1407 2711 4219 5526 7165 8644
1543 2945 4264 5617 7308 8672
1805 2948 4450 5661 7579 8781
1962 3144 4506 5806 7637 8923

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:26/12/23

DAY - NALLANERAM SERIES Dr No:219
1st Prize Rs.50000/- 132735
2nd Prize Rs.7000/- 81388
3rd Prize Rs.3500/-
00715 08913 08925 25225 26893
41372 55001 61734 80382 95622
4th Prize Rs.200/-
4108 4284 4534 5003 5073 5298 6601
9603 9746 9824
5th Prize Rs.100/-
0093 0889 1866 2323 2910 3393 5505
5679 6182 9583
6th Prize Rs.50/-
0068 1807 3479 4972 6602 7894 8821
0357 1865 3545 5119 6789 7979 9004
0400 1928 3610 5140 6797 8003 9234
0621 2111 3943 5203 6798 8011 9334
0628 2284 3952 5269 6826 8017 9419
0684 2286 3958 5339 6889 8139 9510
0823 2352 4079 5543 6997 8207 9523
1013 2417 4181 5841 7021 8211 9533
1052 2515 4380 5957 7087 8262 9649
1056 2596 4485 5964 7175 8399 9735
1089 2726 4490 5999 7519 8476
1101 2752 4567 6226 7577 8497
1121 2757 4676 6457 7698 8611
1287 3371 4925 6487 7794 8628
1405 3421 4957 6527 7875 8708

DAY - MANI SERIES Dr No:78
1st Prize Rs.50000/- 965261
2nd Prize Rs.7000/- 55901
3rd Prize Rs.3500/-
05508 19998 20529 25674 48401
64081 66784 75014 80002 93108
4th Prize Rs.200/-
0661 2271 4194 4509 5984 7886 8020
8796 9354 9825
5th Prize Rs.100/-
0126 0238 1514 1731 2134 3350 5176
6897 9674 9717
6th Prize Rs.50/-
0004 1836 3006 4793 6246 7857 9176
0045 1847 3382 4880 6296 7915 9310
0093 1932 3449 5171 6549 8167 9312
0249 2053 3509 5250 6569 8203 9489
0279 2119 3540 5257 6837 8349 9520
0473 2140 3733 5326 7042 8357 9531
0550 2167 3762 5431 7107 8390 9636
0573 2168 3984 5534 7341 8441 9691
1040 2255 4043 5561 7362 8525 9710
1182 2329 4226 5614 7435 8592 9951
1212 2446 4260 5749 7441 8699
1240 2616 4602 5750 7574 8923
1296 2837 4608 5856 7655 8979
1714 2882 4742 6002 7734 9088
1776 2992 4781 6113 7836 9116

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:26/12/23

DAY - KUMARAN SERIES Dr No:219
1st Prize Rs.50000/- 836494
2nd Prize Rs.7000/- 29229
3rd Prize Rs.3500/-
02124 08677 16480 16801 19160
39650 50773 56805 68026 88453
4th Prize Rs.200/-
0348 2916 2950 3893 5108 5567 6983
7238 7601 9805
5th Prize Rs.100/-
0902 3814 5838 5896 6163 6359 8173
8187 9073 9460
6th Prize Rs.50/-
0064 1384 2561 4718 5918 7761 9028
0070 1447 3116 4737 6038 7986 9140
0075 1478 3139 4920 6078 7992 9144
0085 1598 3278 4960 6082 8059 9238
0144 1601 3308 4970 6529 8222 9426
0303 1626 3488 5012 6693 8272 9713
0357 1657 3540 5167 6698 8311 9761
0436 1663 3607 5249 6727 8356 9823
0475 1766 3734 5263 7000 8533 9878
0645 1829 3736 5306 7012 8576 9955
0824 1935 3832 5348 7153 8709
0828 1947 3852 5541 7283 8924
0868 2162 3947 5621 7416 8939
0921 2215 3983 5741 7452 8959
1003 2477 4619 5774 7469 9007

DAY - VISHNU SERIES Dr No:219
1st Prize Rs.50000/- 935365
2nd Prize Rs.7000/- 47920
3rd Prize Rs.3500/-
28570 29161 41915 51013 71241
72128 72775 73146 85063 85740
4th Prize Rs.200/-
0634 2321 3127 3293 4148 5126 5509
6738 6920 9476
5th Prize Rs.100/-
0779 1035 1579 1604 3248 4596 4654
4942 6872 8808
6th Prize Rs.50/-
0012 1329 3081 4196 6077 7418 8883
0114 1388 3112 4430 6112 7439 9069
0139 1395 3180 4534 6167 7567 9124
0145 1465 3208 4613 6244 7789 9180
0156 1486 3220 5159 6255 7859 9213
0189 1505 3435 5193 6317 8172 9290
0232 1560 3651 5374 6423 8200 9291
0389 1766 3695 5430 6459 8220 9385
0423 1830 3793 5452 6804 8264 9478
0584 1838 3816 5511 6825 8273 9934
0752 1946 3896 5564 6907 8329
0882 2397 3918 5609 6966 8488
1051 2579 3986 5666 7068 8649
1128 2582 3998 5897 7111 8855
1220 2875 3999 5982 7387 8863

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:26/12/23

SWARNALAXMI SERIES Dr No:219
1st Prize Rs.50000/- 347705
2nd Prize Rs.7000/- 93621
3rd Prize Rs.3500/-
14639 25856 36703 47343 47986
58180 69237 69657 71999 82626
4th Prize Rs.200/-
1500 2800 3289 3367 6704 8086 8520
8555 8816 9818
5th Prize Rs.100/-
2533 2980 4493 5983 7175 7391 7908
7984 8991 9432
6th Prize Rs.50/-
0054 1342 3166 4943 6513 7291 8504
0275 1682 3530 4962 6689 7341 8845
0418 1749 3549 5356 6750 7367 9204
0426 1752 3569 5460 6794 7400 9212
0612 1796 3620 5501 6826 7451 9327
0715 1929 3760 5576 6899 7516 9443
0912 2068 3798 5765 6965 7615 9459
0938 2134 3825 5794 6982 7722 9531
0977 2167 3863 5846 7003 7742 9620
0992 2337 3990 5889 7060 7759 9986
1151 2368 4019 6138 7112 7803
1166 2523 4119 6169 7132 7968
1173 2791 4225 6210 7135 8024
1293 2975 4270 6453 7253 8080
1302 3036 4806 6461 7260 8457

DAY - LION SERIES Dr No:78
1st Prize Rs.50000/- 946257
2nd Prize Rs.7000/- 79955
3rd Prize Rs.3500/-
13575 24532 35762 46607 57650
68639 79161 81672 92245 92833
4th Prize Rs.200/-
0268 1539 2001 3586 4029 7136 7348
7932 8480 9182
5th Prize Rs.100/-
0294 0296 1598 2075 2297 3393 6017
6804 7017 9736
6th Prize Rs.50/-
0303 1750 3137 4761 6137 7891 9274
0360 1768 3159 4913 6299 7945 9325
0504 1773 3447 5003 6507 7958 9391
0562 1784 3449 5144 6530 8011 9443
0598 1844 3610 5197 6534 8173 9531
0718 1871 3723 5236 6642 8179 9549
0739 2059 3725 5293 6763 8316 9667
0786 2257 3962 5400 6854 8367 9778
1011 2606 4103 5501 6923 8556 9948
1072 2610 4232 5566 6958 8786 9953
1178 2649 4282 5571 7101 8793
1200 2656 4386 5655 7310 8800
1287 2855 4457 5773 7320 9077
1384 3122 4470 5828 7471 9200
1749 3126 4710 6085 7682 9250

# ఉద్యమాంధ్రప్రదేశ్‌గా మారుతోంది: లోకేష్

**అమరావతి, డిసెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** పోరాడితే పోయేదమీ లేదు. .బానిక సంకెళ్ల తప్ప.. ఆంధ్రప్రదేశ్ ఉద్యమాంధ్రప్రదేశ్‌గా మారిం దని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. పాదయాత్రలో నోటికొచ్చి నట్టు హామీలు ఇచ్చిన జగన్ అధికారంలోకి రాగానే అందరినీ మోసం చేశారన్నారు.. అంగన్‌వాడీలు, మునిసిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు, త్వరలో వలం టీర్లు.. తమ న్యాయమైన డిమాండర్ల పరిష్కారం కోసం రోడ్లెక్కి నిరసన తెలపాల్సి న దుస్థితి నెలకొందన్నారు.. మునిసిపల్ కార్మికుల సమ్మెకు కూడ టిడిపి పూర్తి మద్దతు తెలిపాయో అలాగే సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న మునిసిపల్, ఆశా వర్కర్లకు మద్దతు తెలపాలని పిలుపు ఇస్తున్నానని లోకేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# పొగమంచు ప్రమాదాలు మధ్యప్రదేశ్‌లో ఒకే కుటుంబం మృతి

**భోపాల్, డిసెంబరు 26:** మధ్యప్రదేశ్‌లో రెండు ఘోర రోడ్డుప్రమాదాలు చోటుచేసుకున్నాయి. గుణాలోని జాతీయ రహదారిపై మంగళవారం పొగమంచు కమ్ముకోవడంతో స్పీడ్‌గా వచ్చిన ఒక ట్రక్కు ముందున్న కారును బలంగా ఢీకొట్టింది. దీనితో కారులోప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురుప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలవగా వారిని బయటికి తీసి ఆసుపత్రికి తరలించారు. దాదాపు 40 టన్నులతోకూడిన తుక్కుతో వెళుతున్న ట్రక్కు కారును ఓవర్‌టేక్‌చేసే ప్రయత్నంలో అదుపు తప్పి కారుపై దైసుకువెళ్లింది. మృతులు రాజ్‌గఢ్‌జిల్లాకు చెందిన దంపతులు, వారి ఇద్దరు కుమార్తెలుగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సహాయక చర్యలుచేపట్టారు.

# హిమాచల్‌లో బిజెపికి నమో టీస్టాల్స్ బూస్ట్!

**హామీర్‌పూర్(హెచ్‌పి), డిసెంబరు 26:** రాష్ట్రంలోని హమీర్‌పూర్‌జిల్లాలో భారతీయ జనతా యువమోర్చా కార్యకర్తలు మొత్తం ఐదు నియోజకవర్గాల్లోకూడా నమో టీస్టాల్స్‌ను ఏర్పాటుచేసారు. కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంచడం లక్ష్యంగా ఇందుకోసం తమ స్టాల్స్‌కు వచ్చే ప్రజలకు వీటిని వివరించే లక్ష్యంతో వీటిని ఏర్పాటుచేసినట్లు చెపుతున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకోసం నమో టీస్టాల్స్ ఎక్కువగా ఏర్పాటవుతున్నాయి. నవీనభారతావని రూపశిల్పి ప్రధాని నరేంద్రమోడీ పేరిట ఈ టీస్టాల్స్ ఏర్పాటవుతున్నాయి. హమీర్‌పూర్‌లోని గాంధీచౌక్, ఇంద్రపాల్‌చౌక్, భోరంజ్‌లోని మెయిన్‌మారెనకట్, బాద్సా ర్‌బజార్; సుజన్‌పూర్ బజార్‌లలో ఈ టీస్టాల్స్‌ను ఏర్పాటుచేసారు. గప్‌షప్ ఔర్‌చాయ్ సందేశంతో ఈ టీస్టాల్స్ ఏర్పాటయ్యాయి. ప్రధాని మోడీ అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలు, వెనుకబడిన తరగతులకు అందిస్తున్న ప్రయోజనాలను వివరిస్తున్నట్లు బిజెవైఎం నేతలు చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నమో టీస్టాల్స్ కీలకపాత్రపోషిస్తాయని చెపుతున్నారు. ఈ టీస్టాల్స్‌లో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం,బిజెపి అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఈ టీస్టాల్స్ ద్వారా విస్తృతప్రచారంచేయాలని నిర్ణయించినట్లు బిజెవైఎం నాయకులు చెపుతున్నారు. 2014లో కూడా బిజెపి చాయ్‌పే చర్చా కార్యక్రమాన్ని ప్రారంభించి దేశవ్యా ప్తంచేసింది. పార్టీ సీనియర్ నాయకులు, ప్రధాని అభనయర్థి మోడీ కూడా కొన్ని వందలాదికేంద్రాల్లో చర్చాకార్యక్రమాలు నిర్వహించారు.

# నైజీరియాలో బందిపోట్ల విధ్వంసం, దుర్ఘటనలో 160 మంది మృత్యువాత, 300మందికిపైగా తీవ్రగాయాలు

**అబుజ,డిసెంబర్ 26:** సెంట్రల్ నైజిరియాలో బందిపోట్లు రెచ్చిపోయారు. గ్రామాల్లో తుపాకులు పట్టుకుని విధ్వంసం సృష్టించారు. ఈ దుర్ఘటనలో 160 మంది ప్రాణాలు కోల్పోయారు. 300 మందికి పైగా తీవ్ర గాయాలపాలయ్యారు. మతం, జాతిపరమైన విభేదాలు, ఘర్షణలతో సెంట్రల్ నైజిరియా గత కొన్నేళ్లుగా అట్టుడికిపోతుంది. సెంట్రల్ నైజీరియాలో ఆయుధాలతో బంధిపోట్లు గ్రామాలపై విరుచుకుపడి కనిపించిన వారినల్లా కాల్చివేసి నరమేధం సృష్టించారు. ఈ కాల్పుల్లో ఇప్పటి వరకు 160 పైగా మంది మృత్యువాతపడినట్లు స్థానిక ప్రభుత్వం ఒక ప్రకటనలో విడుదల చేసింది. బండిట్స్‌గా పిలిచే సైనిక గుంపులు.. కొన్ని తెగలకు చెందిన ప్రజలను లక్ష్యంగా చేస్తూ దాడులు చేస్తున్నారు. ఇక మధ్య నైజీరియా, వాయువ్య నైజీరియాలో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూ ఉంటాయి. ఇళ్లలోకి చొరబడి ప్రజలను తీవ్ర చిత్రహింసలు పెట్టాయి. ఈ క్రమంలోనే జరిగిన కాల్పుల్లో మొదట 16 మంది మృతి చెందినట్లు వార్త లొచ్చాయి. అయితే ఆ తర్వాత మరింత రెచ్చిపోయిన బంధిపోట్లు.. మారణకాండను సృష్టించారు. నిన్నటి రోజు కూడా దాడులు కొనసాగడంతో మృతుల సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోయింది. దీంతో మొత్తం 160మంది మృత్యువాత పడ్డారు. ఈ దుర్ఘటనలో 300 మందికి గాయాలు కాగా, వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు.కొన్నేళ్లుగా ఈ ప్రాంతాల్లో మతపరమైన, సామాజిక పరమైన విభేదాల వల్ల ఘర్షణలు జరుగుతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సాయుధ మూకలు కాల్పులకు తెగబడ్డాయి. వాయు, మధ్య నైజీరియాలోని అటవీప్రాంతాల్లో గుడారాలు ఏర్పాటు చేసుకుని సంచార జాతులకు చెందిన కొన్ని సాయుధ మూకలు గ్రామాలపై దాడులుచేసి దోపిడీలకు పాల్పడుతూ ఉంటాయి. స్థానికులను కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తూ ఉంటాయి.2009 నుంచి ఇప్పటివరకు అనేకసార్లు ఇలాంటి ఘటనలు చోటుచేసుకోగా వేల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.

## వారం - వర్జ్యం

తేది : 27-12-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.పాడ్యమి పూర్తి, ఆరుద్ర రా.11.25,
వ.ఉ.7.08-8.49,
దు.ఉ.11.46-12.30
శుభసమయం ఉ.5.30-6.10, మూల కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆశించిన ఋణాలు లభిస్తాయి. ముఖ్యమైన పనులలో జాప్యం చోటు చేసుకుంటుంది.

**వృషభం :** మధ్యవర్తిగా వ్యవహరించి ఒక శుభకార్యాన్ని సానుకూల పరుస్తారు.

**మిథునం :** ధనాదాయ మార్గాలు కలిసి వస్తాయి. మేలు కలిగించే ఉత్తర్వులను అందుకోగలుగుతారు.

**కర్కాటకం :** మీ సలహాలు, సూచనలు సమాజంలోని ఉన్నత స్థాయి వర్గం వారు తీసుకుంటారు.

**సింహం :** మీలోని ప్రతిభాపాటవాలకు తగిన విధంగా అవకాశాలు అందివస్తాయి.

**కన్య :** ప్రతిష్టాత్మకమైనటువంటి సంస్థలలో సభ్యత్వం లభిస్తుంది. సొంత నిర్ణయాలు లాభిస్తాయి.

**తుల :** జ్యోతిష్యం, వాస్తు వంటి సనాతన సాంప్రదాయ విద్యలపైన మక్కువ చూపుతారు.

**వృశ్చికం :** అలంకార సామాగ్రి, గృహోపకరణ సామాగ్రి వ్యాపారస్తులకు అనుకూలం.

**ధనుస్సు :** సర్దుకుపోయే వ్యక్తిత్వం వలన లబ్ధిని పొందుతారు. పాత ఋణాలు తీరుస్తారు. వస్తు లాభం.

**మకరం :** ఆదాయ, వ్యయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. సమర్ధర్మాన్ని పాటిస్తారు.

**కుంభం :** లక్కీడ్రాలు, స్పెక్యులేషన్స్ వంటి వాటికి దూరంగా ఉండటం మంచిది. వాహన యోగ సూచన.

**మీనం :** వృత్తి, ఉద్యోగాల పరంగా ఉన్నతిని సాధిస్తారు. శక్తిని మించి వాగ్దానాలు చేస్తారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# షణ్ముఖునికి షోడశాభిషేకాలు

## దర్శనానికి తరలివచ్చిన భక్తులు



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం స్కంద షష్టి, కృత్తిక కావటంతో సుబ్రమణ్యం స్వామి ఆలయాలు కిట కిటలాడాయి.

**నాలుగు చెరుగులా ఆధ్మాత్మికత:** పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళ హస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమార స్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోప తండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# దివంగత వంగవీటి రంగాకు సిఎం జగన్మోహనరెడ్డి నివాళి

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ తూర్పు నియోజకవర్గ పూర్వ శాసనసభ్యుడు, దివంగత వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి నివాళిని అర్పించారు. ఆ మేరకు ఆయన "ఎక్స్" సామాజిక మాధ్యమంలో ట్వీట్ చేసారు. వంగవీటి రంగా అసాధారణ వ్యక్తిత్వంగల మహానేత అన్నారు. ఆయన త్యాగం ఎన్నటికి మరువలేని దన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం రంగా చేసిన సేవలు మరువలేనివన్నారు. తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి ఆయన అత్యంత సన్నిహితంగా ఉన్నారన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆమరణ దీక్ష చేస్తున్న ఆయనను అరాచకవాదులు హత్య చేయడం దారుణమన్నారు. ఈ ఘాతుకాన్ని ప్రజలు మరవ రన్నారు, రంగా ఆశించినట్లుగానే తమ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామ కృష్ణారెడ్డి వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులు విజయసాయిరెడ్డి, ఎంఎల్‌సీ ఉమారెడ్డి వెంక టేశ్వరరావు, మాజీ మంత్రి పేర్నినాని, విజయవాడ నగర ఎంఎల్‌ఏలు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు నివాళులర్పించారు.

# బిసి కులాలకు ప్రభుత్వం పెద్దపీట: మంత్రి పెద్దిరెడ్డి

**మదనపల్లె, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** బిసి కులాలకు కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భగనులశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం అన్నమయ్యజిల్లా మదనపల్లెకు సమీపంలోని రామ్‌తులసి కళ్యాణ మండపంలో శ్రీభక్త కనకదాస్ 536వ జయంతి వేడుకలు రాష్ట్ర కురబ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిలు హాజరయ్యారు. తొలుత మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరుజిల్లా అయిన కుప్పంలో ఇటీవలే కనకదాస్ విగ్రహావిష్కరణ చేయడం జరిగిందన్నారు. భక్త కనకదాస్ జయంతిని ప్రతి ఏటా జరుపుకోవాలన్నారు. తిమ్మప్పగా జన్మించి ఆయన భక్త కనకదాస్‌గా మారారన్నారు. కనకదాస్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కురబ కులంలో అంత గొప్ప వ్యక్తి పుట్టడం అదృష్టమన్నారు. భక్త కనకదాస్ విగ్రహ ఏర్పాటు, ఆవిష్కరణకు అన్ని విధాల తోడుగా ఉంటామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. 14ఏళ్ళుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు బిసిలకు చేసిందేమీ లేదన్నారు. 45సంవత్సరాల నా రాజకీయ జీవితంలో పేదల కోసం ఈ స్థాయిలో పనిచేసిన ముఖ్యమంత్రిని చూడలేదన్నారు. ఐదేళ్ళ పాలనలో రెండు సంవత్సరాలు కరోనాతో కూరుకుపోయామని, మూడేళ్ళల్లో ఈ స్థాయిలో అభివృద్ధి చేసి చూపించడం జరిగిందన్నారు. మరో ఐదేళ్ళు ముఖ్యమంత్రిగా జగనన్న ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపుతారన్నారు. అనంతరం రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య మాట్లాడుతూ కురబలు నీతి నిజాయితీకి మారుపేరన్నారు. వైకాపా ప్రభుత్వానికి కురబలు ఎల్లవేలలా అండగా ఉంటారన్నారు. మళ్లీ వచ్చే ఎన్నికల్లో కురబలు అందరూ వైకాపాను ఆదరించాలన్నారు. ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కురబల సంక్షేమం కోసంఅనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాజకీయంగా కూడా కురబలకు సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కురబలు అందరూ జగనన్నను ఆశీర్వదించాలన్నారు. మంత్రి పెద్దిరెడ్డికి, రాజ్యసభ సభ్యులకు కురబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మేళా తాలలతో ఘనంగా స్వాగతం పలికారు. తొలుత కనకదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన కురబ సంఘం ననాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. సభ విజయవంతం కావడంతో కురబ సంఘం నాయకుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా హాజరైన అతిధులుగా కంబళ్ళు, మెమోంటోలతో జబ్బల కుటుంబీకులు ఘనంగా సత్కరంచారు. ఈ కార్యక్రమానికి మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాలకు చెందిన నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ 2022లో పలు సెక్షన్లకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ 2022లో పలు సెక్షన్లకు వ్యతిరేకంగా ఏపీ హైకోర్టులో కర్నూలు జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం పిటిషన్ దాఖాలు చేసింది. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రాజ్యాంగంలో 300ఏ విరుద్దమని పిటిషన్ దాఖలు చేశారు. రెవెన్యూ అధికారులకు సుమోటోగా ప్రజల ఆస్తులపై విచారణ జరిపే అధికారం ఇవ్వడం వల్ల ఆస్తి హక్కులు కోల్పోయే అవకాశం ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. వారసత్వ హక్కులను నిర్ణయించే అర్హత రెవెన్యూ అధికారులకు ఇవ్వడం న్యాయం వ్యవస్థ అధికారాలను తీసుకోవడమేనని, ఇది ఇండియన్ సాక్సెషన్ యాక్టుకు విరుద్ధం అని పిటిషన్ పేర్కొన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ 2022కు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఇప్పటికే ఆందోళన చేస్తున్నారు. ఈ మేరకు హైకోర్టు సీనియర్ కౌన్సిల్ యలమంజుల బాలాజీ పిటిషన్ దాఖలు చేశారు.

# జాతి సమైక్యతను చాటిన సర్వధర్మ సమ్మేళనం



గజల్ శ్రీనివాస్ కు జాతీయ సమైక్యతా పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న పీఠాధిపతి తాజ్‌బాబా

## - ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన గజల్ శ్రీనివాస్ జాతీయ సమైక్యతా పురస్కారం

**అనంతపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన శ్రీ బాబయ్య స్వామి ఉరుసు మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన జాతీయ సమైక్యతా పురస్కారాలు ప్రధానోత్సవంలో సర్వధర్మ సమ్మేళనం జాతి సమైక్యతను చాటింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గజల్ శ్రీ నివాస్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పెనుకొండ దర్గా వంశపారపర్య పీఠాధిపతి తాజ్ బాబా అధ్యక్షతన దక్షిణ భారతదేశంలో సుప్రసిద్ధి గాంచిన పెనుకొండ హజరత్ బాబాఫక్రుద్దీన్ దర్గా 751వ ఉరుసు సందర్భంగా దర్గా సందల్ మహల్ సమీపంలో సర్వమత సమ్మేళ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజల్ శ్రీనివాసున్ పాల్గొన్నారు. తన గజల్స్ ద్వారా మానవులంతా ఒక్కటేనని కులం, మతం, జాతి వే రైనా మనం కొలిచే దేవుడొక్కడే అని ఆయన సందేశాన్ని ఇచ్చారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పీఠాధిపతి తాజ్ బాబా మనందరికీ ఆదర్శమన్నారు. అనంత సాహిత్య అకాడమీ, యునైట్ టిప్పు సుల్తాన్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గజల్ శ్రీనివాస్‌కు జాతీయసమైక్యతా జీవన సాఫల్య పురస్కారాన్ని తాజ్‌బాబా అందించారు. ఎమ్మెల్సీ షేక్ మహ్మద్ ఇక్బాల్, డియస్‌పి హుస్సేన్ పీరా, శ్రీనివాసులు, తహశీల్దార్ నాగరాజు, ఉత్తమ సామాజిక కార్యకర్త జెఇ వెంకటస్వామి, విద్యాప్రధాత మోహిందర్ జీత్‌సింగ్, ఉత్తమ ఐక్య సిక్కు సామాజిక కార్యకర్త డాక్టర్ హేమలత, జనాబ్ హాజీ ఇబ్రహీం సాబ్, జనాబ్ ఎన్.ఆరిఫ్‌అలీ, మొహ్సిన్-ఇ-కయేనాథ్ ఫౌండేషన్, జనాబ్ మౌలానా సయీద్ బాఖావి, ఉత్తమ సామాజిక కార్యకర్త, ఇందాద్ తదితరులకు జాతీయ సమైక్యతా పురస్కారాలను అనంత సాహిత్య అకాడమీ అధ్యక్షులు జాబిలిచాంద్‌బాషా, ఆలిండియా టిప్పుసుల్తాన్ యునైటెడ్ అధ్య క్షులు ఉమర్ ఫరూక్, ఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి జై శంకర్ గురూజీ, మాజీ సర్పంచు శ్రీనివాసులు, తెలుగు, ఉర్దూ కవులు పాల్గొన్నారు.


## DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No. OA 04/2020**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules 1993.**

**Union Bank of India**
**AU Campus Branch, Viskhapatnam-530003**
VS
**M/s. Ayyappa Enterprises**
To

**Defendant 1 : M/s Ayyappa Enterprises,** Prop. Dwaramudi Saiyeesh Reddy, S.No. 90/1, 93/1, Rampuram, Pendurthi, Visakhapatnam

**Defendant 2 :** Sri Dwaramidi Saiyeesh Reddy, S/o Late Sri Satyanarayana Reddy, MIG-II-352, Rajeev Nagar, Kurmannapalem, Visakhapatnam-530046.

**Defendant 3 : Sri Lakshmibai Dwaramudi,** Flat No. 102, Ground Floor, Sri Sai Apartments, Vayaputra Layout, Bakkannapalem, Madhurawada, Visakhapatnam-530028.

**PAPER PUBLCATION**

Whereas **O.A.No. 4/2020** was listed before Hon'ble Registrar on **10-01-2024**

Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.10,372.959/-** (Application along with copies of doucments etc annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under :-

(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.

(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, expect in the ordinary course of his business any of the assets over which security interests is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.


You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on **10-01-2024** at **10.30 a.m.** failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this date 14-12-2023**

**Signature of the Officer Authorised to issue Paper Publication**


# ధూర్జటి శ్రీకాళహస్తి మహాత్మ్యంకు వచన రూపం!

## కె.యస్ రామారావు కృషి సఫలీకృతం



ఈవో కెయస్‌రామారావు రూపొందించిన మహాకవి ధూర్జటి శ్రీకాళహస్తి మహత్మ్యవచనం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి అంటే ధూర్జటి మహాకవి శతకం గుర్తుకు వస్తుంది. అలాంటి పద్యకావాన్ని పండిత పామరులకు అర్ధమయ్యే రీతిలో తీసుకురావాలని ఇక్కడ ఆర్‌డిఓగా పని చేసి ప్రస్తుతం విజయవాడ దుర్గామల్లేశ్వర ఆలయ ఇఓగా ఉంటూ శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కె.యస్.రామారావు యోచించారు. ఆయన ఆలోచనలను స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో పంచుకున్నారు. దాంతో ధార్మికత పై శ్రద్ధ ఉన్న శాసనసభ్యుడు వెంటనే స్పందించారు. దాంతో పురాతన కాలం నాటి ధూర్జటి శతకానికి' వచన రూపం లభించింది.

**ధూర్జటి పద్యకావాన్నికి వచన రూపం:** శ్రీకాళహస్వీరుని మహాత్మ్యానికి తొలి తెలుగు గ్రంధం మహాకవి ధూర్జటి రచించిన శ్రీకాళహస్తి మహాత్మ్యం. ఇది పద్యకావ్యం. అతులిత మాధురీమహిమను తన పద్యాలలో నిలిపి అక్షరార్చన గావించిన మహాకవి, ముక్తికవి ధూర్జటి. ఈ పద్యకావాన్ని వచన రూపంలో తీర్చి దిద్ది సామాన్యులకు అందుబాటులో తీసుకురావటానికి ఇఓ కె.యస్.రామారావు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కృషి అభినందనీయం అన్నారు. ఈ వచన కావ్యం రూపకల్పనలో శ్రీకాళహస్తి క్షేత్ర పరిరక్షణ సమితికి చెందిన బ్రహ్మశ్రీ సింగరాజు ప్రకాశం శాస్త్రి, నాగరాజశెట్టి, రామకృష్ణ సహకారం తీసుకున్నారు. ఈ మహాకావ్యానికి వచన రూపం కల్పించుటకు బహుగ్రంధ కర్త విశ్రాంత తెలుగు అధ్యాపకులు పాలకోడేటి జగన్నాధరావును సంప్రదించారు. ఆయన అంగీకరించారు.

**భక్తులకు పుస్తక ప్రసాదం:** మహాకవి, శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్ట దిగ్గాజాలలో ఒకరైన ధూర్జటి విరచితమైన పద్యకావ్యం 'శ్రీకాళహస్తి మహాత్మ్యం'ను తెలుగులో అనువందించుటకు పాలకోడేటి జగన్నాధరావు అంగీకరించగా దానికయ్యే ఖర్చును శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి భరించి శివభక్తులకు 'పుస్తక ప్రసాదం'గా అందించుటకు నిర్ణయించారు. 103 పేజీల తెలుగువచన గ్రంధంలో ఇష్ట దేవతా స్తుతి శ్రీకాళహస్తీశ్వర ప్రార్ధన, జ్ఞాన ప్రసూనాంబ స్తుతి కాలభైరవ స్తుతి, దుర్గాస్తుతి, భక్తకన్నప్ప, మధురాపుర వర్ణన, శ్రీకాళహస్తిలో వేశ్యకన్యల వృత్తాంతాలను, సూర్యాస్తమయ వర్ణన, చంద్రోదయ వర్ణన చక్కగా పొందుపరచారు. ప్రతిఒక్కరికి అర్థమయ్యేరీతిలో వచన రూపంలో ధూర్జటి పద్యకావ్యానికి శ్రీకారం చుట్టారు. దీనిని శివభక్తులకు 'పుస్తక ప్రసాదంగా' అందిస్తున్నారు.

# భక్తులకు అందుబాటులో 'గోవిందకోటి' పుస్తకాలు

**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మవ్యాప్తికి యువత, చిన్నారుల్లో భక్తిభావం పెంపొందించే లక్ష్యంతో రామకోటి తరహాలో 25ఏళ్ళలోపు యువత "గోవిందకోటి" రాయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక పుస్తకాలను ముద్రించింది. ఈ పుస్తకాలను మంగళవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ,టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులు ,జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, టిటిడి పిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలిసి ఆవిష్కరించారు. రామకోటి తరహాలో గోవిందకోటి రాసిన వారికి వారి కుటుంబసభ్యులకు 6మందికి విఐపి బ్రేక్ దర్శనం కల్పించే విధంగా ఈ ఏడాది సెప్టెంబర్‌లో చైర్మన్ కరుణాకర్‌రెడ్డి సారథ్యంలోని బోర్డు నిర్ణయించింది. ఇందుకు అవసరమైన గోవిందకోటి పుస్తకాలను భక్తులకు టిటిడి ముద్రించింది. 200 పేజీలు ఉన్నఈ గోవిందకోటి పుస్తకం 111 రూపాయలుగా నిర్ణయించింది. ఒక్కో పుస్తకంలో 39,600 వంతున 26 పుస్తకాల్లో 10,01,116సార్లు గోవిందనామాలు రాయాల్సి ఉంది. వీరికి విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తారు. 253 గోవిందకోటి పుస్తకాలలో కోటిసార్లు రాసిన 25ఏళ్ళలోపు వారికి వారి కుటుంబంతో కలసి ఒకసారి తిరుమలేశుని బ్రేక్ దర్శనం ,వసతి కల్పిస్తారు. అలాగే రాష్ట్రంలో ఎల్‌కెజి నుండి పిజి వరకు చదివే విద్యార్థులకు శ్రీవారి పుస్తకప్రసాదంగా 20పేజీల భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేయడానికి ఆవిష్కరించారు.

## ప్రజలకు శుభాలు కలగాలి: సినీనిర్మాత అంబికాకృష్ణ


**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంక టేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్ధించినట్లు ప్రముఖులు ఆకాంక్షించారు. తెలంగాణా ఎమ్మెల్యే యశస్విని, సినీనిర్మాత అంబికాకృష్ణ వేర్వేరుగా మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలుఅందుకున్నారు.

# అవినీతిని వైఎస్సార్సీ వ్యవస్థీకృతం చేసింది: గిడుగు రుద్రరాజు

**విజయవాడ, డిసెంబర్ 26, ప్రభాతువార్త' :** వైసిపి అవినీతిని వ్యవస్థీకృతం చేసిందంటూ ఏపిసిసి ఛీఫ్ గిడుగు రుద్రరాజు ధ్వజమెత్తారు. విజయవాడ ఆంధ్రరత్నభవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంలో దీర్ఘకాలం పనిచేసిన తహసీల్దార్‌స్థాయి వ్యక్తి వైసిపి ప్రభుత్వ అవినీతిని తెలియచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుండో ప్రశ్నిస్తోందన్నారు. ల్యాండ్, శ్యాండ్, లిక్కర్‌లతో కోట్లాది రూపాయల ముడుపులు వైసిపి పెద్దలకు అందుతున్నాయని రుద్రరాజు ఆరోపించారు. డిజిటల్ మనీ అంటూ ఆర్భాటం చేసే ప్రధాని మోడీకి వైసిపి ప్రభుత్వ అవినీతి, మోసాలు కనిపించడం లేదా అని తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. తహసీల్దార్ స్థాయి వ్యక్తి చెప్పినవన్నీ నిజాలేనని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. మంత్రులు, ఇతర ఉన్నతాధికారులు వచ్చినపుడు దిక్కులేని పరిస్థితుల్లోనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వం సుమారు 11 లక్షల కోట్లు అప్పుల్లో వున్నాయన్నారు. కానీ సిఎం జగన్‌తో పాటు మంత్రులు, కొందరు ఎమ్మెల్యేలు మాత్రం చాలా ధనవంతులని ఎద్దేవా చేశారు. వ్యవస్థలో వున్న లోపాలు సరిచేయకుండా దానిని బయటకు చెప్పిన వ్యక్తుల్ని శిక్షించడం వల్ల ఉపయోగం లేదన్నారు. సిఎం జగన్ వ్యవహారశైలి రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే అర్థమయ్యిందని, మెరుగైన పాలనకు అవినీతిని రూపుమాపాలంటే హస్తం గుర్తుకు అవకాశమిచ్చి ఓటేయాలన్నారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధి, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యరావ్ ఠాకూర్ ఆధ్వర్యంలో డిసెంబర్ 27న బుధవారం ఢిల్లీలో సమన్వయ కమిటీ సమావేశం జరుగుతుందని 30 మంది ముఖ్యులతో జరిగే ఈ సమావేశంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంతోపాటు ఎన్నికల్లో విజయం సాధించడానికి కావాల్సిన చర్చలు జరుగుతాయన్నారు. మంగళవారం జరిగిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ బూత్‌స్థాయిలో యూత్‌కాంగ్రెస్ పటిష్టంగా పనిచేయాలన్నారు. ఏఐసిసి యూత్‌కాంగ్రెస్ ఇన్‌చార్జ్ అధ్యక్షుడు కృష్ణ ఆళ్వార్ మాట్లాడుతూ యువతకు ఎన్ని ఉద్యోగాలిచ్చారు, ప్రత్యేకహోదా ఏమయ్యింది, విద్యావ్యవస్థ బలోపేతానికి తీసుకున్న చర్యలను రాష్ట్రంలోని యువతకు వివరించి మళ్ళా వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగాలని వైసిపికి సవాల్ విసిరారు. అనంతరం మాజీ రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ, కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా వర్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షుడు మస్తాన్ వలీ, సుంకర పద్మశ్రీ, రక్ష రామయ్య, మమత నాగిరెడ్డి, నగరాధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు, శివాజీ, ఖుషీదాబేగం, ఇమాన్ పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇవ్వక .. ఆడుదాం ఆంధ్ర నా!? - సిఎం జగన్‌పై తెలుగుయువత ఆగ్రహం

**తిరుపతి,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** నాలుగున్నరేళ్ళ వైసిపి ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగఅవకాశం కల్పించక, ఉపాధి లేక అవస్థలు పడుతుంటే....ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతో ఆనందంగా "ఆడుదాం ఆంధ్ర"అంటూ క్రీడలు నిర్వహించడం సిగ్గుచేటని తెలుగుయువత రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు మండిపడ్డారు. పరిపాలన చేతగాని ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, అధికార దాహంతో అన్ని వర్గాల ప్రజలను ఆడుకున్నాడని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో వేలాదిమంది నిరుద్యోగయువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని, వందలపరిశ్రమలు రాష్ట్రాన్ని వదలిపోయాయని, రాష్ట్రంలో ఉద్యోగాలు లేక ఉపాధిలేక వలసకూలీలుగా యువత మారారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుల జీవితాలను నాశనం చేస్తున్నారని విమర్శించారు. సాక్షాత్తు ఆ శాఖమంత్రి ఏ క్రీడలో ప్రావీణ్యం కలిగి ఉందో చెప్పాలని, ఆ శాఖను ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. అన్ని వర్గాల వాళ్ళు న్యాయం కోసం, పనికి తగిన వేతనం కోసం ఆందోళన చేస్తుంటే పరిష్కరించాల్సిన ప్రభుత్వం, సిఎం జగన్ ఆడుదాం ఆంధ్ర చేపట్టడం సిగ్గుచేటని విమర్శిస్తూ తెలుగుయువత నాయకులు రవినాయుడు, తోటవాసు, కరణం సందీప్, శ్రీనివాస్‌యాదవ్, రంజిత్, శ్రీరాంబేబి, లోకేశ్‌రాయల్ పోస్టర్లుఆవిష్కరించారు.




Vi

## మాతో చెప్పండి

మేము మీకు సాధ్యమైనంత మెరుగైన సేవలను అందించాలని ప్రయత్నిస్తుంటాము. కారణం ఏదైనా సరే, మేము అందించే సేవలతో మీరు సంతృప్తిగా లేకుంటే లేదా ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి మమ్మల్ని సంప్రదించండి. సాధ్యమైనంత త్వరగా మేము పరిష్కరిస్తాము.

**Vi కేర్**

మీరు సంవత్సరంలోని అన్ని రోజులు, అన్ని సమయాలలోనూ అనగా 24 గంటలూ మమ్మల్ని Vi కేర్ పై సంప్రదించవచ్చు. ఏవైనా ఫిర్యాదులు లేదా సర్వీసు అభ్యర్థనలు ఉంటే, దయచేసి మా కస్టమర్ కేర్ నంబర్ 198 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి. మా ఉత్పత్తులు మరియు సర్వీసుల వివరాల కోసం, దయచేసి డయిల్ చేయండి *199# మరియు మీ అకౌంట్ వివరాల కోసం, సాధారణ సమాచారం నంబర్ 199 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి మీ Vi మొబైల్ ఫోన్‌తో. వ్యక్తిగత సహకారం కోసం మీరు మా కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడవచ్చు. ఖాతాకు సంబంధించిన సమాచారం, ప్లాన్స్, బిల్లు చెల్లింపులు, మరింత సమాచారం కోసం గూగుల్ ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుంచి Vi యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. Vi ఖాతా, అత్యుత్తమ ఆఫర్స్, ఇంకా మరిన్ని అప్‌డేట్స్ కోసం 9654297000 పైన వాట్సాప్ ద్వారా మమ్మల్ని సంప్రదించవచ్చు.

**VAS డియాక్టివేటింగ్ ప్రక్రియ**

మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్న వ్యాల్యూ యాడెడ్ సర్వీసులను IVR లేదా SMS ద్వారా సులభంగా డియాక్టివేట్ చేయవచ్చును.

- మీరు మా టోల్-ఫ్రీ నంబర్ 155223కి ఫోన్ చేయవచ్చు. భాషను ఎంచుకున్న తర్వాత, డియాక్టివేట్ ఎంపికతో సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితాను తెలియజేయడం జరుగుతుంది.
- ప్రత్యామ్నాయంగా, మీరు 155223కి STOP అని SMS చెయ్యవచ్చును. బదులుగా సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితా SMS ద్వారా పంపించబడుతుంది. మీరు డియాక్టివేట్ చేసుకోవలసిన సర్వీసుని ఎంచుకొని SMS చేయవలెను. మీ SMS అందిన సమయం నుండి 4 గంటలలోపు సర్వీసును డియాక్టివేట్ చేయబడుతుంది.

**సిమ్ వాడుకలో లేని యెడల వినియోగదారునికి సమాచారం**

- వాడుకలో ఉంచని ప్రీపెయిడ్ వినియోగదారులు అంటే, వరుసగా 90 రోజుల వ్యవధి వరకు ఇన్‌కమింగ్/ఔట్‌గోయింగ్ వాయిస్ లేదా వీడియో కాల్ ఔట్‌గోయింగ్ SMS, డేటా వినియోగం లేకుండా మరియు ₹20 లేదా అంతకుమించి బ్యాలెన్స్ ఉంటే, Vi ₹20 డెబిట్ చేసి మరియు ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్ (ఏఎన్‌ఆర్‌ఎస్) కింద వినియోగం లేని వ్యవధిని 1 నెల వరకు పొడిగిస్తుంది.
- బ్యాలెన్స్ ₹20 కంటే తగ్గేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది, దాని తర్వాత నంబర్ శాశ్వతంగా డిస్కనెక్ట్ చేయబడుతుంది.
- ₹20 చెల్లించి వినియోగదారులు డిస్కనెక్షన్ అయిన 15 రోజులలోపున నంబర్‌ని తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు.
- పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు నామమాత్రపు ఛార్జీలు ₹150/3 నెలలకు మాత్రమే చెల్లించి వారి నంబర్‌ని సురక్షితం చేసుకోవచ్చు.

**అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు**

Vi కేర్ అందించిన పరిష్కారంతో మీకు సంతృప్తి కలగకుంటే, మా అప్పీలేట్ అధికారి శ్రీ.ఆనంద్ దాని, క్లస్టర్ బిజినెస్ హెడ్‌కి మీరు ఫిర్యాదు చేయవచ్చు, ఫిర్యాదు నంబర్‌ని తెలియజేస్తూ మా కస్టమర్ సర్వీస్ ఏజెంట్స్ ద్వారా 198 (టోల్-ఫ్రీ)/ 9948002240 పై కాల్ చేసి లేదా; appellate.ap@vodafoneidea.comకి ఈమెయిల్ చేసి లేదా శ్రీ.ఆనంద్ దాని, వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ ఆదిత్యా బిర్లా గ్రూప్ మరియు వొడాఫోన్ భాగస్వామ్యం, (CIN – L32100GJ1996PLC030976), Vi, 2వ అంతస్తు, వరుణ్ టవర్స్ II, బేగంపేట్, హైదరాబాద్– 500016 కి పోస్ట్ చేయడం ద్వారా, మీ ఫిర్యాదు పరిష్కరింపబడిన తర్వాత 30 రోజులలోపు అప్పీలేట్ ఫిర్యాదు నమోదు చేయవచ్చు. మీరు ఫిర్యాదు చేసిన ప్రతిసారి డాకెట్ నంబర్ మరియు ఫిర్యాదు పరిష్కరించడానికి పట్టే సమయం, SMS ద్వారా పొందుతారు. మరింత సమాచారం, ఇంకా నియమ మరియు నిబంధనల కోసం www.myvi.inకి లాగ్ ఆన్ అవ్వండి.

**రిజిస్టర్డ్ కార్యాలయం**

వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సుమన్ టవర్, ప్లాట్ నం. 18, సెక్టర్ 11, గాంధీనగర్– 382011, గుజరాత్
ఫో: +91 796671 4000/ఫ్యా: +91 79 2323 2251

Vi వెబ్‌సైట్: www.myvi.in
9848012345

లక్షలాది ప్రజల జీవితాలను దుర్భర దారిద్ర్యానికి గురిచేసి, నాశనం చేసే అస్తవ్యస్త రాజకీయాలు ప్రమాదకరం.

-గోథే

# రాక్షసక్రీడకు అంతంలేదా?


ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎందరు నేతలు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతున్నారు. వీటిలో కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక, వారిలో వారు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇంతగా కొనసాగుతున్నా పాలకులు ర్యాగింగ్ కారకులైన వారిపై నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థులు ఆందోళనకు దిగి ధర్నాలు, నిరసనలు చేయడంతో చర్యలు తీసుకున్నా ఆ తర్వాత గుట్టుచప్పుడు కాకుండా ఉపసంహరించిన సంఘటనలు కోకొల్లలు. చాలా స్పష్టమైన సాక్ష్యాలతో వెలుగు చూసినప్పుడు కూడా వాటిని న్యాయస్థానం ముందుపెట్టి చట్టప్రకారం శిక్షలు వేయించడంలో అధికారులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ర్యాగింగ్ భూతాన్ని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి పారద్రోలేందుకు 1997లో తీసుకువచ్చిన చట్టం నేటికీ కాగితాల్లోనే పరిమితమవుతున్నదేమోననిపిస్తున్నది. ర్యాగింగ్ అనండి, వేధింపులు అనండి వీటి కారణంగా గతంలో నాగార్జున యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్న ఒక విద్యార్థిని బలవంతపు మరణానికి పాల్పడింది. ఈసంఘటన బయటపడకుండా చేయగలిగినదంతా కొందరు అధికారులు చేయగలిగారు. కానీ తోటి విద్యార్థులు స్పందించి నోరు విప్పడంతో ఒక్కొక్కటి వెలుగుచూసింది. ఆలస్యంగానైనా ఆనాటి ప్రభుత్వం విచారణకు ఒక కమిటీని వేసింది. ఈ సందర్భంగా మృతి చెందిన విద్యార్థిని తాను ఏపరిస్థితిలో ఆత్మహత్య చేసుకుంటున్నదో తండ్రిని ఉద్దేశిస్తూ ఆమె రాసిన వ్యాఖ్యలు ఎంతటి పాషాణహృదయాలకైనా కన్నీళ్లు తెప్పిస్తాయి. ఆమె చివరిగా తన చావుకు కారణం ఎవరో వాళ్లకు తెలుసు. వాళ్లు తెలుసుకుంటే చాలు. ఇంకెవరిని నాలా బాధపెట్టకూడదు అని ఆ డైరీ రాసి కన్నుమూసింది. ఆ తర్వాత కూడా తెలుగు రాష్ట్రాల్లో ఈ ర్యాగింగ్ వికృత క్రీడ ఏమాత్రం ఆగడంలేదు. మొన్నశనివారం వరంగల్‌లో ఒక ప్రొఫెషనల్ కాలేజీలో ర్యాగింగ్ బయటపడింది. సస్పెన్షన్ లాంటి చర్యలు తీసుకున్నట్లు చెప్తున్నారు. అంతకుముందు కూడా అక్కడే సీనియర్ వేధింపులు భరించలేక పిజి చేస్తున్న విద్యార్థిని బలవంతపు మరణానికి పాల్పడింది. ఇలా అప్పుడప్పుడు బయటపడుతూనే ఉన్నాయి. కంటితుడుపు చర్యలు తీసుకుంటున్నారు. వాస్తవంగా ర్యాగింగ్ అనేది ముందుగా ఇంజినీరింగ్, మెడికల్ వంటి ప్రొఫెషనల్ కళాశాలల్లో 19వ శతాబ్దంలోనే ఆరంభమైనట్టు చెప్తారు. రానురాను కళాశాలలన్నింటికి పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించు కొని కాలేజీలో అడుగుపెట్టిన విద్యార్థులకు బెరకు, భయం పోగొట్టడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైనా అది శృతిమించి కొందరు విద్యార్థులకు ప్రాణాంతక వికృత క్రీడగా మారి పోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కు కొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేత మనసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తుపదార్థాలు, ఇతర బలహీనతలు తోడు కావడంతో ఈ అమానుషత్వం పరాకాష్ఠకు చేరింది. ఇప్ప టికే ఎంతోమంది మెరికల్లాంటి విద్యార్థులు బలైపోయా రు. అకారణంగా ఉజ్వల భవిష్యత్ ఉన్న పిల్లలను కోల్పో యిన ఆ కుటుంబాల గర్భశోకం ఎలా తీరుతుందో పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. ర్యాగింగ్‌కు భయపడి మరెందరో విద్యార్థులు ఏకంగా విద్యాభ్యాసానికి స్వస్తి చెప్తున్న సంఘటనలు చాలా ఉన్నాయి. ర్యాగింగ్‌ను అదుపు చేయడానికి పాలకులు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. తర్జన భర్జనలు చాలా జరిగాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమగ్రమైన చట్టమే తీసుకువచ్చారు. ఆ చట్టప్రకారం వేధింపులకు గురి చేసినా ఆరునెలల జైలుశిక్షతో ప్రారంభమై అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువు అయితే ఐదేళ్ల జైలుతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకులైనా, ఆత్మ హత్యలకు ప్రేరేపించినా జీవితకాలం పదేళ్లపాటు జైలు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. అన్నింటి కంటే మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయా విద్యాసంస్థల నుంచి తొలగించడమేగాక వారిని ఎక్కడ చేర్చుకోరాదని పటిష్టమైన చట్టమే చేశారు. చట్టమైతే చేశారు కానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేసే మనసు పాలకులకు లేకుండాపోతున్నది. అందుకే తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఈ రాక్షసక్రీడ పెరిగిపోతున్నది. సంఘటనలు జరిగినప్పుడు నాలుగైదు రోజుల పాటు అధికారులు, నేతలు హడావుడి చేయడం, ఆతర్వాత మరిచిపోవడం పరిపాటిగా మారిపోయింది. గత రెండు దశాబ్దాలుగా ఎన్ని ర్యాగింగ్ కేసులు జరిగాయి? ఎన్నింటిలో సమర్థవంతమైన దర్యాప్తు జరిపి తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందు రుజువు చేసి శిక్షలు వేయించగలిగారు? రికార్డులు పరిశీలిస్తే డొల్లతనం బయటపడుతుంది. కమిటీలు, దర్యాప్తులతో కాలక్షేపం చేయకుండా రాజకీయాలకు అతీతంగా ర్యాగింగ్‌పై పాల్పడేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకోగలిగితే ఈ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ దృఢసంకల్పం లేనప్పుడు ఈ చట్టాలు, చర్చలు, కమిటీలు దర్యాప్తులు అన్నీ నిష్ప్రయోజనమే.

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

మనలోని సహజశక్తులే మన అనారోగ్యానికి నిజమైన ఔషధాలు.



హిపొక్రేట్స్

# 'పత్రా'లలో ప్రజాభిమతం ప్రతిబింబించాలి

**ఇప్పుడు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కాదు. ప్రజల అభిమతం మేరకు ఆకాంక్షల మేరకు పాలన జరగాలి. కొత్తపాత్రలో రెండు పార్టీలు ఒదిగిపోవాలి. ప్రజల కోసం పనిచేయాలి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు ఎంతబలంగా పనిచేస్తే ప్రభుత్వాలు అంత బాధ్యతాయుతంగా పనిచేస్తాయి. కాబట్టి తెలంగాణ ప్రజలు తెలంగాణ కోసం పోరాడిన పార్టీని ప్రతిపక్షంగా వ్యవహరించాలని ఆదేశించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఒక అవకాశం ఇస్తూరాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబట్టే బాధ్యతను అప్పచెప్పారు. కాబట్టి రెండు పార్టీలు రెండు పక్షాలు ప్రజలకోసం బాధ్యతాయుతంగా పనిచేస్తారని ఆశిద్దాం.**

**డాక్టర్ తిరునహరి శేషు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఒక దశాబ్దం తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. తొలిసారి తెలంగాణ రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేస్తూ రాష్ట్ర శాసనసభలో చర్చకు పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మొదటి శ్వేత పత్రంలో బడ్జెట్‌లో కేటాయింపులు వాస్తవిక వ్యయం మధ్య అంతరం, రాష్ట్ర అప్పుల గురించి ప్రస్తావిస్తే రెండవ శ్వేత పత్రంలో మాత్రం విద్యుత్ రంగనష్టాల గురించి ప్రధానంగా ప్రస్తావించారు. అధికార పక్షం విడుదల చేసిన శ్వేతపత్రాలకు జవాబుగా ప్రతిపక్షం కూడా స్వేద పత్రం విడుదల చేసి తమ పాలనలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టామని ప్రభుత్వ శ్వేతపత్రాన్ని తిప్పి కొట్టే ప్రయత్నం చేసింది. గత ప్రభుత్వం తన పది సంవత్సరాల పాలన కాలంలో వివిధ మార్గాల ద్వారా పెద్దఎత్తున రుణాలను సేకరించడం వలన రాష్ట్రం అప్పుల కుప్పగా మారిపోయిందని ప్రభుత్వం శ్వేత పత్రంలో ప్రధానంగా చూపించే ప్రయత్నం చేసింది. పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వ బడ్జెట్, బడ్జెటేతర రుణాలు కలిపి ఐదు లక్షల 99వేల కోట్ల రూపాయలను సేకరించడం వలన రాష్ట్ర మొత్తం అప్పు ఆరు లక్షల 71 వేల కోట్ల రూపాయలుగా ఉందని ప్రభుత్వం చెబుతుంది. ఈ పది సంవత్సరాల కాలంలో రాష్ట్రరుణాలు 24.5శాతం పెరిగినాయి. ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంలోని మరొక కీలక అంశం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గత ప్రభుత్వం పది బడ్జెట్‌లను ప్రవేశపెట్టింది. బడ్జెట్‌లలో కేటాయింపులకి వాస్తవిక వ్యయానికి 20 శాతం అంతరం ఉందని ప్రస్తుతం చెబుతుంది. లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టినా వాస్తవిక వ్యయంలో మాత్రం తేడాలు ఉన్నాయి. పేద ప్రజలకు ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకి వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించినా ఖర్చు చేయలేదు. ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు కీలకమైన విద్య వైద్యరంగాలపై బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉన్నాయని ప్రస్తుత ప్రభుత్వం తన శ్వేతపత్రంలో పేర్కొంది. 13వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటు బడ్జెట్‌కి దిగజారిపోయిందని ప్రస్తుత ప్రభుత్వం చెప్పుంది. 10 సంవత్సరాలలో 14 లక్షల 80వేల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రతిపాదనలు చేస్తే వాస్తవంగా ఖర్చు చేసింది మాత్రం 12లక్షల 24వేల కోట్లరూపాయలే ప్రభుత్వం విడుదల చేసిన రెండో శ్వేతపత్రంలో తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలకి 1.14 లక్షల కోట్ల రూపాయల భారం ఉందని ప్రస్తుత ప్రభుత్వం చెప్పుంది. డిస్కముల నష్టాలు 62వేల కోట్ల రూపాయలు, విద్యుత్ సంస్థల అప్పులు 78వేల కోట్ల రూపాయలు, 28వేల కోట్ల రూపాయల బకాయిలతో విద్యుత్ రంగాన్ని గత ప్రభుత్వం కోలుకోలేని దెబ్బతీసిందని ప్రస్తుత ప్రభుత్వం తన శ్వేత పత్రంలో పేర్కొంది. గత ప్రభుత్వం బడ్జెట్ నిర్వహణలో విద్యుత్ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో అప్పుల విషయంలో ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోవడం వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదని కొత్తగా




అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చెప్పుంది. ప్రభుత్వ శ్వేత పత్రాల ద్వారా గత ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలకి శాసనసభలో సమాధానాలు చెప్పిన గత ప్రభుత్వం ప్రస్తుత ప్రతిపక్షం నష్ట నివారణ చర్యలలో భాగంగా తమ పార్టీ కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో స్వేదపత్రం ద్వారా ప్రభుత్వ శ్వేతపత్రంలో వాస్తవాలఉ వక్రీకరించిందని మా పాలన కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టామని చెప్పే ప్రయత్నం చేసింది. మా పాలన పదేళ్ల ప్రగతి ప్రస్థానంలో విధ్వంసం నుండి వికాసం, సంక్షోభం నుండి సంక్షేమం వైపు రాష్ట్రాన్ని నడిపించామని చెప్పే ప్రయత్నం ప్రతిపక్షం చేసింది. మాపై కోపంతో రాష్ట్రాన్ని విఫల రాష్ట్రంగా చిత్రీకరించి రాష్ట్ర ప్రతిష్ట దిగజార్చటం వలన పెట్టుబడులు ఎలా వస్తాయి? అంతర్జాతీయ సంస్థలు ఎలా పెట్టుబడులు పెడతాయని ప్రతిపక్షం ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలోకి నెట్టే ప్రయత్నం చేస్తుంది. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం తక్కువగానే అప్పులు చేసిందని ఆఅప్పులతో, దరిదాపు 50 లక్షల కోట్ల రూపాయల సంపదను సృష్టించామని చెప్పుకునే ప్రయత్నం ప్రతిపక్షం చేస్తుంది. విద్యుత్ కేంద్రాలు, మెడికల్ కాలేజీలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ నూతన హాస్పిటల్స్, కలెక్టరేట్ భవనాల నిర్మాణం, సచివాలయం గురుకులాలు, మౌలిక వసతుల కల్పన ఆధ్యాత్మిక సంపద పెట్టుబడులతో రాష్ట్రంలో సంపద సృష్టించామని రాష్ట్రాన్ని విధ్వంసం నుండి వికాసంవైపు నడిపించామని గత ప్రభుత్వం తన స్వేదపత్రంలో చెపుతుంది. మా పాలన కాలంలో తెలంగాణ రాష్ట్రం ఆదాయం 14 లక్షల కోట్ల రూపాయలకు పెరగటమే కాదు. మూడు లక్షల 17వేల రూపాయల తలసరి ఆదాయంతో దేశంలోనే తెలంగాణని మొదటిస్థానంలో నిలబెట్టామని స్వేద పత్రంలో చెప్పారు. తెలంగాణ నిర్మాణంలో మీరు చూపించిన స్వేదం కంటే మీ అప్రజాస్వామిక రాజరికపాలన పోవాలని ప్రజలు భావించారు. కాబట్టే మీకు ప్రతికూల ఫలితం ఎదురైంది. గత ప్రభుత్వం రూపొందించిన టి.ఎస్.ఐపాస్, ఐటి పాలసీ కొంతమేరకు తెలంగాణలో సంపద సృష్టికి దోహదపడిందేమో కానీ మెజార్టీ ప్రజల సంక్షేమం పట్ల మీ ప్రభుత్వవైఖరి ప్రజలలో వ్యతిరేకతను మూటకట్టిందనే చెప్పాలి. పెన్షన్, బీమా, బందులతోటే ప్రజాసంక్షేమం అనే మీ భావనను ఆత్మగౌరవం మెండుగా ఉన్న తెలంగాణ ప్రజలు తిరస్కరించారని ఇప్పటికైనా గత ప్రభుత్వం గుర్తించాలి. అదే మొండి వాదనతో భవిష్యత్తు రాజకీయాలు చేస్తే ప్రజలు నమ్మరు అనే విషయాన్ని కూడా గ్రహించాలి. అయితే అధికారపక్షం శ్వేతపత్రంలో ప్రతిపక్షం స్వేదపత్రంలో చెబుతున్న విషయాలను తెలంగాణ శాసన సభ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో ప్రచారాస్త్రాలుగా చెప్పినవే. వాటిపైన ప్రజలు తమ స్పష్టమైన తీర్పుని ఇచ్చారు అనే విషయాన్ని రెండు పక్షాలు గుర్తించాలి. గత ప్రభుత్వం భౌతిక సంపదను సృష్టించడానికి ఆరాటపడినంతగా మానవ సంపద, దాని మనుగడపై దృష్టి పెట్టలేదు అనేది వాస్తవం. సచివాలయం కూలగొట్టి కట్టడానికి చూపిన శ్రద్ధ పేదల ఇళ్లపథకం పట్ల చూపలేదు. యువతఉపాధి, ఉద్యోగాల పట్ల చూపలేదు. కాబట్టే గత ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించి మార్పు కోరుకున్నారు. ఇప్పుడు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కాదు. ప్రజల అభిమతం మేరకు ఆకాంక్షల మేరకు పాలన జరగాలి. కొత్తపాత్రలో రెండు పార్టీలు ఒదిగిపోవాలి. ప్రజల కోసం పనిచేయాలి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు ఎంతబలంగా పనిచేస్తే ప్రభుత్వాలు అంత బాధ్యతాయుతంగా పనిచేస్తాయి. కాబట్టి తెలంగాణ ప్రజలు తెలంగాణ కోసం పోరాడిన పార్టీని ప్రతిపక్షంగా వ్యవహరించాలని ఆదేశించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఒక అవకాశం ఇస్తూరాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబట్టే బాధ్యతను అప్పచెప్పారు. కాబట్టి రెండు పార్టీలు రెండు పక్షాలు ప్రజలకోసం బాధ్యతాయుతంగా పనిచేస్తారని ఆశిద్దాం●

# ఆన్‌లైన్ ఉన్నా..'లైన్ల'లో నిల్చోవాల్సిందేనా?

**ఫిరోజ్ ఖాన్**

ప్రజాపాలన పేరుతో డిసెంబరు 28 నుంచి జనవరి 6 వరకు ప్రజల వద్దకు వెళ్తామని తెలంగాణ రాష్ట్ర కొత్త ప్రభుత్వం చెప్పింది. ప్రతిరోజు ఉదయం ఒక గ్రామంలో 8-12 గంటల వరకు, మధ్యాహ్నం మరో గ్రామంలో 2-6 గంటల వరకు గ్రామసభలు నిర్వహిస్తామని పేర్కొన్నది. అక్కడే ఆరు గ్యారంటీల అమలుకు దారఖస్తులను స్వీకరించి, అర్హులను ఎంపిక చేస్తామని వెల్లడించింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నీళ్లు, నీడ సౌకర్యాలు కల్పిస్తామని, రద్దీని కంట్రోల్ చేయడానికి, తొక్కిసలాట జరగకుండా ఉండడానికి పోలీసులు ఉంటారని చెప్పింది. ప్రపంచమంతా ఆన్‌లైన్ మయం అయ్యాక ప్రజలను గంటల తరబడి లైన్లలో నిల్చోబెట్టి దరఖాస్తులను స్వీకరించాల్సిన అవసరం ఎందుకొస్తున్నదో ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరమున్నది. ఆధార్ అప్‌డేట్‌ను అనధికారికంగా తప్పనిసరి చేయడంతో ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. ఒకరోజు టోకెన్ తీసుకోవడానికి, వారిచ్చిన తేదీ ప్రకారం వాటిని అప్‌డేట్ చేసుకోవడానికి రెండు రోజుల పాటు గంటల తరబడి లైన్లలో నిల్చుంటున్నారు. రేషన్ కార్డును కూడా అప్‌డేట్ చేసుకోవాలని చెప్పడంతో అక్కడకూడా అదే సమస్య ఎదురవుతున్నది. ప్రజలు రోజుల తరబడి పనులన్నీ విడిచిపెట్టి వీటి వెనుకాలే తిరగాల్సి వస్తున్నది. ఇప్పుడు సిక్స్ గ్యారంటీస్‌కు అర్హుల ఎంపిక పేరుతో ప్రభుత్వం మళ్లీ గ్రామసభలంటూ తేదీలు ఫిక్స్ చేయడం, గంటల తరబడి నిల్చునేలా చేయడం ప్రజలకు ఇబ్బందే. అర్హుల ఎంపికలో ఎలాంటి పక్షపాతం ఉండదని ఓవైపు ప్రభుత్వ పెద్దలు చెబుతున్నా 'కాంగ్రెస్' మార్క్ కనిపించేందుకే ప్రజాపాలన నిర్ణయం తీసుకున్నట్లు అర్థమవుతున్నది. అర్హులను ఎంపిక చేసేటప్పుడు గ్రామ, మండల, జిల్లా పార్టీ నాయకులు అక్కడే ఉండేలా ఇప్పటికే గాంధీ భవన్ నుంచి ఆదేశాలు వెళ్లినట్లు తెలిసింది. దీంతో పార్టీకి మైలేజ్ వస్తుందని ప్రభుత్వ పెద్దలు భావించినా, ఇక్కడే ప్రజలకు అసలు సమస్య ఎదురయ్యే అవకాశమున్నది. సర్పంచ్, కౌన్సిలర్, కార్పొరేటర్‌ను ఆహ్వానించాలని చెప్పినా' పార్టీ మార్క్' కోసం వారి సూచనలు పరిగణనలోకి తీసుకోకపోయే ప్రమాదమున్నది. దీంతో కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నాయకులు అధికారులపై పెత్తనం చెలాయించే అవకాశమూ కనిపిస్తున్నది. తద్వారా అర్హుల ఎంపికలో అక్రమాలు చోటుచేసుకునే అవకాశం లేకపోలేదు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇచ్చారు. 64 స్థానాల్లో ఆ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించారు. కానీ అదే సమయంలో 39 స్థానాలతో బిఆర్ఎస్, 8స్థానాలతో బిజెపి, 7స్థానాల్లో ఎంఐఎం గెలుపొందాయి. దీంతో సభలో ప్రతిపక్షం కూడా బలంగానే కనిపిస్తున్నది. ఇలాంటి సమయంలో పార్టీకి మైలేజీ తీసుకురావడానికి ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత ఇవ్వకుండా కుట్ర జరుగుతున్నదనే అనుమానం వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేని చోట ఓడిపోయిన అభ్యర్థులకు, పార్టీ నేతలకు ప్రాధాన్యత ఇస్తామని ఇప్పటికే పార్టీ పెద్దలు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. దీంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న చోట ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధికి కాకుండా పార్టీకి పెత్తనం ఇచ్చినట్లవుతుంది. దీంతో ప్రజల నిర్ణయాన్ని ప్రభుత్వమే ప్రశ్నించినట్లవుతుంది. ప్రభుత్వ ఉద్దేశ్యాలు మంచివైతే పథకాల కోసం లబ్ధిదారుల ఎంపికను ఎలాంటి డెడ్‌లైన్ లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలి. పార్టీలతో సంబంధం లేకుండా, పక్షపాతంగా వ్యవహరించకుండా అర్హులను ఎంపిక చేయాలి. పార్టీనేతలకు ప్రాధాన్యతనివ్వడం తప్పుకాకపోయినా ప్రతిపక్షం పేరుతో ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేల సూచనలను పట్టించుకోకపోతే ప్రజల ఎంపికను ప్రభుత్వం ప్రశ్నించినట్లే. ●

# కాశ్మీర్‌లో సహజ న్యాయానికి కత్తెర?

**నాదెండ్ల శ్రీనివాస్**

జమ్మూ-కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి హామీ ఇచ్చిన ఆర్టికల్ 370ను రద్దు చేసి, రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేసి, కేంద్ర పాలిత ప్రాంతం స్థాయికి కుదించిన మోడీ ప్రభుత్వం చర్యలు సబబేనంటూ సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. అయితే సుప్రీం కోర్టు తీసుకున్న ఈ చర్యలు జాతీయ సమైక్యతకు తీరని హానిని కల్గిస్తాయి. సుప్రీం కోర్టు తీర్పుతో అందరూ సృజనాత్మకంగా, కలిసికట్టుగా ఎదగడానికి వీలు కల్పించే సమాఖ్య చట్రానికి తూట్లు పడ్డాయి. ఒకే దేశం, ఒకే జాతి, ఒకే చట్టం పేరుతో జాతీయ స్థాయిలో భావోద్వేగాలు ప్రేరిపించి, భారతీయ సమాజాన్ని మొత్తంగా అతి తీవ్ర జాతీయవాదం వైపు, సైనికీకరణ మనస్తత్వం వైపు నడిపించడానికి ఆర్ఎస్ఎస్ సాగిస్తున్న ప్రయత్నానికి ఈ తీర్పు అండగా నిలబడుతుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 రద్దును సమర్థించిన సుప్రీం కోర్టు జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని నిరాకరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం రాజ్యాంగాన్ని తీవ్రంగా ఉల్లంఘించిన కార్యనిర్వాహకులను బాధ్యులను చేయడంలో సుప్రీం కోర్టు వైఫల్యాన్ని తేటతెల్లం చేసింది. అంతేకాక రాజ్యాంగం పట్ల ప్రజల విశ్వాసాన్ని కూడా సుప్రీంకోర్టు దిగజార్చింది. ఆర్టికల్ 370 జమ్మూ-కశ్మీర్‌కు సార్వభౌమాధికారాన్ని ఇవ్వలేదు, కానీ రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయడంలో ఇది కీలకమైనది. ఆర్టికల్ 370 ప్రకారం జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక రాజ్యాంగ రక్షణకల్పించడం అనేది సుప్రీంకోర్టు పేర్కొన్నట్లు కేవలం 'అసమాన సమాఖ్య' అంశం మాత్రమే కాదు, భారత దేశంతో కశ్మీర్ విలీన చరిత్రలో దాని మూలాలు ఉన్నాయి. ఆర్టికల్ 370 వంటి కొన్ని ప్రత్యేక హక్కులను కలిగి ఉన్న అనేక ఇతర రాష్ట్రాలు భారతదేశంలో ఉన్నాయి. కానీ దురదృష్టవశాత్తు సుప్రీం కోర్టు జమ్మూ, కశ్మీర్‌ను మాత్రమే అసమానత సమాఖ్య కేసుగా ప్రకటించింది. ఆపై అసమానతలను సరిదిద్దే పేరుతో, జమూకశ్మీర్ రాష్ట్ర హోదాను రద్దుచేసి, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించి కేంద్ర ప్రభుత్వ చర్యలను విస్మరించింది. జమ్మూ -కశ్మీర్‌ను రాష్ట్రంగా ఏర్పాటు చేసి నాలుగేళ్లు గడిచినా శాసనసభ ఎన్నికలు జరగకపోవడం మౌఖిక హామీ ఆధారంగా సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని నిర్దోషిగా ప్రకటించడం దుర్భష్టకరం. ఈచర్య రాజ్యాంగ ఔచిత్యాన్ని విస్మరించింది. రాజకీయ ప్రతిపక్షాన్ని, ప్రాథమిక హక్కులను అణచివేసే కశ్మీర్ లోయ నమూనా ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని తొసిపుచ్చేందుకు ఉపయోగించబడుతోంది. జమ్మూకశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం ముందుముందు మరింత పేట్రేగిపోతుంది. ఈ ఆర్టికల్ కశ్మీర్‌కు స్వతంత్ర హోదా కలిపిస్తుంది. రక్షణ, విదేశాంగ వ్యవహారాల్లో మినహా ఈరాష్ట్రానికి సంబంధించి ఏ చట్టం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఆరాష్ట్ర ప్రభుత్వ అనుమతితో మాత్రమే చేయాల్సి వుంటుంది. కానీ అలాంటి ప్రక్రియ యేదీ లేకుండా కేంద్రం ఏకపక్షంగా ఈ ఆర్టికల్‌ను రద్దుచేసింది. పైగా అక్కడ ప్రజా ప్రభుత్వమేదీ లేని సమయాన్ని, రాష్ట్రపతి పాలన ద్వారా తమనియంత్రణ కొనసాగుతున్న సమయాన్నీ ఒక అవకాశంగా తీసుకుని ఈ చర్యకు తెగబడింది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేకుండా చేయడానికి సన్నాహంగానే అక్కడ రాష్ట్రపతి పాలన విధించి ఈ దుర్మా




ర్గానికి ఒడిగట్టింది. కానీ సుప్రీంకోర్టు ఇవేవీ పరిగణలోకి తీసుకోకుండా అక్కడ ప్రభుత్వమే లేనప్పుడు ఇక అనుమతులకూ, అభిప్రాయలకూ ఆస్కారమే లేదన్నట్లుగా వ్యవహరించడం న్యాయమేనా? ఈ ఆర్టికల్ ద్వారా కశ్మీర్‌కు కొన్ని ప్రత్యేక హక్కులు కల్పించబడ్డాయి. అయితే ఇవన్నీ సుప్రీం ధర్మాసనం గమనంలో ఉన్నాయో లేవో తెలియదు గానీ ఇకపై దేశంలోని అన్ని రాష్ట్రాల వలనే జమ్మూ కశ్మీర్ కూడా అతి తన తీర్పులో వ్యాఖ్యానించింది. దీంతో 371 అధికరణం ద్వారా ఈశాన్య రాష్ట్రాలతో పాటు దాఖలు పడిన హక్కులు కూడా కశ్మీర్‌లకు లేకుండాపోతాయా అనేది ప్రశ్నార్థకంగా ఉంది. బ్రిటిష్ ఇండియా రూపుదిద్దుకున్న జాతీయ ఆకాంక్షలతో గానీ జాతీయోద్యమ ఆదర్శాలతోగానీ, రాజ్యాంగ రూపుకల్పనా ప్రక్రియతోగానీ ఏమాత్రం సంబంధం లేనిశక్తులు నేడు దేశాన్ని పాలిస్తున్నాయి. భిన్నత్వంలో ఏకత్వం భావనకు విరుద్ధంగా హిందూ రాష్ట్ర భావనను ప్రాచుర్యంలోకి తెచ్చిన సావర్కర్, హెగ్డేవార్ గోల్వాల్కర్ వంటి వారు అప్పట్లో తమ ప్రజల మద్దతును కూడగట్టుకోలేకపోయారు. గాంధీజీ, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మౌలానా అబుల్ కలామ్ అజాద్, భగత్ సింగ్, కమ్యూనిస్టులు అనేక అంశాలలో భిన్నాభిప్రాయాలు కలిగి ఉన్నప్పటికీ స్వాతంత్ర్యానంతరం భారత దేశం ఒక ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద దేశంగా, ఆధునిక, నాగరిక శాస్త్రీయ వివేచనగల సమాజంగా వుండాలని గట్టిగా భావించారు. మహమ్మదాలీ జిన్నా, సావర్కర్ ప్రతిపాదించిన ద్వి జాతి సిద్ధాంతాన్ని వారు గట్టిగా ఎదుర్కొన్నారు. బ్రిటీష్ పాలకుల విభజించి పాలించే కుటీల నీతిని ప్రతిఘటించారు. దేశ విభజన తప్పని పరిస్థితుల్లో జాతీయ నాయకత్వం విభజన గాయాలను త్వరితగతిన మాన్పే ప్రయత్నం చేసింది. స్వదేశీ సంస్థానాలలోని ప్రజా పోరాటాలను జాతీయోద్యమం గట్టిగా బలపర్చింది. సంస్థాన పాలకుల అభిప్రాయాల కంటే స్థానిక ప్రజల అభిప్రాయాలకే విలువ ఇవ్వాలని ఒక మౌలిక సూత్రానికి నాయకత్వం ప్రాధాన్యం ఇచ్చింది. 1935భారత చట్టం, 1947భారత స్వాతంత్ర్యచట్టం, రాజ్యాంగ పరిషత్తులో జరిగిన చర్చలు, రాజ్యాంగంలో పొందుపరిచిన అధికరణలు నాటి పరిస్థితులను తేటతెల్లంచేస్తాయి. జాతీయోద్యమ నాయకత్వపు ఆలోచనలను, అవగాహనలను ఆ నేపథ్యంలో పరిశీలించాల్సి వుంటుంది. అయితే అప్పట్లో సమాజాన్ని ఒప్పించడంలో విఫలమైన హిందూ రాష్ట్రవాదులు అనంతర కాలంలో నిర్వహిస్తూ వచ్చారు. ముఖ్యంగా జమ్మూ-కశ్మీర్ విషయంలో జాతీయోద్యమ నేతల వైఖరులను వక్రీకరించారు. నేతలమధ్య లేనిపోని వైరుధ్యాలను సృష్టించారు. వారిని నేరస్థులుగా చూపించారు. 370 అధికరణాన్ని బూచిగా చిత్రీకరించారు. కశ్మీర్ భారత్‌లో అంతర్భాగంగా వుండటానికి 370అవకాశం కల్పించిన వాస్తవాన్ని తల్లకిందులుగా ప్రచారం చేస్తూ వచ్చారు. ఇప్పటికే 370ను రద్దు చేసిన కేంద్రం నేడు వేలాది మంది రాజకీయ నేతలను నిర్బంధించి, వార్తా, ప్రసారాల సాధనాలను చివరకు న్యాయస్థానాల్ని కూడా నియంత్రించి, కమ్యూనికేషన్ వ్యవస్థలను బంద్‌చేసి, కశ్మీర్‌లో నేడు అంతా సవ్యంగానే వుందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. కానీ ప్రభుత్వచర్యలు సమస్యను మరింత సంక్లిష్టం చేసింది. ప్రజల మనోగతాన్ని గౌరవించాలన్న జాతీయోద్యమ ఆదర్శాన్ని నేటిపాలకులు తుంగలో తొక్కారు. ప్రజాభిప్రాయాన్ని సైనిక బలం ద్వారా అణచడానికి చూస్తున్నారు. ఇటువంటి చర్యల ద్వారాసమస్య పరిష్కారంకాదు. ఆపేరుతో మరిన్ని భావోద్వేగాలను సృష్టించడం, నియంతృత్వాధికారాలను కేంద్రీకృతం చేసుకోవడం, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చడం లక్ష్యంగా పాలకులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. పాలకుల కుట్రలను, తప్పుడు ప్రచారాలను ఎదిరించి, భారత రాజ్యాంగ మౌలిక భావనలను రక్షించుకోవడం మనముందున్న తక్షణ కర్తవ్యం●

# ప్రజావాక్కు



### పేలుడు పదార్థాల నిల్వ

**రాష్ట్రవ్యాప్తంగా** పేలుడు పదార్థాలు నిల్వచేసే గోదాములు అనేక చోట్ల నిర్వహించబడుతున్నాయి. గ్రానైట్, క్రషర్లు, తదితర మైనింగ్ నిర్వహణకు ఉపయోగించే పేలుడు పదార్థాల నిల్వచేసే గోదాముల పట్ల పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పేలుడు పదార్థాల నిల్వ చేసే గోదాముల నిర్వహణ పట్ల విధి విధానాలు, నియమనిబంధనలు ప్రకటించాల్సిన అవసరంఉంది. ఇక వరంగల్‌జిల్లా నల్లబెల్లిమండల కేంద్రంలో పేలుడు పదార్థాల నిల్వ చేసే గోదాముల నిర్వహణ ఆ నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారుతున్నది. ఈ నేపథ్యంలో పేలుడు పదార్థాలను నిల్వ చేసేందుకు నియమనిబంధనలు పాటిస్తున్నారా?అనేది అధికారులు పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

-కోగిల చంద్రమౌళి, వరంగల్‌జిల్లా

### సంక్షేమ పథకాలకు ధనమెక్కడిది?

**సంక్షేమ** పథకాలు అన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అమలు చేయడానికి సిద్ధపడుతూ ఉన్నాయి. దీనికి ధనం ఎవరిస్తున్నారు అని ప్రశ్నించుకుంటే ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజానాయకులుకానేకాదు. బడా వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, ధనికులు, పేదవర్గాల వారు అంతకన్నా కానే కాదు. అత్యధిక సంపన్నులను కాపాడటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తూనే ఉంటాయి. వారి నుండి పార్టీ ఫండింగ్ పొందడానికి ఆయా రాజకీయ పార్టీలు వారికి తగిన విధంగా సహాయం చేస్తూ ఉంటాయి. వారు పన్నులు చెల్లించడం లేదనేది నిజం. పేద వర్గాల వారి పేదరికం డెఫినిషన్ మారిపోయింది. రిచ్ పీపుల్ ఏమి అనుభవిస్తున్నారో, ఎలాంటి వస్తువులు వాడుతున్నారో పేదవారు కూడా అలాంటివే వాడుతున్నారు.

వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### అందరికి విద్యనందించాలి

విద్యలేనివాడు వింత పశువు. కనుక విద్యను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలి. విద్య ఒకేలాగ ఉండదు. అది మారుతుంది. సమాజంతోపాటు విద్య మారుతుంది. కనుక విద్యకు ప్రతిప్రభుత్వం మొదటి స్థానంఇవ్వాలి. సిలబస్ కఠినంతరం చేయాలి. సిలబస్ సులభంగా ఉంటే విద్యపై నిర్లక్ష్యం ఉంటుంది. పాస్‌మార్కులు నలభైశాతం నిర్ణయించాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### బాలికల చదువులపై ఆంక్షలు

**అప్ఘానిస్థాన్** తాలిబన్ పాలకులు చదువులపై వింత ఆంక్షలు విధించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బాలికలు కేవలం ఆరో తరగతితోనే తమ చదువులను ముగించాలని తాలిబన్ సర్కార్ ఆదేశించింది. రెండు దశాబ్దాలపోరాటం తర్వాతనాటో, అమెరికా సేనలు 2021సెప్టెంబర్‌లో అప్ఘానిస్థాన్ నుంచి నిష్క్రమించాయి. అనంతరం కొద్ది రోజులకే తాలిబన్ల కన్ను బాలికల చదువులపై పడింది. ఆరో తరగతి నుంచి చదవడానికి వీలు లేదని ఆంక్షలుపెట్టింది. 2022 డిసెంబర్‌లో ఈ నిషేధాన్ని విశ్వవిద్యాలయాలకు వర్తింపచేసింది. ఇలాంటి చర్యలు తీసుకుంటే తాలిబన్ ప్రభుత్వానికి అధికార గుర్తింపునివ్వడం సాధ్యపడదని ప్రపంచ దేశాలు హెచ్చరించినా తాలిబన్లు ఖాతరు చేయడం లేదు. తాలిబన్ల చర్యఉన్న చదువును చదవాలనే బాలికల ఆశలకు గొడ్డలిపెట్టు. యూనిసెఫ్ ప్రపంచ దేశాలు స్పందించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆంధ్రకి గమ్యం ఆరోగ్య సమాజం

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రవ్యాప్త క్రిడోత్సవం ఆడుదాం ఆంధ్ర. డిసెంబరు 26 నుండి ఫిబ్రవరి 10వరకూ వివిధ దశల్లో జరిగే ఈ ఆటల పండుగ దేశంలోనే వినూత్నం. రాష్ట్రంలో ప్రతీ గ్రామంలో ఆస క్తి ఉన్న పౌరులందరూ పాల్గొనే అవకాశం కల్పించిన ఆటల పోటీల ద్వారా లక్షలాదిమంది పాలు పంచుకోవడం బహుశా ఏ దేశంలోనూ జరిగి ఉండదు. ఆరోగ్య సమాజం ఏర్పాటు ధ్యేయం సాధనంలో ఈ కార్యక్రమం కీలకం కానుంది. మనదేశంలో క్రీడా సంస్కృతి రానురాను తగ్గిపోతోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల తారతమ్యం లేకుండా త్వరితంగా మాయమవుతుంది. ఫలితంగా ఎంతో క్రీడా శక్తి నిరుపయోగంగా మారుతోంది. నూరు కోట్ల ప్రజలున్నా అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు వేళ్ల మీద లెక్కించే సంఖ్యలో ఉండడం దీనికి సాక్ష్యం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### రుణాలు మంజూరు చేయాలి

**బడా వ్యాపారులను** కాకుండా చిరువ్యాపారులను సముచిత రీతిలో ప్రభుత్వంఆదుకోవాలి. చాలామంది చిరు వ్యాపారులు, ఈ చిన్నవ్యాపారంపైనే ఆధారపడి జీవిస్తుంటారు. ఇలాంటి వ్యాపారులకు బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు మంజూరు చేస్తే, వారికి ఆర్థిక స్వావలంబన కలిగి ఆర్థికంగా బలపడతారు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

27-12Pg5exHQ:Layout 1 1/1/02 6:21 AM Page 1



# రామమందిర ప్రారంభోత్సవానికి వామపక్షాలు దూరం

## స్పష్టత లేని కాంగ్రెస్ ధోరణి అద్వానీ, జోషిల హాజరుపై సందేహాలు




**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రామమందిరం ప్రారంబోత్సవ కార్యక్రమానికి పలువురు నేతలు వెళ్లకూడదన్న నిర్ణయాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా వామపక్షాలకు చెందిన నాయకులు అయోధ్య రామమందిర ప్రారంభోత్సవాన్ని వచ్చే సార్వత్రిక ఎన్నికలకోసం అధికార బిజెపి వాడుకుంటున్నదని మతాన్ని రాజకీయాలకు ముడిపెట్టడం వీలుకాదని అన్నారు. వీరంతా కూడా రామమందిర ప్రారంభోత్సవ ఆహ్వానాలను తిరసనకరించారు. సిపిఎం నాయకురాలు బృందాకారత్ మాట్లాడుతూ పార్టీ నిర్ణయాను సారం ఈ కార్యక్రమానికి వెళ్లకూడదని నిర్ణయిం చినట్లు తెలిపారు. మతపరమైన విశ్వాసాలు ఎవరికైనా ఉంటాయని అయితే రాజకీయాలతో ముడిపెట్టకూడదదని ఆమె పేరొనకన్నారురు. మతా న్ని రాజకీయాఆలకు ఆయుధంగా వాడుకోవడాన్ని తమ పార్టీ వనయతిరేకిస్తుందని కారత్ తెలిపారు. ఈవిమర్శలపై కేంద్రమంత్రి మీనాక్షి లేఖి మాట్లాడుతూ ఆహ్వానాలు అందరికీ పంపిం చామని, అయితే రాముడి నుంచి పిలుపు వచ్చిన వారంతా వస్తారని అన్నారు. కాంగ్రెస్ మాజీ నేత కపిల్‌సిబాల్‌మాట్లాడుతూ రాముడు తన గుండెల్లో ఉన్నాడని, అందువల్ల తాను ఈ వేడుకకు అత్యవసరంగా వెళ్లాలని భావించడంలేదని, ఎన్నికలకు ముందు బిజెపి తన బలప్రదర్శనకోసమే ఈ కార్యక్రమం ఏర్పాటుచేసిందన్నారు. రాముడు ప్రవచించిన సత్యాన్వేషణ, సర్వమత సహనం, త్యాగం, పరస్పర గౌరవం బోధించాడని, అయితే ఆచరణలో ప్రస్తుతం వాటికి విరుద్ధంగా నడుస్తున్నారని ఎద్దేవాచేసారు. సిపిఐ పార్టీ కూడా రామమందిర కార్యక్రమానికి హాజరుకావడంలేదని ప్రకటించింది. మతపరమైన కార్యక్రమాలను రాజకీయాలకు ముడిపెట్టడం, ఎన్నికలకోసం బలప్రదర్శనగా ఉందని అందుకే తమ పార్టీ హాజరుకావడంలేదని ప్రకటించారు. దీనిపై మహారాష్ట్ర డిపూనయటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ మీకు ధైర్యం ఉంటే అయోధ్యకు రావాలని వస్తే మేం మందిర ప్రాశస్త్యాన్ని స్వయంగా చూపిస్తామని అన్నారు. అయితే ఈకార్యక్రమానికి ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, ఆధిర్‌రంజన్‌చౌదరి వంటిసీనియర్లు వస్తారా లేదా అన్నదే ఇపుడు చర్చ నడుస్తోంది. రామమందిర ట్రస్టు మాత్రం అందరికీ ఆహ్వానాలు పంపించింది. ఆధిర్‌రంజన్ చౌదరి, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌లకు ఆహ్వా నాలు వెళ్లాయి. అయితే రాహుల్ గాంధీకి ఆహ్వా నం ఉందా అన్నది తెలియరాలేదు. ఒకవేళ పార్టీ కనుక హాజరయితే పార్టీకి పట్టుకొమ్మలుగా ఉన్న మైనార్టీలు దూరం అవుతారన్న భయం కూడా ఉంది. ప్రత్యేకంచి ముస్లిం ఓటుబ్యాంకు దెబ్బతిం టుందని, 80 ఎంపిస్థానాలున్న రాష్ట్రంలో తీవ్రప్ర భావం చూపిస్తుందని భావిస్తున్నారు. దేశ జనాభాలో 20శాతం వరకూ వారే ఉన్నారు. ఆహ్వానాలు అయితే వచ్చాయని అయితే పార్టీ వైఖరి ఏమిటన్నది జనవరి 22వ తేదీనే స్పష్టం అవుతుందని సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్ అన్నారు. సీనియర్‌నాయకుడు దిగ్వి జయ్‌సింగ్ మాట్లాడుతూ అభ్యంతరం ఏముం టుందని, సోనియా వెళతారు లేదా ఒక ప్రతినిధి బృందం వెళుతుందనిఅన్నారు. ఆనాడు అయోధ్య రామమందిర నిరానమణంకోసం అవిరళంగా కృషిచేసిన ఎల్‌కె అద్వానీ, మురళీమనోహార్ జోషి లకు ఆహ్వానాలు వెళ్లాయా లేదా అన్నది ట్రస్టు కూడా ధృవీకరించడంలేదు. ఈ ఇద్దరు వృద్ధనే తలను బిజెపి తీవ్రస్థాయిలో అవమానిస్తోందన్న వాదన కూడా లేవనెత్తారు. అయితే విశ్వహిందూ పరిషత్ నేతలు మాత్రం స్పందించారు. ఆహ్వా నాలు పంపించామని వారు వస్తారా లేదా అన్నది స్పష్టత లేదని వెల్లడించింది. విహెచ్‌పి తన ప్రకటనలో ఇద్దరు సీనియర్లు తప్పక వచ్చేందుకు కృషిచేస్తామని చెప్పారని వెల్లడించింది. మొత్తంగా చూస్తే అయోధ్యరామమందిర ప్రారంబోత్సవం వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఓటుబ్యాంకు మైలేజి కోసమేనన్నది ప్రతిపక్షాల విమర్శగా ఉంది.

## ఒకదానితో ఒకటి ఢీ కొని ఆరు వాహనాలు దగ్ధం ముగ్గురు సజీవ దహనం

**భోపాల్, డిసెంబరు 26:** మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకొంది. ఓ ట్రక్కు అదుపు తప్పి ముందున్న వాహనాల పైకి దూసు కెళ్లింది. దీంతో ఒకదానితో ఒకటి ఢీకొన్ని వాహనాల్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ట్రక్కుతోపాటు మరో ఐదు వాహనాలు దగ్ధమ య్యాయి. ముగ్గురు సజీవ దహనమయ్యారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, థార్ జిల్లాలోని ఆగ్రా–ముంబై జాతీయ రహదారిపై ఓ ట్రక్కు బ్రేక్ ఫెయిలై అదుపు తప్పింది. ముందున్న ఐదు వాహనాలపైకి దూసు కెళ్లింది. వెంటనే మంటలు వ్యాపించడంతో ఆరు వాహ నాలు కాలి బూడిదయ్యాయి. మంటల్లో చిక్కుకుని ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచా రం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షత గాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నెతన్యాహుకు చేదు అనుభవం



**టెల్‌అవీవ్, డిసెంబరు 26:** ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం మొదలై 80 రోజులు దాటింది. ఇప్పటికీ హమాస్ చెరలో ఉన్న బందీలు ఇంకా విడుదల కాలేదు. మరోపక్క ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రత్యేక పార్లమెంటరీ సెషన్‌లో మాట్లాడారు. అయితే బందీల కుటుంబాల నుంచి ఆయన వ్యతిరేకత ఎదుర్కొన్నారు. నెతన్యాహు మాట్లాడుతున్న సమయంలో పార్లమెంట్ గ్యాలరీలో ఉన్న బందీల బంధువులు ఆందోళనకు దిగారు. బందీల ఫోటోలు, పేర్లు ఉన్న పోస్టర్లు, ప్లకార్డులను ప్రదర్శించారు. బందీలను విడిపించేందుకు మరింత సమయం కావాలని నెతన్యాహు చెప్పగా, వారంతా సమయం లేదని కేకలు వేశారు. ఇప్పుడే! ఇప్పుడే! అంటూ నినాదాలు చేశారు. 'మీరు వారిని తిరిగి తీసుకువస్తారని మేం నమ్ముతున్నాం', 'అక్కడ మీ బిడ్డలే ఉంటే ఏం చేసేవారు?' 'ఇప్పటికే 80 రోజులు గడిచాయి. ఒక్కో నిమిషం నరకంలా అనిపిస్తుంది' అని ప్లకార్డుల ద్వారా ఆ కుటుంబాలు తమ ఆవేదనను వెళ్లగక్కాయి. వారిని తీసుకువచ్చేందుకు ప్రభుత్వం నిరంతర చర్యలు చేపడుతూనే ఉందని ఈ సందర్భంగా నెతన్యాహు వెల్లడించారు. 'నేను ఇప్పటికే బందీల కుటుంబాలతో సమావేశం అయ్యాను. వారి బాధలు విన్నాను. ఈ పవిత్ర మిషన్ మనల్ని ఏకం చేసింది' అని అన్నారు. మధ్యలో యుద్ధానికి స్వల్పవ విరామాలు ఇవ్వడంతో కొంతమంది బందీలు విడుదలైన విషయం విదితమే. ఇప్పటికే 129 మంది హమాస్ చెరలో ఉన్నారని ఇజ్రాయెల్ వెల్లడించింది. ఈ ప్రసంగానికి ముందునెతన్యాహు గాజాలో పర్యటించారు. యుద్ధానికి విరామం ఇస్తారంటూ మీడియాలో వస్తోన్న ఊహాగానాలను కొట్టిపా రేశారు. తాము యుద్ధాన్ని ముగించడం లేదని స్పష్టం చేశారు. సైనికపరంగా ఒత్తిడి ఉంటేనే, బందీల విడుదల సాధ్యమవుతుందన్నారు.హమాస్ అంతంకాకుండా శాంతి ఉండదని వ్యాఖ్యానించారు.

# పాక్ ఎన్నికల్లో తొలిసారి హిందూ మహిళ





**ఇస్లామాబాద్, డిసెంబరు 26:** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నిక లకు సిద్ధమవుతోంది. వచ్చే యేడాది ఫిబ్రవరిలో అక్కడ జాతీయ అసెంబ్లీతో పాటు ప్రావిన్షియల్ అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో తొలిసారి ఓ హిందూ మహిళ పోటీ చేస్తుండడం విశేషం. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని బునేర్ జిల్లా నుంచి డాక్టర్ సవీరా పర్కాశ్ ఎన్నికల బరిలోకి దిగారు. పికె-25 స్థానానికి ఆమె నామినేషన్ దాఖలుచేశారు. జనరల్ స్థానాల్లో తప్పనిసరిగా ఐదు శాతం మహిళా అభ్య ర్థులు ఉండాలంటూ పాకిస్థాన్ ఎన్నికల సంఘం ఇటీవల కీలక సవరణలు చేసింది. ఈ క్రమంలోనే బునేర్ జిల్లాలోని జనరల్ స్థానం నుంచి డాక్టర్ సవీరా పరానకశ్ ఎన్నికల బరిలోకి దిగారు. పికె-25 స్థానానికి ఆమె నామినేషన్ దాఖలు చేశారు. జనరల్ స్థానాల్లో తప్పనిసరిగా ఐదు శాతం మహిళా అభ్యర్థులు ఉండాలంటూ పాకి స్థాన్ ఎన్నికల సంఘం ఇటీవల కీలక సవరణలు చేసింది. ఈ క్రమంలోనే బునేర్ జిల్లా లోని జనరల్ స్థానం నుంచి పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ టిక్కెట్‌పై సవీరా పోటీ చేస్తున్నారు. బునేర్ నుంచి సార్వత్రిక ఎన్నికలకు పోటీ చేస్తున్న తొలి మహిళ కూడా ఈమే కావడం విశేషం. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని అబోటాబాద్ ఇంటర్నేషనల్ మెడికల్ కాలేజీ నుంచి సవీరా పర్కాశ్ 2022లో ఎంబిబిఎస్ పూర్తిచేశారు. ఆమె తండ్రి ఓం పర్కాశ్ రిటైర్డ్ డాక్టర్. గత 35 యేళ్లుగా ఓం పర్కాశ్, బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వం వహిస్తున్న పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) సభ్యుడిగా వ్యవ హరిస్తున్నారు. తండ్రి అడుగుజాడల్లోనే సవీరా కూడా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం ఆమె, బునేర్‌లో పిపిపి మహిళా విభాగానికి జనరల్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. వచ్చే యేడాది ఫిబ్రవరి 8న పాక్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 28,600 మంది పోటీ చేస్తుండగా, ఇందులో దాదాపు 3వేల మంది మహిళలున్నారు. అయితే హిందూ కమ్యూనిటీకి చెందిన ఏకైక మహిళ సవీరానే. ముస్లిం ప్రాబల్యం ఎక్కువగా ఉన్న బునేర్ నుంచి ఆమె పోటీ చేస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో ఆమెకు పలువురు హక్కుల కార్యకర్తలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు మద్దతు ప్రకటిస్తున్నారు.

## ఉత్తరాఖండ్‌లో కూలిన ఇటుకబట్టీ గోడ ఆరుగురు కూలీలు దుర్మరణం మరికొందరికి గాయాలు

**రూర్కీ, డిసెంబరు 26:** ఉత్తరాఖండ్‌లోని రూర్కీలో మంగళవారం ఘోర విషాదం జరిగింది. లహాబోలి గ్రామంలో ఇటు కబట్టీ గోడ కూలి బట్టీ కార్మికులు ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. పలువురు గాయపడ్డారు. గోడ శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తెచ్చేందుకు సహాయక చర్యలు జరుగుతున్నాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం బట్టీలో ఇటుకలు నింపుతుండగా ఈ ప్రమాదం జరిగింది. వెంటనే స్థానిక యంత్రాంగం, పోలీసులు రంగంలోకి దిగారు. జెసిబి సాయంతో శిథిలాలను తొలగిస్తున్నట్లు అధికారులు తెలి పారు. వైద్య సహాయక బృందం కూడా ఘట నాస్థలికి చేరుకుంది.



## జెడియులో కీలక పరిణామం

# అధ్యక్షపదవికి లలన్‌సింగ్ గుడ్‌బై!

**పాట్నా,డిసెంబర్ 26:** బీహార్‌లోని అధికార పార్టీ జనతాదళ్–యునైటెడ్ కీలక రాజకీయ పరిణామం చోటు చేసుకుంది. పార్టీ అధ్యక్షపదవికి లలన్ సింగ్ మంగళవారం రాజీనామా చేశారు. జేడీయూలో కీలక వ్యక్తిగా పేరున్న లలన్‌సింగ్ తన రాజీనామా పత్రాన్ని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌కు పంపినట్టు పార్టీ వర్గాల సమాచారం.పార్టీ కార్యాచరణపై రాజకీయ చర్చలు జరగనున్నట్టు ఉహాగాలు వినిపిస్తున్న నేపథ్యంలో పార్టీ పదవికి లలన్ సింగ్ రాజీనామా చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ రాజీనామాను నితీశ్ వెంటనే ఆమోదించలేదని తెలుస్తోంది.దీనివెనక ఇతమిత్థమైన కారణం ఏమిటనేది కూడా ఇంకా తెలియలేదు. పార్టీలో అంతర్గతంగా చిక్కులు తలెత్తి ఉండవచ్చని, ఈ పరిణామంతో బీహార్ రాజకీయ ముఖచిత్రంలో అస్థిరత తలెత్తే అవకాశాలు ఉండవచ్చని రాజకీయ పరిశీలకులు అంచనావేస్తున్నారు.ఈ నెల 29న జేడియూ కీలక సమావేశం జరుగనున్నందున లలన్‌సింగ్ ఆమోదంపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్‌ను పార్టీ చీఫ్ పదవినుంచి తప్పించే అవకాశం ఉందని వినిపించింది. అతని స్థానంలో స్వయంగా ఆ బాధ్యతలు చేపడతారని చెబుతున్నారు.పార్టీలో అంతర్గత వివాదాలు తలెత్తకుండా ఉండేందుకు లలన్‌ను తప్పించాలని నితీష్ సన్నిహితులు ఆయనకు సూచించారని కూడా చెబుతున్నారు. కాగా, లలన్ ప్రవర్తనపై నితీష్‌కుమార్ కొద్దికాలంగా అసంతృప్తితో ఉన్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా ఆర్జేడీ సుప్రీం లాలూ ప్రసాద్ యాదవ్, ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌కు లలన్ సింగ్ దగ్గరవుతుండటం నితీష్ అసంతృప్తికి కారణంగా చెబుతున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆర్జేడీ టికెట్‌పై ముంగెర్ నుంచి పోటీ చేసే విషయాన్ని ఆయన పరిశీలిస్తున్నారనే సంకేతాలువెలువడటం మరోకారణమని అంటున్నారు. పార్టీ జాతీయ స్థాయి ఆకాంక్షలకు అనుగుణంగా 'ఇండియా'కూటమి సభ్యులను సమన్వయ పరచడంలో లలన్ సింగ్ విఫలమ య్యారనే ఆరోపణలపై నితీష్ అసంతృప్తితో ఉన్నారు. కాగా, నాయకత్వంలో మార్పులు జరుగనున్నాయనే ఊహాగానాలే నిజమైన పక్షంలో లలన్ సింగ్ ఇతర పార్టీల నేతలతో చేతులు కలిపే అవకాశం లేకపోలేదని అంటున్నారు. జార్జి ఫెర్నాండెజ్,శరత్‌యాదవ్, ఆర్సీపీ సింగ్, ఉపేంద్ర కుష్వాహా, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ వంటి నేతలతో ఆయన చేతులు కలిపే అవకాశం ఉంది. అదే జరిగితే బీహార్ రాజకీయ ముఖచిత్రంలో కీలకమార్పులు జరిగే అవకాశాలున్నాయని రాజకీయ పండితులు చెబుతున్నారు.

# రూ. 200 కోట్లు దాటిన శబరిమల ఆదాయం

## 39 రోజుల్లో 31 లక్షల మంది అయ్యప్ప దర్శనం



**తిరువనంతపురం, డిసెంబరు 26:** కేరళలో అయ్య ప్పనెలవైన శబరిమలకు భక్తులు పోటెత్తు తు న్నారు. గత కొన్ని రోజుల నుంచి శబరిగిరులు మొత్తం అయ్యప్ప భక్తులతో కిక్కిరిసిపోతున్నాయి. అంచనాలకు మించి వస్తున్న భక్తులతో అక్కడి పోలీసులు, దేవస్థానం అధికారులు కూడా వారిని నియంత్రించలేని పరిస్థితి నెలకొంది. అయితే ఈ యేడాది అయ్యప్పను దర్శించుకునేందుకు వచ్చిన వారితో శబరిమల ఆదాయం రూ. 200 కోట్లు దాటింది. 39 రోజుల క్రితం ప్రారంభమైన అయ్యప్ప దర్శ నాల్లో భాగంగా ఇప్పటివరకు 31 లక్షల మంది శబరిమల అయ్యప్పను దర్శించు కున్నట్లు ఆలయ బోర్డు వెల్లడించింది. ఈసారి మండల విరక్కు సందర్భంగా అయ్యప్పను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో శబరిమల ఆలయ ఆదాయం రూ. 200 కోట్లు దాటినట్లు ఆలయ వ్యవహారాలు చూసుకునే ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధికారులు తాజాగా వెల్లడించారు. గత 39 రోజుల్లో రూ. 204.30 కోట్ల ఆదాయం వచ్చి నట్లు తెలిపింది. ఇందులో కానుకల రూపంలో రూ. 63.89 కోట్లు రాగా.. అరవన ప్రసాదం ద్వారా రూ. 96.32 కోట్ల ఆదాయం ఆలయానికి వచ్చిందని తెలిపింది. అయితే కానుకల రూపంలో వచ్చిన ఆదాయం లెక్కింపు ఇంకా పూర్తి కాలేదని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు పిఎస్ ప్రశాంత్ వెల్లడించారు. అయితే లెక్కింపు ఇంకా కొనసాగుతోందని.. అది పూర్తయితే ఆదాయం మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఇక అప్పం ప్రసాదం ద్వారా రూ. 12.38 కోట్లు వచ్చినట్లు ప్రశాంత్ తెలిపారు. ఇక ఈ మండల విరక్కు పూజ కాలంలో డిసెం బరు 25వ తేదీనాటికి 39 రోజుల్లో 31,43,163 మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నట్లు ట్రావెన్‌కోర్ బోర్డు వెల్లడించింది. ఆదివారం ఒక్కరోజే 1.12 లక్షల మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారని తెలిపింది. ఇక ఇప్పటివరకు 7,25,049 మందికి ఉచిత భోజనం పెట్టినట్లు తెలిపారు. ఇక బుధవారం రాత్రి 11 గంటలకు ఆలయాన్ని మూసివేయనున్నట్లు ట్రావెన్‌కోర్ బోర్డు తెలిపింది.ఆ తర్వాత మరకవిలక్కు పండుగ కోసం మళ్లీ ఈ నెల 30న శబరిమల ఆలయాన్ని తెరవనున్నట్లు స్పష్టం చేసింది. ఇక జనవరి 15వ తేదీ మరక జ్యోతి పూర్తయ్యే వరకు ఆలయాన్ని తెరిచి ఉంచనున్నట్లు పేర్కొన్నారు. మరో వైపు రోజురోజుకూ శబరి మలలో భక్తుల రద్దీ పెరుగు తుండటంతో కేరళ హైకోర్టు ఆ రాష్ట్ర ప్రభుత్వం, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డుకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అయ్యప్పను దర్శిం చుకు నేందుకు వచ్చే భక్తులకు తాగునీరు సహా ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించింది. భక్తుల రద్దీని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని కేరళ డిజిపిని ఆదేశించింది.

## పుల్వామా సెక్టార్‌లో భారీ ఎత్తున పేలుడు సామగ్రి స్వాధీనం

### ముగ్గురు ఉగ్ర సానుభూతిపరుల అరెస్టు

**శ్రీనగర్, డిసెంబరు 26:** జమ్ముకాశ్మీర్‌లోని పుల్వామా సెక్టార్‌లో ఆర్మీ జమ్ము పోలీస్‌ల సంయుక్త ఆపరేషన్‌లో భారీ ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ముగ్గురిని అరెస్టుచేసారు. పంజు, గామిరాజ్ ప్రాంతాల్లో జరిపిన సోదాలు, తనిఖీల్లో పెద్ద ఎత్తున బుల్లెట్లు ఇతర పేలుడు సామగ్రిని స్వాధీనంచేసుకున్నారు. నిర్దిష్టమైన సమాచారం రావడంతో కాసో ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆర్మీ ట్వీట్‌చేసింది. పంజు, గామిరాజ్‌లలో ఈ సామగ్రి లభించిందని అన్నారు. శ్రీనగర్ కేంద్రంగా ఉన్న చినార్ కార్ప్స్ ఈ దాడుల్లో పాల్గొన్నాయి. ఆర్మీ, పోలీసులు ఇద్దరూ కూడా అనుమానితులను ప్రశ్నిస్తున్నట్లు తేలింది.

# కర్ణాటకలో 5.30లక్షల మంది నిరుద్యోగులకు యువనిధి


## పథకాన్ని ప్రారంభించిన సిఎం సిద్ధరామయ్య



బెంగళూరు విధానసౌధలో యువనిధి పథకాన్ని ప్రారంభిస్తున్న సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు,డిసెంబర్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటకలో యువ పట్టభద్రులకు నిరుద్యోగ భృతిని ఇచ్చే యువనిధి పథకాన్ని ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రారంభించారు.బెంగళూరు విధానసౌధ బ్యాంక్వెట్ హాల్లో రాష్ట్ర కౌశల్యఅభివృద్ధి,జీవనోపాయ శాఖ ఏర్పాటుచేసిన సభలో సిఎం మాట్లాడారు.ఏటా 5లక్షల37వేలమందికి నిరుద్యోగ భృతిని ఇచ్చేందుకు ప్రభుత్వం యువనిధి పథకాన్ని జారీచేస్తోందని తెలిపారు.2023మార్చిలో వివిధ కాలేజీలనుంచి బయటకు వచ్చిన 3లక్షల 20వేలమంది పట్టభద్రులు 1.17లక్షలమంది డిప్లమోదార్లకు ఈ పథకం అన్వయిస్తుంది.వీరికి తలా 3వేలరూపాయలు, 1500 రూపాయలు భృతిగా వారి వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమచేస్తామని సిఎం చెప్పారు.కళాశాలల నుంచి బయటకు వచ్చి ఆరునెలలు గడిపి నిరుద్యో గులుగా ఉన్న యువతీ యువకులు రెండు సంవత్సరాల పాటు భృతిని పొందుతారని చెప్పారు.ఈమధ్యలో సదరు రిజిస్టర్ చేసిన యువతీ యువకులకు ప్రభుత్వం వివిధ ట్రేడ్లలో ట్రయనింగ్ ఇప్పించి ఉద్యోగాలు కూడా కల్పించనుందని సిఎం ప్రకటించారు.యువనిధి పథకం ద్వారా ప్రభుత్వం నెలకు 356కోట్ల రూపాయలను యువకుల బ్యాంకు ఖాతాల్లో వేస్తుందని చెప్పారు.రెండు సంవత్సరాల్లో దీనిద్వారా 10లక్షలమంది లబ్ధి పొందనున్నారని చెప్పారు.యువనిధి పథకం జారీతో తమ ప్రభుత్వం 5గ్యారంటీ స్కీంలను విజయవంతంగా అమల్లోకి తెచ్చిందన్నారు.కర్ణాటక సర్కారు వివిధ గ్యారంటీ పథకాలను ప్రకటించి అమలుచేస్తే రాజ్య ఖజనా దివాలా తీస్తుందని ప్రధాని మోడీ ఇటీవల ఛత్తీస్‌ఘడ్,రాజస్తాన్ ఎన్నికల సభలో ఆరోపించారు.మా ప్రభుత్వం వీటికి 39వేలకోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించి అమలుచేసింది.ఎక్కడ మా ప్రభుత్వం దివాలా తీసిందో ప్రధాని చెప్పాలని నిలదీశారు.మీరు గత పది సంవత్సరాల్లో ఏటా 2కోట్ల ఉద్యోగాలు అన్నారు.ఏదీ ఎక్కడా జారీ కాలేదని సిఎం విమర్శించారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి డికె. శివకుమార్,కౌశల్యఅభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ శరణ ప్రకాష్ పాటిల్,మంత్రులు ప్రియాంక్ ఖర్గే,డాక్టర్ ఎంసి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అరేబియా సముద్రంలో దాడికి గురైె భారత్ చేరుకున్న నౌక





**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** అరేబియా సముద్రంలో దాడికి గురైన ఇండియన్ షిప్ భారత్‌కు చేరుకుంది. దాడికి గురైన వ్యాపార నౌక ఎంవిలో విచారణ చేపట్టారు. భారత నౌకాదళానికి చెందిన పేలుడు పదార్థాలపై విస్తృత విచారణ చేపట్టిన అధికారులు తాజాగా మరింత సమాచారం కోసం ఫోరెన్సిక్, సాంకేతిక విశ్లేషణ చేపట్టామని నౌకాదళా ధికారులు వివరించారు. ఇండియన్ కోస్ట్ గార్డ్ షిప్ ఐసిజిఎస్ విక్రమ్ రక్షణలో, ఎంవి కెమ్ ఫ్లూటో ముంబయి నౌకాశ్రయానికి చేరుకుంది. ఓడపై దాడి ఎలా జరిగిందనే దానిపై భారత కోస్ట్‌గార్డ్, ఇండియన్ నేవీ, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు, సంబంధిత అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నారు. నౌకపై దాడి చేసేందుకు ఉపయోగించిన క్షిపణినా లేక డ్రోనా అనే విషయాన్ని గుర్తించేందుకు ఏజెన్సీలు ప్రయత్నిస్తాయి. నౌకలో లభ్యమైన పేలుడు పదార్థాలు, శకలాలను బట్టి ఇది ఖచ్చితంగా డ్రోన్ దాడేనని భావిస్తున్నారు. నౌకాదళానికి చెందిన నేవల్ ఎక్స్‌ప్లోజివ్ ఆర్డినెన్స్ డిస్పోజల్ స్పెషలిస్ట్ నౌకను క్షుణ్ణంగా పరిశీలించారని, తదుపరి విచారణ కొనసాగుతోందని నౌకాదళం తెలిపింది. డిసెంబర్ 24న పోర్‌బందర్‌కు 217 నాటికల్ మైళ్ల దూరంలో ఈ నౌకపై దాడి జరిగింది. ఈ దాడి కారణంగా నౌకలో పేలుడు, మంటలు సంభవించాయి. అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ సమయంలో ఓడలో 21 మంది ఇండియన్ స్టాఫ్ ఉన్నారని తెలుస్తోంది. ఘటనకు సంబంధించిన సమాచారమందుకున్న భారత నౌకాదళం, యుద్ధనౌకలు ఆ ప్రాంతానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ మొదలు పెట్టి నౌకను ఇండియాకు తీసుకొచ్చారు. ఈ ప్రాంతంలో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలకు రక్షణ కల్పించేందుకు ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఈ ప్రాంతంలో పెట్రోలింగ్‌ను పెంచిందని రక్షణ అధికారులు తెలిపారు. నావికాదళం మూడు యుద్ధనౌకలు ఐఎన్ఎస్ మోర్ముగావ్, ఐఎన్ఎస్ కొచ్చి, ఐఎన్ఎస్ కోల్‌కతాను కూడా మోహరించింది. పి 81 లాంగ్ రేంజ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను కూడా సేవలో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

## ప్రధానిగా ఖర్గే పేరుతో ఇండియా కూటమిలో చీలిక!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** ఇండియా కూటమి తరఫున పిఎం అభ్యర్థిపై ఎన్సీపి అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. 1977 నాటి లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిపై పేరు ఖరారు చేయకుండానే ఎన్నికలు జరిగాయని గుర్తు చేశారు. 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఇండియా కూటమి తరఫున ప్రధాని అభ్యర్థి ఎవరనే అంశంపై శరద్ పవార్ స్పం దించారు. 1977 ఎన్నికల్లో విజయం సాధిం చిన తర్వాత మొరార్జీ దేశాయ్ ప్రధానిగా అయ్యారు. ప్రధాని అభ్యర్థి పేరును ముందే ప్రకటించకున్నా ఎలాంటి ఇబ్బంది కలగలేదు. ప్రజలు మార్పును కోరుకున్నారు. కొత్త వ్యక్తులు ప్రధానిగా అయ్యారు అని పవార్ తెలిపారు. అయితే ఇండియా కూటమి తరఫున ప్రధాని అభ్యర్థిగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జునఖర్గే పేరును పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా కొన్ని పార్టీలు ఇప్పటికే సూచించాయి. శరద్ పవార్ వ్యాఖ్యలపై బిజెపి అధికార ప్రతి నిధి షెహబాద్ పూనావాల స్పందించారు. దీదీ పేర్కొన్న ప్రధాని అభ్యర్థిపై కాంగ్రెస్ కూడా సం తోషంగా లేదని అన్నారు. ఇండియా కూటమిలో చీలిక స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు.

## జమ్ముకాశ్మీర్‌నేతలతో కాంగ్రెస్ హైకమాండ్ సమీక్షలు

### ఖర్గే, రాహుల్‌ను కలిసిన పార్టీ నాయకులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** జమ్ముకాశ్మీర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, రాహుల్ గాంధీలను కలిసి చర్చలుజరిపారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధం చేసే కార్యాచరణతోపాటు జమ్ము కాశ్మీర్‌లో పార్టీ పరిస్థితి అనుసరించాల్సిన వ్యూహాలపైనా చర్చలుజరిపారు. రాహుల్, ఖర్గేలతోపాటు సంస్థాగత వ్యవహారాల కారనయదర్శి కెసి వేణుగోపాల్‌కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారని సమాచారం. 370వ అధికరణం రద్దు తీరును కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు నేతలు స్పష్టంచేసారు. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాల్సిన ప్రత్యేక పరిస్థితులే అక్కడ ఉన్నాయన్నారు.

జమ్ముకాశ్మీర్‌ను రెండు కేంద్రపా లితప్రాంతాలుగా విభజించి వాటికి వచ్చే ఏడాది సెప్టెం బరులో ఎన్నికలునిర్వహించాలని చూస్తోంది. ఈలోపు ఎన్నికల వ్యూహాలు, నియోజకవర్గాల పునర్విభజన, రిజ ర్వేషన్లు వంటివాటిపైనా కాంగ్రెస్ హైకమాండ్ జమ్ము కాశ్మీర్ నేతలతో చర్చలు జరిపింది.

27-12Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:46 AM Page 1



# పోర్టు నిర్మాణంతో శ్రీకాకుళం స్వరూపమే మారిపోతుంది

## 24 నెలల్లోనే పోర్టు పూర్తి
## 16 వేల కోట్లతో 4 మేజర్ పోర్టులు నిర్మాణం
## కాయల వెంకటరెడ్డి



**విశాఖసిటీ డిసెంబర్ 26, ప్రభాతవార్త** పోర్టు నిర్మాణం అయి ప్రజలకు అందుబాటులోకి వచ్చిన తరువాత శ్రీకాకుళం జిల్లా స్వరూపమే మారిపోతుందని మారీటైమ్‌బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. ఒక పోర్టు రవాటం అంటే సామాన్యమైన విషయంకాదని శ్రీకాకుళం వాసులకు 75 సంత్సరాల కళా పోర్టునిర్మాణం అనేది అని అటువంటి వాటిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి వలన అది సహకారం అయిందిని తెలిపారు. ఒక పోర్టు రావటం అంటే మట్టిని బంగారం చేయటమని పోర్టు రావటం అంటే నాలుగు పడవలు వచ్చి ఆగటం కాదని ఒక కొత్త ప్రపంచాన్ని సృష్టించడం అని ఉద్యోగావకాశాలు, వ్యాపార అవకాశాలు అనేక రకాలమైన పోర్టు పరిశ్రమలు వస్తాయని చెప్పారు. దానిపై వచ్చే ట్యాక్స్ వలన ప్రభుత్వానికి ఆదాయమని వస్తూందని దాని వలన రాష్ట్రం తోపాటు దేశం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలియజేసారు. ఇప్పుడు ఎకరా 20 లక్షలు ఉన్నాదని పోర్టు ప్రారంభమైన తరువాత ఎకరా 3 కోట్లు అయిపోతుందని ఇది జగన్‌మోహన్ రెడ్డి దూరదృష్టికి నిదర్శనం అని ఆయన చెప్పారు. 2025 తరువాత ఎటువంటి వలసలు ఉండవని ఇతర ప్రాంతాలనుండి ఆప్పుడు శ్రీకాకుళం జిల్లా వచ్చి స్థిరపడటానికి ప్రయత్నిస్తారని ఆయన స్పష్టం చేసారు. అందు వలన జగన్ శ్రీకాకుళం జిల్లా కాదు అని సిరులజిల్లా తయారు చేయడానికి ఆయన కృషి చేస్తూన్నారని గత పాలకులకు ఒక విజన్‌లేక శ్రీకాకుళం వెనుకపడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. 974 కిలోమీటర్లు తీరప్రాంతం ఉందని ఈ తీర ప్రాంతాని ఉపయోగించుకొని ప్రతీ 50 కిలోమీటర్లుకు పోర్టు ఏర్పాటు అయితే బాగుంటుందని అన్నారు. అన్ని రవాణాల కంటే సముద్ర రవాణా తక్కువ ఖర్చు అవుతుందని యువనాయకులు జగన్ మోహన్‌రెడ్డి ధైర్యం చేసి 16 వేల కోట్లు తో 4 పోర్టులు ఒకే సారి ప్రారంభించం సాహసమే అని చెప్పావచ్చు అని తెలిజేసారు.



## యాగంటి ఉమా మహేశ్వరస్వామిని దర్శించుకున్న మద్రాస్ హైకోర్టు జడ్జి

**బనగానపల్లెరూరల్,డిసెంబర్26,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను మద్రాస్ హైకోర్టు జడ్జి సి.వి.కార్తీకేయన్ దంపతులు మంగళవారం దర్శించుకున్నారు.ముందుగా జడ్జి దంపతులు ఆలయానికి చేరుకోగానే ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు.అదే విధంగా వారిచే శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలను,అభిషేకాలను నిర్వహింపజేశారు. అనంతరం జడ్జి దంపతులను ఆలయ ప్రాంగణం లో గల నందిమండపం నందు శాలువ,పూలమాల లతో ఘనంగా సత్కరించి శ్రీ ఉమామహేశ్వం స్వామి జ్ఞాపికను వారికి అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు జడ్జి దంపతులకు వేద ఆశీర్వ చనం చేసి శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అంద జేశారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డి,ఎస్ఐ పి.రామిరెడ్డి, బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది,ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణశర్మ, లోకనాథ్, దేవుడు, రాఘవేంద్రశర్మ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మరణించినా జీవించే ఉండే వ్యక్తి ఆడారి తులసిరావు

### - విశాఖ డైరీ లో విశాఖ డైరీ మాజీ చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసిరావు విగ్రహం ఏర్పాటు



**విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త** విశాఖ డైరీలో విశాఖ డైరీ మాజీ చైర్మన్ ఉత్తరాంధ్ర జిల్లాల పాడి పరిశ్రమల రైతులు ప్రజలు ఆరాధ్య దైవం అయినటువంటి స్వర్గీయ ఆడారి తులసిరావు విగ్రహం ఏర్పాటు చేశారు. ఈమేరకు కేంద్ర పశుసంవర్ధక శాఖ పాడి పరిశ్రమల మత్య్స శాఖ సహాయ మంత్రి పుర్షోత్తమ్ రూపాలతో కలిసి ఆడారి తులసిరావు తనయుడు విశాఖ డైరీ చైర్మన్ వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ కుటుంబసభ్యులతో కలిసి వేద పండితుల మంత్రాల మధ్య ప్రత్యేక పూజలు చేసి స్వర్గీయ ఆడారి తులసిరావు 15అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పుర్షోత్తమ్ రూపాల మాట్లాడుతూ మరణించిన జీవించి ఉండే వ్యక్తి స్వర్గీయ ఆడారి తులసిరావు ని వివరించారు. రైతుల సంక్షేమం కోసం వారి ఆర్థిక అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తి స్వర్గీయ ఆడారి తులసిరావు ని ఆయన కొనియాడారు. పాడి...పాల ఉత్పత్తుల్లో నూతన ఒరవడని సృష్టించి రైతుల అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి స్వర్గీయ ఆడారి తులసిరావు ని అన్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుత విశాఖ డైరీ చైర్మన్ వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పనిచేస్తున్నారని ఆయన అన్నారు. రాజకీయాలతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని కూడా విస్మరించకుండా పనిచేస్తున్న వ్యక్తి ఆడారి ఆనంద్‌కుమార్ ని ఆయన కొనియాడారు. రాజకీయాలతోపాటు ఉద్యోగుల సంక్షేమాన్ని కూడా విస్మరించకుండా పనిచేసు న్నా వ్యక్తి ఆడారి ఆనంద్‌కుమార్ ని ఆయన కొనియాడారు. డైరీని సందర్శించి డైరీ ఉత్పత్తులను పరిశీలించారు ఈకార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మంత్రులు గుడివాడ అమర్నాధ్ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు లోక్‌సభ సభ్యులు సత్యవతి, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, డిప్యూటీ మేయర్లు ఎమ్మెల్యేలు విశాఖ డైరీ బోర్డు డైరెక్టర్లు విశాఖ డైరీ అధికారులు ఉద్యోగులు సిబ్బంది, వివిధ వార్డుల కార్పొరేటర్లు అధ్యక్షులు నాయకులు , కార్యకర్తలు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చిన ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా దత్త జయంతి సప్తాహ మహోత్సవాలు

### - విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్త జనం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానంలో మంగళవారం శ్రీ దత్త జయంతి సప్తాహ మహోత్సవాలు అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి ఉత్సవాలకు వివిధ రాష్ట్రాల, ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడి కిక్కిరిసి పోయింది. ఆలయ ప్రవేశాన భక్తితో భక్తులందరూ శ్రీ పాద వల్లభుడిని స్మరించుకుంటూ దర్శించుకున్నారు. దత్త జయంతి సప్తాహ మహోత్సవాలు సందర్భంగా 7వరోజు దత్త స్వామికి ఆలయ కమిటీ, వేద పండితులచే పూలంగి సేవ, బిల్వార్చన, పూర్ణాహుతి జరిపించారు.ఈ ఉత్సవాల్లో భాగంగా కాణిపాకం దేవస్థానం నుంచి ఆలయ చైర్మన్, కార్యనిర్వహణాధికారి వేదపండితులు శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానంకు విచ్చేసి శ్రీ దత్తాత్రేయుల, శ్రీ పాద శ్రీ వల్లభ స్వామి, శ్రీ నృహసింహ సరస్వతి స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబు, మహా సంస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ రెడ్డెం జనార్ధనరావు, నాయకులు మొగలి వీర వెంకట సత్యనారాయణ, గండేపల్లి రామారావు, కొత్తపల్లి సత్యనారాయణ, బత్తిన రాజశేఖర్, మఠం లోవరాజు, కార్యనిర్వహణాధికారి ఆర్.సౌజన్య, మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఘనంగా వంగవీటి మోహనరంగా వర్ధంతి

### - గంగానదిలో రంగాకు తర్పణాలు విడిచిన వంగవీటి రాధా, మాజీమంత్రి కొడాలినాని

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా దివంగత శాసనసభ్యుడు,కీలక కాంగ్రెస్ నేత వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.రాజకీయాలకతీతంగా రాధా-రంగా మిత్రమండలి,వైకాంగ్రెస్‌పార్టీ,జనసేన పార్టీ ,టీడీపీ నాయకులు,కార్యకర్తలు రంగాకు నివాళుల ర్పించారు. ఆయా నగరాలు,పట్టణాలు, గ్రామాల్లో రంగా వర్ధంతి సందర భంగా ఆయన విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు.పలు చోట్ల రంగా విగ్రహాలను నూతనంగా ఆవిష్కరించారు. దివంగత వంగవీటి రంగా కుమారుడు వంగవీటి రాధాకృష్ణ మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వర రావు(నాని) కలిసి పుణ్య క్షేత్రం కాశీ వెళ్ళారు.అక్కడ గంగానదిలో రంగా ఆత శాంతి కోసం పుణ్యతర్పణాలను విడిచారు.కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసారు.అక్కడే భారీ అన్నదానం చేసారు. రంగా వర్ధంతి సందర్భంగా విజయవాడ బందరు రోడ్డులో ఉన్న రంగా విగ్రహానికి పూలమాల వేసి రంగా కుమార్తె ఆశ,వంగవీటి రాధా భార్య పుష్పవల్లి నివాళులు అర్పించారు. మోహనరంగా కుమార్తె వంగవీటి ఆశ మాటా డుతూ. వంగవీటి రాధ కాశీలో రంగావర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. రంగా అభిమానులందరు తమ కుటుంబ సభ్యులే నన్నారు. వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రంగా వర్ధంతి కాబట్టి. రాజకీయాలు మాట్లాడడం సరికాదని ఆశ పేర్కొన్నారు. తనతండ్రి ఆశయాలకు కోసం నిలిచిన వారిలో ఇతర రాజకీయ పార్టీల్లో ఉన్నారన్నారు.



కలశజ్యోతులు పట్టుకుని శ్రీ స్వామి అమ్మవార్ల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే, మేయర్

## అంగరంగ వైభవంగా కలశజ్యోతి ఉత్సవం

### - జై దుర్గా నామస్మరణతో పులకించిన బెజవాడ
### - తరలి వస్తున్న భక్తజనం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 26, ప్రభాతువార్త' :** దుర్గమ్మను భక్తులు కలశజ్యోతులతో ఆరాధించారు. మంగళవారం మార్గశిర పున్నమి సందర్భంగా సత్యనారాయణపురం జగద్గురు శ్రీ శృంగేరి పీఠ పరిపాలిత శివరామకృష్ణక్షేత్రం (రామకోటి) నుండి సాయంత్రం 6 గంటలకు ఊరేగింపుగా బయలుదేరి భక్తులు జ్యోతులతో దుర్గమ్మ ఆలయానికి చేరుకున్నారు. అక్కడ భక్తులు ఊరేగింపుగా తీసుకువచ్చిన జ్యోతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శివరామకృష్ణ క్షేత్రంలో శ్రీ గంగాభవానీ సమేత దుర్గామల్లేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుండి ఊరేగింపు బయల్దేరి నగరవీధులగుండా శ్రీ స్వామి అమ్మవార్లను దుర్గమ్మఆలయానికి ప్రత్యేక రథంలో భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకొచ్చారు. శ్రీ స్వామి అమ్మవార్ల వెంట తరలివచ్చే భక్తజనంతో పాటు గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, భూత, ప్రేత, పిశాచ వేషధారణలతో పాటు కోలాహలంగా నగరవీధులు అపరకైలాసంలా గోచరించాయి. ఈ కార్యక్రమంలో నగర ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఇఒ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ అధికారులు, వైదిక పండితులు, పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.

**- దుర్గమ్మ సేవలో అసెంబ్లీ స్పీకర్ :** దుర్గమ్మను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం దర్శించు కున్నారు. సాయం సంధ్యాకాలంలో జరిగే పంచహారతుల కార్యక్రమంలో పాల్గొని దుర్గమ్మకు మొక్కారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటో లను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## దేవాదాయ శాఖలో 70 ఇంజనీరింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాదాయ శాఖలో 70 ఇంజనీరింగ్ పోస్టుల భర్తీ కార్యక్రమం ఆరంభమైంది.ఇప్పటికే దేవదాయ శాఖ 35 ఏఈఈ (సివిల్), 5 ఏఈఈ (ఎలక్ట్రికల్), మరో 30 టెక్నికల్ అసిస్టెంట్ (సివిల్) పోస్టులు కాంట్రాక్టు విధానంలో భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 30 వరకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ నియామక ప్రక్రియ మొత్తాన్ని ప్రభుత్వం ప్రముఖ సంస్థ ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజి ఆఫ్ ఇండియాకు అప్పగించింది. ఏఈఈ పోస్టులకు సంబంధిత కేటగిరిలో బీఈ, బీటెక్ ఉత్తీర్ణత సాధించి ఉండాలి. టెక్నికల్ అసిస్టెంట్లు పోస్టులకు ఇంజనీరింగ్ డిప్లొమా పాసైన వారు అర్హులు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ కేటగిరి రిజర్వేషన్లను అమలు చేయడంతో పాటు రాత పరీక్ష ద్వారా ఈ పోస్టులు భర్తీ చేస్తారు. రాత పరీక్ష వంద మార్కులకు ఉంటుంది. 80 మార్కులకు సంబంధిత ఇంజనీరింగ్ అంశాలపైన పది మార్కులకు ఇంగ్లీష్ ప్రావీణ్యం, మరో పది మార్కులకు జనరల్ నాలెడ్జ్‌తో కూడిన మల్టీపుల్ ఛాయిస్ విధానంలో ప్రశలు ఉంటాయిన దేవదాయశాఖ ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. దేవదాయ శాఖ పరిధిలో గతంలో ఎప్పుడూ లేని విధంగా కొత్త ఆలయాల నిర్మాణంతో పాటు పురాతన ఆలయాల పునర్ నిర్మాణం పనులు పెద్ద ఎత్తున సాగుతున్నాయి. కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) పథకం ద్వారా ప్రభుత్వం ఈ పనులు చేపడుతోంది. రూ.450 కోట్లకు పైగా పనులకు అనుమతులు తెలిపింది.

అందులో రూ.250 కోట్లకు పైగా పనులు జరుగుతున్నాయి. వీటికి తోడు విజయవాడ దుర్గగుడి, శ్రీశైలం, కాణిపాకం తదితర ఆలయాల్లో దాదాపు రూ.350 కోట్ల విలువైన అభివృద్ధి పనులు సాగుతున్నాయి. మరోపక్క టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా దేవదాయ శాఖ ఆధ్వర్యంలోనే రాష్ట్రమంతటా

ఎస్సీ,ఎస్టీ, బీసీ, మత్స్యకార కాలనీల్లో రూ.300 కోట్ల ఖర్చుతో 3 వేల ఆలయాల నిర్మాణం జరుగుతోంది.

మరో రూ.50 కోట్ల టీటీడీ ఆర్థిక సహాయంతో రాష్ట్రమంతటా 120కి పైగా కొత్త ఆలయాల నిర్మాణం సాగుతోంది.

## సాధారణ ప్రజలకూ సొంత ఇళ్లు : సిఎం జగన్మోహన్‌రెడ్డి

### - ఇందుకోసం పట్టణాలు నగరాల్లో 100 నుంచి 150 ఎకరాల స్థలం సేకరణ
### - ఒకే కుటుంబానికి ఒక ప్లాటు వంతున ఎంఐజీ -1లో 150 గజాలు
### - ఎంఐజీ-2లో 200గజాలు,ఎంఐజీ-3లో 240 గజాలు కేటాయింపు



**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పట్టణ,నగర ప్రాంతాల సామాన్య,మధ్యతరగతి ప్రజలకు సొంత ఇంటిస్థలం,ఇళ్ళు ఉండే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.ఆ దిశలో ఆయన అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.గ్రామీణ ప్రాంతాలతో పాటు అర్బన్ ప్రాంతాల్లోను అందరికి ఇళ్ళు అనే దిశలో ప్రభుత్వ క్యాచరణ ఉంటుందన్నారు.సీఎం జగన్ అధికార యంత్రాంగానికి ఇచ్చిన ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలోని పట్టణ నగర ప్రాంతాలకు చెందిన ప్రతి పేద,సామాన్య మధ్యతరగతి వర్గాల కుటుంబాలకు సొంత నివేశన స్థలం,ఇంటి సదుపాయాన్ని కల్పించే దిశలో ఏపీ ప్రభుత్వం చర్యలను చేపట్టింది.పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్ళ కేటాయిస్తారు.ఈ క్రమంలో ఇళ్ళ నిర్మాణం,స్థలాల కేటాయింపుపై ఇందుకోసం పట్టణాలు నగరాల్లో 100 నుంచి 150 ఎకరాల స్థలం సేకరించాలన్నారు. ఒకే కుటుంబానికి ఒక ప్లాటు వంతున ఎంఐజీ -1లో 150 గజాలు.ఎంఐజీ-2లో 200గజాలు,ఎంఐజీ-3లో 240 గజాలు కేటాయించడం జరుగుతుందన్నారు.గ్రామ సచివాలయాలు, కాల్ సెంటర్లు,వెడ్ అప్లికేషన్, మొబైల్ యాప్,ప్రజా దర్బార్ల ద్వారాగాని వినతులు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఇళ్ళ పట్టాలతో సహా అన్ని సంక్షేమ కార్యక్రమాలు లబ్దిదారులకు అందించే కార్యక్రమం నిరంతర ప్రక్రియ కావాలన్నారు.ఎప్పటికప్పుడు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అయినప్పటికి ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేది నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు.తరువాత నెలల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు.వాటిని వెంటనే పరిష్కరించి,మూడు నెలల్లో వారికి నిధుల విడుదల చేయాలన్నారు.అప్పటితో ఆ స్కీం సంపూర్ణంగా ముగిసినట్లు అవుతుందన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లో ఇంటి పట్టా అందాలన్నారు.నిర్ణీత సమయంలోగా ఇంటిపట్టా అందించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు.,దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా ఇంటి పట్టా అందించాలన్నారు.ఇది ప్రభుత్వ కృతనిశ్చయంగా వెల్లడించారు.ఈ విషయంలో అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతో వ్యవహరించాలన్నారు.పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్ళ కేటాయిస్తామన్నారు.వార్డు/గ్రామ సచివాలయాలు, కాల్ సెంటర్లు,వెడ్ అప్లికేషన్,మొబైల్ యాప్ ద్వారాగాని వినతులు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.వెబ్‌లింకు ద్వారా 1902 కాల్‌చేసి లేని పక్షంలో గ్రామ సచివాలయాల ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. నవరత్నాల్లో ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.

నాడు,నేడు పనులకు సంబందించి నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన లక్ష్యంలోగా పనులు పూర్తయ్యేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## మంగళగిరి తటస్థ ప్రముఖులతో లోకేష్ భేటీ

### -11నెలల తర్వాత తొలిసారి మంగళగిరిలో పర్యటన
### - అడుగడుగునా ఆత్మీయ స్వాగతం
### - నేడు తాడేపల్లిలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం



**అమరావతి, డిసెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాపా పాలనపై సమరభేరి మోగిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 226రోజులుపాటు 3132 కిమీ మేర పాదయాత్ర పూర్తిచేసిన్ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 11 నెలల తర్వాత సొంత గడ్డపై పర్యటించారు. తాజాగా ఆయన మంగళగిరిలో పర్యటనలో ఆత్మీయ స్వాగతం లభించింది.. ఈ సందర్భంగా పలువురు తటస్థ ప్రముఖులు కలిసి నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి ప్రణాళికలపై వారితో చర్చించారు.. తొలుత ఆత్మకూరులో మంగళగిరి వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, మంగళగిరి పట్టణంలో అతిపెద్ద మాస్టర్ వీవర్ జొన్నాదుల వరప్రసాద్ నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. మంగళగిరిలో చేనేతలు, నేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, రాబోయే రోజుల్లో వారి కోసం చేపట్టాల్సిన సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు.. **కనకయ్య, అల్మాన్‌లతో ఆత్మీయ సమావేశ:** అనంతరం పద్మశాలీయ బహోత్తమ సేవా సంఘం అధ్యక్షుడు చింతకింది కనకయ్యను మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు., పద్మశాలీయుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం దీర్ఘకాలికంగా పోరాడుతున్న కనకయ్య పలు సమబస్యలను ఈ సందర్భంగా లోకేష్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సుదీర్ఘ పాదయాత్రలో ధర్మవరం, వెంకటగిరి, వంటి ప్రంతాల్లో పద్మశాలీయులు ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లారా చూశానని, మరో 3 నెలల్లో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాబోయే ప్రజా ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని అన్నారు.. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ విస్తృత సానతయి సమావేశం బుధవారంసాయంత్రం 4 గంటలకు తాడేపల్లిలోని సిఎస్ఆర్ కళ్యాణన మండపంలో జరగనుంది.. ఈ సమావేశానికి లోకేష్ హాజరుకానున్నారని పార్టీ శ్రేణులు తెలిపారు.. నియోజకవర్గ సమన్వయకర్త అబద్దయ్య, సీనియర్ నాయకలు పోతినేని శ్రీనివాసరావు, తమ్మిశెట్టి జానకీదేవి, మండల పార్టీ అధ్యక్షలతోపాటు నియోజకవర్గంలోని అనుబంధ సంఘాల బాధ్యులు హాజరుకానున్నారన్నారు.

## 2024లో మరోసారి వైఎస్సార్సీదే అధికారం - సామాజిక సాధికార బస్సుయాత్రలో నేతలు

**కొడవలూరు(నెల్లూరు) డిసెంబర్ 26 ప్రభాతవార్త** వైఎస్ఆర్ పార్టీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా శ్రీ పొట్టిశ్రీరాములునెల్లూరు జిల్లా కొడవలూరు మండలంలోని నార్తు రాజుపాళెం నందు మంగళవారం కోటి 75 లక్షలతో సెంట్రల్‌లైటింగ్,దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంసి విగ్రహాన్ని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈకార్యక్రమంలో ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి,జ్యోతిరావు పూలే, అబ్దుల్‌కలాం ,చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈకార్యక్రమంలో ముందుగా కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మ్యానిపెస్టులో చెప్పిన దానికంటే మించి చేశారని ప్రశంసించారు. పేద ప్రజల కష్టాలు తెలుసుకొని వారి కోసం సంక్షేమపథకాలను అందించిన ఆదర్శముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. ఎస్‌సి, ఎస్‌టి,బిసి



విజయసాయిరెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

మైనార్టీల కుటుంబాల ఖాతాలలో నేరుగా బటన్ నొక్కి 981 కోట్ల రూపాయాలు వేయడం జరిగిందని అన్నారు. ఉపముఖ్యమంత్రి రాజన్న దొర మాట్లాడుతు భారత రాజ్యాంగంలో చెప్పిన విధంగా అంబేద్కర్‌కి నచ్చిన విధంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అద్భుతమైన పాలన అందిస్తున్నారని అన్నారు.భారతదేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా పేద ప్రజల అవసరాలు తీర్చే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. దళితులు గిరిజనులు మైనార్టీలు అగ్రవర్ణ పేదలకు ఎంతో దగ్గర అయ్యారని తెలిపారు. గతంలో దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఒక్క అడుగు వేస్తే అదే బాటలో జగన్‌మోహన్‌రెడ్డి కులాలకు,మతాలకు అతీతంగా అందరికి దగ్గరగా ఉంటున్నాడని తెలియజేశారు.ప్రత్యేక్షంగా ఎవ్వరి ప్రమేయం లేకుండా అవినీతికి తావు లేకుండా లక్షల కోట్లు రాష్ట్ర ప్రజల ఖాతాలలో వేస్తున్నారని వెల్లడించారు. అనంతరం మాజీ మంత్రి అనీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతు మరోసారి రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో వైసిపి ఎమ్మెల్యేలు గెలవనున్నారని,2024లో వైసిపి అధికారంలోకి వస్తుందని అన్నారు.ప్రజలందరు కూడా మరోసారి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కె.కోటపాడు మండలం పిండ్రంగి సచివాలయం

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ దొరబాబు, ఎంపిటిసి గోపి





కూండ్రం గ్రామంలో స్వర్గీయ వంగవీటి రంగా

## నూతన విగ్రహం ఆవిష్కరించిన గంటా




# మరణించినా జీవించి ఉండే వ్యక్తి ఆడారి తులసిరావు

విశాఖ డైరీలో విశాఖ డైరీ మాజీ చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసిరావు విగ్రహం ఏర్పాటు






## ఆక్వా రంగానికి బీమా పెంచాలి

మెకనైజ్డ్ బోట్ల మంజూరుకు మత్స్యకారుల డిమాండ్ -కేంద్రమంత్రి పురుషోత్తమ రూపాలి -ముగిసిన ఎన్ఎఫ్‌డీబీ 10వ వార్షిక సమావేశం




ఆంధ్ర -ఒరిస్సా సరిహద్దులో

## భారీ డంప్ స్వాధీనం




## పోర్టు నిర్మాణంతో శ్రీకాకుళం స్వరూపమే మారిపోతుంది

24 నెలలోనే పోర్టు పూర్తి -జగన్ దూరదృష్టి వలన ఈ పోర్టు నిర్మాణం -శ్రీకాకుళం అనేది వలసల ప్రాంతం కాదు సిరుల జిల్లా -16 వేల కోట్లతో 4 మేజర్‌పోర్టులు నిర్మాణం : కాయల వెంకటరెడ్డి




## ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ను ప్రారంభించిన నగర మేయర్




# డైరీ రంగంలో విశాఖ డైరీకి మించింది లేదు

కేంద్ర సంవర్ధక, పాడీ పరిశ్రమల, మత్స్యశాఖ కేంద్ర సహాయ మంత్రి పర్షోత్తమ్ రూపాలా -ఆడారి తులసిరావు పద్మశ్రీ ఇవ్వాలని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన డిప్యూటీ సిఎం






## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభమైన 'ఆడుదాం ఆంధ్ర స్పోర్ట్స్' టోర్నమెంట్



జగదాంబ, డిసెంబర్ 26, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డి ఆదేశాలు మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె రాజు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం కైలాసపురం డిఎల్‌బి గ్రౌండ్లో 'ఆడుదాం..ఆంధ్రా' స్పోర్ట్స్ టోర్నమెట్ ఘనంగా ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ హరివెంకటకుమారి, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్, యస్ఎ రెహ్మాన్, వికెపిసిఐఐఆర్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు, రాష్ట్ర నాయకులు బొడ్డేటి కాశీవిశ్వనాథ్, హెచ్ఐ ఫారూఖి, పేడాడ రమణీకుఆరి, భరణికాన రామారావు, డిప్యూటీ మేయర్ మండలపార్టీ అధ్యక్షులు కటుమూరి సీతష్, ఫ్లోర్‌లీడర్, మండల పార్టీ అధ్యక్షుడు బాణాల శ్రీనివారావు, మిగతా 8లో

# అంతర్జాతీయ వేదికలపై మన క్రీడాకారులు రాణించాలి

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ఆడుదాం ఆంధ్ర లక్ష్యం : మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు





## గంగమ్మ తల్లీ....కోటి దండాలు



విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

గంగమ్మ తల్లీ కోటి దండాలంటూ మత్స్యకారుల మొక్కుకున్నారు. ఇండోనేషియాలో సునామీ వచ్చి 19ఏళ్ళుపడుతున్న సందర్భంగా విశాఖ జాలర్లు సాగరానికి దండాలు పెట్టారు. తమ బతుకులను నాశనం చేయోద్దని తమ కుటుంబాలిన కాపాడాలంటూ వేడుకున్నారు. 20005 నుంచి మత్స్యకారులు ఈరం వద్ద పూజలు చేయడం ప్రారంభించార తొలుత ఇంట్లో పూజలు చేసి మిగతా 8లో

ప్రతిభ గుర్తింపునకు వేదిక

## వైజ్ఞానిక ప్రదర్శన : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి




## ఏసీబీ వలలో అవినీతి తిమింగలం

రూ.60వేలు లంచం తీసుకొంటుండగా పట్టుబడ్డ విశాఖ ఏపిఈపిడిసిఎల్ దొండపర్తి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ -నాలుగు ఇళ్ల ఫ్లాట్‌ల ఎలక్ట్రికల్ మీటర్ల జారీ కొరకు రూ.80 వేలు లంచం డిమాండ్



## ఆడుదాం, ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కె.కోటపాడు మండలం పిండ్రంగి సచివాలయం

విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

మట్టిలో మాణిక్యాలను వెలుగులోకి తీసుకొచ్చి వారి ప్రతిభకి మరింత పదును పెట్టడం ద్వారా అంతర్జాతీయ వేదికలపై నిలబెట్టాలనే లక్ష్యంతో సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చారని సర్పంచ్ దొరబాబు అన్నారు. ఈసందర్భంగా ఆడుదాం ఆంధ్ర ఇది అందరి ఆట ఏపీ స్థాయిలో జరుగుతున్న మొట్టమొదటి స్పోర్ట్స్ టోర్నమెంట్ అని పేర్కొన్నారు. క్రీడల ద్వారా గ్రామ స్థాయి అని పేర్కొన్నారు. క్రీడల ద్వారా గ్రామ స్థాయి నుంచి ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొందించడమే లక్ష్యంగా జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం ఆడుదాం ఆంధ్ర ప్రతిభను గుర్తించి మట్టిలో మాణిక్యాలను కనుగొని జాతీయ అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన ఈకార్యక్రమంలో రిజిస్టర్ చేసుకున్న ప్రతి ఒక్కరు ఆడి ప్రతిభను కనబరుచుకోవాలి అని కోరారు. క్రీడాకారులు సచివాలం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోర్టు నిర్మాణంతో శ్రీకాకుళం స్వరూపమే మారిపోతుంది

విశాఖసిటీ డిసెంబర్ 26, ప్రభాతవార్త

పోర్టు నిర్మాణం అయి ప్రజలకు అందుబాటులోకి వచ్చిన తరువాత శ్రీకాకుళం జిల్లా స్వరూపమే మారిపోతుందని మారిటైమ్‌బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. ఒక పోర్టు రావటం అంటే సామాన్యమైన విషయంకాదని శ్రీకాకుళం వాసులకు 75 సంవత్సరాల కల పోర్టునిర్మాణం అనేది అని అటువంటి వాటిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి వలన అది సాకారం అయిందని తెలిపారు. ఒక పోర్టు రావటం అంటే మట్టిని బంగారం చేయటమని పోర్టు రావటం అంటే నాలుగు పడవలు వచ్చి ఆగటం కాదని ఒక కొత్త ప్రపంచాన్ని సృష్టించడం అని ఉద్యోగావకాశాలు, వ్యాపార అవకాశాలు అనేక రకాలమైన పోర్టు పరిశ్రమలు వస్తాయని చెప్పారు. దానిపై వచ్చే ట్యాక్స్ వలన ప్రభుత్వానికి ఆదాయమని ప్రస్తుతం దాని వలన రాష్ట్రం తోపాటు దేశం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలియజేశారు. ఇప్పుడు ఎకరా 20 లక్షలు ఉన్నాదని పోర్టు ప్రారంభమైన తరువాత ఎకరా 3 కోట్లు అయిపోతుందని ఇది జగన్‌మోహన్ రెడ్డి దూరదృష్టికి నిదర్శనం అని ఆయన చెప్పారు. 2025 తరువాత ఎటువంటి వలసలు ఉండవని ఇతర ప్రాంతాలనుండి అప్పుడు శ్రీకాకుళం జిల్లా వచ్చి స్థిరపడటానికి ప్రయత్నిస్తారని ఆయన స్పష్టం చేసారు. అందు వలన జగన్ శ్రీకాకుళం జిల్లా కాదు అని సిరులజిల్లా తయారు చేయడానికి ఆయన కృషి చేస్తున్నారని గత పాలకులకు ఒక విజన్‌లేక శ్రీకాకుళం వెనుకబడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. 974 కిలోమీటర్లు తీరప్రాంతం ఉందని ఈ తీర ప్రాంతాని ఉపయోగించుకొని ప్రతి 50 కిలోమీటర్లకు పోర్టు ఏర్పాటు అయితే బాగుంటుందని అన్నారు. అన్ని రవాణాల కంటే సముద్ర రవాణా తక్కువ ఖర్చు అవుతుందని యువనాయకులు జగన్ మోహన్‌రెడ్డి ధైర్యం చేసి 16 వేల కోట్లు తో 4 పోర్టులు ఒకే సారి ప్రారంభించిన సాహసమే అని చెప్పొచ్చు అని తెలిజేసారు.

## అంతర్జాతీయ వేదికలపై మన క్రీడాకారులు రాణించాలి

విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ని క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ వేదికలపై కూడా రాణించేలా వారిని ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టినట్లు మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలు చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, డిసిసిబి చైర్పన్ కోలా గురువులు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో మంచి కార్య క్రమాలకు శ్రీకారం చుట్టారని అందులో ముఖ్యంగా విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధ్యానతను ఇచ్చారని వీటితో పాటు క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఈకార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు చెప్పారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసినట్లు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారులను గుర్తించి వారు జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో పోటీపడేలా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి తపన అని పేర్కొన్నారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా గ్రామ వార్డు సచివాలయం పరిధి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఐదు రకాల క్రీడలను పోటీ ప్రారంభించారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమం విశాఖ జిల్లాలోనే నిర్వహించడం సంతోషమని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వం క్రీడలకు క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వైఎస్సార్ పీపీ పురస్కారాల పేరిట ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి నియోజకవర్గం జిల్లా రాష్ట్ర స్థాయి క్రీడాకారులకు రూ. 15కోట్లు ఇచ్చి ప్రోత్సహించి సంగతి గుర్తు చేశారు. తొలుత ప్రాంగణంలోని సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసి అంతర్జాతీయ వేదికలపై పాల్గొనాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుకు రాష్ట్ర వ్యాప్తంగా 34లక్షల 19వేల మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన వారందరికీ ఇదోక వేదిక కానుందన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లికార్జున మాట్లాడుతూ నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా 607సచివాలయం పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రారంభించడం జరిగిందన్నారు.

### ఆడుదాం ఆంధ్రా షెడ్యూలు ఇలా...

సచివాలయం స్థాయిలో ఈనెల 26నుంచి జనవరి 9వ తేదీ వరకు మండల స్థాయిలో జనవరి 10 నుంచి 23వరకు నియోజకవర్గం స్థాయిలో జనవరి 24నుంచి 30వరకు జిల్లా స్థాయిలో జనవరి 31నుంచి ఫిబ్రవరి 5 వరకు రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 6నుంచి 10వరకు జరుగుతాయని కలెక్టర్ వివరించారు. గతంలో నిర్వహించిన జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య, సురక్ష కార్యక్రమాలకు అనూహ్య స్పందన వచ్చిందని అదేవిధంగా ఈ కార్యక్రమానికి కూడా మంచి స్పందన లభించిందని న్నారు. ప్రతి క్రీడాకారుడు ఇందులో భాగస్వాములు కావాలని తెలియజేశారు. జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జీవిత చేపట్టిన జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల తరువాత మరో మంచి కార్యక్రమం ఆడుదాం ఆంధ్ర అన్నారు. ఈపోటీలకు ద్వారా మంచి నైపుణ్యం కలిగిన క్రీడాకారులు మన జిల్లా నుంచి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందులో అందరూ భాగస్వాములై తమ ప్రతిభను నిరూపించుకోవాలని అందుకు ఇది చక్కని వేదికని అన్నారు. డిఎస్‌డిఒ జూన్‌గ్యాలియేట్, డివిఈవో ఓ పూర్ణిమాదేవి, స్థానిక కార్పొరేటర్లు, కోచ్‌లు, పీఈటీలు సచివాలయం సిబ్బంది, క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కూండ్రం గ్రామంలో స్వర్గీయ వంగవీటి రంగా

విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం అనకాపల్లి నియోజకవర్గం కోశికోట మండలం కూండ్రం గ్రామంలో స్వర్గీయ వంగవీటి రంగా నూతన విగ్రహం ఆవిష్కరించారు. ఈసందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ వంగవీటి రంగా గొప్ప నాయకత్వం గుర్తు కొనియాడారు. ఈకార్య క్రమంలో శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ, వంగవీటి రాధాకృష్ణ, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి ఎంపిడిఓగా విజయరంగారావు



రాజవొమ్మంగి, డిసెంబరు 26, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా యం.విజయరంగారావు మంగళవారం మధ్యాహ్నం విధుల్లోకి చేరారు. ఇప్పటివరకూ యంపిడిఓగా పనిచేసిన యల్.యాదగిరేశ్వరరావు వై.రామవరం బదిలీపై వెళ్ళారు.

## నేడు రాజవొమ్మంగి పంచాయతీలో గడపగడపకూ మన ప్రభుత్వం : వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ

రాజవొమ్మంగి పంచాయతీలో 27 తేదీ బుధవారం గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుందని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వస్తున్నారని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని రామకృష్ణ కోరుచున్నారు.

## సార్వత్రిక 'పొత్తు'లో పాడేరు 'సిపిఐకే'..!

### ఆవిర్భావదినోత్సవంలో సిపిఐనేతలు ఆసక్తికరవ్యాఖ్యలు

కొయ్యూరు, డిసెంబర్26, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి,జనసేనతో సిపిఐ పొత్తు ఉంటుందని, ఇందులోభాగంగా పాడేరు నియోజకవర్గం సిపిఐకే కేటాయించబడుతుందంటూ మండల సిపిఐనేతలు ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. మండలకేంద్రంలో మంగళ వారం సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీనేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సిపిఐ కార్యదర్శి ఇరువాడ దేవుడు, నేతలు డి.కనకరాజు, మాదలసత్యనారాయణ, మొల్లనాగరాజు, గండేపల్లి నూకరాజు, జల్లిరాజుబాబు తదితరులు మాట్లాడుతూ-రానున్న ఎన్నికల దృష్ట్యా పార్టీని గ్రామాల్లో మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు. టిడిపి,జనసేన పార్టీలు బిజెపితో కలవని పక్షంలో టిడిపి,జనసేనలతో సిపిఐ పొత్తుకుదుర్చుకునే అవకాశాలు లేకపోలేదన్నారు. పొత్తు కుదిరితే రాష్ట్రంలో తాము అడగబోయే మూడు నియోజకవర్గాల్లో పాడేరు ఖచ్చితంగా ఉంటుందని తమ పార్టీ ఆధినేతలు తమకు సంకేతాలు ఇచ్చినట్లు మండలసిపిఐనేతలు తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేసి, పాడేరులో సిపిఐ జెండా ఎగురవేసేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆవిర్భావ దినోత్స వ కార్యక్రమంలో టిడిపినేత బి.శివరామరాజు, సిపిఎంనేత ఎస్.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ను ప్రారంభించిన నగర మేయర్

విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటును నిర్వహిస్తుందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె విశాఖ పోర్టు డిఎల్‌బి గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రికెట్ టోర్నమెంటును ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త నెట్ క్యాప్ చైర్మన్ కెకె రాజు డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్, వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, సతీష్, పలువురు కార్పొరేటర్లుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దేశంలో అతిపెద్ద మెగా టోర్నమెంట్ నిర్వహించాలని నిర్ణయం మేరకు ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ కార్యక్రమానికి నేడు లాంచనంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. 47రోజులపాటు ఐదు దశల్లో టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి జిల్లా మండల వార్డు స్థాయిలో పెద్ద అధికారుల నుంచి చిన్న చిరుద్యోగి వరకు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారని తెలిపారు. క్రికెట్ కబాడీ బ్యాట్మెంటన్ వాలీబాల్ కోకో లాంటి క్రీడలు నిర్వహించడం జరుగుతుందని క్రీడల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ క్రీడాస్ఫూర్తిని చాటుకోవాలని మేయర్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గంగమ్మ తల్లీ....కోటి దండాలు

7వ పేజీ తరువాయి..

పెద్ద జాలరిపేటలోని గంగమ్మ గుడి వద్ద అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించి అనంతరం కలిసికట్టుగా వెళ్లి సముద్రంలో వాటిని కలిపే ఆచారం ఏళ్ల నుంచి వస్తోంది. మంగళవారం ఇక్కడ వారంతా ఉదయం నుంచే తీరం వద్ద మరోసారి సునామీ రావద్దంటూ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పశుసంవర్ధక పాడి పారిశ్రామికాభివృద్ధి మత్స్య శాఖ మంత్రి రూపాల పురుషోత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పారిశ్రామిక అభివృద్ధి మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు విశాఖ ఎంపీ వైసీపీ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుతో పాటు మత్స్యకారులు ఇతర మత్స్యకార గ్రామాల సంఘాల ప్రతినిధులు మహిళలు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

## మరణించిన జీవించే ఉండే వ్యక్తి ఆడారి తులసిరావు

విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

విశాఖ డైరీలో విశాఖ డైరీ మాజీ చైర్మన్ ఉత్తరాంధ్ర జిల్లాల పాడి పరిశ్రమల రైతులు ప్రజలు ఆరాధ్య దైవం అయినటువంటి స్వర్గీయ ఆడారి తులసిరావు విగ్రహం ఏర్పాటు చేశారు. ఈమేరకు కేంద్ర పశుసంవర్ధక శాఖ పాడి పరిశ్రమల మత్స్య శాఖ సహాయ మంత్రి పుర్షోత్తమ్ రూపాలతో కలిసి ఆడారి తులసిరావు తనయుడు విశాఖ డైరీ చైర్మన్ వైఎస్ఆర్సిపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ కుటుంబసభ్యులతో కలిసి వేద పండితుల మంత్రాల మధ్య ప్రత్యేక పూజలు చేసి స్వర్గీయ ఆడారి తులసిరావు 15అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పుర్షోత్తమ్ రూపాల మాట్లాడుతూ మరణించిన జీవించి ఉండే వ్యక్తి స్వర్గీయ ఆడారి తులసిరావుని వివరించారు. రైతుల సంక్షేమం కోసం వారి ఆర్థిక అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తి స్వర్గీయ ఆడారి తులసిరావు ని ఆయన కొనియాడారు. పాడి...పాల ఉత్పత్తుల్లో నూతన ఒరవడని సృష్టించి రైతుల అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి స్వర్గీయ ఆడారి తులసిరావుని అన్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుత విశాఖ డైరీ చైర్మన్ వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజక వర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పనిచేస్తున్నారని ఆయన అన్నారు. రాజకీయాలతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని కూడా విస్మరించకుండా పనిచేస్తున్న వ్యక్తి ఆడారి ఆనంద్‌కుమార్‌ని ఆయన కొనియాడారు. రాజకీయాలతోపాటు ఉద్యోగుల సంక్షేమాన్ని కూడా విస్మరించకుండా పనిచేస్తున్నా వ్యక్తి ఆడారి ఆనంద్‌కుమార్ ని ఆయన కొనియాడారు. డైరీని సందర్శించి డైరీ ఉత్పత్తులను పరిశీలించారు ఈకార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మంత్రులు గుడివాడ అమర్నాథ్ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు లోక్‌సభ సభ్యులు సత్యవతి, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, డిప్యూటీ మేయర్లు ఎమ్మెల్యేలు విశాఖ డైరీ బోర్డు డైరెక్టర్లు విశాఖ డైరీ అధికారులు ఉద్యోగులు సిబ్బంది, వివిధ వార్డుల కార్పొరేటర్లు అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చిన ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డైరీ రంగంలో విశాఖ డైరీకి మించింది లేదు

విశాఖసిటీ, డిసెంబర్ 26, ప్రభాతవార్త

డైరీరంగంలో విశాఖ డైరీకి మించిందిలేదని కేంద్ర సంవర్ధక పాడీ పరిశ్రమల, మత్స శాఖ కేంద్ర సహాయ మంత్రి పర్షోత్తమ్ రూపాల అభిప్రాయపడ్డారు. మంగళవారం విశాఖడైరీ కిమ్స్ హాస్పిటల్ నందు క్యాన్సర్ విభాగానికి ముఖ్యఅతిధిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్‌లో డైరీ రంగం అభివృద్ధి చెందనప్పటికీ విశాఖ డైరీ మాత్రం రైతుల అభ్యున్నత కోసం వారి పిల్లల విద్యకోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని కొనియాడారు. డైరీ రంగాన్ని ఆడారి తులసిరావు ఎంతో ఉన్నత స్థానానికి తీసుకువెళ్ళారని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ మనుషులకే కాకుండా పశువులకు కూడా మొబైల్ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అందులో భాగంగా 350 అంబులెన్స్‌లను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల రైతుల ఆరాధ్య దైవం ఆడారి తులసిరావుని కొనియాడారు. ఆడారి తులసి రావు పద్మశ్రీ ఇవ్వాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కోరారు. తండ్రి బాటలోనే ఆడారి ఆనంద్‌కుమార్ కూడా ప్రయాణం సాగిస్తున్నారన్నారు. వైఎస్ఆర్‌సీపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రైతుల అభ్యున్నత కోసం విశాఖ డైరీ ఎప్పుడు కట్టుబడి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వసలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి, ఎంపీ సత్యవతి, ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లరమాకుమారి, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, విశాఖ డైరీ ఎండీ ఎస్.వి.రమణ, కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్చార్జిలు, డైరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభమైన 'ఆడుదాం ఆంధ్ర స్పోర్ట్స్' టోర్నమెంట్

7వ పేజీ తరువాయి..

డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపాహనూక్, స్టాండింగ్ కమిటి సభ్యులు చల్లా రజిని, ఈశ్వరరావు, కంటి పాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్ రాజు, సాడిపద్మారెడ్డి, ఆళ్ళ లీలావతి శ్రీనివాసరావు, పి.ఉషశ్రీ, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, బర్కత్ ఆలీ, కో ఆప్షన్‌సభ్యులు, సేనాపతి అప్పారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కరణ్‌రాజు, జిల్లా యవజన విభాగం అధ్యక్షులు ఆళ్ళశివగణేష్, జిల్లా వక్ఫ్‌బోరు చైర్మన్ కెవి బాబా, మండల అధ్యక్షులు జివిరమణి, కృష్ణారావు మాస్టర్, వార్డు అధ్యక్షులు పైడి రమణ, నీలిరవి,పీలా వెంకటలక్ష్మిశ్రీ,షేక్ జుబేర్, కెపి రత్నాకర్, డైరెక్టర్లు అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆక్వా రంగానికి బీమా పెంచాలి

విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

ఆక్వా రంగానికి బీమా కేటాయింపు పెంచాలని సంప్రదాయక బోట్ల స్థానంలో మెకనైజ్డ్ బోట్ల మంజూరుకు మత్స్యకారుల ఒత్తిడి తెస్తున్నట్టు ఏపీ ప్రభుత్వం ద్వారా తమకు నివేదిక అందిందని కేంద్ర మత్స్యశాఖ మంత్రి పురుషోత్తమ రూపాలి తెలిపారు. నేషనల్ ఫిషరీస్ డెవలెప్‌మెంట్ బోర్డు 10వ వార్షిక సమావేశంలో విశాకలోని ఓ హోటల్ మంగళవారం జరిగింది. ఈకార్యక్రమానికి ఏపీ, కర్నాటక రాష్ట్రాల మత్స్య శాఖ మంత్రులతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికార యంత్రాంగం హాజరైంది కేంద్ర మంత్రి రూపాలి ఆధ్వర్యంలో తొలుత వార్షిక సమావేశం జరగ్గా పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. అనంతరం రూపాలి మీడియాతో మాట్లాడుతూ ఏటా మాదిరి ఈసారి కూడా విశాఖలో వార్షిక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. గతంలో ప్రతిపాదించిన పలు నిర్ణయాల్ని అమల్లోకి తీసుకువచ్చామని తాజాగా అధికారులు మరికొన్ని నిర్ణయాలు ప్రతిపాదించారని వాటిని కూడా కేంద్రానికి నివేదిస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. నిధులు మంజూరు విషయంలో కేంద్రం సిద్ధంగానే ఉందని అన్ని వర్గాల్నీ ఆదుకేనేందుకే మోడీ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి గుర్తు చేశారు.

### మూడు రాష్ట్రాల్లో 14హార్బర్లు

ఏపీ తమిళనాడు గుజరాత్ రాష్ట్రాల్లో రూ. 1970కొట్ల ఖర్చుతో 14ఫిషింగ్ హార్బర్ల నిరా ్మణానికి ఫిషరీస్ అండ్ అక్వా కల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్‌మెంట్ ఫండ్ (ఎఫ్ఐడిఎఫ్) కింద అందజేస్తున్నట్లు కేంద్ర మంత్రి రూపాలి తెలిపారు. ఏపీ మంత్రి సిదిరీ అప్పలరాజు మాట్లాడుతూ ఇటీవల విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన బోట్ల విషయంలో ప్రభుత్వం చొరవ చూపించిందని గతంలో మరెన్నడూ లేని విధంగా మత్స్యకారుల సంక్షేమం నిమిత్తం భారీ పరిహారం అందజేసామన్నారు. పూర్తిగా దెబ్బతిన వాటి విషయంలోనూ ప్రభుత్వం ఆదుకుందాన్నారు. మత్స్యకారుల డిమాండ్లతో పాటు ఆక్వా పరిశ్రమను బలోపేతం చేసేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు తెలిపారు.

## పశు విజ్ఞానబడి రైతులకు ఉపయోగకరం : డిడి షేక్ షరీఫ్

రాజవొమ్మంగి, డిసెంబరు 26, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పశువైద్యశాల వద్ద మంగళవారం రాజవొమ్మంగి డా.చెరుకూరి తరుణ్‌కుమార్ అద్యక్షతన పశు విజ్ఞానబడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రంపచోడవరం డిప్యూటీ డైరక్టర్ షేక్ షరీప్ మాట్లాడుతూ పశువులు వ్యాధులు బారిన పడకుండా ముందస్తుగా వ్యాక్సిన్లు, టీకాలు వేయడం జరుగుతుందన్నారు. సీజనల్‌గా గొర్రెలు, మేకలు, కోళ్ళకు తెగుళ్ళు బారినపడకుండా ముందస్తుగా అందించే వైద్యసేవలను వినియోగించుకోవాలన్నారు. ఆరు పశువులు ఉన్న రైతుకు ఏనిమల్ హెల్త్‌కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. 20 గొర్రెలు, 20 మేకలు ఉన్న రైతుకు కూడా కార్డు ఇస్తారన్నారు. మందులు కొరత ఉందని, పశువైద్యశాల భవనం కారిపోతుందని రైతులు డిడి దృష్టికి తెచ్చారు. అనంతరం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ 2లక్షల30 వేల తెల్లజాతి పశువులకు లంపీస్కిన్ వ్యాధికి గురికాకుండా ముందస్తుగా ఎల్.యస్.డివ్యాక్సిన్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో డిడి షేక్ షరీప్, రాజవొమ్మంగి డా.చెరుకూరి తరుణ్‌కుమార్, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు, అహరన్‌బాబు, సచివాలయాల పశువైద్య సహాయకులు రమణమ్మ, వీరబాబు, రవి, వెంకటేష్, సుబ్బరాజు, రైతులు కురుముళ్ళ శ్రీనివాస్, సుంకు నాగప్రసాద్, అడపా శ్రీనివాస్, సుంకర దొరబాబు, అన్ని పంచాయతీల నుండి రైతులు పాల్గొన్నారు.

## సంబరంగా సూర్యాకాంతం శతాబ్ది పురస్కారాలు

### -సీనియర్ నటి అన్నపూర్ణ, ప్రముఖులకు సత్కారాలు

జగదాంబ, డిసెంబర్ 26,ప్రభాతవార్త



అర్ధశతాబ్దంపాటు వెండితెరను ఏలిన సూర్యాకాంతం శతాబ్ది సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎఫ్‌టిపిసి ఇండియా- తెలుగుసినిమా వేదిక సంస్థలు సీనియర్ నటి అన్నపూర్ణతోపాటు నటీ నటులు రాగిణి, జ్యోతి, సంధ్య, జనక్, అజయ్ ఘోష్, వివిధ రంగాల ప్రముఖులను 'సూర్యకాంతం శతాబ్దిపురాస్కరం' పేరుతో గనంగా సత్కరించారు. మాజీ ప్రభుత్వ ఛీప్ విప్ రుద్రరాజుపద్మరాజు, దర్శకులు వి.సముద్ర, దొరైరాజ్, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టు అప్పాజీ అతిధులుగా విచ్చేసి అవార్డు గ్రహీతలను ఘనంగా సత్కరించారు. నిర్వాహకులు చైతన్య జంగా-విజయ్‌వర్మ ఈ ఉత్సవాలు నిర్వహించడం, తమకు ఈ పురస్కారం అందించడం ఎంతో ఆనందాన్నిచ్చిందని అవార్డు గ్రహీతలన్నారు. ఈ కార్యక్రమంలో అతిదులు అన్నపూర్ణ, రాగిణి, అజయ్‌ఘోష్, జ్యోతి, కీర్తినాయుడు, అనుప్రసాద్, మోనికారెడ్డి, సావిత్రి, యామినివంగా, సుహాసినిపాండ్యన్, శ్రావికచౌదరి, లిరీసా, సేనహాచౌదరి, విజయమాధవి, డింపుల్‌ప్రియాంక, సిద్దార్థరాజ్, రోజా భారతి పేర్కొన్నారు.

## గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు కానిస్టేబుల్స్ ఎంపికకు ఉచిత శిక్షణ

### ఎఎస్పీ జగదీష్ అడహాళ్ళి



రాజవొమ్మంగి, డిసెంబరు 26, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్‌లో గల 10 పోలీస్‌స్టేషన్ల పరిధిలో 70 మంది గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు కానిస్టేబుల్ పోస్టుల ఎంపికకు అవసరమైన ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రంపచోడవరం ఎఎస్పీ జగదీష్ అడహాళ్ళి అన్నారు. రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటయిన స్క్రీనింగ్ పరీక్షలను ఆయన పరిశీలించారు. ఈపరీక్షల్లో ప్రతిభ కలిగిన వారిని ఎంపిక చేసి వారికి 40 రోజులు పాటు ఐటిడిఏ, పోలీసులు సంయుక్తంగా వసతులుతో కూడిన ఉచిత శిక్షణ ఇస్తామని పాత్రికేయులకు తెలిపారు. గిరిజనులకు రగ్గులు, యువకులకు ఎఎస్పీ పంపిణీ చేసారు. అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షులు చిన్ని కుమారి, కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి, సిఐటియు నాయకులు పుట్టా రామరాజు ఆద్వర్యంలో అంగన్‌వాడీల సమస్యలపై వినతిపత్రాన్ని ఎఎస్పీకి ఇచ్చారు. జిల్లాకలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకుని వెళ్తామన్నారు. జెడ్డంగి పోలీస్‌స్టేషన్ ఎదురుగా 516 ఈ జాతీయ రహదారి ప్రక్కనే నూతనంగా నిర్మించిన ఛెక్‌పోస్టు భవనాన్ని ఎఎస్పీ జగదీష్ అడహాళ్ళి ప్రారంబించారు. రెండు పోలీస్‌స్టేషన్ల రికార్డులను ఆయన తనిఖీలు చేసారు. ఈకార్యక్రమంలో సిఐ అల్లు స్వామినాయుడు, ఎస్ఐలు వెంకయ్య, టి.రఘునాధరావు, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు పోలీసులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఖాళీ కంచాలతో అంగన్వాడీలు నిరసన

రాజవొమ్మంగి, డిసెంబరు 26, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు చిన్ని కుమారి, కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి ఆద్వర్యంలో చేపట్టిన అంగన్‌వాడీల నిరవదిక సమ్మె దీక్షలు 15 రోజుకు చేరాయి. మంగళవారం కాళీకంచాలను శబ్ధాలు చేస్తూ నిరసనలు తెలిపారు. అంగన్వాడీల దీక్షలకు తాపీమేస్త్రీలు, టైలర్లు, ఆశవర్కర్లు, డివైఎఫ్ఐ, గిరిజన సంఘం, సిఐటియు నాయకులు మద్ధత్తు తెలిపారు. ఈకార్యక్రమంలో కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, పుట్టా రామరాజు, తాటితూరి శ్రీనివాస్, తాపీమేస్త్రీల సంఘ సభ్యులు బుజ్జి, శివాజీ, నరపసింహమూర్తి, సత్తిబాబు, ఈశ్వర్, నాగు, చేతివృత్తుల కమిటీ సభ్యులు శ్రీను, సత్తిబాబు, బాబూరావు, అన్ని కేంద్రాల వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఉత్సాహంగా సాగిన ఆడుదాం ఆంధ్ర



రాజవొమ్మంగి, డిసెంబరు 26, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు ఆద్వర్యంలో ఉల్లాసంగా క్రీడలు సాగాయి. యంపిపి వెంకటలక్ష్మి, వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణలు క్రీడలను ప్రారంబించి యువకుల్లో ఉత్సాహాన్ని నింపారు. యువకులు క్రీడల్లో ప్రతిభ చాటి మండలానికి మంచి పేరు తేవాలని శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. యువకుల్లో క్రీడా స్ఫూర్తిని వెలుగులోకి తేవడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంబించారని యంపిపి వెంకటలక్ష్మి వెల్లడించారు. శరీర ఆరోగ్యానికి క్రీడలు ఉపయోగకరమని అన్నారు. యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, దాట్ల వెంకటేష్‌రాజు, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, తహాశీల్థారు వై.వి.సుబ్రమణ్యాచారి, ఏపియం ఆదినారాయణ, మండల వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు, వైకాపా నేతలు నాగులపల్లి కుశరాజు, కనిగిరి వీరబాబు, కనిగిరి దుర్గాప్రసాద్, చీడిపల్లి శాంతకుమారి, పిఇటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## స్ఫూర్తితో 'ఆడుదాం'..'ఆంధ్ర'ను గెలిపిద్దాం!

### క్రీడాపోటీల ప్రారంభంలో ఎంపిపి బడుగు రమేష్, జెడ్పీటిసి నూకరాజు

కొయ్యూరు, డిసెంబర్26, ప్రభాతవార్త




క్రీడానైపుణ్యం కలిగిఉండి కూడా మారుమూల గ్రామాల్లోనే ఉండిపోయిన క్రీడాకారులను ప్రపంచానికి పరిచయం చేసేందుకుగాను, అలాగే గ్రామాలమధ్య స్నేహపూర్వక వాతావరణం కల్పించడమే లక్ష్యంగానూ సిఎంజగన్ 'ఆడుదాం..ఆంధ్ర' పేరుతో నిర్వహిస్తున్న క్రీడాపోటీలను యువత సద్వినియోగపర్చుకోవాలని ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు అభిప్రాయపడ్డారు. మంగళవారం మండలంలోని 23 గ్రామసచివాలయాల్లో 'ఆడుదాం..ఆంధ్ర' క్రీడాపోటీలను స్థానిక సర్పంచులు, సచివాలయపరిధిలోని పంచాయితీకార్యదర్శులు, సిబ్బంది, వాలంటీర్ల నేతృత్వంలో ఘనంగా ప్రారంభించారు. ఇందులోభాగంగా కొండగోకిరిలో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి నూకరాజు, జెసిఎస్ కనీకన్వీనర్ బండిసుధాకర్, ట్రైకార్ డైరెక్టర్ సుమర్ల సరస్వతి, ఎంపిటిసి సద్దామల్లేశ్వరి, స్థానికసర్పంచ్‌లు రేగటి ముసిలినాయుడు, రీమెలశ్రీను తదితరులు తహాశీల్దార్ తిరుమలరావు ముఖ్యఅతిథిగా క్రీడాపోటీలను ప్రారంభించగా, ఆడాకులలో వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, బకులూరులో వైసిపి మండలాధ్యక్షులు జల్లిబాబులు, సర్పంచ్ పొట్టికశ్రీను ఆధ్వర్యంలోనూ క్రీడాపోటీలను ప్రారంభించారు. మర్రివాడలో సర్పంచ్ మాదలసత్యవతి, పంచాయితీకార్యదర్శి ఆగూరుఅశోక్, సిబ్బంది, వాలంటీర్లు ఆధ్వర్యంలోనూ, పండగవాతావరణంలో క్రీడాపోటీలు నిర్వహించారు. అలాగే రావణాపల్లి, మఠంభీమవరం, యు.చీడిపాలెం. చీడిపాలెం. అంతాడ. డౌనూరు, చిట్టింపాడు, శరభన్నపాలెం, బంగారంపేట, బూద రాళ్ళ, కొయ్యూరు, రాజేంద్రపాలెం, మంప, రేవళ్లు. ఎం.మాకవరం, కొమ్మిక, బాలారం, పెదమాకారం తదితర సచివాలయాల పరిధిలో క్రీడాపోటీలను పండగ వాతావరణంలో ప్రారంభించారు. ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు వేర్వేరుగా మాట్లాడుతూ-క్రీడలవలన శారీరక దృఢత్వంతోపాటు, మానసికోల్లాసం, తద్వారా ఆరోగ్యం సిద్ధిస్తాయన్నారు. క్రీడలపట్ల ఆసక్తిగల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకుని జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, క్రీడాకారులకందరికీ శుభాకాం క్షలు తెలిపారు. 23గ్రామసచివాలయాల పరిధిలో జరిగిన ఈ క్రీడాపోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కంచాల'చప్పుడు'..సమస్య తీరేదెప్పుడు?

### మోకాళ్లపైనిల్చుని కంచాలచప్పుడుతో అంగనవాడీల నిరశన

కొయ్యూరు, డిసెంబర్26, ప్రభాతవార్త




పనికి తగిన వేతనాలు పెంచడంతోపాటు, తమకు ఉద్యోగభద్రత ఎప్పుడు కల్పిస్తారంటూ? అంగనవాడికార్యకర్తలు కంచాలచప్పుడు చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ మంగళవారం వినూత్ననిరశన చేపట్టారు. సిఐటియునేతలు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు, అలాగే అంగనవాడివర్కర్లు, హెల్పర్ల యూనియన్‌నేతలు జి.అచ్చియమ్మ, ముత్యాలమ్మ ఆధ్వర్యంలో కొయ్యూరు ప్రాజెక్టుపరిధిలోని అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు గత15రోజులుగా మండలకేంద్రంలో వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులోభాగంగా మంగళవారం కంచాలతో చప్పుడు చేస్తూ తమ ఆకలికేకలు వినిపించారు. అలాగే నృత్యాలుచేసి, 15రోజుల ఆందోళనను గుర్తుచేసేలా 15ఆకృతిలో నిల్చుని వినూత్నంగా నిరశన తెలియజేసారు. కార్యక్రమంలో పలువురు వర్కర్లు, హెల్పర్లు పాల్గొని పెద్దఎత్తున నినాదాలుచేసారు.

# శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మాన్యుసూక్త హోమం

విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త



విశాఖ నగర మెయిన్ రోడ్డు నందు వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామివారి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా మంగళవారం మార్గశిరమాసోత్సవాలలో భాగంగా ఉదయం 9గంటలకు మాన్యుసూక్తహోమం జరిగింది. ఈ హోమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ పూజా రుసుము రూ.516 సదరు హోమం ప్రతి నెల పౌర్ణమి తిథి నాడు జరుగును హోమం ఫలితం నరఘోషా శత్రుగోషా ఋణబాధ, గ్రహదోషా నివారణ కార్యసిద్ధి కలుగును అని దేవాలయ కార్యానిర్వాహణాధికారి అల్లు జగన్నాథరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# రెల్లికులస్తులకు దక్షిణంలో ఎమ్మెల్యే సీటు ఇచ్చేవారికే మా మద్దతు

జగదాంబ, డిసెంబర్ 26, ప్రభాతవార్త




డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువసేనా, శ్రీగౌతమ్ బాబా 5 రెల్లివీధుల అంబేద్కర్ హే సంఘాల ఆధ్వర్యంలో విశాఖ దిగువరెల్లివీధి ఎవిఎన్‌కాలేజి రోడ్డులో 'రెల్లి పిలుపు' బహిరంగ సభను రామాలయం వద్ద నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిధిగా ఐఆర్ఎస్ అధికారి వడ్డాది అప్పలరాజు హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో రెల్లీలు లక్షల మంది ఉన్నప్పటికి ఒక్క ఎమ్మెల్యేసీటును ఏ పార్టీవరు ఇవ్వడం లేదని విచారం వ్యక్తం చసారు. ఏ పార్టీ ఎమ్మెల్యే సీటు దక్షిణ నియోజకవర్గంలో కేటాయిస్తే ఇచ్చే వారికి తమ మద్దతు తెలుపుతామని, ఇవ్వని పార్టీలకుతగిన బుద్దిచెబుతామని హెచ్చరించారు. నగరంలో సుమారు 80 వేల మంది ఉన్నారని, వారిలో దక్షణ నియోజకవర్గంలో 46 వేల ఓట్లు ఉనానయన్నారు. గౌతం బాబా 5 రెల్లివీధుల అంబేడకర్ సేవ సంఘం అధ్యక్షులు సింహంపల్లి కళ్యాణిముని మాట్లాడుతూ వడ్డాది అప్పరాజు మాజీ ఐఆర్ఎస్ అధికారి వంటివారు మా రెల్లికులంలో ఉండడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నరు. ఎందుకంటే గతంలో స్వర్గీయ రాష్ట్ర అధ్యక్షులుగా జలగడుగుల రాజగోపాల్ ఉండేవారని, ఆస్థానంలోమన వడ్డాది అప్పలరాజు ఉంటారని భావిస్తున్నామన్నారు రాష్ట్రంలో రెల్లి ఉద్యోగుల సంఘంలో లేనందున అవికూడా రానున్న రోజుల్లో ఏర్పాటు అవుతాయన్నారు. ఈ విషయాలను తెలియచేస్తు అన్న విధాల ప్రజల్లో పర్యటస్తున్నామన్నారు. అవసరమైతే సమయాన్ని బట్ట కస్తూరివెంకట్రావున కూడా ఎమ్మెల్యేసీటుకునిలబెడామని బహిరంగంగా చెబుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యర్రం శెట్టి శ్రీనువాసురావు ధర్మనగర్, స్టీల్‌ప్లాంట్‌అధికారి గంద్రేడి అంజిబాబు, సెక్రటరీ మాడుగుల సత్య నారాయణ, ఇతర జిల్లాల నుండి వచ్చిన మహిల సోదరిమనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండండి

## వైద్యాధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎ.మల్లిఖార్జున

విశాఖసిటీ డిసెంబర్ 26, ప్రభాతవార్త



జిల్లాలో కోవిడ్ కేసులు పెరుగుతున్నాయని అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లిఖార్జున వైద్యాధికారులను ఆదేశించారు. థర్డ్‌వేవ్‌లో అమలు చేసిన నిబంధనలు తప్పక పాటించాలని, అప్పుడు వినియోగించిన పరికరాలను వినియోగంలోకి తీసుకొచ్చేలా మరమ్మతులు చేపట్టాలని సూచించారు. మాక్ డ్రిల్ నిర్వహించి వినియోగ తీరును పరిశీలించాలన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో వివిధ అంశాలపై మంగళవారం సమీక్షా సమావేశాలు నిర్వహించారు. దానిలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 20 కేసులు నమోదయ్యాయని కావున అందరూ అప్రమత్తంగా ఉండాలని కోవిడ్ పరిస్థితులను ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ర్యాపిడ్‌టెస్ కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని అవసరమైన మేరకు ఇండెంట్ పెట్టుకోవాలన్నారు. కేజీహెచ్, ఛాతీ, శ్వాసకోస వ్యాధుల ఆసుపత్రిలో ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిస్థితి చేయిదాటకుండా చూసుకోవాలని ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో డీఎం హెచ పి.జగదీశ్వరరావు. డీసీహెచ్ఎస్, డాక్టర్ రమేశ్ కిశోర్, కేజిహెచ్ సూరరిటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుండి శాఖపరమైన పరీక్షలు ప్రారంభం

## జిల్లాలో 4719 ఉద్యోగులు హాజరు -పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి : జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్


విశాఖసిటీ, డిసెంబర్ 26, ప్రభాతవార్త



జిల్లాలో ఎపిపిఎస్సీ ద్వారా నిర్వహించే కంప్యూటర్ ఆధారిత డిపార్ట్మెంటల్ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ అన్నారు. పరీక్షలు సక్రమ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరు కార్యాలయంలోని డీఆర్వోచాంబర్ పోలీస్, విద్యుత్, వైద్య, పరీక్షా కేంద్రాల చీఫ సూపరిటెండెంట్లు లైజన్‌అధికారులు, తదితర అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ మాట్లాడుతూ కంప్యూటర్ ఆధారిత పరీక్షలు అయినటువంటి డిపార్టుమెంటల్ పరీక్షలుఈ నెల 27వ తేదీ నుండి జనవరి 3 తేదీ వరకు పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్లకు శాఖాపరమైన పరీక్షలు జనవరి 4వ తేదీన నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. విశాఖజిల్లాలో మొత్తం 4719 మంది ఉద్యోగులు శాఖపరమైన పరీక్షలకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులలు హాల్‌టికెట్ ,వాల్యూడ్ ఒరిజినల్ ఐడిప్రూఫ్ కార్డు తప్పనిసరని అన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్‌ఫోన్లు , కాలిక్యులేటర్లు , ఐప్యాడ్, బ్లూటూత్ లేదా ఇంట్రాక్ట్ ప్రోగ్రామింగ్ చేయగల ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రంలోనికి అనుమతి లేదని అన్నారు. టాయిలెట్లు, విద్యుత్, త్రాగు నీరు సదుపాయం తదితర మౌలిక సదుపాయాలు పరిశీలన చేసుకోవాలన్నారు. కంప్యూటర్ల పని తీరును ఒక సారి చెక్ చేసుకోవాలన్నారు. మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఆయన సూచించారు. అట్టెక్టివ్ మాదిరి పరీక్షలు ఉదయం 10 గంటలు నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం పరీక్ష 3 గంటలకు నుండి 5గంటలు వరకు జరుగుతాయని పేర్కొన్నారు.

# మానవతావాదానికి మోహన్‌రంగా నిలువెత్తు నిదర్శనం : ఆడారి కిషోర్ కుమార్

విశాఖసిటీ, డిసెంబర్ 26, ప్రభాతవార్త




మానవతావాదానికి నిలువెత్తు నిదర్శం వంగవీటి మోహన్‌రంగా అని తెలుగుదేశం నాయకులు ఆడారికిషోర్ కుమార్ తెలిపారు. మంగళవారం కూర్నాం గ్రామంలో వంగవీటి మోహన్ రంగ వర్ధంతి నీ పురస్కరించుకుని విగ్రహావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశేన్నే అధ్యధిక ఆదరణ పొందిన నాయకుడు రంగా అన్నారు. ఆయన హత్య గావించబడిన రోజున చవరి చూపు కోసం వచ్చిన జన ప్రవాహం కిలోమీటర్లు దూరం ఉండడం గమనార్హం అన్నారు. ఇదే విషయాన్ని అంతర్జాతీయ మీడియా సంస్థ బిబిసి ప్రసారం చేసిన వార్త కథరం తెలియజేస్తుందన్నారు. నాటి మాజీ ప్రధాని ఇందిరా హత్య అనంతరం వచ్చిన జనం కంటే వందల రెట్లు జనం స్వచ్ఛందంగా వచ్చారని బిబిసి ప్రాసరం ద్వారా తెలుస్తోందన్నారు.

# 12వ వార్డులో నిర్విరామంగా కొనసాగుతున్న ఎంపి ఎంవీవీ పాదయాత్ర

## 8వ రోజు 7కిలోమీటర్ల మేర కొనసాగిన పాదయాత్ర

ఆరిలోవ, డిసెంబర్ 26, ప్రభాతవార్త



విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ పాదయాత్రకు ప్రజలు ప్రతి అడుగుకు నీరాజనాలు పడుతున్నారు. 8వ రోజు మంగళవారం స్థానిక 12వ వార్డు ఆరిలోవ, టిఐసీ పాయింట్ మొదలుకొని క్రాంతినగర్, విద్యానగర్, లీలా సుందరయ్యనగర్, జ్యోతినగర్, సుందరయ్యనగర్ ప్రాంతాల్లో పాదయాత్రగా ఎంవీవీ గడపగడపకు వెళ్ళి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో 8వ రోజు 7కిలో మీటర్లు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో 8 రోజు నుంచి చేస్తున్న పాదయాత్రకు ప్రజలు బ్రహ్మారథం పలుకుతున్నారని అదే విధంగా స్థానికంగా ఉన్న మౌలిక సమస్యలను సత్వర పరిరక్షణ వెనువెంటనే పరిష్కారం చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సత్తిమందారెడ్డి, కన్నెటి సుబ్బారెడ్డి, చోక్కర శేఖర్, అల్లంపల్లి రాజబాబు, జ్యోతి ప్రకాష్, అర్జున్, రొంగలి శ్రీను, కొండమ్మ, వరహాలు పాల్గొన్నారు.

# ఏపీలో వాలంటీర్లు ఈరోజు నుంచి సమ్మెబాట

విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో వాలంటీర్లు ఈరోజు నుంచి సమ్మె బాట పట్టనున్నారు. గౌరవ వేతనం పెంపు, సర్వీసుల క్రమబద్ధీకరణ లేకపోవడంతో గ్రామ వలంటీర్లు అసంతృప్తితో ఉన్నారు. గత నాలుగున్నర ఏళ్లుగా ప్రభుత్వం ఇస్తున్న జీతం సరిపోవడం లేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అందుకే తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సమ్మెకు దిగుతున్నట్లుగా ప్రకటించారు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనకూడదని తీర్మానించుకున్నారు. వాలంటర్లు సమ్మెకు దిగకుండా ప్రభుత్వం ప్రయత్నించినప్పటికి ఆ దిశగా వాళ్ల సంతృప్తి చెందలేదు దీంతో సమ్మెకు సిద్దమవుతున్నారు.

### సమ్మెకు దిగుతున్న వాలంటీర్లు...

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ఆమద్య ఉద్యోగులు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపట్టారు. ఇక ఇప్పుడు వాలంటీర్లు వంతు వచ్చింది. ఏపీలో గ్రామ వలంటీర్లు మంగళవారం నుంచి సమ్మె చేయనున్నారు. గౌరవ వేతనం పెంపు సర్వీసులు క్రమబద్ధీకరణ లేకపోవడంతో అసంతృప్తితో ఉన్న గ్రామ వలంటీర్లు సమ్మె చేసుందుకు రెడీ అయ్యారు. అంతేకాకుండా ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తునన్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి కూడా దూరంగా ఉండాలని నిర్ణయించారు.

### గౌరవ వేతనం పెంపు సర్వీసులు క్రమబద్ధీకరణ

వాలంటీర్లు సమ్మెకు దిగకుండా ఉండాలని ప్రభుత్వం ప్రయత్నించింది. అయితే అవేమి సంతృప్తికరంగా లేకపోవడంతో వాలంటీర్లు సమ్మె సైరవ్ మోగించారు. 2019 ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాలంటీర్లు వ్యవస్థను తెచ్చిందే జగన్ ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటారని ప్రజలకు ఇంటికే ప్రభుత్వం సేవలు చేరవేయాలని ఆలోచనతో గ్రామ వార్డు సచివాలయం వాలంటీర్లును నియమించింది. 2019 అక్టోబర్‌లో విధుల్లోకి చేరిన వాలంటీర్లు అప్పటి నుంచి ఒక్కొక్కరికి నెలకు 5వేల జీతం చెల్లిస్తోంది. ఫలించని ప్రభుత్వం బుజ్జగింపులు ప్రభుత్వం పధకాల అమలులో వలంటీర్లు వ్యవస్థ క్రియాశీలకంగా ఉంది. అయితే వారికి చెల్లించే గౌరవ వేతనానికి సంబంధించి కొంత కాలంగా వలంటీర్లు అసంతృప్తి గూడు కట్టుకుంది పొరుగు సేవల సిబ్బంది కాంట్రాక్ట్ కార్మికుల జీతాలంత కూడా తమకు రావట్లేదని వలంటీర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వారి సమస్యలిన పట్టికోకపోవడంతో ఈ విధంగా సమ్మెకు పిలుపు నిచ్చారు అయితే ప్రభుత్వం తాజాగా 750రూపాయలు పెంచుతామని ప్రకటించింది. ఆ పెంచిన మొత్తాన్ని 2024 జనవరి నుంచి అందిస్తామని ప్రకటించింది అయితే ఆ ప్రకటనతో కూడా వాలంటీర్లు సంతృప్తి చెందడం లేదు.

# 99వ సీపీఐ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాఖసిటీ డిసెంబర్ 26, ప్రభాతవార్త



సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సిపీఐ విశాఖ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ సీనియర్ నాయకులు, విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ మసేన్ సీపీఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ యువతకు ఉద్యోగావకాశాల కోసం పోరాటం చేసిన పార్టీ సీపీఐ పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు అనేక పోరాటాలు నిర్వహించిందని ,నూతన ఆర్ధిక సరళీకృత విధానాల వల్ల నేడు అనేక సమస్యలు ఉత్పన్నమౌతున్నాయని నూతన వరవడిని అందిపుచ్చుకోవడంలో వెనుకబడి ఉన్నాయన్నారు. పార్లమెంటులో ప్రజాసమస్యలు,నిరుద్యోగం వంటి సమస్యలపై చర్యలు జరగడంలేదని ,బిజేపీ ప్రభుత్వం నియంతృత్వ పాలన సాగిస్తోందని ,ఎన్నిక కమిషన్, మీడియా, కార్పొరేట్ సంస్థలు, కాగ్ వంటి ప్రధాన సంస్థలను మోదీ గుప్పిట్లో ఉన్నాయని అన్నారు. రాజ్యాంగబద్ద సంస్థలను నిర్వీర్యం చేయడమే బీజేపీ లక్ష్యంగా , భారతీయ శిక్షా సంస్కృతి చట్టాలను మార్చారని ప్రజా పక్షం పట్ల నిలబడి పోరాడితే కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత ,ఆదివాసీ, మైనార్టీ ఇలా అన్ని వర్గాల వారిపై మతత్వ దాడులు అధికమయ్యాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ పటిష్టం చేయడంతో పాటు నూతన తరాలను ప్రోత్సాహిస్తూ ముందుకుసాగాలని పిలుపు నిచ్చారు.సిపిఐ రాష్ట్ర నాయకులు చలసాని రాఘవేంద్రరావు మట్లాడుతూ ప్రజా సేవపేరుతో వ్యాపారం జరుగుతోందని ఆయుధాలు, మారకద్రవ్యల వ్యాపారం జరుగుతుందని మూడోది మతతత్వం, నాలుగోది రాజకీయాలు దేశంలో నడుస్తున్యాని అన్నారు. నాడు కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు సమయలంలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో ఇంక వెనుకబడి ఉన్నామని గుర్తుచేశారు. జీవిఎంసీ ఫ్లోర్ లీడర్ ఎజె.స్టాలిన్ మాట్లా డుతూ సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా సీపీఐ ఆవిర్భావం జరిగిందని అన్నారు. దేశాభివృద్ధి లో సీపీఐ కీలక పాత్ర పోషించిందని అన్నారు. 99 సంవత్సరాలో పారిశ్రామిక అభివృద్ధిలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని, మార్క్సిజం పట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఏపీమహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల మాట్లాడుతూ ప్రజాసమస్యల పట్ల మమేకమై వాటి పరిష్కా రానికి కృషి చేయాలని అన్నారు. ఏఐటియూసి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె అచ్చుతరావు మట్లాడుతూ వైసీపీ పాలనలో కార్మికుల జీవితాలు ప్రశ్నార్ధకంలో పడ్డాయని సామాన్య మధ్యతరగతి వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె.సత్యాంజనేయ, కె.సత్యనారాయణ, ఆర్.శ్రీనివాసరావు, పి.చంద్రశేఖర్, ఎం.మన్మథరావు, సిఎన్.క్షేత్రపాల్ తదితరులతో పాటు పలువురు సమితి సభ్యులు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర ఫిషరీస్ మంత్రి పురుషోత్తం రూప సాగర్‌ని కలిసిన కోలా గురువులు

విశాఖసిటీ డిసెంబర్ 26, ప్రభాతవార్త



కేంద్ర షిషరీస్‌శాఖ మాత్యులు పురుషోత్తం రూపసాగర్‌ని వైసీపీ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డుపదవ వార్షికోత్సవ సమావేశం కోసం రూపసాగర్ నగరానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు. చైర్మన్ పేర్ల విజయ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ రేంజ్ డీఐజీ హరికృష్ణ అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్

## - సబ్ డివిజన్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీలు నిర్వహణ

అనకాపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త



నేరాలను అరికట్టటలో గ్రామ వార్డు సచివాలయం మహిళ పోలీసుల పాత్ర కీలకమని విశాఖ రేంజ్ డీఐజీ ఎస్ హరికృష్ణ తెలిపారు. వార్షిక తనిఖీలో భాగంగా ముంగళవారం జిల్లా ఎస్పీ కెవి మురళికృష్ణ అనకాపల్లి సబ్ డివిజన్ పరిధిలోని అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన సమాచారానిన డీఐజీకి వివరించారు. డీఐజీ ముందుగా సిబ్బంది వద్ద నుంచి గౌరవ వంతరం స్వీకరించి స్టేసన్ పరిసరాలను ఎస్ హెచ్ ఓ రైటర్ కంప్యూటర్ గదులను కేస్ ప్రాపర్టీ భద్రపరిచిన గదిని పరిశీలించి కేసు ప్రాపర్టీ సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు రికార్డులో నమోదు చేయాలన్నారు. అనకాపల్లి రూరల్ పోటీస్ స్టేషన్ పరిధిలోని గ్రామవార్డు సచివాలయ మహిళ పోలీసుల సహాయంతో బాల్యవివాహాలను అరికట్టాలని సైబర్ క్రైమ్స్ రోడ్ద భద్రతా నియమాలు గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఎటువంటి నేరాలు జరుగుతున్నాయి రౌడీలు, సస్పెక్ట్‌లు, పాత నేరస్తులు ఎవరు ఉన్నారు. వారి కదలికలు గురించిన వివరాలను స్థల వివాదాలు కుటుంబ తగాదాలు వర్గ విభేదాలు గురించిన సమాచారాన్ని గతంలో ఎటువంటి నేరాలు జరిగినాయి. అందులో ముద్ధాయిలు ఎవరు బాధితులు ఎవరు వారి ప్రస్తుత జీవన విధానం వంటి విషయాల గురించి విపులంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనకాపల్లి సబ్ డివిజన్ కార్యాలయా రికార్డులను తనిఖి చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వార్షిక తనిఖీల్లో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ వి సుబ్బరాజు, ట్రైని డిఎస్పి భవ్య అనకాపల్లి రూరల్ సర్కిల్ సీఐ రవికుమార్, అనకాపల్లి ట్రాఫిక్ సీఐ శ్రీను, అనకాపల్లి రూరల్ ఎస్సై సిహెచ్ నర్సింగరావు సిబ్బంది పాల్గొన్నారు.

# సినీ ఇండస్ట్రీలో విశాఖవాసికి దక్కిన గౌరవం

విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త



విశాఖ నుంచి చిత్రసీమ వైపు వెళ్లి తనకంటూ ఒక మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు సరిపల్లి సతీష్, సరిపల్లి సతీష్ అంటే ఎవరకి తెలియదు గానీ యూట్యూబ్ ఫాదర్గా అందరికీ సుపరిచితుడే యూట్యూబ్లో అనేకమైన బ్లాక్ బ్లాస్టర్ వీడియోస్‌లో ఫాదర్ క్యారెక్టర్ చేసి అందరికీ దగ్గరైన నటుడు యూట్యూబ్ ఫాదర్‌గా పిలుచు కొని సరిపల్లి సతీష్ విశాఖ వాసి విశాఖలో పర్యావరణ ప్రేమికుడిగా ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖను తర్చిదిద్దేందుకు తనదైన శైలిలో గతంలో ఎన్నొ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సినిమా పైన మక్కువతో తొలుత యూట్యూబ్లో అనేక వీడియోలు చేశారు. అనంతరం చిన్నచిన్న వేషాలు వేస్తూ సిల్వర్ స్క్రీన్‌లో చోటు సంపాదించుకున్నారు. ఎందరో పెద్ద స్టార్లతో చిన్నచిన్న వేషాలు వేస్తూ ప్రత్యేకతను సంపాదించుకున్నారు. అయితే సలార్ వంటి పాన్ ఇండియా చిత్రంలో నటించిన ద్వారా మరింత గుర్తింపు తెచ్చుకున్నారు ఓ సినిమా షూటింగ్ నిమిత్తం విశాఖ విచ్చేసిన సతీస్ విలేకరులతో ముచ్చటించి విశాఖలో తనకున్న అనుబంధం తదుపరి చిత్రాల విశేషాలను పంచుకున్నారు.

# పెదజాలరి పేట గంగమ్మ తల్లి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎంపీ ఎంవివి

విశాఖపట్నం డిసెంబర్ 26, ప్రభాతవార్త



విశాఖ పెదజలారిపేట గ్రామా సేవా సంఘం ఆధ్వర్యంలోమంగళవారం పెద వాల్తేరు బస్ డిపో దగ్గర ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా ఘనంగా గంగమ్మ పూజ కార్యక్రమాలు పెదజాలారిపేట పేట గ్రామ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి కేంద్ర పశుసంవర్ధ పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి రూపాల పురపురుషోత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజుతో పాటుగా విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా వేకువ జాము నుంచి అమ్మవారికి విశేష పూజలు అర్చనలు విశేషాలంకరణ అర్చరకులచే నిర్వహిం చారు.



సాంప్రదాయ మత్స్యకారులు ఇతర మత్స్య కార గ్రామాల సంఘాల ప్రతినిధులు, మత్స్య కార మహిళలు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు. సముద్రం మీద చేపలవేట చేసుకుంటున్న మత్స్య కారులను, తీరప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను చల్లగా చూడమని మరల సునామీ లాంటి విపత్తులు రానియ్యకుండా కరుణచ్చిమని గంగమ్మ తల్లికి మత్స్యకారులు స్థానికులు మహిళలు పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న ముఖ్య అతిధిలకు ఆలయ కమిటీ సభ్యులు దుస్సాలువాతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో 19వ వార్డు వైసీపీ ఇన్చార్జి సూరాడ వెంకటలక్ష్మీ దాస్, వార్డు వైసీపీ అధ్యక్షుడు వాడమోదుల గణేష్, వార్డు మహిళా అధ్యక్షురాలు బెహ్రా వసంత, పరదేశి, పెదజలారిపేట మత్స్యకార గ్రామ కులపెద్దలు, గ్రామ కుల కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# వైసీపీ మండల యువజన అధ్యక్షుడిగా బోని శ్రీను

ఆరిలోవ, డిసెంబర్ 26, ప్రభాతవార్త



స్థానిక 11వ వార్డు ఆరిలోవ శ్రీకాంత్‌నగర్‌కు చెందిన వైఎస్సాఆర్ సీపీ సీనియర్ నాయకులు బోని శ్రీనివాస్‌ను రాష్ట్ర ప్రభుత్వం మండల యువజన విభాగ అధ్యక్షుడిగా నియమించింది. గతంలో 11వ వార్డు బీసీ సెల్ అధ్యక్షునిగా బోని శ్రీను పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాపై ఎంతో నమ్మకంతో ఇంత బాధ్యతగల పదవి అప్పగించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మండంలోని నాయకులను, కార్యకర్తలందరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# 29న జూనియర్ చాంబర్ ఆఫ్ కామర్స్ 2.0 వార్షిక సంబరాలు

జగదాంబ,డిసెంబర్ 26, ప్రభాతవార్త



జూనియర్ చాంబర్ ఆఫ్ కామర్స్ విశాఖపట్నం 2.0 గ్రూప్ ఈనెల 29న తన వార్షిక సంబరాలను అత్యంతవైభవంగా ఆరిఫ్ సీసైడ్ రిసార్ట్స్, సాగర్‌నగర్‌లోనిర్వహించేదకు సన్నాహాలు చేస్తున్నటు 2.0 టేబుల్‌కోచ్ ఎస్. రాజశేఖర్ తెలిపారు. మంగళవారం శాంతిపురం లోహౌస్ ఆఫ్ ఇందులో జరిగిన కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ యాన్యువల్ డిలైట్ పేరుతో ఇగే ఈ సంబరాలు దేశంలోనే అతిపెద్ద ఈవెట్‌గానిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా వార్షిక సంబరాల గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ గ్రూప్‌లో సభ్యుఉగాఉన్న వివిధ రంగాలకు చెందిన వ్యాపార, వాణిజ్యవేత్తలుఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.జెకాం చైర్మన్ బి.చైతన్య రాజీవ్ మాట్లాడుతూ ఈ ఏడాది ఎకాం విశాఖపట్నం 2.0 గ్రూప్ లక్ష్యం అధిగమించిపురోగతి సాధించింద న్నారు. గ్రూప్ సాధించిన ఘన విజయాల నివేఇక ఈ కార్యక్రమంలో సమర్పిస్తామని తెలిపారు. జూనియర్‌చాంబర్ ఆఫ్ కామర్స్ విశాఖ 2,0 ద్వారా సేవా కార్యక్రమాల పై సమీక్షించి భవిష్యత్ కార్యా చరణ చేసాతమనిచెపా ఆరు. ఈ క్యాక్రమంలోకల్చర్‌క్రయటివ్‌డైరెక్టర్‌రుషి, చైర్మన్ బి.చైతన్యారాజీవ్, వైస్‌చైర్మన్‌పి.అశోక్‌కుఆర్, సెక్రరీ ఎస్.నవ్య, ట్రెజరర్ హేమంత్‌కుమార్, డైరెక్టర్ కెఎంకెరమేష్, సూర్యతేజ, శివగుప్తా, సంతోషి, అనూష, మీనా,రమణి, రుషి తదితరులు పాల్గొన్నారు.

# జేసిఐ విశాఖ వ్యాలీ సభ్యురాలిగా శంకుస్థాపన ఇంద్రజ

విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త




జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషన్ (జెసిఐ) విశాఖ వ్యాలీ 2024 నూతన అధ్యక్షురాలిగా శంకు ఇంద్రజ నియమితులైయ్యారు. నగరంలోని లయన్స్ క్లబ్లో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి జెసిఐ జోన్ 4 జోనల్ ప్రెసిడెంట్ సురేష్ గొంప, గౌరవ అతిధిగా కెవి రావు కీ నోట్ స్వీకర్గా జ్యోతి శ్రీధర్ జోన్-4, జోనల్ వైస్ ప్రెసిడెంట్గా కార్తీక తమ్ములురి పాల్గొన్నారు. ఈ పదవి స్వీకరణ అనంతరం ఈ ఏడాది జెసిఐ ఆధ్వర్యంలో చేపట్టే పలు విషయాలపై శంకు ఇంద్రిజ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యంగా ఏడాది పాటు చేసి సభ్యుల ద్వారా సేకరించిన వస్త్రాలను పేదవారికి పంపిణీ చేయడం కాలెజీ విద్యార్థులకు ఆత్మరక్షణ కార య్రక్రమం పేరిట ప్రతి కాలేజీలో 15రోజులపాటు శిక్షణ అందించి సర్టిఫికేట్ అందిస్తామన్నారు. క్లాసికల్ డ్యాన్స్ఫ్ విద్యార్థులకు అవగాహన కల్పించేలా నాట్యమైయూరి పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్కిల్ డెవలప్మెంట్ ప్రొగ్రామ్ ఫర్ యూత్ పేరిత కార్య క్రమాలతో పాటు స్మర్ష పేరిట గుడ్ టచ్. బాడ్ టచ్ పేరిట విద్యార్థులకు అవగాహన కల్పించేలా అన్ని చర్యలు తీసికుంటున్నట్లు తెలిపారు. వ్యాపర్ పేరిట నూతన ఔత్సాహిక పారిశ్రమిక వేత్తలకు శిక్షణ అందిస్తామన్నారు. ఈసందర్భంగానే పూర్వ అధ్యక్షుడు గతేడాది చేసిన కార్యక్రమాల వివరాలను సభ్యులకు తెలియజేశారు. పూర్వ అధ్యక్షుడు అమిరేష్, కోశాధికారి సిమాన్ ప్రాజెక్టు చైర్మన్ హరీష్ జయరామ్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.


**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**

APGVB

రీజనల్ ఆఫీస్, MRO ఆఫీస్ దగ్గర, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం.

ఇ-మెయిల్ : rmvisakhapatnam@apgvbank.in

**స్వాధీనత ప్రకటన** రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్, MRO ఆఫీస్ దగ్గర, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13 (2) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత : 1) శ్రీ గుడ్ల వర శివ గణేష్, తండ్రి. గుడ్ల రామ్‌రెడ్డి,** డోర్ నెం.53-18-3/1, కనకమ్మ వారి వీధి, మద్దిలపాలెం, విశాఖపట్నం, ఆం.ప్ర-530013. మరొక చిరునామా : డి.నెం.49-44-27/1, ఎస్ఆర్‌కె అసోసియేట్స్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016 **(దరఖాస్తుదారు). 2) శ్రీమతి గుడ్ల శాలిని, భర్త. గుడ్ల వర శివ గణేష్,** డోర్ నెం.53-18-3/1, కనకమ్మ వారి వీధి, మద్దిలపాలెం, విశాఖపట్నం, ఆం.ప్ర-530013 **(సహ-దరఖాస్తుదారు) (హెచ్ బి కాలనీ బ్రాంచ్ - హెచ్.ఎల్ ఖాతా నెం.73124202187)** వారి బకాయి సొమ్ము **తేది.12.05.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.4,47,904/- (అక్షరాల నాలుగు లక్షల నలభై ఏడు వేల తొమ్మిది వందల నాలుగు రూపాయలు మాత్రమే) మరియు తేది.13.05.2023** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా వారిని కోరుతూ **తేది.12.05.2023 న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్ 8 తో చదివే సదరు చట్టం లోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.21.12.2023 న స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.12.05.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.4,47,904/- (అక్షరాల నాలుగు లక్షల నలభై ఏడు వేల తొమ్మిది వందల నాలుగు రూపాయలు మాత్రమే) మరియు తేది.13.05.2023** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవితో సహా **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్, MRO ఆఫీస్ దగ్గర, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఇందుమూలముగా ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

ఋణగ్రహీత యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు ప్రకారం తమ తనఖా ఆస్తిని విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం ఉమ్మడి సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, మద్దిలపాలెం గ్రామం యొక్క డివిజన్ నెం.26, సర్వే నెం.51/21 వద్ద గల 111.71 చ॥గ॥లు లేదా 93.400 చ॥మీ॥లు విస్తీర్ణంలోని స్థలం నందు ప్లింత్ ఏరియా 310 చ॥అ॥లుతో గల గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫ్లింత్ ఏరియా 370 చ॥అ॥లుతో గల మొదటి అంతస్తులతో ఉన్న ఆర్‌సిసి ఇల్లు అసెస్‌మెంట్ నెం.4533ఎ, డోర్ నెం.53-18-3/1 తో కలదు. **హద్దులు : తూర్పు :** మున్సిపల్ లేన్, **దక్షిణం :** ఆర్. వెంకట లక్ష్మీ గారి ఇల్లు, **పడమర :** జి. గోవింద రెడ్డి గారి ఇల్లు, **ఉత్తరం :** ఈ ఆస్తి యొక్క ఉమ్మడి గోడ మరియు జి. అప్పారావు రెడ్డి గారి ఆస్తి. **మొత్తం స్థలం కొలతలు : తూర్పు వైపున :** 14'.0" అ॥లు లేదా 4.64 మీ॥లు, **పడమర వైపున :** 13'.6" అ॥లు లేదా 4.14 మీ॥లు, **ఉత్తరం వైపున :** 75'.0" అ॥లు లేదా 22.86 మీ॥లు, **దక్షిణం వైపున :** 71'.3" అ॥లు లేదా 21.73 మీ॥లు.

తేది : 21.12.2023 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

## సైకో ముఖ్యమంత్రికి మద్దతుగా మరో సైకో



విశాఖసిటీ డిసెంబర్ 26, ప్రభాతవార్త

ఓ సైకో ముఖ్యమంత్రికి మద్దతుగా మరో సైకో డైరెక్టర్ సినిమా తీశారని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్రా అధ్యక్షులు ప్రణవ్‌గోపాల్ ఎద్దేవా చేసారు. వ్యూహం సినిమాలో చంద్రబాబు, లోకేష్, పవన్‌ను కించపరిచే విధంగా చిత్రీకరించడం తెలుగుప్రజలకు అవమానకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులతో పార్న్ సినిమాలు చూసే వర్మలాంటి నీతిమాలిన వ్యక్తికి వైసీపీ వంత పాడటం దుర్మార్గాపు చర్యలు అని ఆయన దుయ్యబట్టారు. వర్మకి అంత సరదాగా ఉంటే జగన్ నీచ సంస్కృతి మీద సినిమా తీసుకో అని అప్పుడు ప్రజలు హర్షిస్తారని తెలిపారు. ఏ దర్శకుడైనా స్ఫూర్తిదాయకమైన సందేశాత్మకమైన సినిమాలు తీస్తారు కానీ వర్మలాంటి సైకో డైరెక్టర్ మాత్రం ఇలాంటి సినిమాలే తీస్తారని ఆయన అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేరున్న చంద్రబాబులాంటి విజనరీ మీద ఇలాంటి తప్పుడు సందేశాన్ని సినిమా తీర్చేతాట తీస్తామని ఆయన హెచ్చరించారు. వ్యూహం సినిమాను ఆపకపోతే సైకో వర్మ కార్యాలయం, ఇంటిని ముట్టడిస్తామని సినిమా థియేటర్ల అడ్డుకుంటామని టీఎన్ఎస్ఎఫ్ హెచ్చరించింది.

## 15 రోజులు ఉధృతంగా కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె : టిడిపి సంఘీభావం



కూనవరం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో రోజు రోజుకు సమ్మె ఉధృతంగా కొనసాగిస్తున్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తూనే వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. నిరవధిక దీక్షా శిబిరంలోనే వంటా వార్పులతో పాటు క్రిస్టమస్ వేడుకల వరకు కొనసాగిస్తున్నారు. సిఐటియు ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న దీక్షలకు పలు సంఘాలు, వివిధ రాజకీయ పక్షాలు పూర్తి సంఘీభావం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు కొన్ని సెంటర్ల్లను తాళాలను బద్దలు కొట్టి విధానాన్ని సిఐటియు, సిపిఎం పార్టీల నాయకులు అడ్డుకోవడం లాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. తమ న్యాయమైన కోర్కెలు ప్రభుత్వం పరిశీలించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సైతం వినతి పత్రాలను అందజేస్తున్నారు.

### అంగన్వాడీల సమ్మెకు టిడిపి సంఘీభావం..

రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్న అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు సందర్శించి, సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా టిడిపి అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు మాట్లాడుతూ 2014 సంవత్సరం ముందు అంగన్వాడీల జీతం కేవలం 3750 రూపాయలు ఉండేదని, 2019లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ 10,500 రూపాయలకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. జగన్ మోహనరెడ్డి పాదయాత్రలో తెలంగాణా కంటే ఎక్కువ జీతం ఇస్తానని చెప్పి మోసం చేయడం జరిగిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, రాబోయేది టిడిపి, జనసేన ప్రభుత్వం అని అన్నారు. మా న్యాయమైన కోర్కెలు రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం మీ న్యాయమైన కోర్కెలు పరిష్కారం కావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పొడియం అప్పారావు, మీడియా కోఆర్డినేటర్ ఎస్‌కె రసూల్, మండల నాయకులు చెలకాని ఉమ, ఎచ్ రాము, చదలవాడ శివ, తదితరులు ఉన్నారు. మరియు సిఐటియు నాయకులు మాజీ ఎంపిపి కొమరం పెంటయ్యలు పాల్గొన్నారు.

## క్రీడా అణిముత్యాలను వెలికి తీయడమే ప్రభుత్వ లక్ష్యం

### క్రీడాకారులకు కలెక్టర్ సుమిత్ కుమార్, చైర్‌పర్సన్ సుభద్ర, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చేతుల మీదుగా కిట్లు పంపిణీ





పాడేరు,డిసెంబర్26,ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా అణిముత్యాలను వెలికి తీయడమే ప్రభుత్వ లక్ష్యమని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆడుదాం ఆంధ్రా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, అతిధులుగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిసుభద్ర హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యేవత క్రీడల్లో పాల్గొనిజాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన పిలుపు నిచ్చారు.క్రీడాకారులకు క్రీడా యూనిఫాం, కిట్లు, క్రీడా సామాగ్రిని క్రీడాకారులకు పంపిణీ చేసారు.యువత క్రీడల్లో రాణిస్తే తమగ్రామాలకు మంచి పేరు గుర్తింపు వస్తుందన్నారు.ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా క్రీడలు యువతకు మంచి అవకాశం అన్నారు.శారీరక మానసిక ఉల్లాసానికి ఆటలు పాటలు అవసరమని ముఖ్యమంత్రి గుర్తించి క్రీడలను నిర్వహిస్తున్నారని చైర్‌పర్సన్ సుభద్ర తెలిపారు. క్రీడాకారులు విజయాలను, అపజయాలను సమానంగా స్వీకరించాలన్నారు. గిరిజన ప్రాంతంలో ఆణిముత్యాలు లాంటి క్రీడాకారులు ఉన్నారని వారిని ప్రోత్సాయిస్తామని చైర్‌పర్సన్ అన్నారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్రీడా ప్రతిభను ప్రోత్సాయిస్తున్నారన్నారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. ఆడుదాం ఆంధ్రా క్రీడలను విజయవంతం చేయవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. శారీరక మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ఏజెన్సీలో ఎక్కడికి వెళ్ళినా వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ గిరిజన యువత ఆడుతుంటారని ఎమ్మెల్యే అన్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి, నియోజకవర్గం, జిల్లాస్థాయి లో ఆడుదాం ఆంధ్రా క్రీడలు జరుగుతాయన్నారు. ఈ క్రీడలు 45 రోజులు పాటు జరగనున్నాయన్నారు. ఈ క్రీడల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద బహుమతులను అందజేస్తుందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు.ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన ఆంధ్రా స్థాపనకు ఆడుదాం ఆంధ్రా క్రీడలు దోహదపడతాయన్నారు.క్రీడల్లో అందరినీ భాగస్వామ్యం చేయడం శుభపరిణామం అన్నారు.జిల్లా కేంద్రంలో 15 నుంచి 20 ఎకరాల భూమిని సేకరించి క్రీడామైదానాన్ని నిర్మించాలని చైర్మన్ బుల్లిబాబు సూచించారు. అనంతరం క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.కబడ్డీ, వాలీబాల్,క్రికెట్ క్రీడలను అతిథులు లాంచనంగా ప్రారంభించారు. క్రీడాకారులకు క్రికెట్‌కిట్లను పంపిణీ చేసి జిల్లా కలెక్టర్ క్రీడలను డిక్లేర్ చేస్తూ ప్రకటించారు. పాడేరు ఎంపిడిఒ సాయినవీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్,ఐటిడిఏ పిఒ వి.అభిషేక్, జాయింట్ కలెక్టర్ శివశ్రీనువాసు, డిఎస్‌డిఒ జగన్మోహనరావు, మండల తహశీల్దార్ వంజంగి త్రినాధనాయుడు, డిఆర్‌డిఎ ఏపిడి మురళీ, ఎంపిపి రత్నకుమారి, ఎడిఎంఒ రవివర్మ, పాడేరు విద్యాశాఖ అధికారి-2 సిహెచ్ సరస్వతిదేవి, జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవి, వైసిపి నాయకులు,ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### ఆడుదాం ఆంధ్రా క్రీడా ప్రారంభోత్సవంలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ ఆడుతూ సందడి చేసిన

## కలెక్టర్, చైర్‌పర్సన్, ఎమ్మెల్యేలు





పాడేరు, డిసెంబర్26,ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో సందడిగా ఆట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ క్రికెట్ బ్యాటింగ్ చేస్తూ అందరినీ ఆకర్షించారు.అలాగే పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి క్రికెట్ బ్యాటింగ్ చేస్తూ వాలీబాల్ సర్వీసు చేస్తూ క్రీడాకారులను ఉత్సాహ పరిచారు.అలాగే జిల్లా చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర కబడ్డీ పోటీలను ప్రారంభిస్తూ కబడ్డీ కూతపెడుతూ కబడ్డీని ఆడుతూ ఆకర్షించారు. ముందుగా క్రీడా పోటీలు ప్రారంభకులు మండు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చైర్‌పర్సన్ సుభద్ర, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు పరుగుపందెం పోటీల్లో పాల్గొన్నారు.ప్రతీ ఒక్కరూ ఆడుదాం ఆంధ్రా క్రీడలకు సంబంధించిన బనీయన్లు వేసుకొని ఈ క్రీడల్లో పాల్గొనడంతో అందరినీ ఆకర్షించేలా చేసారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ కె జెడ్ కార్తీక్, బదిలీపై వెళుతున్న జెసి శివశ్రీనువాసు,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్ల నరసింగరావు, పాడేరు ఎంపిపి రత్నకుమారి,ఎంపిడిఒ సాయికార్తీక్, తహశీల్దార్ త్రినాధనాయుడు, ఎంఈఒ సరస్వతిదేవి, స్థానిక ప్రిన్స్‌పాల్ రమాదేవి, ఎంపిటిసి గిడ్డి విజయలక్ష్మి,ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## క్రైమ్స్ డిసిపిగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరత్నం



విశాఖక్రైం - ప్రభాతవార్త

విశాఖ నగర క్రైం డిసిపిగా సి.వెంకటరత్నం మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ డా.ఎ.రవిశంకర్‌ని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సి.వెంకటరత్నం విజయవాడ సిటీ లో ఏడిసిపిగా బాధ్యతలు నిర్వహించిన, బదిలీపై నగర డిసిపి (క్రైం) వచ్చారు.

## పిసి, పిఎన్‌డిటి యాక్ట్ డిస్ట్రిక్ట్ లెవల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ సమావేశం



పీఎం పాలెం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన పిసి, పిఎన్‌డిటి యాక్ట్ డిస్ట్రిక్ట్ లెవల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ, డిస్ట్రిక్ట్ లెవల్ అడ్వయిజరీ కమిటీ సంయుక్త సమావేశం నిర్వహించారు. డా.ఎ.మల్లికార్జున జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 5% ఉచిత స్కాన్స్ అన్ని ప్రైవేటు స్కానింగ్ కేంద్రముల (క్లినిక్స్, ల్యాబ్లు, హాస్పిటల్స్) నందు విధిగా చేయాలని, ఆ వివరాలను రిజిష్టర్‌లో నమోదు చేస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో విధిగా సమర్పించాలని ఆదేశించారు. రెన్యువల్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన వారు నెల మొత్తంలో గర్భిణులకు సంబంధించిన చేసిన స్కాన్స్‌లో 5% ఉచిత స్కాన్స్ వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో సమర్పించి రెన్యువల్ రిజిస్ట్రేషన్ పొందాలని ఆదేశించారు. డెకాయ్ ఆపరేషన్స్ సంబంధిత అధికారులతో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరమని ఈ విషయంలో అన్ని డిపార్ట్మెంట్స్ వారు సహకరించాలని దిశ సమావేశములలో పాల్గొని అవగాహన కలగచేయాలని పురుషునితో సమానంగా స్త్రీ నిష్పత్తిని పెంచాలని కోరారు. రవి శంకర్, దిశ పోలీస్ స్టేషన్, ఎల్.వి.రమణి, డా.సంధ్యా దేవి, గైనకాలజిస్ట్, డా.ఎన్.రాధ, రేడియోలజిస్ట్, డా.చక్రవర్తి, పిడియాట్రీషియన్, డా.ఎస్.జీవనరాణి, నారాయణ రావు, సునీల్, డా.బి.ఉమావతి, మహిళా ఆరోగ్య అధికారి, డెమో బి.నాగేశ్వరరావు, డెమో విభాగ సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## ఆర్ట్, సరోగసీ డిస్ట్రిక్ట్ కమిటీ డిస్ట్రిక్ట్ మెడికల్ బోర్డు సంయుక్త సమావేశం



పీఎం పాలెం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన ఆర్ట్, సరోగసీ డిస్ట్రిక్ట్ కమిటీ డిస్ట్రిక్ట్ మెడికల్ బోర్డు సంయుక్త సమావేశం నిర్వహించారు. డా.ఎ.మల్లికార్జున, జిల్లా కలెక్టర్ వారు మాట్లాడుతూ జిల్లా దరఖాస్తు చేసుకున్న పద్నాలుగు ఆర్ట్, సరోగసీ కేంద్రములకు అనుమతి మంజూరు చేశారు. సదరు కేంద్రములను విపులంగా పరిశీలించి అనుమతులు ఇవ్వవలసినదిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారిని ఆదేశించారు. ఈ సమావేశంలో డా.సంధ్యా దేవి, గైనకాలజిస్ట్, డా.చక్రవర్తి, పిడియాట్రీషియన్, ఎల్.వి.రమణి, డా.ఎస్.జీవనరాణి, డా.బి.ఉమావతి, మహిళా ఆరోగ్య అధికారి, డెమో బి.నాగేశ్వరరావు, డెమో విభాగ సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## ఘనంగా భారత్ కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపన దినోత్సవం



చోడవరం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

చోడవరంలో భారత్ కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. బడుగు బలహీన వర్గాల కార్మికుల పట్ల కమ్యూనిస్టు పార్టీలు నిరంతరం పోరాటం చేస్తాయని ఆ సందర్భంలో ప్రతి కార్మికుడు కమ్యూనిస్టు పార్టీల వల్ల వారి ఆశయాలను హక్కులను సాధించుకుంటున్నారని అన్నారు. చప్పా శ్రీనివాసరావు, బుధవారం శ్రీధర్ మేడిశెట్టి శీను నాగిరెడ్డి ఈశ్వరరావు, మహిళా నాయకురాలు బొడ్డు కొండమ్మ పార్వతి, కార్మిక సంఘాలు పాల్గొన్నాయి.

## గ్రామస్థాయి క్రీడాకారుల గుర్తింపే ఆడుదాం ఆంధ్ర ముఖ్యలక్ష్యం



ఎస్.రాయవరం, డిసెంబరు 26, ప్రభాతవార్త

గ్రామస్థాయి క్రీడాకారులను గుర్తించేందుకు ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పిఏసి ఎస్ అధ్యక్షుడు చేకూరి శ్రీరిమచంద్రరాజు అన్నారు. మంగళవారం ఉదయం కొరుప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. పాఠశాలలోని గాంధీ విగ్రహానికి గ్రామసర్పంచ్ కర్రి సూరివేణి పూలమాల సమర్పించగా సరస్వతి అమ్మ వారి విగ్రహానికి ఆయన పూలమాల వేశారు. అనంతరం వాలీబాల్ బ్యాడ్మింటన్ ఆటల పోటీలకు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేందుకు గాను ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టారన్నారు. గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గసాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ల్లో ఈ పోటీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు గెలుపు ఓటములను సమానంగా చూసుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యన్నారాయణ, కార్యదర్శి రామలక్ష్మి, వాలంటీర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం

హుకుంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త

యువతను క్రీడారంగంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభావంతులుగా గుర్తింపు లక్ష్యంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన సచివాలయ స్థాయి ఆడదాం ఆంధ్ర కార్యక్రమన్ని ఐటీడీఏ పివో అభిషేక్‌తో కలిసి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులు, అధికారులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి జెండా ఆవిష్కరించారు. అనంతరం క్రీడాకారులతో వాలీబాల్ ఆటను ఆడి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం దేశంలో ఎక్కడా ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గిరిజన క్రీడాకారులు ఉత్తమ క్రీడాను ప్రదర్శించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గిరిజన ప్రాంతంలో ఆర్థిక స్థితులతో మాట్లాడుతున్న అనేకమంది క్రీడాకారులు ఉన్నారని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. ఈ మంచి అవకాశాన్ని గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఐటీడీఏ పీవో అభిషేక్ మాట్లాడుతూ క్రీడా రంగంతో పాటు ఉన్నత స్థాయిలో ఎదగాలని లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాలను ప్రతి గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీ కూడా రాజుబాబు, జడ్పిటిసి రేగం మత్స్యా లింగం, ఎంపీడీవో వెంకటరావు, తహశీల్దార్ రాజలక్ష్మి, ఈవోపీఆర్డీ అప్పలరాజు, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మిలకొండ బాబు, జిల్లా వ్యవసాయం సలహా మండలి సభ్యులు విశ్వేశ్వరరావు, రాష్ట్ర విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి భూషణ్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ పెడబార్‌కి సురేష్, స్థానిక సర్పంచి వెంకట పూర్ణిమ, నాయకులు అనిల్, సూరిబాబు, జన్ని సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు అజాగ్రత్తతో వాహనాలు నడపరాదు..



హుకుంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త

డ్రైవర్లు అజాగ్రత్తతో వాహనాలు నడిపి ప్రాణాలతో చలగాట మాడ వద్దని పాడే సిఐ సుధాకర్ డ్రైవర్లను సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో జీపు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలు జీపులు పరిమితికి మించి ఓవర్‌లోడ్‌తో నడుపుతున్నారని, అదేకాక వాహనాల్లో నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించకుండా అజాగ్రత్తగా వినపడం వల్ల ప్రమాదాలు జరిగి తీవ్ర పరాన నష్టం జరుగుతుందన్నారు. వాహనాలు నడిపే డ్రైవర్లకు తప్పకుండా లైసెన్సులు కలిగి ఉండాలని అలాగే వాహనాలకు ఇన్సూరెన్స్ తదితర పత్రాలు అడిగినప్పుడు తప్పక చూపించాలని తెలిపారు. సరైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరిచారని తీసుకోబడునని హెచ్చరించారు. వాహనాలు నడిపే ఆటో, జీప్ డ్రైవర్లు జాగ్రత్తలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నాగులాపల్లిలో సిపిఐ 99వ వార్షికోత్సవం



మునగపాక డిసెంబర్ 26 ప్రభాతవార్త

మండలంలో నాగులపల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 99వ వార్షికోత్సవ సందర్భంగా ఆ పార్టీ మండల నాయకుడు నాయుడు మల్లికార్జున రావు సిపిఐ జెండాను ఎగరవేసారు. రైతులు, కార్మికులు, బడుగు, బలహీన వర్గాలైన అట్టడుగు జనాల అభ్యున్నతికి నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఐ అని, ఈ దేశంలో పేద, గొప్ప తేడా లేని మనిషిని మనిషి దోచుకోలేని సమ సమాజ స్థాపన కోసం పోరాడుతున్న పార్టీని ప్రజలు ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల దొంగలను పట్టుకున్న స్థానిక పోలీసులు...



ఎటపాక, డిసెంబర్ 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని రాయన పేట గ్రామ పంచాయతీ చెందిన కొందరు వ్యక్తులు పలు గ్రామాల్లో రైతులకు చెందిన ఇరవై ఒకటి ట్రాన్స్‌ఫార్మర్ల దొంగిలించిన దొంగలను స్థానిక పోలీస్‌లు చాకచక్యంగా పట్టుకున్నారని మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్స్‌లో ఉన్న నలభై కేజీల కాపర్ వైర్‌ను పోలీస్‌లు స్వాధీనం చేసుకున్నారని వాటి విలువ సుమారు రెండు లక్షల యానాభై వేలు ఉంటుందని అన్నారు. ఆ నలుగురు నిందితులు విద్యుత్ శాఖలో మరమ్మత్తుల పనులు చేస్తూ ఉండేవారని చెడు వ్యసనాలకు బానిసలుగా మారి ఇటువంటి దొంగతనలకు పాల్పడుతున్నారు అని తెలిపారు. వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు. చాకచక్యంగా దొంగలను పట్టుకున్న పోలీసులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు.

## మాడుగుల నియోజకవర్గంకి జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా సూర్యచంద్ర..?



నర్సీపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర పేరు పరిశీలనలో ఉన్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఈయన నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేన పార్టీ తరపున కీలక నేతగా కొనసాగుతున్నారు. 2019 నుంచి జనసేన పార్టీలో క్రియాశీల బాధ్యతలు చేపట్టి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. పార్టీని ఒంటిచేత్తో నడిపిస్తున్నారు. కరోనా కష్టకాలంలో పార్టీ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. నర్సీపట్నం నియోజకవర్గంలో ప్రధాన సమస్యలపై ఎన్నో పోరాటాలు చేపట్టారు. గొలుగొండ మండలం ఆరిలోవ అటవీ ప్రాంతంలో రోడ్డు విస్తరణ చేయాలని మూడు రోజుల పాటు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. నియోజకవర్గంలో జనసైనికులను నిత్యం అప్రమత్తంగా చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. జనం కోసం జనసేన కార్యక్రమాలు నిర్వహించి పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేశారు. ప్రజాసమస్యలపై నిత్యం రోడ్డెక్కి పోరాటాలు చేయడంలో సఫలీకృతులయ్యారు. గతంలో జరిగిన ఎంపిటిసి, సర్పంచ్, కౌన్సిలర్ల ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థుల ను బరిలో దించి కొందరి విజయానికి కారకులయ్యారు. దీంతో ఉమ్మడి విశాఖ జిల్లాలో మంచి పేరు సాధించారు. రానున్న 2024 ఎన్నికల్లో జనసేన, టిడిపి ఉమ్మడిగా పోటీ చేయడంతో మాడుగుల నియో జకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా వెలమ సామాజిక వర్గానికి చెందిన సూర్యచంద్ర పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.

## ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లో భారీ డంపును స్వాధీనం

ముంచంగిపుట్టు, డిసెంబర్ 26, ప్రభాతవార్త

ఏఓబిలోని మల్కనగిరి జిల్లాలోని కలిమెల పోలీసుస్టేషన్ పరిధి కూర్మాన్నూర్ పంచాయతీ పరిధిలోని అడవిలో ఈ భారీ డంపును పోలీసు బలగాలు కనుగొన్నాయి. మావోయిస్టుల కోసం డివిఎఫ్, ఎస్ఓజి పోలీసులు సంయుక్త గాలింపు నిర్వహిస్తుండగా పోలీసు బలగాలకు ఈ డంపు లభ్యమయింది. ఈ డంప్‌లో 17 మందు పాతరలు ఉన్నాయి. వీటిలో టిఫిన్ బాంబ్లు 15 కేజీల ఐఈడీ, మూడు కిలోల ఐఈడీ టిఫిన్ బాంబులు 2, ఎనిమిది కిలోల ఐఈడీ టిఫిన్ బాంబు 1, ఆరు కిలోల ఐఈడీ టిఫిన్ బాంబు 1 ఉన్నాయి. జిలెటిన్ స్టిక్స్ కట్టలు, డిటోనేటర్, చిన్న గ్యాస్ సిలెండర్, ఎలక్ట్రికల్ వైర్ 40 మీటర్లు, నాటు తుపాకీ, తుపాకీ గండ్లు ఉన్నాయి. ఈ డంప్ దాదాపు 10 సంవత్సరాల క్రితం నుంచే ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. మావోయిస్టుల కోసం అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహించే పోలీసు బలగాలు లక్ష్యంగా చేసుకొని ఈ డంపును ఉంచినట్లు పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. డంప్ స్వాధీనం చేసుకున్న జవాన్లను మల్కన్‌గిరి ఎస్పీ నితీష్ వాద్వానీ అభినందించారు.

## అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన ముంచింగిపుట్ తెలుగుదేశం పార్టీ శ్రేణులు



ముంచంగిపుట్టు, డిసెంబర్ 26, ప్రభాతవార్త

మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మె కొనసాగుతున్న విషయం తెలిసిందే. వారు చేస్తున్న సమ్మెకు టిడిపి నాయకులు మద్దతు తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. టీడీపీ మండల అధ్యక్షులు బలరాం మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్‌ల వేతనాలు పెంచాలని, న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే సమస్యలు పరిష్కరించే వరకు మా పార్టీ మీకు మద్దతుగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గడ్డంగి రామూర్తి, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు సన్యాసమ్మ, మండల ఉపాధ్యక్షులు సమల బాబూజీ రావు, జోలాపుట్ మాజీ సర్పంచ్ వంతల రామస్వామి, వనభాసింగి సర్పంచ్ వై.లక్ష్మణ్, కిలగడ సర్పంచ్ కె.శివశంకర్, మాజీ వైస్ ఎంపిపి ఆర్.కొండలరావు, నాయకులు మజ్జి చిన్ని, వి.చిన్ని, కె.కామరాజు, ఎం.రఘుపతి పడాల్, బి.గోపాల్, ఎం.తిరుపతి పడాల్, చింతకీ సురేష్ కుమార్, ఎం.ఆదినారాయణ పడాల్, ఎన్.గోపాల్, ఎస్.రాంబాబు పాల్గొన్నారు.

## ప్రతిభగల క్రీడాకారుల గుర్తింపుకే ఆడుదాం ఆంధ్ర

### పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

అనకాపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త

రాష్ట్ర యువతలోనున్న క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించి ప్రపంచ స్థాయి క్రీడాకారులను గుర్తించేందుకే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రూపొందించారని పరిశ్రమలు ఐటి శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ఆయన మంగళవారం స్థానిక ఎన్టీఆర్ క్రీడా మైదానంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. మంత్రి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత ఏరాష్ట్రంలో జరగనటువంటి క్రీడా పోటీలు మన రాష్ట్రంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో గల క్రీడా మాణిక్యాలను వెలికి తీసేందుకు ఈ పోటీలు ఉపకరిస్తాయన్నారు. వార్డు గ్రామస్థాయి నుండి పోటీలు నిర్వహించడంతో యువతకు, పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ క్రీడా పోటీలలో నియోజకవర్గ స్థాయి విజేతకు ప్రథమ బహుమతి 35 వేలు, ద్వితీయ తృతీయ బహుమతులు 15 వేలు, 5 వేలు, జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి 60 వేలు ద్వితీయ తృతీయ 30 వేలు 10 వేలు ఇక రాష్ట్రస్థాయి ప్రతిభ బహుమతి రూ.5 లక్షలు కాగా ద్వితీయ బహుమతి రూ 3 లక్షలు తృతీయ బహుమతి రూ.2 లక్షలు లభిస్తుందని చెప్పారు. అనకాపల్లి ఎంపీ డా.బి.వి.సత్యవతి మాట్లాడుతూ ఆటల వల్ల ఆరోగ్యాం మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అందుకే మన ముఖ్యమంత్రి వినూత్నమైన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పోటీల వల్ల ప్రతిభగల క్రీడాకారులు తయారవుతారన్నారు. అందరిలో క్రీడా స్ఫూర్తి వెల్లివిరుస్తుందన్నారు. ఆటలు యోగా అందరిలో నవచైతన్యం తీసుకువస్తాయన్నారు. మన జిల్లా నుండి వెళ్లిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పథకాలను గెలిచి జిల్లాకు పేరు తెస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ప్రారంభోపన్యాసం చేస్తూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను గూర్చి వివరించారు. ముఖ్యమంత్రి ప్రజారోగ్యం కొరకు ఇప్పటికే వైయస్సార్ ఆరోగ్యశ్రీ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఇప్పుడు ప్రజలందరికీ ఆరోగ్యకర జీవనానికి ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ బ్యాట్మెంటన్ కబడ్డీ ఖోఖో వాలీబాల్ ఆటలు ఉంటాయన్నారు. వార్డు గ్రామస్థాయి నుండి మొదలై మండల నియోజకవర్గ ఆపై జిల్లా స్థాయి తరువాత రాష్ట్రస్థాయిలో ఆటల పోటీలు ఉంటాయన్నారు. అనకాపల్లి జిల్లా నుండి లక్ష 31 వేల 041 మంది క్రీడాకారులు రిజిస్టర్ చేయించుకున్నట్లు తెలిపారు. జిల్లా నుండి ప్రపంచస్థాయి క్రీడాకారులు తయారవ్వాలన్నారు. నేటినుండి జనవరి 9వ తేదీ వరకు వార్డు, 10 నుండి 23వ తేదీ వరకు గ్రామస్థాయి, 24 నుండి 30 వరకు స్థాయి 31 నుండి 5 ఫిబ్రవరి వరకు జిల్లా ఆరవ తేదీ నుండి పదవ తేదీ వరకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ముందుగా మంత్రి జాతీయ పతాకను ఎగురవేశారు. ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభిస్తున్నట్లు డిక్లరేషన్ ఇచ్చారు. జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారిణులను సత్కరించారు. అతిథులందరూ బెలూన్లను ఎగురవేశారు. జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి బౌలింగ్ చేయగా మంత్రి అమర్నాథ్ బ్యాటింగ్ చేసి ఆటలను ప్రారంభించారు. ఆసియా క్రీడలలో పవర్ లిఫ్టింగ్ కాంస్య పథక విజేత డి. కుసుమ, జాతీయ బాక్సింగ్ కాంస్య పతక విజేత బి మౌనిక, వుషు క్రీడలో జాతీయ జట్టుకు ఆడిన జి.జ్యోతి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజుల వాణి, ఆర్డీవో చిన్ని కృష్ణ, జీవీఎంసీ జోనల్ కమిషనర్ వెంకటరమణ, డిఎస్‌డిఓ వేణుగోపాల రావు, రాష్ట్ర జల రవాణా చైర్మన్ డి.దిలీప్ కుమార్, జీవీఎంసీ కార్పొరేటర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో అవినీతి తిమింగళం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో మరో అవినీతి తిమింగళం ఏసీబీ వలకు చిక్కింది. డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు అవినీతి అధికారిపై వచ్చిన ఫిర్యాదుతో విశాఖపట్నం ఏపీఈపీడీసీఎల్, దొండపర్తి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. విశాఖపట్నం సిటిలోని అక్కయ్యపాలెంకు చెందిన నరవ సూర్య ప్రకాష్ అతని ముగ్గురు సోదరులకు చెందిన నాలుగు ఇళ్ల ఫ్లాట్‌లకు ఎలక్ట్రికల్ మీటర్ల జారీ కొరకు ఏపీఈపీడీసీఎల్ దొండపర్తి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ బి.సురేష్ కుమార్ రూ.80 వేలు లంచంగా డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం బాధితునికి ఇష్టం లేకపోవడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీనిపైన కేసు నమోదు చేసుకున్న ఏసీబీ అధికారులు మంగళవారం డిఆర్ఎం ఆఫీస్ ప్రవేశ ద్వారం దగ్గర అడ్వాన్స్‌గా రూ.60 వేలు బాధితుని వద్ద నుండి లంచంగా తీసుకుంటుండగా ఏపీఈపీడీఎల్ దొండపర్తి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ కుమార్‌ను విశాఖపట్నం రేంజ్ అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందిత అధికారిని అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరచనున్నారు.

### అవినీతి అధికారులపై ప్రజల ఫిర్యాదు కోసం 1440...

అవినీతి నిరోధక శాఖ ప్రజల కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉంచిన 14400 నెంబరును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఎవరైనా అధికారులు వేధింపులకు పాల్పడితే ప్రజలు ఈ నెంబర్ ద్వారా అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించవచ్చని డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు.

## జనవరి 4 నుండి ఐటీడీఏ కార్మికులు నిరవధిక సమ్మె : సిఐటియు



అరకులోయ, డిసెంబర్ 26, ప్రభాతవార్త

ఐటీడీఏ పరిధిలోకి వచ్చే అరకులోయలోని పద్మాపురం గార్డెన్, గిరిజన మ్యూజియం, కొత్తవలస హెచ్ఎంటిసి అలాగే చింతపల్లి హెచ్ఎంటీసీలో పనిచేస్తున్న డైలీ కార్మి కులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కొరకు జనవరి 4 నుండి నిరవధిక సమ్మెకు వెళుతున్నట్లు యూని యన్ అధ్యక్షులు దాడి రాజు, రాంబాబు, రాఘవ తెలిపారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ గత 17వ తేదీన ఒకరోజు సమ్మె చేసి నిరసన తెలియజేశామన్నారు. అయితే అధికారులు నేటి వరకు స్పందించకపోవడంతో జనవరి 4 నుండి నిరవధిక సమ్మెకు వెళ్లడానికి కార్మికులంతా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు పాడేరు ప్రాజెక్టు అధికారికి, స్థానిక గిరిజన మ్యూజియం క్యూరేటర్‌కి సమ్మె నోటీసు అందించడం జరిగిందని తెలిపారు. చట్ట ప్రకారం 15 రోజులు ముందుగానే సమాచారం ఇచ్చి సమ్మెకు వెళ్తున్నామని అన్నారు. తక్షణం న్యాయమైన డిమాండ్లు పరిష్కరిం చాలని తెలిపారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కలెక్టర్ గెజిటివ్ ప్రకారం ఒకే రకమైన వేతనాలు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. 2010, 11 సంవత్సరంలో పద్మపురం గార్డెన్, కొత్తవలస హెచ్ఎంటిసి కార్మికుల వద్ద పిఎఫ్ పేరుతో 12 శాతం జీతాలు కోత విధించి పిఎఫ్ ఖాతాలో జమ చేయకుండా అధికారులు పక్కదారి పట్టించారని ఆరోపించారు. తక్షణమే కోత విధించిన డబ్బులు తిరిగి కార్మికుల చెల్లించాలని డిమాండ్ చేశారు. గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్ పర్యటకంగా అభివృద్ధి చేయాలని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యూనియన్ నేతలతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## మృతి చెందిన యలకా రామారావు కుటుంబానికి వైఎస్సార్ బీమా నగదు అందజేత



మునగపాక, డిసెంబర్ 26, ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ మునగపాక గ్రామంలో ఎస్సీ కాలనీలో అకాల మరణం చెందిన యలకా రామారావు కుటుంబ సభ్యులకు మంగళవారం వైయస్సార్ బీమాలో భాగంగా తొలిసారి కింద పదివేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, బోడకుర్తి గణేష్, సర్పంచ్ దిమ్మల అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహన్‌రావు, మాజీ యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి అప్పారావు, సచివాలయం సెక్రటరీ, వెల్ఫేర్, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ పరిష్కరించండి

### ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్

అరకులోయ, డిసెంబర్ 26, ప్రభాతవార్త



అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్ పరిష్కారం చేయాలని 15 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం, చర్చలకు పిలవకపోవడం దుర్మార్గమని, తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని అంగన్వాడీల సమస్య పరిష్కారం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మంగళవారం సంపూర్ణ మద్దతు తెలియజేసి మాట్లాడారు. అంగన్వాడీలు రాష్ట్ర ప్రభుత్వానికి గొంతెమ్మ కోరికలు కోరడం లేదని కనీస వేతనం 26 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వేతనంలో సగం పెన్షన్, మినీ సెంటర్‌లను మెయిన్ సెంట్రల్‌గా మార్చాలని, తెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా వేతనం చెల్లించాలని, ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ రద్దు చేయాలని, అంగన్వాడి భవనాలులేని సెంటర్లకు భవనాలు మంజూరు చేసి నిర్మాణం చేయాలని, ఐసిడిఎస్ ను పరిరక్షించాలని సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యగా సచివాలయంతో అంగన్వాడి కేంద్రాలను అప్పగించడం దారుణమన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ వర్కర్లు సమ్మె చేస్తున్నారని ఆ పని ఎవరితో చేయిస్తారో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి నాయకత్వంతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి ఆదివాసి గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కోసం పోరాడుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి నాగమ్మ, అరకు వేలి మండల ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు పి వెంకట్ లక్ష్మి లక్ష్మి రాధాభారతి వంజన భవాని పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్‌గా కన్నయ్య శెట్టి



మాడుగుల,డిసెంబర్ 26, ప్రభాతవార్త

అంతర్జాతీయ వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్‌గా కింతలి గాదిరాయి వాసవి క్లబ్‌కు చెందిన శ్రీనాథ్ కన్నయ్య శెట్టి (గాదిరాయి బాబు) నియామకం అయ్యారు. ఇటీవల బెంగళూరులో జరిగిన అంతర్జాతీయ వాసవి క్లబ్ ముఖ్య ప్రతినిధుల సభలో అంతర్జాతీయ అధ్యక్షులు బాబుని రీజనల్ చైర్మన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు ఈయన కింతలి క్లబ్ అధ్యక్షునిగా జోనల్ చైర్మన్‌గా వ్యవహరించారు. తాజాగా రీజనల్ చైర్మన్ బాధ్యతలు అప్పగించారు. ఈయన పరిధిలో మాడుగుల వాసవి క్లబ్ వనిత క్లబ్ ఎంకోడూరు కింతలిగాదిరాయి పాడేరు కేజే పురం చీడికాడ వాసవి క్లబ్ పనిచేస్తాయి. తనకు రీజనల్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించడం పట్ల అంతర్జాతీయ అధ్యక్షులకు జిల్లా గవర్నర్‌కు రీజియన్ పరిధిలో గల సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## క్రీడలు ఆరోగ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి : మంత్రి బూడి

మాడుగుల, డిసెంబర్ 26, ప్రభాతవార్త



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఆనందాన్ని సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మంగళవారం దేవరాపల్లి గ్రామంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాల అభివృద్ధి క్రీడా రంగానికి చేయూస్తున్నారని గ్రామాలలో వివిధ క్రీడల్లో ఆసక్తి ప్రదర్శించే యువతీ యువకులను కూడా ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పోటీలలో గెలుపు వాటములో ముఖ్యం కాదని మనం ఆడిన ఆటలో ఎంతవరకు ప్రతిభ కనబరిచామన్నదే ముఖ్యమన్నారు. 26 నుంచి ఫిబ్రవరి 9వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోటీలు జరుగుతాయన్నారు. కాబట్టి స్థానికంగా ఉన్న క్రీడాకారులందరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, కొప్పుల వెలమ డైరెక్టర్ వి.సింహాచలంనాయుడు, కోపరేటివ్ డైరెక్టర్ వి.లలితానాయుడు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు రొంగలి నారాయణమ్మ, వైస్ఎంపీపీలు ఎంపీటీసీ సర్పంచులు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

## క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించండి



చోడవరం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

క్రీడాకారులు తమలో ఉన్న ప్రతిభ పాటవాలను చాటిచెప్పి నైపుణ్యాన్ని ప్రదర్శించాలని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరుణ ధర్మశ్రీ అన్నారు. మంగళవారం చోడవరంలో ఆయన ఆడదాం ఆంధ్ర క్రీడ పోటీలను ప్రారంభించారు. స్థానిక హైస్కూల్ గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో చోడవరం పట్టణ పరిధిలో ఏడు సచివాలయం పరిధిలో గల క్రీడాకారులందరూ ఈ పోటీలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్రీడలు పట్ల ప్రత్యేక ఆసక్తి చూపుతున్నారని దీంతో గ్రామీణ ప్రాంతంలో వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారిని కూడా ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారని దీనిద్వారా ముఖ్యమంత్రి దేశానికి ఆదర్శంగా నిలిచారని ఏ రాష్ట్రంలో నిర్వహించని విధంగా ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. చోడవరం మండలంలో మొత్తం 730 జట్లు నమోదు చేసుకున్నారని సుమారు 25 వేల మంది క్రీడాకారులు నాలుగు మండలాల్లో పాల్గొంటున్నారని చెప్పారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులందరూ వదుపుకొని తమలో ఉన్న ప్రతిభ పాటలను చాటి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా బాల్ బ్యాడ్మింటన్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, ఎండిఓ శ్యాంసుందర్, ఎంపీపీ కాసులమ్మ ఇతర అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాతో యువతకు క్రీడా పండుగ అంటున్న అవంతి

విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం–మధురవాడ జోన్ (చంద్రంపాలెం హైస్కూల్) రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున రావు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ అవంతి క్రీడా జెండాను ఆవిష్కరించి ప్రారంభోత్సవం చేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అవంతి స్వేచ్ఛకు ప్రతీక అయిన బెలూన్లను నింగి పైకి వదలి కాసేపు వాలీ బాల్ ఆడి సందడి చేయడం జరిగింది. యువతలో ప్రతిభను గుర్తించి వారిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలో పుట్టిన ఈ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ఒక గొప్ప వేదిక అని కలెక్టర్ మల్లికార్జున రావు తెలిపారు. కార్యక్రమం ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం గ్రామ వార్డు స్థాయిలో యువతకు క్రీడల పండుగ లాంటిదని, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం క్రీడల్లో ప్రతిభ ఎంతో ఉండి అవకాశం లేక కనుమరుగు అయిపోయే పరిస్థితి ఉంది. అలాంటి మట్టిలో మాణిక్యాలను వెలుగులోకి తీసుకొచ్చి వారి ప్రతిభకు పదునుపెట్టడం ద్వారా అంతర్జాతీయ వేదికలలో నిలబెట్టాలి అన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం అని, యువత దేశానికి వెన్నుముక అటువంటి యువతను ప్రోత్సహించడం మన బాధ్యత, క్రీడలు అనేవి మానసిక ఒత్తిడి తగ్గించడంతో పాటు శారీరక ధృఢత్వాని పెంచి ఆరోగ్యవంతమైన జీవితంకి సోపానం లాంటిది కనుక బాల్య దశ నుండి పిల్లలకు క్రీడలు మీద ఆసక్తి కల్పించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉపాధ్యాయులు విద్యార్థులకు కు వివరించి వారిని క్రీడల వైపు మళ్ళించాలని దీని వలన వీరిలో చురుకుదనం పెరిగి చదువుల్లో కూడా రాణిస్తారని దానికి మంచి వేదికైన ఈ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ను ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున రావు, జీవీఎంసి కమిషనర్ సాయి శ్రీకాంత్ వర్మ, యాయులర్పి వరుదు కళ్యాణి, విశాఖ జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, వైసిపి శ్రేణులు ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ నార్త్ మండల యువజన విభాగం అధ్యక్షుడిగా అలజంగి భార్గవ్



మాధవధార, డిసెంబర్ 26, ప్రభాతవార్త

పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మండల యువజన విభాగం అధ్యక్షుడిగా అలజంగి భార్గవ్ నియమితులయ్యారు. పార్టీ కేంద్రాలయం పత్రిక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా అలజంగి భార్గవ్ మాట్లాడుతూ నన్ను నమ్మి ఈ పదవి ఇచ్చినందుకు వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజుకి, 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీకి, 53వ వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకట్ రెడ్డికి, 53వ వార్డు వైఎస్ఆర్ కుటుంబానికి ఉత్తర నియోజకవర్గ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ గెలుపుకు తన వంతు కృషి చేస్తానని నిరంతరం పార్టీకి కష్టపడతానని ఉత్తర నియోజకవర్గంలో వైయస్సార్ జెండా ఎగరేస్తామని కేకే రాజుని ఎమ్మెల్యేగా గెలిపిస్తామని బాలు భార్గవ్ తెలియజేశారు.

## వాసవి క్లబ్ సేవలు ప్రశంసనీయం

### కళా హాస్పిటల్ అధినేత డా. పైడి వెంకట రమణమూర్తి



మాధవధార, డిసెంబర్ 26, ప్రభాతవార్త

నగరంలోని సీతమ్మధార వాసవి క్లబ్ సేవలు ప్రశంసనీయమని కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం ద్వారకానగర్ లోని కళా హాస్పిటల్ ప్రాంగణంలో వాసవి క్లబ్ సీతమ్మధార ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను హాస్పిటల్ సిబ్బంది చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా.వెంకట రమణమూర్తి మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా వాసవి క్లబ్ వారు నిర్విరామంగా అందిస్తున్న సేవలను మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. డా.యశస్వి, వాసవి క్లబ్ ప్రతినిధి సుగుణ కుమార్, కళా గ్రూప్స్ హెచ్‌ఆర్ పంచాది వెంకటకృష్ణ (నాని), రేణుక ఎల్లమ్మ గుడి సెక్రటరీ పోలరావ్, ఆలయ ప్రధాన అర్చకులు కే.కామేశ్వర శర్మ పాల్గొన్నారు.

## దివంగత కాపునాడు నేత వంగవీటి రంగా అందరికీ ఆదర్శప్రాయులు



### రాష్ట్ర బిజెపి నాయకులు తోట నగేష్

పాయకరావుపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త

అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన నిరంతర శ్రామికుడు,కాపునాడు నాయకులు, దివంగత మహానేత వంగవీటి రంగా అందరికీ ఆదర్శప్రాయులని రాష్ట్ర బిజెపి నాయకులు, ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ అన్నారు. దివంగత వంగవీటి మోహన్ రంగ వర్ధంతి వేడుకలు మండల కేంద్రం పాయకరావుపేట పట్టణంలోని జివిఆర్ నగర్‌లో గల రంగా విగ్రహం వద్ద కాపునాడు నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బిజెపి నాయకులు తోట నగేష్ కాపునాడు నాయకులు సహా కాపు సామాజిక వర్గీయు లతో కలిసి దివంగత నేత వంగవీటి మోహన్ రంగ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తోట నగేష్ మాట్లాడుతూ పేదల పెన్నిధి, నిమ్న జాతుల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా ఆశయ సాధనకు అంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపునాడు నాయకులు జిల్లా వైఎస్ఆర్సిపి ప్రచార పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, యాళ్ల వరహాలు బాబు,కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు జగతా శ్రీనివాస్, నాయకులు డాక్టర్ గురి వరప్రసాద్, నారపురెడ్డి పద్మావతి, కంభంపాటి వెంకటరమణ, జీవివి సత్యనారాయణ, మహాలక్ష్మి, పెప్సీ శ్రీను పెద్దిరెడ్డి ఈశ్వరరావు ఆచంటి రాజా గణేష్ దొరబాబు, శీను వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ ఓ 420

గాజువాక, డిసెంబర్ 26,ప్రభాతవార్త



బూతు సినిమాలు తీసుకునే రాంగోపాల్ వర్మ ఒక 420 గాడని, మచ్చలేని నాయకుడు తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అని రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు జోన్ -1 యువత కోఆర్డినేటర్ సి.హెచ్. రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు జోన్-1 యువత కోఆర్డినేటర్ సి.హెచ్. రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో రాంగోపాల్ వర్మ తీసిన వ్యూహం సినిమాపై నిరసన కార్యక్రమం చేపట్టారు. రాంగోపాల్ వర్మ చిత్రపటాన్ని చెప్పులతో కొట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాంమోహన్ నాయుడు మాట్లాడుతూ 40సం.ల రాజకీయ జీవిత చరిత్ర ఉన్న నారా చంద్రబాబు నాయుడు మీద వ్యూహం సినిమా, చెత్త సినిమాలు తీసి జగన్మోహన్ రెడ్డి మెప్పు పొందాలన్న రాంగోపాల్ వర్మ ప్రయత్నాన్ని తిప్పికొడతామని, రిలీజ్ చేస్తున్న సినిమాని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 58వ వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శి పోతా బత్తుల శ్రీనివాస్, బర్రి వాసరాజు, మనోజ్, వెంకట్రావు, మొల్లి గోవర్ధన్,శంకర్,శివ, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి : గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి



గాజువాక, డిసెంబర్ 26,ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గాజువాకలో ఆయన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను బయటికి తీసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. క్రీడాకారులు అందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు..

యలమంచిలి, డిసెంబర్ 26, ప్రభాతవార్త

ఎలమంచిలి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆడుదాం ఆంధ్ర పోటీలను ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ప్రారంభించారు గ్రామీణ స్థాయి నుండి ప్రతిబిగల క్రీడాకారులను గుర్తించడం కోసమే ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను గుర్తించి వారిని జాతీయ అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లడం కోసం వారికి ప్రత్యేక మైన శిక్షణ కూడా ఇచ్చేందుకు మంచి ప్రణాళిక సిద్ధం చేశారని అందులో భాగంగానే ఆడుదాం ఆంధ్ర క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త ఎంపీపీ బోదుపు గోవింద్ కమిషనర్ కే ఏ కొండలరావు స్థానిక వైసీపీ నాయకులు క్రీడాకారులు సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ



యలమంచిలి, డిసెంబర్ 26, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మంగళవారం ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పదవి చేపట్టి నుండి ప్రత్యేకంగా వైద్య విద్య వ్యవసాయ రంగాల మీదే దృష్టి సారించారని పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా మంచి వైద్యాన్ని అందించేందుకు వీలుగా 25 లక్షలకు పెంచారని ఇలాంటి ముఖ్యమంత్రి దొరకడం మీ అదృష్టమని అన్నారు. గతంలో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి 108 104 ప్రవేశపెట్టి పేదలకు వైద్యాన్ని అందించే పథకాలను ప్రవేశపెట్టారని ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా సుమారు 25 లక్షల రూపాయలకు పెంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త తహాశీల్దార్ రాణి అమ్మాజీ మున్సిపల్ కమిషనర్ కేఏ కొండలరావు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన జేసిగా కార్తిక్

పాడేరు, డిసెంబర్26, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన సంయుక్త కలెక్టర్‌గా కొల్లబత్తుల కార్తిక్ మంగళవారం భాద్యతలు స్వీకరించారు. జేసిగా భాద్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి చేపట్టాల్సిన విధులు, జిల్లా పరిస్థితుల గురించి తెలియజేసారు. 2020 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన కార్తిక్ శిక్షణ అనంతరం కడపలో సహాయ కలెక్టర్‌గా పని చేసారు. అనంతరం శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ సబ్ కలెక్టర్‌గా పని చేసి అల్లూరి జిల్లాకు జేసిగా బదిలీపై వచ్చారు. కొత్తగా వచ్చిన జేసికి వారి కార్యాలయపు అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

## గజ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ



నక్కపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం పుణ్యకోటి వాహనముపై స్వామి వారి గ్రామ తిరువీధి సేవ ఘనంగా జరిగింది. ఉదయం ఆలయంలో అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు భాగవతం గోపాలచార్యులు నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు, నందూరి వెంకట రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో నిత్య కార్యక్రమములు యధావిధిగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను గజవాహనం పైన, గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అధిష్టింపజేసి గ్రామంలో తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధిలో నీరాజన మంత్రపుష్పములు సమర్పించిన తర్వాత తిరుప్పావై లోని కత్తుక్కరవై కణంగళ్ పలకరన్ధ పదకొండవ పాశురంతో ప్రత్యేక నీరాజన మంత్రపుష్పములు తీర్థ గోష్టి భక్తులందరకూ ప్రసాద వినియోగం నిర్వహించారు. స్వామి వారి తిరువీధి సేవలో సమరసతా సేవా ఫౌండేషన్‌కు పేకేటి రాజారావు, ఆల్ ఇండియా దుర్గా భవానీ సేవా ట్రస్ట్ సభ్యులు దవరశింగి రాంబాబు కె.లలిత కుమారి తదితరుల ఆధ్వర్యంలో చెందిన సుమారు వెయ్యి మంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయం వద్ద ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర కాపు కార్పోరేషన్ సభ్యుడు వీసం రామకృష్ణ, నక్కపల్లి మండలం టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, ప్రముఖ కవయిత్రి గొట్టుముక్కల గాయత్రీ దేవి పలువురు భక్తులు పాల్గొన్నారు.

### సాయంత్రం పుణ్యకోటి వాహనముపై తిరువీధి సేవ..

స్వామి వారి ఆలయంలో రాపత్తు అధ్యయన ఉత్సవములలో భాగంగా సాయంత్రం స్వామి వారికి పుణ్యకోటి వాహనము పై గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం ఆలయంలో ద్రావిడ వేద ప్రబంధ పారాయణం నిర్వహించారు. తరువాత నిత్య కార్యక్రమములు యధావిధిగా నిర్వహించారు.

## ఉత్తమ సేవలకు మరో పేరు శ్రీనివాసు

### అందరి మన్ననలు పొందిన అధికారి శుభం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త

జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన మంచి అధికారిగా సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు నిలిచారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కొనియాడారు. అదేవిధంగా ప్రజల మన్ననలు పొందిన మంచి అధికారిగా శుభం బన్సాల్ రంపచోడవరం ప్రజల మనస్సులలో సుస్థిరంగా నిలిచారని కొనియాడారు. సంయుక్త కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జే.శివ శ్రీనివాసును బిసి సంక్షేమ శాఖ సంచాలకులుగాను, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సాల్‌ను తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ గాను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ఈ నేపధ్యంలో ఇరువురు అధికారులు విధుల నుండి రిలీవ్ ఐన సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రెవిన్యూ సంఘం తరుపన ఆత్మీయ వీడుకోలు పలికి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ భూముల రిసర్వే, రెవిన్యూ సేవలు, వినియోగదారుల సంబంధిత విషయాలు, పౌర సరఫరాలు, ధాన్యం సేకరణ తదితర సేవలలో అత్యంత కింది స్థాయి సిబ్బందితో కూడా మంకమై జేసి ఉత్తమ సేవలు అందించారని, వారిని ఆదర్శంగా తీసుకుని వారి నుండి మనం చాలా నేర్చుకుని అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా, పోలవరం ముంపు భాధితుల పునరావాసం, కోర్టు కేసులు, జాతీయ రహదారి భూ సేకరణ, ప్రజల విజ్ఞప్తుల పరిష్కారంలో చొరవ మొదలగు అంశాలలో సబ్ కలెక్టర్ ఉత్తమ ప్రతిభ కనపరిచారని పేర్కొన్నారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ జేసి శివ శ్రీనివాసులాంటి అనుభవజ్ఞులతో కలసి పని చేయటం మంచి అనుభవ0 వచ్చిందని, స్నేహితులైన శుభంతో కలిసి పని చేయటం అదృష్టంగా భావిస్తున్నాని చెప్పారు. భవిష్యత్తులో వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీతలైన జే.శివ శ్రీనివాసు, శుభం బన్సాల్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు, ప్రాజెక్ట్ అధికారి, అభిషేక్‌కు, రెవిన్యూ అధికారులు, సిబ్బందికి, జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన జేసి కే. కార్తీక్, డిఆర్‌ఓ పి.అంబేద్కర్, ఎస్డిసిలు వివి రమణ, వివిఎస్ శర్మ, రెవిన్యూ సంఘం ప్రతినిధులు చిన్ని కృష్ణ, త్రినాధరావు నాయుడు, జిల్లా అధికారులు, తహాశీల్దార్లు, పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాతో యువతలో నూతనోత్సాహం

### ఏటా డిసెంబరులో ఈ క్రీడోత్సవాలు : పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, డిసెంబర్26, ప్రభాతవార్త

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాలతో యువతలో నూతనోత్సాహం ఏర్పడుతుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. గుంటూరు జిల్లా నల్లపాడు లయోలా పబ్లిక్ స్కూల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాలను ప్రారంభించిన నేపథ్యంలో భాగ్యలక్ష్మి తన క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఏదో ఎన్నికలు ముందు ఉన్నాయ్ అన్న ఉద్దేశంతో ఈ పోటీలను ఏర్పాటు చేయడం లేదని గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే ప్రతి ఏటా డిసెంబరులో ఈ క్రీడోత్సవాలను నిర్వహించాలన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ వంటి ఈ ఐదు ఆటల్లో పోటీలు ఉంటాయని వెల్లడించారు. గ్రామ సచివాలయ స్థాయి నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. యువతను ఇందులో భాగస్వామ్యం చేయాలన్న సదుద్దేశంతోనే ఈ అద్భుత లిఆడుదాం ఆంధ్రాలి కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఈ క్రీడలకు సంబంధించి సచివాలయం పరిధిలో ఎన్నెన్ని జట్టులు పాల్గొన్నాయో... ఏ ఆటలో ఎన్ని జట్లు ఉండబోతున్నాయో అన్న వివరాలతో పాటు వీటికి సంబంధించిన మెటీరియల్ కూడా ఇప్పటికే సచివాలయాలకు చేరిందని తెలిపారు. ప్రజలందరికీ ఆరోగ్యం ఎంత అవసరమో గుర్తించిన ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏ విధంగా అయితే తీసుకోవడం జరిగిందో ఈరోజు వ్యాయామం ఎంతో అవసరం అన్న ఉద్దేశంతోనూ గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం ఇవ్వాలన్న లక్ష్యంతోనూ ఈ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఈ క్రీడోత్సవాలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి భారీ పారితోషకం కూడా ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేసిందన్నారు. రాష్ట్రస్థాయిలో ఉన్న ప్రతి యువతను గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అందరిని కెనడాలో క్రీడల్లో భాగస్వామ్యం చేస్తూ ఎంత భారీ ఎత్తున ఆటల పోటీలు నిర్వహించడం ఇదివరకు ఏ ప్రభుత్వాలు చేయలేకపోయాయన్నారు. తొలిసారిగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జగన్మోహన్ రెడ్డి ఈ ఏడాది మాత్రమే కాకుండా ప్రతి ఆట డిసెంబర్‌లో ఈ తరహా క్రీడోత్సవాలు నిర్వహించాలని సన్నాహాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్న దొర, సర్పంచులు నీలకంఠం, వంతల సీతమ్మ, గబ్బాడి చిట్టిబాబు, ఎంపీటీసీ గిడ్డి విజయలక్ష్మి, సీనియర్ నాయకులు మినుముల కన్నాపాత్రుడు, వేముల గోపి, ఏఎంసీ డైరెక్టర్ గబ్బాడ రాజారావు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సనాతన ధర్మం ప్రపంచానికే ఆదర్శ ప్రాయం :శ్రీకృష్ణ చరణానంద భారతీ స్వామి

నక్కపల్లి, డిసెంబరు 26, ప్రభాతవార్త



సనాతనమైన హిందూ ధర్మం ప్రపంచానికే ఆదర్శప్రాయమని, మనిషి జీవన విధానం, కుటుంబ వ్యవస్థ, సమాజం ఎలా వుండాలో చాటిచెబుతుందని యాజ్ఞవల్క్య రాజాశ్రమ పీఠాధి పతి, సనాతన ధర్మ పరిషత్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీకృష్ణ చరణానంద భారతీ స్వామి అన్నారు. ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద మంగళవారం మధ్యాహ్నం హిందూ ధార్మిక సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని అనుగ్రహ భాషణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి బోధించిన భగవద్గీతను పాటించిన వారి జీవన విధానం అద్భుతంగా వుంటుం దన్నారు. వ్యక్తి నడవడిక, కుటుంబ వ్యవస్థ ఎలా వుండాలో నేర్పుతుందని చెప్పారు. హిందూ ధర్మ ప్రచారంలో ఎస్ఎస్ఎఫ్ సేవలు అమోఘం అన్నారు. హైదరాబాద్ విరించి గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్పర్సన్ కె.మాధవీలత మాట్లాడుతూ మన సనాతన ధర్మం ఎంతో మంది పురాణపురుషులను ఈ పుడమికి అందించిందన్నారు. భార్య,భర్తల మధ్య ఎప్పుడూ ఐకమత్యం, అవగాహన వుండాలని సూచించారు. ఒకరిపై ఒకరికి గౌరవం ఎల్లవేళలా వుండాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఎస్ఎస్ఎఫ్ తరపున వారిరువురిని ఘనంగా సత్కరించారు. రిటైర్డ్ ప్రొఫెసర్ ముర్రు ముత్యాల నాయుడు, డాక్టర్ గాయత్రీదేవి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన శోభాయాత్ర



నక్కపల్లి, డిసెంబరు 26, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక గ్రామంలో మంగళవారం ఉదయం సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర పర్వంగా శోభాయాత్ర జరిగింది. పలు ప్రాంతాల నుంచి వచ్చిన కోలాట బృందాలు, తప్పెట గుళ్ల ప్రదర్శనలు, భజన సమాజాలు, భక్తుల గోవిందనామస్మరణతో పురవీధుల్లో శోభాయాత్ర జరిపారు. దీంతో ఉపమాక గ్రామం కాషాయ జెండాలతో కళకళలాడింది. గోవింద నామ స్మరణతో మాఢవీధులు మార్మోగాయి. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా మాజీ అధ్యక్షుడు గొట్టుముక్కల శ్రీహరిరాజు, పేకేటి రాజారావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు వెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేడేటి శంకర్, బీజేపీ నాయకులు కోసూరి శ్రీను, పోలినాటి నానాజీ, ఎస్ఎస్ఎఫ్ ప్రతినిధులు ఆడారి గంగాధర్, లలిత, కట్టా వీరబాబు, విజయ్ టీవీఎస్ సత్యనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభగల క్రీడాకారుల గుర్తింపుకే ఆడుదాం ఆంధ్ర



### పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

అనకాపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త

రాష్ట్ర యువతలోనున్న క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించి ప్రపంచ స్థాయి క్రీడాకారులను గుర్తించేందుకే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రూపొం దించా రని పరిశ్రమలు ఐటి శాఖామంత్రి గుడివాడ అమ ర్నాథ్ తెలి పారు. ఆయన మంగళవారం స్థానిక ఎన్టీఆర్ క్రీడా మైదానంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. మంత్రి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత ఏరాష్ట్రంలో జరగనటు వంటి క్రీడా పోటీలు మన రాష్ట్రంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రీడా పోటీలలో నియోజకవర్గ స్థాయి విజేతకు ప్రథమ బహుమతి 35 వేలు, ద్వితీయ తృతీయ బహుమతులు 15 వేలు, 5 వేలు, జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి 60 వేలు ద్వితీయ తృతీయ 30 వేలు 10 వేలు ఇక రాష్ట్రస్థాయి ప్రతిభ బహుమతి రూ.5 లక్షలు కాగా ద్వితీయ బహుమతి రూ 3 లక్షలు తృతీయ బహుమతి రూ.2 లక్షలు లభిస్తుందని చెప్పారు. అనకాపల్లి ఎంపీ డా.బి.వి.సత్యవతి మాట్లాడుతూ ఆటలవల్ల ఆరోగ్యాం మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మన జిల్లా నుండి వెళ్లిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పథకాలను గెలిచి జిల్లాకు పేరు తెస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ప్రారంభోపన్యాసం చేస్తూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను గూర్చి వివరించారు. ముఖ్యమంత్రి ప్రజారోగ్యం కొరకు ఇప్పటికే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఇప్పుడు ప్రజలందరికీ ఆరోగ్యకర జీవనానికి ఆడుదాం ఆంధ్ర క్రీడా సం బరం ప్రారంభించినట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లా నుండి లక్ష 31 వేల 041 మంది క్రీడాకారులు రిజిస్టర్ చేయించుకున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా పోటీ పడేందుకు 14,098 టీములు సిద్ధమయ్యాయన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తూ అన్ని స్థాయిల పోటీలు చూసేందుకు ఎక్కువమంది పాల్గొనాలని పిలుపునిచ్చారు. అందరికీ ఆటలపై అవగాహన రావాలన్నారు. జిల్లా నుండి ప్రపంచస్థాయి క్రీడాకారులు తయారవ్వాలన్నారు. నేటినుండి జనవరి 9వ తేదీ వరకు వార్డు, 10 నుండి 23వ తేదీ వరకు గ్రామస్థాయి, 24 నుండి 30 వరకు స్థాయి 31 నుండి 5 ఫిబ్రవరి వరకు జిల్లా ఆరవ తేదీ నుండి పదవ తేదీ వరకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మంత్రి జాతీయ పతాకను ఎగురవేశారు. ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభిస్తున్నట్లు డిక్లరేషన్ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి బౌలింగ్ చేయగా మంత్రి అమర్నాథ్ బ్యాటింగ్ చేసి ఆటలను ప్రారంభించారు. ఆసియా క్రిడలలో పవర్ లిఫ్టింగ్ కాంస్య పథక విజేత డి.కుసుమ, జాతీయ బాక్సింగ్ కాంస్య పతక విజేత బి మౌనిక, వుషు క్రీడలో జాతీయ జట్టుకు ఆడిన జి.జ్యోతి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజుల వాణి, ఆర్డీవో చిన్ని కృష్ణ, జీవీఎంసీ జోనల్ కమిషనర్ వెంకటరమణ, డి ఎస్ డి ఓ వేణుగోపాలరావు, రాష్ట్ర జల రవాణా చైర్మన్ డి.దిలీప్ కుమార్, జీవీఎంసీ కార్పొరేటర్ పాల్గొన్నారు.

27-12Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:44 AM Page 1



# జాతీయ పోలీసు అకాడెమీలో ఘనంగా ఆశ్విక క్రీడలు ప్రారంభం



**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** నగర శివార్లలోని శివరాంపల్లిలోని సర్దార్ వల్లభ భాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమిలో 42వ అఖిల భారత పో లీసు ఆశ్విక క్రీడలు (ఈక్వెస్ట్రియన్) పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను సరిహద్దు భద్రత దళం (బిఎస్ఎఫ్) అదనపు డైరక్టర్ అనురాగ్ గార్గ్ ప్రారం భించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా 22 జట్లు ఈ పోటీలలో పాల్గొంటున్నాయి. అఖిల భారత పోలీసు స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యం లో ఈ పోటీ లు జరుగుతుండగా మొదటి రోజైన మంగళవారం నాడు పలు రౌండ్లలో మ్యాచ్‌లు జరిగాయి. 22 జట్ల తరపున 610 అశ్వారోహకులు, 340 గుర్రాలు ఇందులో పా ల్గొంటుండడం విశేషం. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ అదనపు డైరెక్టర్ అనురాగ్ గార్గ్ మాట్లాడుతూ పోలీసు ఆశ్వికక్రీడలు ప్రతీ యేడాది కొనసాగుతుండడం మంచి పరిణామని అన్నారు. పోలీసులు క్రీడల్లో రాణిస్తుండడం, ఇందులో అనేక మంది జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో గెలుపొందుతుండడం సంతోషానిస్తోందని తెలిపారు. గత ఏడాది బిఎస్ఎఫ్ ప్రధాన కేంద్రం టెకాన్‌పూర్‌లో ఈ పోటీలు జరిగాయని, ఈసారి హైదరాబాద్‌లోని జాతీయ పోలీసు అకాడమి ఇందుకు వేదికగా నిలిచింద ని ఆయన తెలిపారు. జాతీయ పోలీసు అకాడమిలో ఇంతకు ముందు కూడా అఖిల భారత పోలీసు అశ్విక క్రీడలు జరిగాయని, ఈ సంస్థకు జాతీయ స్థాయిలో క్రీడలు నిర్వహించే సత్తా వుందని ఆయన కితాబునిచ్చారు. ఈ పోటీలలో జాతీయ పోలీసు అకాడమి క్రీడాకారులు కూడా పాల్గొంటుండడం శుభసూచకమని ఆయన తెలిపారు. ఈ క్రీడలు జనవరి ఐదవ తేదీ వరకు జరుగుతాయని ఆయన అన్నారు. వాస్తవానికి ఈ పోటీలు ఉదయమే మొదలు కాగా ప్రధాన అంశాలైన క్వాడ్రిల్లే, మిడ్‌లే రిలే, మెంటల్ హజార్డ్స్, సైస్ ఫరియర్ తదితర అంశాలను బిఎస్ఎఫ్ అదనపు డైరక్టర్ అనురాగ్ గార్గ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 22 జట్లకు చెందిన అ శ్వారోహకులు తమ తమ గుర్రాలపై ఠీవిగా కూర్చొని పరేడ్ నిర్వహించడం ఆహుతులను అలరించింది. అనంతరం పలు చట్ల క్రీడాకారులు ఉత్సాహంగా పోటీపడి ఆ హుతులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రయంలో పోలీసు అకాడమి జాయింట్ డైరక్టర్ మధుసూదన్ రెడ్డి సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు వ్యతిరేకంగా తీసిన వ్యూహం చిత్రం

## సెన్సార్ సర్టిఫికెట్‌ను రద్దు చేయండి

### హైకోర్టులో లోకేష్ తరపు న్యాయవాది వాదనలు.. విచారణ 28కి వాయిదా

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** వ్యూహం చిత్రానికి జారీ చేసిన సెన్సార్ బోర్డు సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ మొదలైంది. లోకేష్ తరపున న్యాయవాది మురళీధర్ రావు వాదనలు వినిపించారు.

ఈ సినిమాను చిత్ర దర్శకుడు రాంగోపాల్ వర్మ కేవలం రాజకీయ ఎజెండాతోనే నిర్మించారని,ముఖ్యంగా తెదేపా అధ్యక్షుడు ఎన్ చంద్రబాబును కించపర్చి ఎపి సిఎం జగన్‌కు లబ్ది చేకూరేందుకే నిర్మించారని మురళీధరరావు కోర్టుకు నివేదించారు. జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ పరువు ప్రతిష్టలను మంటగలిపే సన్నివేశాలు కూడా చిత్రంలో ఉన్నాయని, ఈ విషయాన్ని అనేక ఇంటర్వ్యూలలో స్వయంగా రాంగోపాల్ వర్మ మీడియాకు వెల్లడించారని విన్నవించారు.

అందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలను పెన్ డ్రైవ్‌లో కోర్టుకు సమర్పించారు. భావప్రకటన స్వేచ్ఛకు కూడా హద్దు ఉంటుందని. లక్ష్మణ రేఖను దాటడం సరికాదని కోర్టుకు చెప్పారు. సినిమా ప్రొడ్యూసర్ రామదూత క్రియేషన్స్ అనీ, సంస్థ చిరునామా కూడా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పేరు మీదే ఉందని తెలిపారు. సినిమా పాటల విడుదలకు ఎపి మంత్రులు హాజర య్యారని నివేదించారు. వాదనలు విన్న న్యాయ స్థానం తదుపరి విచారణను 28కి వాయిదా వేసింది. ఈ చిత్రం ఈ నెల 29న విడుదల కావాల్సి ఉంది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి

## ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలి

## మాతా, శిశు సంరక్షణకు పెద్దపీట వేయాలి

## వైద్య, ఆరోగ్య సమీక్షలో శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ల (పీహెచ్‌సీ)ను బలోపేతం చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హెల్త్ మిషన్‌పై మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. సమీక్షలో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా రాష్ట్రంలో అమలవుతున్న వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను సైతం మంత్రి సమీక్షించారు. సమావేశంలో మెడికల్ అండ్ హెల్త్ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, అదనపు డైరక్టర్ డాక్టర్ అమర్ సింగ్, జేడీలు డాక్టర్ పద్మజ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ స్వరాజ్య లక్ష్మి, డాక్టర్ రాజేశం, డాక్టర్ జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేసిందని మంత్రి దామోదర తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువగా ఉండి వారి ఆరోగ్యనికి ముఖ్యంగా గర్భిణీలకు అవసరమైన పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ, వారికి సరైన మందులు అందిస్తూ, బాలింత, శిశు మరణాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే తీసుకుంటున్న చర్యలను మంత్రి అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

అర్హులైన నర్సులకు మిడ్‌వైఫరీ ట్రయినింగ్‌ను ఇచ్చి ప్రభుత్వం ఆసుపత్రుల్లో సహజంగా డెలివరీలు జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మాతా, శిశు సంరక్షణకు చర్యలు చేపట్టాలని, చైల్డ్‌హెల్త్‌లో భాగంగా టీకాలు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా అవసరమైన శాంపిల్స్ కలెక్ట్ చేసి టెస్టులను వేగవంతం చేయాలని మంత్రి దామోర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. పల్లె, బస్తీదవాఖాన, పీహెచ్‌సీల పనితీరును మెరుగుపర్చడానికి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవల్సిన చర్యలపై చర్చించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా ఇతర వైరల్ ఇన్ఫెక్షన్‌ల నివారణకు అవసరమైన మందులు, పరీక్షలను అందుబాటులో ఉంచాలని, టీబీ, కుష్టు వ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు.

# నేడు కోరల పౌర్ణమి.. చంద్రుడితోపాటు యమధర్మరాజు, కోరల అమ్మవారికి పూజలు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** హైందవ పురాణాల్లో మార్గశిర మాస పౌర్ణమికి మరో విశిష్టత వుంది. కార్తిక పౌర్ణమి మహా విష్ణువు, పరమ శివుడికి ఎంత ఇష్టమైనదో తెలిసిందే. శివ కేశవులకు ఇష్టమైన మాసం కార్తికం అవడంతో ఆ నెలలో వైష్టవ, శివాలయాలలో నెలంతా ప్రత్యేక పూజలు కొనసాగుతుండం తెలిసిందే. దీని తరువాత వచ్చే మార్గశిర మాస పౌర్ణమికి మరో విశిష్టత వుంది. హిందూ పురాణాల ప్రకారం కార్తిక పౌర్ణమి నుంచి మార్గశిర పౌర్ణమి వరకు యమ ధర్మరాజు కోరలు తెరచుకుని వుండడం వల్ల మానవులకు సోకే అనేక రకాల వ్యాధులు తొలగి పోతాయని విశ్వసిస్తారు. దీనికి కృతజ్ఞతగా మార్గశిర పౌర్ణమి నాడు యమ ధర్మరా జును ఆరాధించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలోనే మార్గశిర పౌర్ణమిని కోరల పౌర్ణమి లేదా నరక పౌర్ణమిగా పిలుస్తుంటారు. ఇదే రోజున కోరల అమ్మవారిని పూజించడం కూడా ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలోనే మార్గశిర పౌర్ణమికి కోరల పౌర్ణమిగా పిలుస్తుంటారు. ఇక కోరల అమ్మవారు ఎవరంటే యమ ధర్మరాజు వద్ద చిట్టాలు రాసే చిత్ర గుప్తుడికి స్వయానా చెల్లెలు. తన చెల్లెలిని పూజించే వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు వుండవని, నరక బాధలు, మృత్యు భయం వుం డవని చిత్ర గుప్తుడు ఆశీర్వదించాడని పురాణాల్లో వుంది. ఇక చిత్ర గుప్తుడి మీద గల అభిమానంతో యమ ధర్మరాజు కూడా కోరల అమ్మవారిని పూజించే వారికి



కోరల పౌర్ణమి నాడు ఆకాశంలో నిండు చంద్రుడు

శు భాలు కలుగుతాయని వరమిచ్చాడని పురాణాల్లో వుంది. కోరల పౌర్ణమి నాడు యమ ధర్మరాజు, చంద్రుడితో పాటు కోరల అమ్మవారిని కూడా పూజించాలని పురాణాలు చెబుతున్నాయి. ఇక పాతబస్తీలోని ఛత్రినాకలో గల పురాతన చిత్రగుప్తుడి ఆలయంలో మార్గశిర పౌర్ణమి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి.

# రేపటి నుండి గిరిజన గురుకుల రాష్ట్ర స్థాయి ఆటల పోటీలు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ గురుకులాల 7వ రాష్ట్ర స్థాయి ఆటల పోటీలు ఈ నెల 28వ తేదీ నుండి జరగనున్నాయి. దీనికి సంబంధించి ఖమ్మం జిల్లా సుదిమళ్ల గిరిజన గురుకుల కళాశాలలో నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకులాలను నాలుగు జోన్లుగా విభజించారు. జోన్ 1లో ఆదిలాబాద్, జోన్ 2లో కరీంనగర్, భూపాలపల్లి, జోన్ 3లో ఖమ్మం, నల్లగొండ, జోన్ 4లో మహబూబ్‌నగర్, రంగారెడ్డి వారీగా ఏర్పాటు చేశారు. ప్రతీ జోన్ నుండి 300 మంది విద్యార్థుల చొప్పున 1,200 మంది అండర్ 14, అండర్ 17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర ఆటలు, అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని నిర్వహకులు తెలిపారు అక్టోబరు నెలలో నల్లగొండలో జరిగిన జోన్ స్థాయి క్రీడల్లో గెలుపొందిన వారు ఈ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

# జిఓ 86 ప్రకారం గిరిజనులకు 5 శాతం మద్యం దుకాణాలు కేటాయించాలి

## హైకోర్టులో పిటిషన్ దాఖలు.. ప్రభుత్వానికి నోటీసులు

### విచారణ 4 వారాలు వాయిదా

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** జీవో 86 ప్రకారం గిరిజనులకు 5 శాతం మద్యం దుకాణాలు కేటాయించకపోవడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను మంగళవారం హైకోర్టు విచారించింది. దుకాణాలు ఎందుకు కేటాయించలేదో సవివరంగా తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆబ్కారి శాఖ ముఖ్యకార్యదర్శి, కమీషనర్, గిరిజన సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శికి హైకోర్టు నోటిసులు జారీ చేసింది. తదుపరి విచారణను 4 వారాలు వాయిదా వేసింది. గిరిజన నేత భూక్యానాయక్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరపున న్యాయవాది మంగీలాల్ నాయక్ వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 86 ప్రకారం గిరిజనులకు 5 శాతం మద్యం దుకాణాలను కేటాయించాల్సి ఉందని, అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మంగీలాల్ నాయక్ కోర్టుకు విన్నవించారు. ఈ వ్యవహారంపై కౌంటర్ దాఖలు చేయాలని, లేకపోతే జీవోను రద్దు చేయాల్సి వస్తుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.




సమావేశంలో అభివాదం చేస్తున్న వివిధ రాష్ట్రాల రైతుసంఘం నేతలు

# ప్రధాని రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి

## రౌండ్‌టేబుల్ సమావేశంలో రైతు సంఘాల నేతల డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** నల్ల చట్టాలను రద్దుచేస్తూ ప్రధాని నరేంద్రమోడీ రైతులకు ఇచ్చిన కనీస మద్దతు ధర, ఇతర హామీలను తక్షణమే నెరవేర్చాలని రైతు సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణ టర్మరిక్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఎన్.నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా రైతు సంఘాల నేతలు శాంతి కుమార్, జగ్జీత్‌సింగ్ దలేవాల్, లక్ష్విందర్‌సింగ్, కె.వి.బిజ్జు, అభిమాను కోర్, సచిన్‌మల్హోత్రా తదితరులు పాల్గొని ప్రసంగించారు. కేంద్రం తీసువచ్చిన నల్లచట్టాల రద్దుకోసం రోజుల తరబడి సాగిన ఉద్యమంతో వెనక్కి తగ్గిన కేంద్రం చట్టాలను రద్దు చేసిందని అన్నారు. ఆ సమయంలో రైతులకు కనీస మద్ధతుధర తప్పకుండా కల్పిస్తామని, ఇతర సమస్యలను సైతం పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారన్నారు. అప్పటినుంచి ప్రధాని మాటలు హామీగానే మిలిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో అసువులు బాసిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగాలల్లో రైతు కుటుంబాలకు చెందిన అభ్యర్థులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

# కొత్త రేషన్‌కార్డుల జారీకి ఖరారుకాని విధివిధానాలు

- జిహెచ్ఎంసి పరిధిలో ప్రజాపాలనపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సమీక్ష

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారికి సంబంధించి విధివిధానాలు ఇంకా ఖరారు కాలేదని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో ప్రజాపాలన నిర్వహణ ఏర్పాట్లపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో 150 డివిజన్లలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ప్రజాపాలనలో స్వీకరించే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన చేస్తామన్నారు. రేషన్ కార్డులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కొత్తవి చేర్చడం, పాతవి తీసేయడం జరగలేదన్నారు. కొత్త రేషన్ కార్డుల జారికి విధి విధానాలు ఇంకా ఖరారు కాలేదన్నారు. లబ్దిదారుల ఎంపికకు నిబంధనలు రూపొందించాల్సి ఉందన్నారు. ఆశావాహుల డేటా సేకరణ కోసమే దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. ఇప్పటికే ఫించన్ తీసుకుంటున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి అవసరం లేదన్నారు. ఇందిరమ్మ ఇల్లు కావాలనుకునే వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరురి చేస్తామన్నారు. ప్రజావాణిలో ఇప్పటి వరకు 25వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందజేయడంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని మంత్రి పొన్నాం ప్రభాకర్ అన్నారు. గాంధీభవన్‌లో హైదరాబాద్ నగర కాంగ్రెస్ నాయకులతో హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ అయిన మంత్రి రవాణా శాఖ పొన్నం ప్రభాకర్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో సీనియర్ నేతలు హనుమంతరావు, అంజన్‌కుమార్‌యాదవ్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందజేయడంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. అన్ని పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 28వ తేదిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ కేడర్ పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ప్రభుత్వం 28వ తేదిన వచ్చే నెల 6వ తేది వరకు ప్రజాపాలన కారన్యరకమాలు జరుగుతాయని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజలకు సేవలందించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విషయంలో కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి పనిచేయాలన్నారు.

# మాజీ ప్రియుడిపై 'గంజాయి' కుట్ర

## కేసులో ఇరికించేందుకు యువతి పన్నాగం

## చివరికి పోలీసులకు చిక్కిన నిందితులు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మాజీ ప్రియుడిని గంజాయి కేసులో ఇరికించి జైలుకు పంపించేందుకు ఓ యువతి పన్నిన పన్నాగం పోలీసులను నివ్వెరపోయేలా చేసింది. హైదరాబాద్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనలో అసలు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే..రహమత్‌నగర్‌లో నివాసం ఉంటున్న రింకీ.. అమీర్‌పేట్‌లోని ఓ ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్నది. సరూర్‌నగర్‌కు చెందిన శ్రవణ్ కూడా అదే ప్రాంతంలో పనిచేస్తున్నాడు. వీరిద్దరూ కొంతకాలంగా ప్రేమించుకున్నారు. ఆ తర్వాత శ్రవణ్ ఆమెను దూరం పెడుతూ వచ్చాడు. దీంతో అతనిపై కక్ష పెంచుకున్న రింకీ ఎలాగైనా అతడిని జైలుకు పంపి ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకుంది. పథకం ప్రకారం ..తన స్నేహితులతో కలిసి మంగళహాట్‌లో రూ.4వేలకు 40గ్రాముల గంజాయి కొనుగోలు చేసింది. 8 గ్రాములు చొప్పున 5 ప్యాకెట్లు తయారుచేసి తన వద్ద పెట్టుకుంది. తన స్నేహితులతో శ్రవణ్‌కు ఫోన్ చేయించి.. అమీర్‌పేట సమీపంలోని ఓ పార్క్ వద్దకు రప్పించింది.

ఆ తర్వాత రింకీ, ఆమె స్నేహితులు శ్రవణ్‌తో కలిసి జూబ్లీహిల్స్‌లోని ఓ పబ్‌కు వెళ్లారు. అందరూ పబ్‌లో ఉన్న సమయంలో రింకీ..తనకు తెలిసిన ఓ కానిస్టేబుల్‌కు ఫోన్‌చేసి..శ్రవణ్ అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నారు. ఫలానా నంబర్ కారులో గంజాయి ప్యాకెట్లు ఉన్నాయని చెప్పింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కారును తనిఖీ చేయగా గంజాయి పొట్లాలు లభ్యమయ్యాయి. వెంటనే శ్రవణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా.. కారు నాది కాదు.. వేరేవాళ్ల కారులో వచ్చానని చెప్పాడు. దీంతో కారులో వచ్చిన వారందరినీ పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో అసలు విషయం వెలుగు చూసింది. తనను దూరం పెట్టాడనే కక్షతోనే మాజీ ప్రియుడు శ్రవణ్‌పై రింకీనే ఇదంతా చేసిందని పోలీసులు తేల్చారు. ఈ కేసులో రింకీతోపాటు ఆమెకు సహకరించిన మరో ఆరురురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# యాక్సెస్ బ్యాంకులో ఇంటి దొంగలు

## సత్తుపల్లిలో రూ. 1 కోటి లూటీ..

## నలుగురిపై కేసు నమోదు

**సత్తుపల్లి, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ప్రజల సొమ్ముకు రక్షణ కల్పించాల్సిన సిబ్బందే చేతివాటం ప్రదర్శించి వినియోగదారుల ఖాతా నుండి కోటి రూపాయల మేర లూటీ చేసిన ఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని యాక్సెస్ బ్యాంకులో వెలుగు చూసింది. స్థానిక సిఐ జె.మోహన్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్‌విఆర్ కాంప్లెక్స్‌లోని యాక్సెస్ బ్యాంకులో వినియోగ దారులు డిపాజిట్ల రూపేణా కరంట్ ఎకౌంట్స్, ఓడీల రూనేణా, జనరల్ అకౌంట్స్ రూపేణా జమ చేసుకున్న డబ్బులపై బ్యాంకు సిబ్బంది కన్నేసి వీరి పేర్లతోపాటు ఓ ఉద్యోగి భార్య ఎకౌంట్‌లోకి లక్షలాది రూపాయల నిధులు ట్రాన్స్‌ఫర్ చేసి ఖాజేశారని ఆ బ్యాంకు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. నిధుల స్వాహా జరిగి నెల అవుతున్నా వినియోగదారులు బ్యాంకులో తెలుసుకునే వరకు వారు ఎవరికీ చెప్పకపోయేటప్పటికి బ్యాంకు అధికారులను బాధితులు నిలదీశారు. దాంతో వినియోగదారులలో భయం, ఆందోళన నెలకొంది.

### మేనేజర్ ఫిర్యాదుతో నలుగురిపై కేసు నమోదు

వినియోగదారులు వివిధ ఎకౌంట్ల పేరుతో దాసుకున్న డబ్బులను అక్రమంగా డ్రా చేసుకున్నారని, యాక్సెస్ బ్యాంకు మేనేజర్ నాగరాజు సోమవారం రాత్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డిప్యూటీ మేనేజర్ ప్రశాంత్, అసిస్టెంట్ మేనేజర్ సైదులురెడ్డి, ఈయన భార్య స్వప్న, మరో ఉద్యోగి చెన్నారావు కోటి రూపాయలపైగా డబ్బులు డ్రా చేసి వాడుకున్నారని మేనేజర్ ఫిర్యాదు చేశారు. దాంతో నలుగురిపై 409, 420, 468, 471 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోహన్‌బాబు తెలిపారు.

# రేపటి నుంచి కాకతీయ వర్సిటీలో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్

- విసి ఆచార్య తాటికొండ రమేష్

**ఎడ్యుకేషన్ కెయు, డిసెంబరు 26 ప్రభాతవార్త :** ప్రతిష్టాత్మక ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ 82వ సదస్సుకు కేయూ వేదిక అవుతుందని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ వెల్లడించారు. ఈనెల 28నుంచి 30వ తేదీ వరకు కేయూ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న సందర్భంగా విశ్వవిద్యాలయ సనెట్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ భారతదేశంలోనే కాదు దక్షిణ ఆసియాలోని వృత్తిపరమైన చరిత్రకారుల అతిపెద్ద సంస్థ అని వెల్లడించారు. భారత ఉపఖండంలో 35వేల మంది చరిత్రకారులు, చరిత్ర బోధకులు సభ్యులుగా కలిగి ఉన్న సంస్థ నిర్వహించు 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌కు 30సంవత్సరాల తరువాత కాకతీయ విశ్వవిద్యాలయ వేదిక అవుతుందన్నారు.

గతంలో 1993లో తెలంగాణ సిద్ధాంత కర్త డాక్టర్ కె.జయశంకర్ వైస్ ఛాన్సలర్‌గా, చరిత్ర విభాగ ఆచార్యులు ఆచార్య బొబ్బిలి విభాగ అధిపతిగా ఉన్నప్పుడు నిర్వహించడం జరిగిందని ఆచార్య రమేష్ తెలిపారు. మూడురోజులు మొత్తం ఆరు సెషన్‌లలో ప్రాచీన భారతదేశం, మధ్యయుగ భారతదేశం, ఆధునిక బారతదేశం, భారతదేశం ఇతర దేశాల చరినరతతోపాటు అర్కేయలజి, సమకాలిన భారత చరిత్రపై సెషన్‌లు ఉంటాయని, వీటితోపాటు రెండు ప్రత్యేక ఉపన్యాసాలు ఆచార్య ఎస్‌సి మిశ్రా మెమోరియల్ లెక్చర్, సనాతన హ్యూమనిజం అనే అంశాలపై, ఒక సింపోసియం రీజియన్ అండ్ ఐడియాలజి ఇన్ ఇండియన్ 'హిస్టరీ' అనే అంశంతో అదేవిధంగా సమాంతర సెషన్‌లు 'రీకన్‌స్ట్రక్టింగ్ ఇండియన్ ఎకనామిక్ హిస్టరీ', డెక్కన్ పాస్ట్ అండ్ ప్రజంట్', 'డెలైట్ హిస్టరీ'పై జరుగుతాయని, మొత్తం 1030 పరిశోధన పత్రాలు సమర్పించబడుతాయని వెల్లడించారు. ఇండియన్ హిస్టరి కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆచార్య సయ్యద్ అలీ నదీం రేజవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జవరహార్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ ఆచార్యులు ఆచార్య ఆదిత్య ముఖర్జీ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని, చరిత్ర జీవిత సాఫల్య పురస్కారం ఆచార్య రామచంద్రగుహాకు అందచేస్తామని, ఆయనకు రూ.50వేల నగదు బహుమతి కూడా అందుతుందని, ఉత్తమ పుస్తకానికి ఇచ్చే అవార్డు ఆచార్య కె.ఎం. శ్రీ



మాలికి అవార్డుతోపాటు నగదు బహుమతి రూ.50వేలు అందచేస్తామని, వివిధ రకాల చరిత్ర పుస్తకాలలో మరో ఆరు అవార్డులకు అందచేస్తామని, 2022లో చెన్నై మద్రాస్, క్రిస్టియన్ కళాశాలలో చివరి సెషన్‌లో సమర్పించిన 11మంది యువ పరిశోధకుల పరిశోధన పాత్రలకు అవార్డులు, బహుమతులు ప్రధానం చేస్తామని ఆయన తెలిపారు.

28వ తేదీన వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన జరుగు ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ విశ్రాంత ఆచార్యులు న్యూఢిల్లీ నెహ్రూ మెమోరియల్ మ్యూజియం, లైబ్రరీ పూర్వపు సంచాలకులు డాక్టర్ మ్రిదుల ముఖర్జీ విచ్చేస్తారని, అతిథులుగా ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ జనరల్ ప్రెసిడెంట్ ఆదిత్య ముఖర్జీ, కార్యదర్శి ఆచార్య ఎస్ఎఎన్ రేజవి, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస రావు, 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ లోకల్ సెక్రటరీ ఆచార్య టి.మనోహర్ పాల్గొంటారని, 30వ తేదీన జరుగు ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క విచ్చేసానతరని ఆచార్య రమేష్ తెలిపారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ లోకల్ సెక్రటరీ ఆచార్య టి.మనోహర్, విశ్రాంత చరిత్ర విభాగ ఆచార్యులు ఆచార్య ఎస్.శ్రీనాథ్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్రా అంబరాన్నింటిన క్రీడా సంబరం : కోలగట్ల



విజయనగరం అర్బన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త : అంబరానింటిన క్రీడా సంబరం క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని పలువురు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. అందులో భాగంగా స్థానిక రాజీవ్ క్రీడా మైదానంలో పులివేషాలు, కర్రసాము, కత్తిసాము తదితర సంప్రదాయ జానపద కళల కోలాహలం నడుమ పండుగ వాతావరణంలో మంగళవారం క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. క్రీడాకారులు ఊరకలెత్తే ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొన్నారు. డిప్యూటీ స్పీకర్ ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపన అనంతరం పోటీలకు శ్రీకారం చుట్టారు. స్వయంగా ఆయన ఆటల్లో పాల్గొని ఉత్సహ పరిచారు. స్పోర్ట్స్ అంబసిడర్లుగా నియమితులైన కామన్‌హెల్త్ పతక విజేత మత్స సంతోషి, జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ శ్రీలక్ష్మి, ప్రముఖ స్కేటింగ్ సాయితేజను క్రీడాకారులను సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ క్రీడలు నైపుణ్యతను వెలికితీసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. ఆరోగ్య, ఆనందకర కార్యక్రమం ఇదని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో పురోభివృద్ధి జరుగుతుందని, క్రీడా రంగాన్ని కూడా అభివృద్ధి చేయాలని మంచి సంకల్పంతో ప్రవేశ పెట్టారన్నారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ విజయనగరం జిల్లాకు క్రీడల పరంగా గొప్ప పేరొందని దానిని నిలబెట్టుకుని రాష్ట్ర పతకాలను సాధించాలని కోరారు. ఆరోగ్యకరమైన జీవన విధానం కోసం ప్రతీ ఒక్కరూ మక్కువ పెంచుకోవాలని కోరారు. క్రీడల్లో గెలుపు కంటే క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడం ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, కబడ్డీ అసోసియేషన అధ్యక్షుడు ఈశ్వర్‌కౌశిక్, జడ్పీ సీఈఓ కె.రాజకుమార్,నగర కార్పొరేషన్ కమిషనర్ ఆర్.శ్రీరాములునాయుడు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, సెట్విజ్ సీఈఓ రామ్‌గోపాల్, పలువురు కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధిపై ఇంటింటి సర్వే

విజయనగరం అర్బన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త



జిల్లాలో జాతీయ కుష్టువ్యాధి నిర్మూలనలో భాగంగా కుష్టువ్యాధి ఇంటింటి సర్వే ఈ నెల 27వతేదీ నుంచి జనవరి 12వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బాస్కరరావు తెలిపారు. అందులో భాగంగా కుష్టు వ్యాధి అనుమతులను గుర్తించుటకు ఆశా కార్యకర్తలు, వలంటీర్లు ఇంటింటిని సందర్శించి చర్మంపై ఈ మధ్య ఏర్పడిన మచ్చలు, ఈ మధ్య కాలంలో వచ్చిన అంగవైకల్యం వారిని గుర్తించడం జరుగుతుందన్నారు. అనుమానితులను వైద్యాధికారికి చూపించి నిర్ధారించిన తరువాత తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కుష్టువ్యాధి నిర్మూలను తగిన చర్యలు చేపడతానన్నారు. కుష్టువ్యాధి గ్రస్తులను తగిన సమయంలో వైద్యం అందించడంలో ఈ వ్యాధి నిర్మూలించవచ్చునన్నారు. జిల్లాలో గత ఏడాది సర్వేలో 112, ఈ ఏడాది 106 కేసులు గుర్తించామన్నారు. 2027 నాటికి లెప్రషీ కేసులు సున్న శాతం చేయాల్సిన ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాబట్టి ప్రజలందరూ ఈ సర్వేను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రషీ, టీబీ అధికారి డాక్టర్ రాణి కూడా పాల్గొన్నారు.

## పోలీసులలో కూడా మానవత్వం ఉంటుంది : డిఎస్పీ గోవిందరావు



శృంగవరపుకోట, డిసెంబర్ 26 ప్రభాతవార్త

పోలీసులలో కూడా మానవత్వం ఉందని ప్రజలతో సత్సంబంధాలు ఉన్నప్పుడే పోలీసులకు విలువ ఉంటుందని డిఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు. మంగళవారం మండలంలోని దబ్బగుంట గ్రామంలో దారపర్తి గిరిజన పంచాయతీలో ఉన్న గిరిజనులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ గోవిందరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, మంచి చదువులు చదివి బంగారు భవిష్యత్‌ను ఏర్పరుచు కోవాలని, మ్యం, మత్తు, వంటి పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన గిరిజనులకు సూచించారు. అలాగే గిరిజన ప్రాంత ప్రజలకు ఏదోవిధంగా తనవంతు సేవా కార్యక్రమాలు చేపడతామని ఎప్పటి నుంచో ఒక ఆశయం ఉందని ఈ మేరకు చలికాలం నేపథ్యంలో దారపర్తి కొండ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. అదేవిధంగా మరోకసారి దారపర్తి పంచాయతీలో గిరిజన మహిళలకు ప్రత్యేకంగా చీరలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మొత్తం 250 మంది గిరిజనులుక దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా బొడ్డవర పోలీసు చెక్‌పోస్టును డిఎస్పీ గోవిందరావు పరిశీలించారు. అరుకు ఏజెన్సీ ప్రాంతం నుంచి వస్తున్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని గంజాయి రవాణాను అడ్డుకోవాలని చెక్‌పోస్టు పోలీస్ సిబ్బందికి ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ బాల సూర్యరావు, ఎస్.ఐ లోవరాజు, దారపర్తి సర్పంచ్ బట్నాని సన్యాసి, మాజీ సర్పంచ్ పాడి రామన్న, గిరిజన నాయకులు జి.గౌరీష్, గిరిజనులు పాల్గొన్నారు.

## విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు

### ఎంపిపి బడ్నాన ప్రమీల

పాచిపెంట, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన స్థానిక బ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం అర్థరాత్రి గుర్తు తెలియని కొంతమంది దుండగులు ఆలయం వెలుపల ఉన్న కొన్ని విగ్రహాలను పాక్షికంగా ధ్వంసం చేయడం పట్ల సాధనిక ఎంపిపి బడ్నాన ప్రమీల తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఉదయం ఘటనా స్థలానికి వెళ్ళి ధ్వంసమైన విగ్రహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం చాలా బాధకరమన్నారు. పోలీసులు తక్షణమే విచారణ చేపట్టి నిందితులను గుర్తించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిపి వెంట పార్టీ జిల్లా కార్యదర్శి (ఎంపిపి ప్రతినిధి) పాచిపెంట వీరంనాయుడు, వైస్ ఎంపిపి కె.రవీంద్రనాద్, స్థానిక ఎంపిటిసి దండి ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టాపు ముత్యాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్దుడు మృతి



గజపతినగరం, డిసెంబర్ 26 ప్రభాతవార్త :

స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్దుడు మృతి చెందాడు. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం బొబ్బిలి మండలం చింతాడ గ్రామానికి చెందిన యామల చార్లెస్ (68) రోడ్డుపై నడుస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొంది. దీంతో చార్లెస్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు గజపతినగరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతిభ సాధించిన క్రీడాకారులకు ప్రోత్సహించాలి

పాచిపెంట, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



క్రీడల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు ప్రోత్సహించడమే సీఎం జగన్మోహన్‌రెడ్డి ముఖ్య ఉద్దేశ్యమని కొట్టికిపెంట సర్పంచ్ ఇజ్రాడ అప్పలనాయుడు అన్నారు. పాచిపెంట మండలం కోటికి పెంట కేసలి పంచాయతీ పరిధిలో ఆడుదాం ఆంధ్రప్రదేశ్ అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం సర్పంచ్ అప్పలనాయుడు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి మండల స్థాయి, గ్రామ స్థాయి పరిధిలో గల సచివాలయ వార్డు పరిధిలో ఆడుదాం కార్యక్రమం 47 రోజులుపాటు జరగనున్నప ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రతిభ చూపించిన వారికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కేసలి సర్పంచ్ ప్రతినిధి రాము మాట్లాడుతూ సీఎం జగన్ క్రీడ రంగానికి అత్యధిక ప్రాధాన్యత కల్పించిన ఏకైన సీఎం అని అన్నారు. కార్యక్రమం మండలస్థాయితో పాటు గ్రామ వివిధ గ్రామాల్లో ప్రారంభించారు.

## జిల్లాలో కరోనా కలకలం

విజయనగరం అర్బన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త :

కరోనా కొత్త వెరియంట్ కలకలం సృష్టిస్తోంది. ఈ ఏడాది తొలి కరోనా కేసు జిల్లాలో నమోదైందని డిఎంఅండ్‌హెచ్‌ఒ ఎస్.బాస్కరరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డెంకాడ మండలంలో బండారు నారాయణమ్మ అనే వృద్ధురాలికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యిందని తెలిపారు. ప్రస్తుతం బాధితరాలు విశాఖ కేజిహెచ్‌లో చికిత్స పొందుతున్నారన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కనీస జాగ్రత్తలైన మాస్క్, గ్లోజ్, శానిటేజర్లను వాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సమూహాలలో గుంపులు గుంపులుగా ఉంటూ వైరస్ వ్యాప్తికి కాకూడదని హెచ్చరించారు. అదేవిధంగా వెల్నస్ సెంటర్ల నుంచి పిహెచ్‌సిలో కూడా కరోనా టెస్ట్ కిట్లు, మందులు, మాస్కులు అందుబాటులో ఉంచామన్నారు. పాజిటివ్ రోగులు కోసం జిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా 300 పడకల ఆసుపత్రిని కేటాయిస్తామన్నారు. ప్రజలు ఆందోళన చెందకుండా లక్షణాలు ఉంటే వెంటనే టెస్ట్‌లు చేయించుకోవాలన్నారు.

## మన ఊరిలో జనవాణి కార్యక్రమం

భోగాపురం (డెంకాడ), డిసెంబర్ 26 ప్రభాతవార్త :



మన ఊరిలో జనవాణి కార్యక్రమంలో భాగంగా డెంకాడ మండలంలోని గొలగాం గ్రామాన్ని సందర్శించిన జనసేన పార్టీ ఇన్‌చార్జి లోకం మాధవి, ప్రజాసమస్యలను వింటూ రాబోయే సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో వారు గెలిచిన వెంటనే మరెన్నో బహుళజాతి సంస్థలను నెల్లిమర్ల నియోజకవర్గానికి తీసుకొచ్చి ప్రతి ఒక్క నిరుద్యోగులకు వారి విద్యార్థులను బట్టి వారికి తగి జీవనోపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా తాగునీటి సమస్యలు, డ్రైనేజి సమస్యలపై ప్రజలు ప్రస్తావిస్తూ ఉండగా ప్రతీ వాడలో ఇదే సమస్య వింటున్నానన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఏం చేస్తోందనని మండి పడ్డారు. మన జనసేన ప్రభుత్వం వచ్చాక ప్రజలందరికీ తాగునీటి సమస్య, డ్రైనేజి సమస్య లేకుండా పూర్తిస్థాయిలో ప్రజలందరికీ మరింత మెరుగుగా సేవలు అందించేందుకు జనసేన ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. సీనియర్ సీటిజన్ల నుంచి ప్రభుత్వం తీరు మరింత మెరుగుపడేలా సలహాలను తీసుకున్నారు. వారు మరింత ఉత్సాహంగా పని చేసి పుట్టిన జన్మభూమి రుణం తీర్చుకుంటానని సెలవిచ్చారు.

## క్రీడా నైపుణ్యం వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్ర పోటీలు



రామభద్రపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాలలో క్రీడా నైపుణ్యం వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్రా క్రీడలు పోటీలు దోహదపడతాయని జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, ఎంపిపి పొట్నూరు ప్రమీల, జడ్పీటీసీ శీర అప్పల నాయుడు, జిల్లా వైఎస్సార్ సిపి ప్రధాన కార్య దర్శి పొట్నూరు సన్యాసినాయుడు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో క్రీడలు పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటుగా క్రీడలు అవసరమేనన్నారు. క్రీడల్లో రాణించి వారికి కూడా ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. క్రీడాకారులు కోసం మునుపెన్నడూ లేనివిధంగా ఈ క్రీడలు నిర్వహించడం పట్ల అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేయడం జరిగిందన్నారు. షటిల్, వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ ఆటలతో పల్లెల్లో సందడి నెలకొంది. ముందుగా కబడ్డీ, క్రికెట్, షెటిల్ క్రీడాకారులతో కలిసి ఆటలను అడిన నేతలు పులిరాజు, జడ్పీటీసీ అప్పలనాయుడు, ఎంపిపి ప్రతినిధి సన్యాసినాయుడు, జెఎన్‌టియు కన్వీనర్ బెల్లాన బంగారునాయుడు వైస్ ఎంపిపిలు చిన్నారావు, తోట తిరుపతిరావు, గూడెం సొసైటీ చైర్మన్ మురళీధరరావు, సర్పంచ్ ప్రసాద్, రెడ్డి అప్పనర్సయ్య, అట్టాడ అప్పలరాజు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి క్రీడలు, వ్యాయామం అవసరం

పార్వతీపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా న్విహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను మండలంలోని నర్సిపురం జిల్లాపరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో కలెక్టర నిశాంత్‌కుమార్, ఎమ్మెల్యే అలజంగి జోగారావుతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో భాగంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, టెన్ని కాయిట్, ఖోఖో వంటి ఐదు విభాగాలలో క్రీడా పోటీలను కలెక్టర్, ఎమ్మెల్యే క్రీడాభిమానుల కేరింతలు మధ్య ఆటలు ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహానిన నింపారు. జాతీయ పతకాన్ని ఆవిష్కరించి క్రీడా సంబరాలను మొదలు పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలిలో మానసిక, శారీరక ఆరోగ్యానికి క్రీడలు, వ్యాయామం అత్యంత అవసరమన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి ఫిబ్రవరి పదో తేదీ వరకు 47 రోజులుపాటు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ సచివాలయం, మండల నియోకజవర్గం, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఐదు విభాగాలలో జరిగే క్రీడా పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను వెలికి తీసేందుకే ఈ క్రీడలన్నారు. మానసిక ఒత్తిడి జయించేందుకు, దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా క్రీడలు, వ్యాయామం వంటివి జీవితంలో ఒక బాగం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి స్నేహబావం పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడాకారులకు పరిచయం చేసుకుని అభినందనలు తెలియజేశారు. విద్యతో పాటు క్రీడలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంగారమ్మ, అర్జున అవార్డు గ్రహీత ఎస్.జయరాం, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ జావెద్, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ యువత ప్రతిభను నిరూపించుకోవాలి

వేపాడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



మట్టిలో మాణిక్యాలను గుర్తించాలన్న ధ్యేయంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోం దని, క్రీడా పోటీల్లో యువత వారి ప్రతిభను నిరూపించుకోవాలని ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. మంగళవారం వేపాడ మండలం వల్లంపూడి గ్రామంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర ఇది అందరి ఆటని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయిలో జరుగుతున్న మొట్టమొదటి స్పోర్ట్స్ టోర్నమెంటు అని పేర్కొన్నారు. క్రీడల ద్వారా గ్రామస్థాయి నుంచి ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొందించడమే లక్ష్యంగా సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమని తెలిపారు. ప్రతిభను గుర్తించి మట్టిలో మాణిక్యాలను కనుగొని జాతీయ అంతర్జాతీయ వేడుకలపై పోటీపడేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమంలో రిజిస్టర్ చేసుకున్న ప్రతీ ఒక్కరూ అడి ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసీసీబీ చైర్మన్ వేచలపు చినరామునాయుడు, వేపాడ ఎంపిపి దొగ్గ సంత్యవంతుడు, జడ్పీటీసీ సనాపతి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగన్నాథం, వైస్ ఎంపిపి అడపా ఈశ్వరరావు, సింగరాయి సర్పంచ్ నిరుజోగి వెంకటరావు, రుద్ర వెంకటరావు, సోంపురం గంగరాజు, మండల యువజన అధ్యక్షుడు ఉగ్గిన శ్రీను, చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలలో మంచి ప్రతిభను ప్రదర్శించాలి : ఎమ్మెల్యే

శృంగవరపుకోట, డిసెంబర్ 26 ప్రభాతవార్త



క్రీడలలో ప్రతీ ఒక్కరూ మంచి ప్రతిభను ప్రదర్శించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు తెలిపారు. మంగళవారం ఎస్.కోటలోని ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాలను నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఎస్.కోటలో ఉన్న అయిదు సచివాలయాల పరిధిలో ఉన్న క్రీడాకారులకు కబడ్డీ, వాలీబాల్, బాడ్మంటన్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఒ శేషుబాబు, రాష్ట్ర డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల వైసిపి అద్యక్షుడు మోపాడ కుమార్, పిఈటీలు పి.శ్రీరాములు, లక్ష్మణరావు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## యువతలో ఉత్తేజాన్ని నెలకొల్వేందుకే క్రీడాపోటీలు నిర్వహణ

### ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు

నెల్లిమర్ల, డిసెంబరు 26 ప్రభాతవార్త :



యువతలో ఉత్తేజాన్ని నెలకొల్వేందుకే సిఎం జగన్మోహనరెడ్డి 'ఆడుదాం ఆంధ్ర' క్రీడాపోటీలకు శ్రీకారం చుట్టారని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. మండలంలోని రామతీర్థం లో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలకు ఆయన మంగళవారం లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర ్బంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయల ఖర్చుతో రాష్ట్రంలో ఈ క్రీడా సంబరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్రీడలపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సచివాలయ, మండల ,నియోజక వర్గ స్థాయిల తర్వాత జిల్లా ,రాష్ట్ర స్థాయిలో ఈ పోటీలు జరుగుతాయని అన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి సచివాలయానికి విలువైన క్రీడా కిట్‌లు పంపినీ చేయడం జరిగిందని అన్నారు. నియోజక వర్గ, జిల్లా ,రాష్ట్ర స్థాయి పోటీల విజేతలకు బహుమతులు ఉంటాయని డాక్టర్ సురేష్‌బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, సర్పంచ్ కంచరాపు సూర్యకళ, ఎంపీటీసీ తర్లాడ జయమ్మ , మాజీ సర్పంచ్ కంచరాపు రాము, ఎంఇఓ ఈపు విజయ్‌కుమార్, దన్నానపేట సర్పంచ్ గేదెల రామచిరంజీవి, ఐఆర్‌డి కె.సింహాద్రి తదితరులు పాల్గొన్నారు. అలుగోలు ఉన్నత పాఠశాలలో ఈ పోటీలను వైస్ ఎంపీపీ సారిక వైకుంఠంనాయుడు లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. కొండవెలగాడలో ఎపిఎస్ఆర్‌టిసి జోనల్ చైర్‌పర్సన్ గదల బంగారమ్మ ఈ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి యర్ర రమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జ్ఞాన శంకర్ తదితరులు పాల్గొన్నారు. నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని 8 వార్డు సచివాలయాలకు సంబంధించి నెల్లిమర్ల ఫుట్‌బాల్ మైదానంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను మంగళవారం చైర్‌పర్సన్ బంగారు సరోజిని లాంఛనంగా ప్రారంభించారు. వైసిపి నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావుతో పాటు వైస్ చైరమన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, కౌన్సిలర్లు మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు, చిక్కాల సంతోష్‌కుమార్, జనా సంధ్యారాణి, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్‌డైరెక్టర్ మద్దిల వాసు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, ఆర్ అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పైల మురళి, బూర సత్తిబాబు, నల్లి శ్రీను, తుమ్మ్మ నారాయణమూర్తి పాల్గొన్నారు.

## నల్లి సూరిబాబు సేవలు చిరస్మరణీయం

### నగర పంచాయితీ వైస్‌చైర్మన్ రామారావు

నెల్లిమర్ల, డిసెంబరు 26 ప్రభాతవార్త :



కార్మిక బంధు, వైసిపి సీనియర్ నాయకుడు, జరజాపుపేట అభివృద్ధి సాధకుడు నల్లి అప్పలసూర్యనారాయణ (సూరిబాబు) సేవలు చిరస్మరణీయులు అని నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. సూరిబాబు ఆరోవర్ధంతి కార్యక్రమం మంగళవారంజరజాపు పేటలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రామారావుతో పాటు పలు పార్టీల నాయకులు, కుటుంబీకులు, గ్రామ పెద్దలు సూరిబాబు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామారావు మాట్లాడుతూ సూరిబాబు గ్రామాన్ని అభివృద్ధి చేసి ఎంతో కీర్తిప్రతిష్టలు సాధించారని అన్నారు. గ్రామానికి గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. 1989లో కార్మికుల కోసం 12 రోజుల ఆమరణ దీక్ష చేసి వారికి అండగా నిలిచారని అన్నారు. అలాగే గ్రామంలో కళా రంగాన్ని పోషించి నాటక పోటీలను నిర్వహించి కళామతల్లికి సేవలు చేశారని అన్నారు. దానధర్మాల్లో ముందుండేవారని ఆయన గుర్తు చేశారు. సూరిబాబును జరజాపుపేట గ్రామస్తులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు. రామారావుతో కుమార్తె సత్యవతి, మనుమడు, ఇరిగేషన్ డిఇఇ బోని శ్రీనివాసరావు, వైసిపి నాయకులు నల్లి బంగారు చంద్రశేఖర్, నల్లి శ్రీను, తుమ్మ్మ నారాయణమూర్తి, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, ఎఎంసి డైరెక్టర్ పోలుబోతు నారాయణమూర్తి, తుమ్మ్మ వెంకటరమణ, టిడిపి నాయకుడు అవనాపు సత్యనారాయణ, కాళ్ల రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కనకల పద్మనాభం, సిపిఎం నాయకుడు కిల్లంపల్లి రామారావు, సిపిఐ నాయకుడు తాలాడ సన్నిబాబు, ఇఫ్టూ నాయకుడు నామాల తిరుపతిరావు, మిమ్స్ హెచ్‌ఆర్ జనరల్‌మేనేజర్ ఆరిపాక శ్రీనివాసరావు, కానిస్టేబుల్ మద్దిల ప్రసాద్ , ఉపాధ్యాయులు మద్దిల సన్యాసిరావు, కడలి సత్యసాయి గణేష్, సుంకర మోహనరావు, మద్దిల రాజు, ఉండ్రు శ్రీనివాసరావు, మద్దిల సత్యనారాయణ, రిటైర్డు ఉపాధ్యాయులు సుంకర వాసుదేవరావు, బొలే సత్యనారాయణ, కడలి ప్రకాశరావు పాల్గొన్నారు.

## ఎస్ఐగా ఎంపికయిన అనిల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



### నగర పంచాయితీ వైస్‌చైర్మన్ రామారావు

నెల్లిమర్ల, డిసెంబరు 26 ప్రభాతవార్త :

సబ్‌ఇనస్పెక్టర్‌గా ఎంపికయిన మీసాల అనిల్‌ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకుని విజేతలుగా నిలవాలని నగరపంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు సూచించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సబ్‌ఇనస్పెక్టర్ పరీక్ష ఫలితాల్లో నెలిమర్ల మండలం మొయిద విజయరాంపురం పంచాయితీ మదుర గ్రామం నారాయణపట్నా నికి చెందిన మీసాల అనిల్ ఎంపికయిన సంగతి తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న రామారావు అనిల్‌ను మంగళవారం జరజాపుపేట ఆహ్వానించి దుశ్శాలువ, పూలమాలలతో తన సతీమణి, వైసిపి నాయకురాలు సముద్రపు రమణమ్మతో కలిసి అనిల్‌ను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో రామారావు మాట్లాడుతూ పట్టుదల, సంకల్పంతోనే విజయాలు సాధించడం సాధ్యమని అన్నారు. నిరుద్యోగులు అనిల్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్మ్మ నారాయణమూర్తి, నల్లి శివకుమార్, ధవళ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకులు సక్రమంగా అందించాలి

నెల్లిమర్ల, డిసెంబరు 26 ప్రభాతవార్త :



ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రేషన్ డీలర్లు రేషన్ సరుకులను ప్రతి తెల్లకార్డుదారునికి అందేలా కృషిచేయాలని మండల సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ కె.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో మంగళవారం రేషన్ డీలర్ల తో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శత శాతం కార్డు దారులకు సరుకులు అందేలా కృషిచేయాలని అన్నారు. వీధుల్లో వాహనాన్ని నిలుపుదల చేసి సరుకులను పంపిణీ చేసేందుకు వలంటీర్ల సహకారాన్ని తీసుకోవాలని అన్నారు. జనవరి కి సంబంధించి కంది పప్పు విడిపించేందుకు అవసరమైన డిమాండ్ డ్రాఫ్టులను సిద్ధం చేయాలని సిఎస్‌డిటి శ్రీనివాసరావు సూచించారు.

## రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన

నెల్లిమర్ల, డిసెంబరు 26 ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరు దయ, సేవా గుణంతో మెలగాలని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు అన్నారు. స్థానిక గాంధీనగర్‌కాలనీలోని మన్నా చర్చి పాస్టర్ పిల్ల స్టీవెన్‌పాల్ ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశాఖకు చెందిన నల్లా చంద్రశేఖర్ సమకూర్చిన బట్టలకు, దుప్పట్లను పలువురు క్రైస్తవులకు రేగాన శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దయామయుడు, ప్రేమస్వరూపుడు ఏసుక్రీస్తు జననం ఎంతో పవిత్రమైనదని అన్నారు. ఈ పండుగను యావత్తు ప్రపంచ దేశాల ప్రజలు జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

empty file:Layout 1 1/1/02 7:41 AM Page 1






# సినీపాత్రికేయంలో ఆరు దశాబ్దాలుగా వాశిరాజు

అరవై సంవత్సరాల విజయవంతమైన, నిర్వివాదమైన పాత్రికేయ జీవనం పూర్తిచేసుకున్న సీనియర్ జర్నలిస్టు వాశి రాజు ప్రకాశం.. ఈ సుదీర్ఘ కాలంలో ఎన్నో విజయాలు, గౌరవాలు అందుకున్నారు. జర్నలిజమే తన జీవిత పరమావధిగా, అంకితం అయిన వాశిరాజు పాత్రికేయ జీవనంతోపాటు చలన చిత్ర నిరానమతగా తనదైన ముద్ర వేసుకున్న సవ్యసాచి.. తెలుగు పాత్రికేయుడిగా రెండుసార్లు భారత రాష్ట్రపతి పురస్కారం అందుకోవటం ఆయన చేసిన కృషి, పరిమళించిన రచనా ప్రతిభకు చక్కటి నిదర్శనం.. 2001, 2005 సంవత్సరాల ఈ జాతీయ పురస్కారాలను న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్లో అప్పటి రాష్ట్రపతుల చేతులమీదుగా అందుకున్నారు. జర్నలిస్టుగా హైదరాబాద్కు చెందిన 'గోలకొండ పత్రిక'లో విలేకరిగా, సహాయ సంపాదకునిగా పనిచేసిన వాశిరాజు తనకు 18 ఏటనే తొలి అవకాశం ఇచ్చిన నూకల సర్వోత్తమరెడ్డి గారికి ప్రత్యేకమైన కృతజ్ఞత తెలియజేశారు.. ఆ తర్వాత దశలో చెన్నై పయనించి అక్కడే కొంత కాలం ఆంధ్రపత్రిక వారపత్రికలో ఉప సంపాదకునిగా, తదనంతరం ఇంగ్లీషు పత్రికలు ఫిల్మ్ఫేర్, స్టార్ అండ్ స్టైల్ , కన్నడ, తమిళ, మలయాళ పత్రికల చెన్నై సినిమా విలేకరిగా పనిచేస్తూ, అదే కాలంలో చలనచిత్ర నిర్మాతగా బంగారు నంది, మరెన్నో



నందులు అందుకున్న ప్రసిద్ధ తెలుగు చిత్రం 'కాలం మారిందఇ' అగ్రశ్రేణి దర్శకుడు కె.విశ్వనాథ్ దర్శకత్వంలో నిర్మించారు. అదే ప్రయాణం లో చలనచిత్ర రంగానికి సన్నిహితులవుతూ, మరోవైపు 'వార్త' ఆదివారం సంచికలో 25 సంవత్సరాల కాలం నిర్విరామంగా 'చిత్రభారతి' శీర్షికలో పాఠకుల అభిమానం సంపాదించుకున్నారు. ఢిల్లీ చలనచిత్ర పురస్కారాలతో పాటు మూడు సార్లు జ్యూరీ సభ్యులుగా సినీ పరిశ్రమకు ఆత్మీయులయ్యారు..

**దళిత వైభవం ఆయన కలల పంట:**

దళిత పరిమళం.. ప్రధాన లక్ష్యంగా 1972లో కాలం మారింది.. అనే సినిమా నిర్మించిన వాశిరాజు ఏభై సంవత్సరాల తర్వాత అదే దళిత మానవతా ప్రగతి లక్షనయంగా ఇటీవలే మానవతా పరిమళం నిర్మించారు.. ఒకటే కులం, ఒకటే మతం ఆదర్శంతో తయారైన ఈ విద్యా విషయ చిత్రం నేటికీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అందరి అభిమానం అందుకుంది. మరో జాతీయ సమైక్యతా చిత్రం నిర్మించి, ఆస్కార్ అవార్డు అందుకో వాలని ఆయన నిర్విరామ కృషిచేస్తున్నారు. కథ, దర్శకత్వం శ్రీమతి గెడ్డం పద్మ స్థానికంగా ప్రముఖ న్యాయవాది.. కావటంతో తెలుగు సినిమాకు తొలి మహిళా దర్శకురాలిగా పరిశ్రమ విరబూసింది.. మరోవైపు జర్నలిస్టుగా కృషి, రచనలు సాగుతున్నాయి.

# సలార్ సీజ్ ఫైర్..ను మించి సలార్ పార్ట్ 2 ఉంటుంది

**పాన్ఇండియా స్టార్ ప్రభాస్టైటిల్ పాత్రలోనటించిన భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్ సలార్ 1 సీజ్ ఫైరన.. హోంబలే ఫిల్మ్స్ బ్యానర్లో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఈసినిమాను రూపొందించారు. మోస్ట్ అవెయిటెడ్ మూవీగా అనౌన్స్మెంట్ రోజు నుంచి ఈచిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమా డిసెంబర్ 27న విడుదల కానుంది.. సలార్ సీజ్ఫైర్ చిత్రంలో రాధా రమ పాత్ర చేసిన శ్రియారెడ్డి సినిమా గురించి విషయాలను వెల్లడించారు.**

ప్రశాంత్నీల్ సింపుల్గా సలార్ గురించి చెప్పినపుడు ముందు వద్దన్నానుజ కానీ ఆ సమయంలో నేను సినిమాలు చేయకూడదని అనుకున్నాను.. అయితే నీల్ మాత్రం తన పట్టు వదల్లేదు.. నన్ను నటించాలని అన్నారు.. ఓసారి స్క్రిప్టు విని నిర్ణయం తీసుకోమని అన్నారు. హీరో ఎవరైనా పర్లేదు. నా క్యారెక్టర్కు ప్రాధాన్యత ఉండాలని చెప్పాను.. .లేదు నీ రోల్ చాలా బావుందని నన్ను నమ్ము అన్నారు. నిజానికి ఒరిజినల్ స్క్రిప్టు నా క్యారెక్టర్ లేదు.. అయితే ప్రశాంత్ సలార్ మీద వర్క్చేసున్ననపుడు లేడీ విలన్ ఉంటే బావుంటుందని భావించారు. నీల్ గారికి నాపాత్రను ఏదో విలనీగా, అరుస్తున్నట్టు చూపించాలనే ఉద్దేశ్యం లేదు.. విలనిజం టచ్ ఉంటూనే అందంగా కన్పించేలా నా పాత్రను డిజైన్ చేసుకున్నారు.. ముందు నుంచి అదే విషయానిన ఆయన చెబుతూవచ్చారు. రాధా రమ పాత్రను డిజైన్ చేస్తున్నపుడు లుక్ పరంగా చాలా డిస్కషన్స్ చేసుకున్నాం.. వెండితో నా ఆభరణాలు చేయించారు.. టాటూ కూడ ఉండాలని అనుకున్నాం. కానీ మళ్లీ లుక్ పూర్తి విలనీగా అన్పిస్తుంది.. అలా ఉండకూడదు కదా.. అని టాటూ కూడ వద్దనుకున్నాం.. సినిమా ఆసాం తం నేను, నీల్ ఎపుడూ గట్టిగా డిస్కస్ చేసుకుంటూ ఉండేవాళ్లం పొగరు సినిమా చూసిన తర్వాత ప్రశాంత్ నీల్ నన్ను రాధా రమ పాత్రకు ఎంపిక చేసుకున్నారు.. ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్.. చాలా కూల్గా ఉంటారు.. తన పని తాను చేసుకుంటూ పోతారు.. పృధ్వీరాజ్ సుకుమార్ విషయానికొస్తే.. తను కూడా ఎక్కువగా మాట్లాడరు.. తన పని తాను చేసుకుంటూ వెళ్లిపోతుంటారు.. గేమ్ ఆఫ్ థ్రోన్స్, కేజీఎఫ్, బాహుబలి సినిమాలను గమనిస్తే వాటి మొదటి భాగాలు ఎవరికీ అర్థంకావు.. సలార్ కూడ అంతే.. సలార్ సీజ్ ఫైర్ మేం అసలు కథేంటి అనే విషయాన్ని ఎస్టాబ్లిష్ చేయటానికి ప్రయత్నించాం.. ఇక సెకండ్ పార్ట్ చూస్తే నెక్స్ట్ లెవల్లో ఉంటుంది... దాని కోసం వెయిట్ చేయాల్సిందే.. రాధా రమ పాత్రను చూసిన తర్వాత ఇండ్రస్టీ నుంచి చాలా మంది ఫోన్చేశారు. అభినందించారు. సాలార్ సీజ్ ఫైర్లో నా పాత్ర పెద్దగా కన్పించదు. సెకండాఫ్ పార్ట్లోఎక్కువగా కన్పిస్తాను. సలార్ సీజ్ఫైర్ను మించేలా సెకండ్ పార్ట్ ఉంటుంది.. పవన్కళ్యాణ్ ఓజీ సినిమా విషయానికొస్తే.. అద్భుతమైన స్క్రిప్ట్ అనే చెబుతాను.. ఎమోషనల్ రోలర్ కోస్టర్ మూవీ.. యాక్షన్ ఎలిమెంట్స్తోపాటు బలమైన ఎమోషన్స్ ఉంటాయి.. ప్రకాష్రాజ్, అర్జున్ దాస్, ఇమ్రాన్ హస్మి వంటి గొప్ప నటీనటులు అలరించ బోతున్నారు.. ఓజీ చిత్రంలో నేను నెగటివ్ రోల్ చేయటం లేదు... సినిమాలో నాకు, కళ్యాణ్గారికి ఉన్న రిలేషన్పాత్ర గురించి చెప్పను..ఇపుడు ఎక్కువ వివరాలు చెప్పలేను.. సలార్, ఓజీల్లో చాలా డిఫరెంట్ పాత్రల్లో కన్పించ బోతున్నా.. ఓజీ తర్వాత రిటైర్ అయిపోతానేమో (నవ్వుతూ). నారోల్ అంత గొప్పగా ఉంటుంది.



# కమర్షియల్ అంశాలున్న 'డెవిల్': నందమూరి కళ్యాణ్రామ్

**డిఫరెంట్ పాత్రలను..చిత్రాలను ఎంపిక చేసుకుంటూ హీరోగా తనదైన ఇమేజ్ సంపాదించుకున్న హీరో నందమూరి కళ్యాణ్రామ్.. తాజా చిత్రం డెవిల్ ... అభిషేక్ పిక్చర్స్ బ్యానర్పై అభిషేక్ నామా దర్శక, నిర్మాతగా ఈసినిమాను రూపొందిస్తున్నారు. డిసెంబర్ 29న విడుదల కానుంది.. ఈ సందర్భంగా హీరో నందమూరి కళ్యాణ్రామ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

2021లో శ్రీకాంత్ విస్తా నచ్చి నాకు డెవిల్ కథను నెరేట్ చేశారు... అపుడు 1940 బ్యాక్డ్రాప్లో సాగే కథలో హీరో క్యారెక్టర్ డిఫరెంట్గా అన్పించిది.. ఈ తరహా సినిమా డెవిల్.. కథ వినగానే నన్ను దృష్టిలోపెట్టుకునే ఈ కథనుచేశారా? అని అడిగాను.. అపుడాయన నేను దీన్ని కథగానే చేశాను... అభిషేక్ మీకు నెరేట్ చేయటమంటే కమర్షియల్ హీరో కదా.. ఆయన ఒప్పుకుంటారి అని అనున్నానని అన్నారు.అపుడు నేను శ్రీకాంత్కు రెండు విషయాలు చెప్పాను.. హీరో క్యారెక్టర్ బ్యాక్డ్రాప్ అలాగే ఉండనిచ్చి కమర్షియల్ పంథాలో స్క్రిప్ట్ల మార్పులుచేస్తే సినిమా చేద్దామని చెప్పా... అప్పటికే బింబిసార సినిమా సగం పూర్తయింది.. ఆ తర్వాత దీనికి ఏడాది సమయం పట్టింది.. మేకింగ్ కోసం ఏడాది సమయం తీసుకోవటం జరిగింది. ప్రేక్షకులకు కొత్త సినిమాలను అందిం చాలని నేను ఎపుడూ ప్రయత్నిసుంటాను..ఒక్కసారి కమర్షియల్ ఎలిమెంట్స్ మిస్ అవుతుంటాను.. ఉదాహరణకు ఎమిగోస్ సినిమా విషయానికొస్తే.. అందులోడాపల్ గ్యాంగర్ అనే కొత్త కాన్సెప్ట్ ఉంటుంది.. దాన్ని చెప్పేక్రమంలో ఎక్కడో ఇంకొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ చేయాలనే ఆలోచన నాకు ఆరోజు రాలేదు.. డైరెక్టర్తో కూర్చొని మాట్లాడే ఆ పని చేసుండాల్సింది. ఆ తప్పు నాదే. అందువల్ల మిస్ అయ్యిందని అనుకుంటున్నాను.. ఈ సినిమా విషయంలో కమర్షియల్ అంశాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నాను.. ఇన్వెస్టిగేషన్ మూవీలో కమర్షియల్ ఎలిమెంట్స్ మిక్స్ అయ్యి ఉండటం నాకు కొత్తగా అన్పించింది. ఇది పాక్క ఫిక్షనల్ మూవీ.. మేంచేసిన సినిమాలు గొప్పగా ఉండాలని అనుకుంటాం... అందుకనే అవుట్పుట్ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటాం.. నేను, తారక్ దేవర విషయంలో క్లియర్గా ఉన్నాం.. ఇద్దరికీ మాకొక క్లారిటీ వచ్చి క్లియర్గా లేకపోతే ఓ న్యూస్ గురించి స్పందించకూడదని నిర్ణయించుకున్నాం. నటుడిగా 20 ఏళ్ల జర్నీ పూర్తయింది.. ఈ ప్రయాణంలో చాలా విషయాలు నేర్చుకున్నా.తండ్రిగా, భర్తగా, సినిమాల పరంగా చాలా విషాలు నేర్చుకున్నాను.



**రవికాంత్ పేరపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం బబుల్ గమ్.. మానస చౌదరి హీరోయిన్.. ఇప్పటికే ఈసినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తున్న ఈసినిమా డిసెంబర్ 29న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరోయిన్ మానస చౌదరి మీడియాతో మాట్లాడారు...**

**బబుల్గమ్తో జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది.? మీ నేపథ్యం గురించి చెప్పండి?**

నేనుచిత్తూరు జిల్లా పుత్తూరులోపుట్టాను... చెన్నైలో పెరిగాను.. నాన్న బిజినెస్ చేస్తారు. నాకుఎలాంటి సినిమా నేపథ్యం లేదు.. పరిశ్రమలోకి వెళ్తానని చెప్పినపుడు ఫ్యామిలీ చాలా సపోర్ట్ చేసింది.. చదువు పూర్తయ్యాక తర్వాత మోడలింగ్ స్టార్ట్ చేశాను.. ఒక స్నేహితుడి ద్వారా దర్శకుడు రవికాంత్ గారికి నా ప్రొఫైల్ సెండ్ చేశాను.. ఆయనకు నచ్చి టీం నుంచి నాకు కాల్ వచ్చింది.. తర్వాత ఫొటో షూట్ చేశాం... అలా జర్నీ స్టార్ట్ అయ్యింది.

**ఇది మీ మొదటి సినిమా కదా.. ఈ అనుభవం గురించి చెప్పండి?**

రవికాంత్ అండ్ టీం చాలా సరదాగా ఉంటారు.. బబుల్గమ్ కథ లవ్, రెస్పెక్ట్ గురించి ఉంటుందఇ.. సినిమా యూనిట్ కూడ నాపై ఎంతో ఆప్యాయత, గౌరవాన్ని చూపించింది.. సెట్లో చాలా కంఫర్టబుల్గా చూసుకున్నారు.. మోడలింగ్ వలన నాకు కెమెరా ఫియర్ లేదు.. సినిమా విషయానికొస్తే దర్శకుడి విజక్ న్యాయం చేస్తున్నానా లేదా అనే దానిపైనే దృష్టిపెట్టాను..

**బబుల్గమ్ కథ విన్నపుడు ఎలా అన్పించింది?**

రవికాంత్ ఈ కథ చెప్పినుడు చాలా నచ్చింది.. 22 ఏళ్ల ఏజ్ గ్రూప్ వాళ్లు ఎలా ఉంటారో అలానే అన్పించింది. చాలా రియలిస్టిక్గా ఉండే కథ. అందులో ఉండే సన్నివేశాలను బోల్నడ అనటం కంటేచాలా బ్యూటిఫుల్గా ప్రజెంట్ చేశారని చెప్పాలి.



## నా పాత్ర అందరికి నచ్చేలా ఉంటుంది

**ఇందులో హీరో సుమగారి అబ్బాయి అనగానే మీ ఫీలింగ్ ఏంటి?**

భవిష్యత్ చాలా బావుంటుందని అన్పించింది.. మరో ఆలోచన లేకుండా సినిమా చేశాను.

**మీరు మోడల్ కదా.. ఈ పాత్ర కోసం మీరు ఇచ్చిన ఇన్పుట్ ఏంటి?**

ఇందులో జాన్వీ పాత్రలో కన్పిస్తా.. తను ఫ్యాషన్ డిజైనర్.. దర్శకుడు ఈపాత్రకు సహజంగా కన్పించే నటులనే ఎంపిక చేసుకున్నారు.. ఇందులో రియల్ లైఫ్కి దగ్గరగా ఉన్న పాత్రలనే తీసుకున్నారు.. ఫొటోషూట్ జరిగినపుడు నా లైఫ్కి సంబం ధించి కొన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాత్ర సహజంగా దగ్గరగా తీర్చిదిద్దటానికి వాటిని ఊడా మౌల్నడ చేశారని అన్పించింది.. గతంలో ఏమోజీ అనే వెబ్సిరీస్ చేశాను. అయితే అప్పటికీ నటన నాకు కొత్త. బబుల్గమ్ విషయానికొస్తే చాలా మెరుగయ్యాను.. పాత్రస్వరూపాన్ని అర్ధం చేసుకుని చేశాను. జాన్వీపాత్ర ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది.. అలాగే రోషన్ నుంచి కూడ చాలా నేర్చుకున్నాను.

# అక్కినేని నాగచైతన్య 'తండేల్' ముచ్చట్లు

అక్కినేని నాగచైతన్య, చందూమొండేటి , గీతా ఆర్ట్స్ క్రేజీ కాంబినేషన్లో రాబోతున్నచిత్రం తండేల్.. రెగ్యులర్ షూటింగ్ కొద్ది రోజుల క్రితం ఉడిపిలోప్రారంభమైంది... అల్లు అరవింద్ సమర్పణలో నిర్మాత బన్నీ వాసు నిర్మిస్తున్నారు. షూటింగ్ జరుగుతున్న ఈ మూవీ షెడ్యూల్లో టీం కొన్ని సన్నివేశాలు, యాక్షన్ పార్ట్నుషూట్ చేస్తోంది.. ప్రస్తుతం సముద్రం మధ్యలో అడ్రినలిన్



పంపింగ్ సీక్వెన్స్ను చిత్రీకరిస్తున్నారు.టీం షేర్ చేసినఫొటోలోనాగచైతన్య.సముద్రం వైపు నడుస్తూ ఆనందంగా కన్పిస్తునాననరు. మేకర్స్ త్వరలోన కొన్ని ఎక్సయిటింగ్ అప్డేట్స్తో రానుంది.. కంప్లీట్ మేకోవర్ అయిన నాగచైతన్య ఈసినిమాలో మునుపెన్నడూ లేని గెటప్లో కన్పించను న్నారు.. షూట్ ప్రారంభించటానికి ముందు ఇంటెన్స్ ట్రెనింగ్ హోంవర్క్చేశారు యదార్ధ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతునన ఈచిత్రంలో నాగచైతన్య సరసన సాయిపల్లవి హీరోయిన్గా నటిస్తోంది. తండేల్ చిత్రం పూర్తి భిన్నమైన నేపథ్యలోసాగే ప్రేమకథగా రాబోతోంది.

# కొత్త రవితేజను చూస్తారు: రవితేజ



మాస్ మహారాజు రవితేజ చిత్రం ధమాకా విడుదలై ఏడాది పూర్తిచేసుకుంది.. మరోవైపు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలోన రవితేజ తాజా చిత్రం ఈగల్... ఈచిత్రం సంక్రాంతి కానుకగా రానుంది.. జనవరి 13న విడుదల కానుందని తెలిపారు. ఈనేపథ్యంలో ఈగల్ అండ్ ధమాకా సెలబ్రేషన్స్ నునిర్వహించారు.. రవితేజమాట్లాడుతూ, నిర్మాత విశ్వప్రసాద్ గారికి అభినందలు అని తెలిపారు. ధమాకా నిన్నో, మొన్నో విడుదల అయినట్టు ఉందన్నారు. ఈగల్ సినిమా విషయానికొస్తే.. కార్తీక్ని కెమెరామెన్గా చూశామన్నారు.. ఇపుడు దర్శకుడిగా చూడబోతున్నామని తెలిపారు. ఈసినిమాతో కార్తీక్ను చాలా బ్రెట్ ఫ్యూచర్ ఉంటుందని నా బలమైన నమ్మకం అన్నారు. ఇందులో ప్రేక్షకులకు ఒక కొత్త రవితేజను చూపించబోతున్నారని అన్నారు.. అది నాకు చాలా తృప్తిని ఇచ్చిందన్నారు.. ఈసినిమాలో కొత్త కావ్యాథాపర్ కన్పిస్తుందన్నారు. ఆపాత్ర నాకు చాలా నచ్చిందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, కావ్యా థాపర్, శ్రీలీల, హైపర్ ఆది, శ్రీనివాస్ అవసరాల తదతరులు మాట్లాడారు.



# నరసన్నపేట తపోవన వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ

నరసన్నపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త

నరసన్నపేట మండలం గొట్టిపల్లి పంచాయతీలో ఉన్న తపోవన వృద్ధాశ్రమంలో వృద్ధులకు మంగళవారం పండ్లు పంపిణీ చేశామని వైకాపా 2024 టార్గెట్ యువజన అధ్యక్షులు దండి జయప్రకాష్ తెలిపారు. వైకాపా నాయకులు ధర్మాన కృష్ణచైతన్య జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టామని ఆయన తెలియజేశారు. లెప్రసీ కాలనీలో ఉన్న రోగులకు దుప్పట్లు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ సృష్టికర్తకు ఘన నివాళి

## -కంప్యూటర్ సృష్టికర్త చార్లెస్ బబేజ్ జయంతి వేడుకలు



ఆమదాలవలస, డిసెంబర్ 26 ప్రభాతవార్త

నేటి సమాజం కంప్యూటర్ సృష్టికర్త చార్లెస్ బబేజ్‌కు ఎంతో రుణపడి ఉంటుందని సెట్‌శ్రీ మాజీ సీఈఓ సురంగి మోహనరావు అన్నారు. అన్ని రంగాల్లోనూ కంప్యూటర్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చిందని అభిప్రాయపడ్డారు. కంప్యూటర్ సృష్టికర్త చార్లెస్ బబేజ్ జయంతి వేడుకలు ఆముదాలవలసలోని ఇమ్మానుయేల్ కంప్యూటర్ సంస్థ అధినేత పొన్నాడ విజయకృష్ణ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా సురంగి మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తుకు కీలకపాత్ర పోషిస్తున్న కంప్యూటర్ విద్యను అభ్యసించాలని కోరారు. ఎస్‌వీఎస్ విద్యా సంస్థల అధినేత ప్రతాప్ మాట్లాడుతూ కంప్యూటర్లతో మానవ సమాజానికి విడదీయలేని సంబంధం ఏర్పడిందని, కంప్యూటర్ విద్య అభ్యసించిన విద్యార్థులకు భవిష్యత్తు బంగారు బాట అవుతుందని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నరసన్నపేట జూనియర్ లెక్చరర్ దుగ్గివలస రాంప్రసాద్ మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలను మనమే స్వయంగా సృష్టించుకోవాలని అన్నారు. అధ్యాపకులు కొర్రాయి రవి, తారాచంద్, సంస్థ డైరెక్టర్ పొన్నాడ విజయకృష్ణ, అఖిల విద్యార్థులు పాల్గొన్నారు.



# క్రీడలతో ఉల్లాసం

ఆముదాలవలస, డిసెంబర్ 26 ప్రభాతవార్త

మానవ శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని వైసీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవినాగ్ అన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడి పాల్గొని వారిని ఉత్తేజపరిచారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసంతో సమాజ వికాసానికి తోడ్పడతాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమకు తగిన క్రీడల్లో సాధన ద్వారా ప్రత్యేక గుర్తింపు సాధించాలని పిలుపునిచ్చారు. ఆడుదాం ఆంధ్రాలో జిల్లా, రాష్ట్రస్థాయిలలో ప్రతిభను కనబర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్పీకర్ ప్రత్యేక కార్యదర్శి కె.హేమసుందరరావు, కమిషనర్ ఎం.రవిసుధాకర్, ఏఈ కె.అప్పలనాయుడు, నాయకులు డి.శ్యామలరావు, పి.శ్రీనివాసరావు, బిట్టు, ఎన్.చిన్నారావు, కె.సత్యన్నారాయణ, ఎస్.రాజు, బి.వి.రమణమూర్తి, తదితర మున్సిపల్, వార్డు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓమ్మి గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ

రాజాం, డిసెంబర్ 26 ప్రభాతవార్త



రాజాం మండలం ఓమ్మి గ్రామంలో నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ప్రముఖులు అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా అధ్యక్షులు కెల్ల భీమారావు, అద్దూరి సీతబాబు, చిదురుపల్లి డివిజన్ ఎస్‌పి శ్రీనివాస్, చక్రవర్తి, రాజాం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ యువనాయకులు డాక్టర్ తలే రాజేష్, బహుజన సమాజ్‌పార్టీ రాజాం ఇన్‌చార్జ్ బొత్స బుద్ధుడు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ప్రముఖులు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి ఒక ఆదర్శం, దిక్సూచి, నవత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాదీపం, ప్రపంచ మేధావి, ఈయన మన దేశంలో పుట్టడం మనం చేసుకున్న అదృష్టమని కొనియాడారు.స్థానిక సర్పంచ్ వంగ వెంకటరావు, సమతా సైనిక దళ్ సభ్యులు తేగల మోహనరావు, దళిత నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు తలపెట్టిన సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ మంత్రి కొండ్రు



రాజాం, డిసెంబర్ 26 ప్రభాతవార్త

రాజాం తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు 15 రోజులుగా తలపెట్టిన సమ్మెకు మాజీ మంత్రి కొండ్రు మురళీమోహన్ మద్దతు తెలిపారు. కొండ్రు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి కాలం చెల్లే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, సిఎం జగన్ పాలనలో అంగన్వాడీలకు మొండిచేయి మిగిల్చిందని, దగాపడ్డ అంగన్వాడీలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో అంగన్వాడీలకు జీతాలు 2014లో 4200 ఉండగా చంద్రబాబు హయాంలో ఏకంగా 10500 పెంచి వాళ్లకి ఆర్ధికంగా చేయూతనిచ్చారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం. అంగన్వాడీలకు అన్ని విధాల ఆదుకునేందుకు చంద్రబాబు నాయుడు సంసిద్ధంగా ఉన్నారని, ఈ నియంత ప్రభుత్వానికి కాలం చెల్లె రోజులు దగ్గరలోనే ఉన్నాయని సిఎం జగన్మోహన్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నంది సూర్యప్రకాశరావు, మన్మధరావు, గురవన నారాయణరావు, కన్నంనాయుడు, కాపు రమేష్‌కుమార్, దూడ ధర్మారావు,జగన్మోహన్‌రావు, అంపోలు శ్రీను, చిట్టి, ఉత్తరకుమార్, రమేష్, సత్యంనాయుడు, హరి, ఢిల్లీశ్వరరావు, సిబిరియ జిల్లా కార్యదర్శి రామ్మూర్తినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సౌకర్యాలు ఏవీ? ఇల్లును ఎలా కట్టుకునేది?

## -ఇంతకీ అధికారులు ఉన్నారా? ప్రశ్నిస్తున్న విక్రంపురం గ్రామ కాలనీవాసులు

వీరఘట్టం, డిసెంబర్ 26 ప్రభాతవార్త



సౌకర్యాలు ఏవీ, తాము ఇల్లును ఎలా కట్టుకునేది ఇంతకీ అధికారులు ఉన్నారా? అని ప్రశ్నిస్తున్నారు. మండలంలోని విక్రమపురం గ్రామానికి చెందిన జగనన్న కాలనీవాసులు తాము నిర్మిస్తున్నది ఇల్లు కావని, గ్రామశివారున ప్రభుత్వం పదే పదే చెబుతున్నప్పటికి ఇక్కడ అధికారులకు మాత్రం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, కనీస సదుపాయాలు లేకుండా తాము ఇల్లును ఎలా నిర్మించాలని వాళ్లంతా ప్రశ్నిస్తున్నారు. ఇల్లు నిర్మించాలంటే రహదారి, విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాల్సి ఉండగా ఏమీ లేకుండా గృహాలను త్వరితగతిన నిర్మించాలని అధికారులు తాఖీదులు ఇవ్వడంతో తామేమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నామని వారంతా లబోదిబోమంటున్నారు. నాలుగు సంవత్సరాలు క్రితం గ్రామంలో సుమారు రెండున్నర ఎకరాల్లో 75 మందికి పట్టాలు ఇచ్చారు. ఇందులో సుమారు 40మంది లబ్దిదారులు ఇప్పటికే గృహాల నిర్మాణాలను ప్రారంభించారు. అంతా పునాది స్థాయిలో ఉన్నాయి. అయితే వీటిని నిర్మించేందుకు నీరు చాలా అవసరం. ఈ నీటి కోసం వీరంతా నానా అగచాట్లు పడుతున్నారు. ఒక డ్రమ్ము నీటిని వంద రూపాయలు కొనుగోలు చేసి నిర్మాణాలు కొనసాగిస్తున్నారంటే వీళ్ల పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. వీరంతా నిరుపేద కుటుంబాలకు చెందిన వారే. అయితే కనీస సౌకర్యాలు లేకుండా మీరంతా అతి త్వరగా ఇల్లు నిర్మించవలసిందని అధికారులు పదే పదే చెబుతున్నారు గానీ వీళ్లకి అవసరమయ్యే రహదారిని గాని, విద్యుత్ సౌకర్యాలు గాని కల్పించకపోవడం విడ్డూరంగా ఉంది మరి. విద్యుత్ సౌకర్యం కల్పించి ఉంటే బోర్లు తీసుకుని నీటి అంతరాయం లేకుండా నిర్మాణాలు చకచకా జరిగేవి. అలాగే రహదారి నిర్మిస్తే ఇంటికి అవసరమయ్యే మెటీరియల్ నిర్మాణాలకు దగ్గరగా వచ్చేందుకు వీలు కలిగేది. అయితే ఇవేమీ పట్టించుకోకుండా అధికారులు మాత్రం పనులు వేగవంతం చేయాలని చెప్పడం వెనుక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. మౌళిక సదుపాయాలు కల్పిస్తే త్వరగా తమ ఇల్లులను నిర్మించుకునేందుకు వారంత ఎంతో ఆసక్తిని కనబరుస్తున్నారు. ఇదిలా ఉండగా పట్టాలిచ్చిన 75 మందిలో 25 మందికి పట్టాలిచ్చినప్పటికీ ఆన్‌లైన్లో నమోదు కాకపోవడంతో వీళ్లు ఇల్లు నిర్మించుకునేందుకు వీలు లేకుండా పోయింది. వీరంతా ఇళ్లను నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే వీళ్లకి ఇచ్చిన పట్టాల్లో సుమారు 50 సెంట్లు భూమిపై ఒక వ్యక్తి అభ్యంతరం చెప్పడంతో వీళ్ల నిర్మాణాలు కూడా ఆగిపోయాయి. అభ్యంతరం చెప్పిన వ్యక్తి అప్పట్లో ప్రభుత్వానికి భూమిని విక్రయించి రిజిస్ట్రేషన్ కూడా చేసినప్పటికీ ఆ భూములను నేను ఇవ్వనంటూ కోర్టుకు వెళ్లడం విడ్డూరం తీసి పారేశారు. అయితే ఇదే విషయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి సర్పంచ్ మావుర్త మహేశ్వరరావు, మాజీ సర్పంచ్ మావుర్త వెంకటరమణ గ్రామ ప్రజలు తీసుకు వెళ్లారు. అయితే ఆయన తక్షణమే స్పందించి ఆ స్థలాన్ని లబ్దిదారులకు అందజేయాలని తహశీల్దార్ కూడా ఆదేశాలు జారీ చేసినప్పటికీ నేటికి అది అమలు కాలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తక్షణమే జగనన్న కాలనీకి రహదారి సదుపాయాన్ని విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడంతో పాటు వివాదంలో ఉన్న 50 సెంట్ల భూమిని కూడా అప్పజెప్పి తమ ఇళ్ల నిర్మాణానికి సహకరించాలని వారంతా ముక్తకంఠంతో కోరుతున్నారు. అంతే కాకుండా ఇంత వరకు తమకు 40 బస్తాల సిమెంట్ మాత్రమే ఇచ్చారని ఇల్లు బిల్లులు చెల్లించాలని చేసిన వారు చెబుతూ అప్పులు చేసి తాము గృహాలను నిర్మించుకుంటున్నామని తక్షణమే బిల్లులు చెల్లించాలని వారంతా కోరుతున్నారు.

# మూలపేట పోర్టు పూర్తయితే జిల్లా స్వరూపమే మారిపోతుంది

## శ్రీకాకుళం సిరుల జిల్లాగా మారనుంది -జగన్మోహన్‌రెడ్డి దూర దృష్టికి ఈ పోర్టు నిదర్శనం : ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి

సంతబొమ్మాళి, డిసెంబర్ 26 ప్రభాతవార్త



దశాబ్దాల కాలంగా వెనుకబడిపోయి వలసలు జిల్లాగా పేరొందిన రానున్న రోజుల్లో సిరులు జిల్లాగా మారి స్వరూపమే మారనుందని ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. సంతబొమ్మాళి శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు నిర్మాణం పనులు స్థానిక ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలిసిన విలేకర్లతో వెంకటరెడ్డి మాట్లాడుతూ గత పాలకులకు సరైన విజన్ లేక ఈ జిల్లా పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని సరైన టైంలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రావడం ఈ ప్రాంతం ప్రజలు కలలు నిజం చేశారని ఆయన అన్నారు. 2025 నాటికి ఈ పోర్టు ద్వారా శ్రీకాకుళం జిల్లా పారిశ్రామిక హబ్‌గా మారిపోతుందని ఆయన తెలిపారు. ఈ పోర్టు ఆధారిత పరిశ్రమలు రావడంతో సంపద సృష్టి జరిగి తద్వారా ఈ ప్రాంతం వారికి సరైన ఉపాధి దొరుకుతుందన్నారు. ఒకప్పుడు వలసలు జిల్లాగా పేరొందిన శ్రీకాకుళం ఇతర రాష్ట్రాలకు దిక్సూచిగా మారుతుందని ఆయన అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఈ జిల్లా అభివృద్ధి కోసం ఎంతో దూరదృష్టితో అడుగులు ముందుకు వేశారని అందులో భాగమే మూలపేట పోర్టు, సుజలధార, కిడ్నీ ఆసుపత్రి వంటివి ఇక్కడ ప్రజలకు అందించారని ఆయన అన్నారు. మంచి యువకుడు ముఖ్యమంత్రి కావడం వల్ల శ్రీకాకుళం జిల్లా ప్రజలు అదృష్టమని వెంకటరెడ్డి అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ 70 ఏళ్లుగా ఈ ప్రాంతం ప్రజలకు ఊరిస్తున్న పోర్టు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చొరవతో సాధ్యమైందన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భావనపాడు పోర్టు పేరుతో ఈ ప్రాంతంలో 15వేల ఎకరాలు భూకబ్జాకు పాల్పడాలని చూశారని పోర్టు నిర్మాణంపై వారికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఒకేసారి నాలుగు పోర్టుల నిర్మాణం చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని దువ్వాడ అన్నారు.

# ఘనంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్రా



రేగిడి, డిసెంబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని ఉంగరాడ మెట్ట సమీపంలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్థానిక ఎంపీడీఓ జి.వి.ఆర్.ఎస్.పి శ్యామలకుమారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథులుగా వైస్ ఎంపీపీలు అచ్చంనాయుడు, జగన్మోహన్‌లు చేతుల మీదుగా ఈ ఆటల ఓటీలు ప్రారంభించారు. ఎంపీడీఓ శ్యామలకుమారి మాట్లాడుతూ ఈ ఆటలు పోటీల్లో పాల్గొన్న యువతి యువకులు వారి వారి సచివాలయాల పరిధిలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. గెలుపొందిన యువతీ యువకులు మండలస్థాయి పోటీలకు అర్హులని మండలస్థాయిలో గెలుపొందిన వారు నియోజకవర్గస్థాయి పోటీలకు అర్హులని, నియోజకవర్గస్థాయిలో గెలుపొందిన వారు జిల్లాస్థాయికి అర్హులని, జిల్లాస్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ముఖ్యఅతిథులుగా హాజరైన వైస్ ఎంపీపీలు అచ్చంనాయుడు, జగన్మోహన్‌లు మాట్లాడుతూ విద్యార్థులను యువతను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బి.బుచ్చిరాజు, సర్పంచ్ లావణ్య చక్రపాణి, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, పిడి జల్లు హైమావతి, రేగిడి పీడీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంతా పసుపుమయం

కోటబొమ్మాళి, డిసెంబర్ 26 ప్రభాతవార్త

టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడులు చేపట్టిన టీడీపీ జైత్రయాత్రలో అంచనాలకు మించిన కార్యకర్తలు రావడంతో అంతా పసుపుమయం అయ్యింది. మంగళవారం స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయం నుంచి 1.30 గంటలకు ప్రారంభమైన ద్విచక్ర వాహన ర్యాలీ సంతబొమ్మాళి తాళ్లవలస, టెక్కలి మండలం చాకిపల్లి కొత్తూరు, టెక్కలి మీదుగా నందిగాం మండలం కాపు తెంబూరుకు చేరుకుంది. అధినాయకులు అచ్చెన్నాయుడు చైతన్య రథం మీద ఉండగా రామ్మోహన్‌నాయుడు ద్విచక్ర వాహనంతో ప్రత్యేక ఆకర్షణలో నిలిచారు. వీరిద్దరికీ దారి పొడుగునా అపూర్వ స్వాగతం పలికారు. ప్రజలు పూలదండలు, దుశ్శాలువతో ముంచెత్తారు. వెళ్లే మార్గమంతా జన సముద్రంగా మారింది. నందిగాం మండలంలోని కాపు తెంబూరు, ఊయ్యలపేట, పెద్దలవునిపేట, బోరుభద్ర పంచాయతీల నుంచి సుమారు వంద కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, టెక్కలి నియోజకవర్గం జనసేన నాయకులు కణితి కిరణ్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి, నందిగాం మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, జీరు భీమారావు, బగాది శేషు, పినకాన అజయ్‌కుమార్‌లతో పాటు మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వర రావు, తర్ర రామకృష్ణ, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, సంతబొమ్మాళి మాజీ జెడ్పీటీసీ బాడాన రమణమ్మ, సీనియర్ నాయకులు నాళ్ల ఆదినారాయణ (చిన్ని) పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

కోటబొమ్మాళి, డిసెంబర్ 26 ప్రభాతవార్త



గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడలతో నూతనోత్సహం ఏర్పడిందని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వార మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాడ్మింటన్, క్రికెట్ ఈ ఐదు ఆటలకు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కోటబొమ్మాళి సచివాలయం1 పరిధిలోని యువకులు క్రికెట్‌పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల విప్ బొడ్డు అప్పన్న, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, మండల స్పోర్ట్స్ అధారిటీ వాసుదేవరావు, పిఇటిలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత కల్పించండి

కోటబొమ్మాళి, డిసెంబర్ 26 ప్రభాతవార్త




రానున్న ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత కల్పించాలని టెక్కలి డిఎస్పీ కె.బాల చంద్రారెడ్డి టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి, స్థానిక ఎస్సై ఎస్‌కె మహమ్మద్ అలీలకు సూచించారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో బాగంగా స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. రాత్రిపూట గస్తీ ముమ్మరం చేయాలని ట్రాఫిక్ సమస్యలు జరగకుండా చక్కదిద్దాలని ఆయన సూచించారు.

# ముమ్మరంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభం

కొత్తూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త



మండలంలోని ఓంద్రుజోల గూనభద్ర తదితర గ్రామ పంచాయతీల్లో మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి జగనన్న చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఓంద్రుజోల సర్పంచ్ గంధవరపు ఈశ్వరి సర్పంచ్ ప్రతినిధి నాగేంద్ర గూనభద్రలో మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్‌లు మంగళవారం ప్రారంభించారు. గ్రామాల్లో ఉన్న యువతీ యువకులు ప్రతి ఒక్కరు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొని మండలంలో విజేతలుగా నిలిచి పంచాయతీకి పేరు తీసుకు రావాలన్నారు. ఆడుదాం ఆంధ్రా పోటీలు వ్యాయామ ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఓంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్, మండల కార్యదర్శి ఎస్.లింగం, బిట్టు 2 సర్పంచ్ వై.ధర్మారావు, మురపాక శంకరరావు, మురపాక రామరాజు, పంచాయతీ సెక్రటరీ జి.ఢిల్లేశ్వరరావు, విఆర్వో ఎ.హరిహరరావు, డిజటల్ అసిస్టెంట్ మణికంఠ, వాలంటీర్ నరసింహరావు, మురళీధర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# యేసు మార్గం అనుసరణీయం



కోటబొమ్మాళి, డిసెంబర్ 26 ప్రభాతవార్త

యేసు మార్గం అనుసరనీయమని మండలం దంత గ్రామం చర్చి ఫాస్టర్ వై.సంఘయేసు అన్నారు. క్రిస్మస్‌డే పురస్కరించుకుని చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, కరుణ, సేవలో కూడిన శాంతియుత జీవన మార్గాన్ని అందజేసినది యేసుక్రీస్తు అని అన్నారు. యేసుక్రీస్తు పుట్టినరోజున ప్రపంచ వ్యాప్తంగా ఓ పర్వదినంగా జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వై.చిన్నారి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు నరసన్నపేట నియోజకవర్గం సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాసు వ్యక్తిగత సహాయకులు గొండు మురళి, మాజీ సర్పంచ్ ప్రతినిధి పాగోటి సింహాచలం, ప్రముఖ కళాకారుడు బాడాన అప్పన్న, సంఘ పెద్ద రవికుమార్, సిహెచ్.హరి, క్రైస్తవ సోదరసోదరీమణులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్త క్రీడా కార్యక్రమం ఆడుదాం ఆంధ్రా : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం, డిసెంబర్ 26 ప్రభాతవార్త



గ్రామీణ ఆణిముత్యాలను దేశానికి అందించడమే సిఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. మండలంలో గల ధనుపురం గ్రామ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యురాలు రెడ్డి శాంతి మంగళవారం ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి క్రికెట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ఈ ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలు దేశ చరిత్రలోనే ఓ మైలురాయి అని ఆరోగ్యకరంగా జీవించడానికి ఆటలు ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఆటలపోటీలను నిర్వహించి గ్రామీణ ఆణిముత్యాలను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా చేయడమే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు రెడ్డి జగదీష్, రెడ్డి ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ యువజన మండల అధ్యక్షుడుగా బాలకృష్ణ

హిరమండలం, డిసెంబర్ 26 ప్రభాతవార్త



మండల వైఎస్సార్ సీపీ యువజన అధ్యక్షుడిగా చక్క బాలకృష్ణను నియమించడం జరిగిందని బాలకృష్ణ మంగళవారం తెలిపారు. మండలంలోని కళ్లట గ్రామానికి చెందిన చక్క బాలకృష్ణ వైఎస్సార్ సీపీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నందున యువజన అధ్యక్షులుగా నియమించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు రెడ్డి శాంతికి నియామకానికి దోహదపడ్డ మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణకు జెసిఎస్ మండల కన్వీనర్, పిఎసిఎస్ అధ్యక్షులు అందవరం వెంకట్‌సురేష్‌కు నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతిని భారీ మెజార్టీతో గెలుపుకు అందరి సహకారంతో కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు.



# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

మెళియాపుట్టి, డిసెంబర్ 26 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలంలోని చాపర జిల్లా పరిషత్ పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంగళవారం ప్రారంభించారు. వాలీబాల్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. విద్యతో పాటుగా క్రీడలలో రాణిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవడం సులభతరం అవుతుందని క్రీడలపై దృష్టి సారించి ఇటువంటి టోర్నమెంట్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగరరావు, ఎంపీడీఓ చంద్రకుమారి, ఎంఈఓలు దేవేంద్రరావు, పద్మనాభరావు, పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, డిసెంబర్ 26 ప్రభాతవార్త



మండలంలో గల కొరసవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి మంగళవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా గ్రామ సచివాలయం నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రారంభించి నైపుణ్యం గల విద్యార్థులను, యువకులను ప్రోత్సహించి క్రీడల్లో ఉన్నత శిఖరాలను అందించడమే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే సాధ్యపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, వైస్‌చైర్మన్ ఎం.తాతయ్య, సర్పంచ్‌లు నల్లి జగదీశ్వర్, జక్కర ఉమా, ఎంపీటీసీలు అమర ఉష, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ కన్వీనర్లు, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



# ప్రజాద్రోహి జగన్‌రెడ్డి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

శ్రీకాకుళం, డిసెంబర్ 26 ప్రభాతవార్త

వ్యవస్థలను వాడుకుని వదిలేయడం జగన్‌రెడ్డి నైజం అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతు శిరీష టీడీపీ కార్యాలయంలో పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. తన సొంత ప్రయోజనాల కోసం ఎవరికైనా బలిపెట్టడం అతని నైజం అని జగన్‌రెడ్డి చెప్పేదొకటి, చేసేదొకటి అని తెలిపారు. విశ్వసనీయత లేని వ్యక్తి జగన్‌రెడ్డి అని 57 నెలల పాలనలో ప్రజలకు స్పష్టమైందని పేరొ ్కన్నారు. ఓట్లేసి గెలిపించిన సొంత పులివెందుల ప్రజలకు నమ్మకద్రోహం చేశారని తెలిపారు. ఎత్తుకుని పెంచిన చిన్నాన్నను కిరాతంగా హత్య చేసిన నేరస్తుల్ని జగన్‌రెడ్డి కాపాడుతున్నారని పేర్కొన్నారు. ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన కడప ప్రజల్ని మోసం చేశారు. కడప స్టీల్‌ప్లాంట్ లేదు, అన్నమయ్య డ్యాం బాధితుల్ని నట్టేడ ముంచారు జగన్మోహన్‌రెడ్డి. కృష్ణా, తుంగభద్ర జలాలపై హక్కుల్ని దారాదత్తం చేసి రాయలసీమ ప్రాజెక్టులకు ద్రోహం చేశాడు. తల్లి, చెల్లికి ద్రోహం చేశారు. తండ్రికి ఆత్మగా పేరుబడ్డ కేవీపీ రామచంద్రరావు నీడగా ఉన్న సూర్యుడు నేడు జగన్ వెంట లేరు. చివరికి నమ్ముకున్న జైలుమేట్‌కు అన్యాయం చేశారు. నమ్మిన ఎమ్మెల్యేలకు ద్రోహం చేశారు. నమ్మి ఓట్లేసిన దళితులు మైనార్టీలకు ద్రోహం చేసి సిటిజన్ బిల్లుకు పార్లమెంట్‌లో ఓటు వేశారు. వాలంటీర్లను మోసం చేశాడు. సిపిఎస్ రద్దు హామీపై ఉద్యోగుల్ని మోసం చేశారు. మద్యనిషేదం చేసి ఓట్లు అడుగుతానని నమ్మబలికి మద్యం ఆదాయాన్ని బ్యాంకులకు తాకట్టు పెట్టిన ద్రోహి జగన్‌రెడ్డి. నాశిరకం మద్యం అమ్మకాలు పెంచి మహిళల మాంగల్యాలు తెంచుతున్నారు. అమరావతి రాజధానిని మార్చబోనని, ఇక్కడే ఇల్లు కట్టుకున్నానని నమ్మించి అమరావతి రైతులను మోసం చేశారు. రైతు భరోసా కింద మే నెలలోనే ఒకేసారి రూ.12,500 ఇస్తామని చెప్పి రైతు ద్రోహనికి పాల్పడ్డారు. విద్యుత్ చార్జీలు పెంచనని హామీ ఇచ్చి మాట తప్పి మడమ తిప్పి రూ.64 వేల కోట్ల విద్యుత్ భారాలు మోపారు. కరెంట్ కోతలు పెట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు రూ.1.14 లక్షల కోట్లు దారి మళ్లించారు. 120 సంక్షేమ పథకాలు రద్దు చేశాడు. 14లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములు కబ్జా చేశారు. బ్యాక్‌లాగ్ పోస్టులు 1.40 లక్షలు భర్తీ చేయకుండా సామాజిక న్యాయం గొంతు కోశారు. ఏటా జాబ్‌కేలండర్ ఇస్తానని, 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి నమ్మకద్రోహం చేశారు. సీబీఐ జగన్‌రెడ్డిపై నమోదు చేసిన 11 చార్జిషీట్లలో తన సహ నిందితుడుగా మోపిదేవి వెంకటరమణ ఉన్నారు. అలాంటి మోపిదేవిని రేపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా తప్పించి నమ్మక ద్రోహానికి పాల్పడ్డారు. రాజధాని అమరావతిపై కేసులు వేయడంతో పాటు జగన్మోహన్‌రెడ్డికి అత్యంత నమ్మకస్తుడిగా, అనుచరుడిగా ఉన్న మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి విషయంలోనూ నమ్మక ద్రోహానికి పాల్పడ్డారు. చివరకు ప్రశాంత్ కిషోర్ నమ్మకాన్ని కూడా కోల్పోయిన నీకు విశ్వసనీయత లేదు అందుకే నిన్ను జనం నమ్మకద్రోహి అంటున్నారని తెలిపారు.




BIG SAVINGS

ALTO K10 ₹64 000*
CELERIO ₹64 000*
S-PRESSO ₹59 000*
SWIFT ₹54 000*
WAGONR ₹64 000*

SCAN TO CHAT WITH US

ALTO K10 S-PRESSO SWIFT WAGONR CELERIO

E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.

Black glass on the vehicle is due to lighting effect.

MARUTI SUZUKI AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Applicable Terms and conditions available at Maruti Suzuki Arena authorized dealer. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 31ST December 2023 or till stocks last. Offers applicable on selected models and selected cities. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purpose only. Offers shown above include Consumer Offer and Exchange Bonus. Prices mentioned are tentative and might vary basis applicable offers and registration cost. ^All loans and schemes are at the sole discretion of the Finance Partner.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

27-12Pg10fVS:Layout 1 1/1/02 6:17 AM Page 1